ఒక పరిశీలన



# అన్నమయ్య

రచయిత్రి

విద్వాన్

డా॥ ఎ. ఇంద్రాణి

1994

# తాళ్లపాక అన్నమయ్య వైదుష్యము -
# ఒక పరిశీలన



అన్నమయ్య


రచయిత్రి

విద్వాన్

డా॥ ఎ. ఇంద్రాణి


1994

తాళ్ళపాక అన్నమయ్య వైదుష్యము - ఒక పరిశీలన

ప్రథమ ముద్రణము - 1994

కాపీలు : 1000

వెల : 100/- రూ॥లు

ప్రతులకు :
పి. రాధ, విద్వాన్
56, నేతాజి రోడ్డు
తిరుపతి.

This Book is Published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their Scheme "Aid to Publish Religious Books"

Printed at :
**Sri Satya Sai Printers**
6-2-151c, T. Nagar,
TIRUPATI

ఆచార్య కె. సర్వోత్తమరావు

తెలుగు అధ్యయనశాఖ తిరుపతి

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 18-8-94

# ఆకాంక్ష

కవిత్రయాన్ని గాని పోతన శ్రీనాథుల్ని గాని లేదా ప్రబంధ కవుల్ని గాని పండితులంటే అసలు పేచీ ఏమీ లేదు. కాని వాగ్గేయ కారుల్ని పండితులన్నా వారి వైదుష్యం అనంతమని వివరించి చెప్పినా అంగీకరించని వారు కొందరుంటారు. ఈ బిరుదాలు వాగ్గేయ కారులకు సరిపోతాయా అని సందేహించే వారు కొందరుంటారు. అయినా లోకోభిన్నరుచిః సంగీతానికి మాత్రం చప్పట్లు కొట్టేవారికి సాహిత్యం లోతు తెలియదు. సాహిత్య పరమార్థం తెలుసుకున్న వారికి సంగీతం గొడవ అసలు అవసరం లేదు. సంగీతానికి సాహి త్యానికి సమాన ప్రాధాన్యమిచ్చిన వాగ్గేయకారులు కొందరే. వారిలో తాళ్ళపాక అన్నమయ్య ఒకడు.

తాళ్లపాక సాహిత్యం తెలుగులోకి వచ్చినప్పటి నుండి పరిష్క రణ, పరిశోధన, ప్రచారం బాగా సాగుతూనే ఉన్నాయి. స్కాలర్ షిప్పులతో తాళ్లపాక సాహిత్య అధ్యయనం మొదలు పెట్టినవారు కొందరు. ఉద్యోగాల కోసం ఫాస్ట్ ఫుడ్‌లాగా పుస్తకాలు తయారు చేసినవారు కొందరు. అభిమానంతో ఆదరంతో అంతరార్థం తెలుసు కోవాలనే ఆకాంక్షతో తాళ్లపాకసాహిత్య అధ్యయనం చేసేవారుఎందరో ఉన్నారు. వారిలో డా॥ ఇంద్రాణి ఒకరు.

డా॥ ఇంద్రాడి గారు ప్రాచ్య కళాశాలలో 1954 - 1958 మధ్య చదువుకున్నవారు. సుమారు పాతికేళ్ళ నుండి ప్రాచ్య కళాశాలలో పాఠ ప్రవచనాలు చేస్తున్నవారు. తాళ్లపాక సాహిత్యాన్ని గుర్తించి అభిమానం పెంచుకుని అభిరుచికి అనుగుణంగా తాళ్లపాకఅన్నమయ్య వైదుష్యము - ఒక పరిశీలన అనే అంశాన్ని ఎన్నుకుని పి.హెచ్.డి. పట్టా పొందిన వారు. మేము సహాధ్యాయులం. సతీర్థులం. కొంత కాలం సహోద్యోగులం కూడా. డా॥ ఇంద్రాడి గారు నా పర్యవేక్షణలో పి.హెచ్.డి. చేయడం కాకతాళీయం.

డా॥ ఇంద్రాడిగారు అన్నమయ్య వైదుష్యం నిరూపించడానికి చాల శ్రమ తీసుకున్నారనడంలో సందేహం లేదు. వేద ఋక్కులు ఉపనిషద్వాక్యాలు, భగవద్గీత శ్లోకాలు, వేదాంత గ్రంథాలలోని ప్రమాణవాక్యాలు సూచిస్తూ వ్రాయడం ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించే విధానం. అన్నమయ్యకున్న నాట్యశాస్త్ర వైదుష్యం, సంగీతశాస్త్ర వైదుష్యం, జ్యోతిశాస్త్ర వైదుష్యం ప్రత్యేకించి మానవ స్వభావాన్ని తెలుసుకునే నైపుణ్యం మొదలయిన వాటిని డా॥ ఇంద్రాడి గారు ప్రమాణాలతో సరి చూశారు. అవసరమయినంత వరకు వివరణ లిచ్చారు. అన్నమయ్య పురాణ పరిచయాన్ని విశ్లేషించిన తీరు బాగున్నది.

వ్యావహారిక భాషలో సిద్ధాంత గ్రంథలు వ్రాయడం ఈనాటి వారి అలవాటు. విషయం దృష్ట్యా లేదా ఉల్లేఖించ వలసిన అంశాల దృష్ట్యా డా॥ ఇంద్రాడిగారు సరళగ్రంథకం వాడారు. అన్నమయ్యలో వ్యావహారిక కీర్తనలున్నాయి. అలానే సుసంస్కృత కీర్తనలు కూడా ఉన్నాయి. గ్రామీణ పదాలున్నాయి. గ్రాంథిక భాషోదాలరతో

కూడిన సంకీర్తన లున్నాయి. సొమ్ములెన్నైనా బంగారం ఒకటే అన్నట్లు భావానికి బాహ్యవేషం భాష. ఈ సిద్ధాంత గ్రంథం అన్నమయ్య వైదుష్యం తెలుసుకోవడానికి కరదీపిక.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ గ్రంథానికి ఆర్థిక సహాయం చేయడం సముచితం. ఈ గ్రంథం బాగా ప్రచారం పొందాలని అన్నమయ్య సాహిత్యానికి సంబంధించి మరి కొన్ని గ్రంథములు డా॥ ఇందిరాదేవిగారు వ్రాయాలని ఆకాంక్ష.

కె. సర్వోత్తమరావు

# అంజలి

"తాళ్లపాక అన్నమయ్య వైదుష్యము ఒక పరిశీలన" అను శీర్షికను పిహెచ్.డి. అంశముగా ఎన్నుకొనుటకు సమ్మతించిన తెలుగు అధ్యయన శాఖ రీసెర్చి కమిటీ వారికి.

పరిశోధనకు పర్యవేక్షక బాధ్యతను స్వీకరించి సహాయ సహకారములందించిన మరియు అడిగిన వెంటనే అభిప్రాయమును వ్రాసి ఇచ్చిన ఆచార్య కె. సర్వోత్తమరావు గారికి.

పరిశోధన చేయడానికి అవకాశమిచ్చిన తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య జి. నాగయ్య గారికి.

పిహెచ్.డి. చేయుటకు అనుమతించిన తిరుమల తిరుపతి దేవస్థానము కార్యనిర్వహణాధికారి శ్రీ యస్. లక్ష్మీనారాయణ గారికి.

అన్నమయ్య సాహిత్యమునకు సంబంధించిన చర్చలలో అమూల్యాంశముల నందించిన డా॥ ముట్నూరు సంగమేశం గారికి, శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారికి, ఆచార్య డి. చిన్నికృష్ణయ్య గారికి, ఆచార్య వి. రామచంద్ర గారికి.

పరిశోధనకు కావలసిన పుస్తకములను సమీకరించుటకు తోడ్పడిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయ సిబ్బందికి, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల గ్రంథాలయ సిబ్బందికి,

ఈ పరిశోధనకు పురికొల్పి ఆద్యంతములు తమ అండదండల నందించిన పూజ్యులకు, హితులకు, సన్నిహితులకు,

విశ్వ విద్యాలయమునకు సమర్పించిన సిద్ధాంత వ్యాసమును అందముగా టైపు చేసి ఇచ్చిన ఎ. శ్రీనివాసులు ఎమ్.ఎ., బి.ఇడి. గారికి, పి. హేమచంద్రబాబు ఎమ్.ఎ., బి.ఇడి. గారికి,

ఈ గ్రంథమును ముద్రణా రూపమునకు తెచ్చుటకు తమ అమూల్య ఆర్థిక సహకారములు అందజేసిన తిరుమల తిరుపతి దేవస్థానము వారికి —

ఈ గ్రంథమును అందముగా అచ్చొత్తి ఇచ్చిన శ్రీ సత్య సాయి ప్రింటర్స్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము.

తిరుపతి

24-8-94.

డా॥ ఎ. ఇంద్రాణి

## విషయసూచిక

| | పుట |
|---|---|
| 1. ప్రస్తావన | 1 |
| 2. అన్నమయ్య ఆధ్యాత్మ విద్యా వైదుష్యము | 12 |
| 2.1 వైదుష్య శబ్ద నిర్వచనము | 14 |
| 2.2 అన్నమయ్య వైదికత | 16 |
| 2.2.1 వేద వైదుష్యము | 20 |
| 2.2.1.1 వేద మంత్రోల్లేఖనము | 22 |
| 2.2.1.2 వేద మంత్రార్థ వివరణము | 28 |
| 2.2.2 ఉపనిషద్వైదుష్యము | 38 |
| 2.2.2.1 ప్రసిద్ధోపనిషత్తులు | 40 |
| 2.2.2.2 ఇతరోపనిషత్తులు | 48 |
| 2.2.3 భగవద్గీతా వైదుష్యము | 54 |
| 2.2.3.1 గీతావాక్యోల్లేఖనము | 54 |
| 2.2.3.2 గీతావాక్యార్థ వివరణము | 62 |
| 2.2.4 వైష్ణవాగమ వైదుష్యము | 103 |
| 2.2.5 అద్వైత పరిజ్ఞానము | 120 |
| 2.2.6 పరిశిష్టము | 124 |
| 3. అన్నమయ్య శాస్త్ర వైదుష్యము | 130 |
| 3.1 శాస్త్ర నిర్వచనము | 130 |
| 3.1.1 తర్క శాస్త్రము | 133 |
| 3.1.2 మీమాంసా శాస్త్రము | 138 |
| 3.1.3 ధర్మ శాస్త్రము | [illegible] |

| | |
|---|---|
| 3.1.4 సాంఖ్య శాస్త్రము | 153 |
| 3.1.5 యోగ శాస్త్రము | 155 |
| 3.1.6 జ్యోతి శాస్త్రము | 168 |
| 3.1.7 వైద్య శాస్త్రము | 174 |
| 3.1.8 పరిశిష్టము | 176 |
| 4. అన్నమయ్య కళా వైదుష్యము | 179 |
| 4.1 కళ - నిర్వచనము | 179 |
| 4.1.1 లలిత కళలు | 184 |
| 4.1.1.1 సంగీత వైదుష్యము | 185 |
| 4.1.1.1.1 శాస్త్రీయము | 187 |
| 4.1.1.1.2 జానపదము | 201 |
| 4.1.1.2 నాట్య వైదుష్యము | 203 |
| 4.1.1.2.1 దేశి - నాట్యము | 208 |
| 4.1.1.2.2 జానపదము - కోలాటము | 210 |
| 4.1.1.3 చిత్ర లేఖనము | 214 |
| 4.1.1.3.1 చల చిత్రములు | 219 |
| 4.1.1.3.2 అచల చిత్రములు | 220 |
| 4.1.1.4 కవితా కళా వైదుష్యము | 221 |
| 4.1.1.4.1 రసదృష్టి | 225 |
| 4.1.1.4.2 భాషా వైచిత్రి | 261 |
| 4.1.1.5 వాస్తు కళావైదుష్యము | 285 |
| 4.1.1.6 శిల్ప కళావైదుష్యము | 294 |
| 4.1.2 సామాన్య కళలు | 298 |
| 4.1.2.1 ప్రసిద్ధ కళలు | 298 |

4:1:2:2 ఇతర కళలు 302

5. అన్నమయ్య లోకజ్ఞత 309

5. లోకజ్ఞత నిర్వచనము 309

5:1 మనః ప్రవృత్తుల చిత్రణము 311

5:2 సామాజిక లోకజ్ఞత 370

5:3 పురాణ కథలు 395

6. ఉపసంహారము 428

# తాళ్ళపాక అన్నమయ్య వైదుష్యము - ఒక పరిశీలన

## మొదటి ప్రకరణము

### 1. ప్రస్తావన :

ఆంధ్రవాఙ్మయమున వెలసిన వాగ్గేయకారులలో నగ్రగణ్యుడు అన్నమయ్య. పదునైదవ శతాబ్దమున ఆంధ్రదేశముననే గాక యావద్భారతదేశమునను భక్తకవులు, వాగ్గేయకారులు తమ సాహిత్య సంగీతములతో వాగ్దేవి నర్చించి తరించిరి. అట్టివారిలో పెన్నదగిన వాడు పదకవితామహుడు సంకీర్తన లక్షణకర్తయైన తాళ్ళపాక అన్నమయ్య.

ప్రాచీనాంధ్రవాఙ్మయమంతయు తాళపత్రములలో నిక్షిప్తమై యుండ తాళ్ళపాకవారి సాహిత్యము మాత్రము తామ్రపత్రములపై నిలిచియుండుట వీరి దూరదృష్టికి నిదర్శనము. సాధారణముగా గృహనామములతోనో గ్రంథనామములతోనో, బిరుదులతోనో ప్రసిద్ధి నందిన కవులు సాహిత్యచరిత్రలో గలరు. కానీ గ్రామనామముతో విశిష్టత నందిన ఘనత తాళ్లపాక అన్నమయ్య కుటుంబమునకే దక్కినదన్న అతిశయోక్తిగాదేమో!

అన్నమయ్య ఆనందనిలయుని నందకాంశమున అవతరించిన కారణజన్ముడు. "అన్నం బ్రహ్మేతివ్యజానాత్" అని శ్రుతి. అన్నమును బ్రహ్మముగా చెప్పుటచే నామధేయమునందే వేదాంతార్థము ద్యోతకమగుచున్న అన్నమయ్య సార్థకనామధేయుడు. దీనినిబట్టి వేదములు, ఉపనిషత్తులు, పురాణేతిహాసముల సారమును భక్తిసంకీర్తనలతో

మేళవించి గానముచేసి సామాన్య ప్రజానీకమునకు వారి భాషలో బ్రహ్మజ్ఞానమును సులభతరముగా సూచించుమార్గదర్శి అన్నమయ్య అని చెప్పుట సాహసోక్తి కానేరదు. వెన్నుని వరముచే నాతనికి విద్య లన్నియు జిహ్వారంగసీమ తము దామే సొచ్చి నర్తనమాడ దొడగినవి. ఆ పిన్న ప్రాయముననే ఆ బాలుడు ఆడిన మాటెల్ల నమృత కావ్యముగ పాడిన పాటెల్ల బరమగానముగ కాజొచ్చినవి. అట్టి బాలుడైన అన్నమయ్యకు ఇంటివారలు పనులు జెప్పుచుండిరి. ఒకనాడీ బాలుని కసవు దెమ్మని పంపిరి. చేతులు గడ్డికోయుచున్నను చిత్తము మాత్రము తిరువేంకటాద్రిపై నుండెను. ఆ యేమఱుపాటున వేలికి గాయమై నెత్తురు కారసాగెను, అన్నమయ్య జీవితమున ఇది యొక ముఖ్యమైన మలుపు. అన్నమయ్య లోక సామాన్యుడైన బాలుడుగానందున "ఎన్నటి చుట్టంబు లిటువంటి వారలెన్నటి బంధుండ నేను వారలకని" తలపోసి తిరుమల జేరిన తాత్త్వికుడు. అన్నమయ్య వేదాంతధోరణికి పరిస్థితుల ప్రాబల్యముకూడ కొంత తోడ్పినది.

అన్నమయ్య రససిద్ధిని పొందిన కవీశ్వరుడు. తాను చెప్పదలచిన విషయాలకు విస్తృత ప్రచారం కావాలి. సులభంగా పాడుకొనగల రీతిలో భాష ఉండాలి. కావ్యభాష అన్నమాచార్యులకు తెలియకకాగు. తాను సామాన్య ప్రజలకు చెప్పాలి. వారు నిరక్షరాస్యులు. చెప్పాల్సిన విషయమా వేదాంతం కనుక వారి భాషలో చెప్పాలి. ఇలా చేయడం ఉత్తమ కవుల లక్షణం. అన్నమయ్య ముప్పదిరెండువేల సంకీర్తనలను రచించిగానము చేయడంలోని అంతరార్థము గమనార్హము. అన్నమయ్య నవవిధ భక్తిమార్గము లలో సంకీర్తన మార్గమునకు ప్రాధాన్యమిచ్చి తరించినవాడు.

కలియుగమున సంకీర్తన మార్గమే తరుణోపాయమని శాస్త్రము. బ్రహ్మ నారదున కుపదేశించిన కలిసంతరణ మహామంత్రమునందలి అక్షరములు ముప్పదిరెండు అన్నమయ్య సంకీర్తనములుకూడ ముప్పయిరెండువేలు. తన సంగీత సాహిత్య కళలచే కొండలలో నెలకొన్న కోనేటిరాయని కైవసము చేసికొన్న కళాతపస్వి. ఇతడు సారసనేత్రుని కీర్తించిన సంకీర్తనములు ఆధ్యాత్మ-శృంగారములని ద్వివిధము, ఆధ్యాత్మ సంకీర్తనములు వేదాంతసంబంధులు. సంకీర్తనములు శృంగారములయినను వానియందంతర్వాహినిగా భక్తిభావన తొణికిసలాడుచుండును.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి గారు తొలిసారిగ సంకీర్తన భండారము నుండి తాళ్ళపాక వారి సంకీర్తనల రాగిరేకులను తరలించి వానికి ప్రతికలను వ్రాయించినవారు. తాళ్ళపాకకవుల సేవాకైంక-ర్యములను జీవిత విశేషములను రచనలను శాసనస్థమైన ఆధారము-లతో నిరూపించి కళాప్రపంచమునకు నివేదించినవారు. వీరి తిరుమల తిరుపతి దేవస్థానముల శాసనముల నివేదిక అమూల్యమైనది. అది పరిశోధకుల పాలిటి కల్పవృక్షము.

అన్నమయ్య రచనలను సారస్వత సేవను లోకము గుర్తించు-నట్లుగా అవిరళకృషితో విశేష ప్రచారము గావించిన మహామనిషి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు. వీరు రచించిన "అన్నమాచార్య చరిత్రపీఠిక" వలన అన్నమయ్య సాహిత్యమునందలి ప్రధానాంశ-ములు సువ్యక్తములైనవి.

తండ్రిగారు తలపెట్టిన తాళ్ళపాక అన్నమయ్య సాహిత్యసాగర మథనమున ఎన్నియో అమూల్యములైన మణులను పిహెచ్. డి.,

సిద్ధాంత వ్యాసరూపముతో సాహితీ లోకమున కందించిన ఘనత శ్రీ వేటూరి ఆనందమూర్తి గారికి దక్కినది.

ఇట్టి విశిష్టసాహిత్యమునకు సంబంధించి కవి పండితవిమర్శకులు వెలిబుచ్చిన విషయములు పరిశీలింపదగినవి.

ఒక వ్యక్తి సమకాలీనుల పొగడ్తలందుట అరుదు. కాని అన్నమయ్య సాళ్వ నరసింహరాయల ప్రాపకము నందుంటయేగాక వినుతికెక్కుటగూడ గుర్తింపదగిన అంశము.

సాళ్వ నరసింహరాయుడు :

తవిలి యెన్నిన గాళిదాసాదులైన
కవులందు జిక్కిన కవులందు నిట్టి
కవితయు శృంగార భావంబు
వివరింప గంటిమే వింటిమే మున్న
కన్న విన్నవిగావు గదర యీ పదము
లన్నయార్యునివి మోహనమూర్తులు[2]

ఆంధ్రవాఙ్మయమున గల కవిపండిత కుటుంబములలో తాళ్ళపాక కుటుంబమొకటి ఆ కుటుంబము వారు అన్నమయ్యను శ్లాఘించిన తీరు గుర్తింపదగిన మరొక అంశము.

పెద తిరుమలాచార్యుడు :

సురలకు నరులకు సొరిది వినవిన
అరుదు తాళ్ళపాక అన్నమయ్య పదములు
చక్కెరలై చవిచూపి జాలై తావిచల్లి
నక్కజపు మాతు వజ్రాలై మెఱసేని
నిక్కుటద్దములై మా నిలువునీడలు చూపి

నక్కర తాళ్లపాకన్నమయ్య పదములు
వన్నెలై పైపై ఖూసీ గ్రపంబై చలువరేచీ
మిన్నగల ముత్యములై మెయినిండీని
వెన్నుబలములై మావెంట వెంట దిరిగిని
అన్నిట తాళ్ళపాక అన్నమయ్య పదములు
నెట్టన వేదాంతములై నిత్యములై పొడచూపి
పుట్టుకతోనె గురుషులై బోధించీని
గట్టి వరాలిచ్చే శ్రీ వెంకటనాథుని మెప్పించీ
నట్టే తాళ్లపాక అన్నమయ్య పదములు[3]

చిన తిరుమలాచార్యుడు :

అప్పని వరప్రసాది అన్నమయ్యా
అప్పనము మాకె కలడన్నమయ్యా
అంతటికి నేలికైన ఆదినారాయణు దన
యంతరంగాన నిలిపి నన్నమయ్యా
సంతసాన జెలువొందె సనకస నందనాదు
లంతటి వాడు తాళ్లపాకన్నమయ్యా
బిరుదు టెక్కెములుగా బెక్కు సంకీర్తనములు
హరిమీద విన్నవించె నన్నమయ్యా
విరివి గలిగినట్టి వేదముల యర్థమెల్లా
అరసి తెలిపినాడు అన్నమయ్యా
అందమైన రామానుజాచార్య మతమున
అందుకొని నిలిచి నాడన్నమయ్యా
విందువలె మాకును శ్రీ వేంకటనాథునిచ్చె
అందరిలో దాళ్ళపాక అన్నమయ్యా (16-23)

వేంకటేశ్వర భక్తురాలు విదుషీమణి తరిగొండ వెంగమాంబ పూర్వకవి స్తుతియందు నన్నయ తిక్కనాదులతోబాటు అన్నమయ్యను స్తుతించుట విశేషాంశము.

తరిగొండ వెంగమాంబ :

ఆది కవీశ్వరుండైన వాల్మీకికి వ్యాసమౌనికి గాలిదాస కవికి నదిగాక వరలబ్ధ మన్నమాచార్యున కాంధ్రభాషా కవిత్వాఢ్యులగుచు దనరు నన్నయకు దిక్కన సోమయాజికి బోతరాజునకు సునీతులయిన కవులకు బండితాగ్రగణ్యులకుపౌరాణికులకును భక్తిని మ్రొక్కుకొనుచు నేను.[4]

శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులు :

"తెనుగు పదములను జోడించుటలో తిక్కనకు కుడిచేయి అన్నమయ్య. భావనా ప్రపంచములో విశృంఖలముగా దిరుగాడు నన్నమాచార్యులను దిక్కన్న తేరిగూడ చూడలేదు. అతని చేతిలో భాష మైనమువలె వంగును. ఆ కవి యొక్కొక్క భావమొక్కొక్క నందనవనము. అన్నమయ్యలో కవిత్వమునువెదకుట సముద్రమున కేతమెత్తుట. అది సర్వాంగీణమైన చక్కెరబొమ్మ. ఎక్కడ తీపుగా నుండదు. ఒక్కొక్కసారి ఒక్కొక్క గంధర్వుడు భూలోకమున నవతరించును. అన్నమయ్య అట్టి గంధర్వుడు.

వాస్తవమున కన్నమయ్య సంతరించుకొన్న సామగ్రియంతయు కావ్యకర్త కుండవలసినది. చేసినది పదరచన. కావ్యకర్త గావలసినవాడు పదకర్తయైనాడు. అతడు చేసిన తప్పటడుగు మన భాగ్యమైనది. లేకున్న అన్నమయ్యగూడ ఒక నాచన సోమనాథుడై యుండెడివాడు. ఆ బిరుదులు లేపుగాని అతనివలెనే

యితడును "సాహిత్య రసపోషణుడు" సంవిధానభూషణుడు, సకల భాషా చక్రవర్తి.[5]

శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ :

"అదొక సారస్వత క్షీర సముద్రం. కావ్యమూలధర్మమైన భావార్ణవంలో శైలిలో భావవైవిధ్యంలో రాశిలో అన్నమాచార్యుని రచనను మించినది ఆంధ్రవాఙ్మయంలో ఇంకొక్కటిలేదు.[6]

డా॥ దాశరథి :

అభ్యుదయవాది అన్నమయ్య

ప్రజలకు సన్నిహితంగా వెళ్లి ప్రజల భాషలో పదాలు వ్రాసిన అన్నమయ్య పదిహేనవ శతాబ్దంలోనే గొప్ప ప్రజాకవి అయినాడు. జీవద్భాషలో కవితచెప్పడం ఆయన తెలుగువారికి నేర్పాడేమో!ఆనాడు నన్నయ్య ఆతరువాత అన్నమయ్య సాహిత్యరంగంలో విప్లవకారులు సంస్కృతములో తప్ప తెలుగులో వ్రాస్తే అది కవితే కాదు అనుకునే రోజుల్లో ప్రజలభాషలో మాత్రాచ్ఛందస్సులో రచనలు చేసి పద-కవితాపితామహుడైనాడు. దేశభాషవైపు దృష్టిసారించిన నన్నయను అన్నమయ్యను తెలుగుజాతి మరువబోదు. నరస్తుతి వైముఖ్యము, భగవత్‌స్తుతి ప్రాముఖ్యమువలన అన్నమయ్య నిస్వార్థజీవిఅయినాడు ప్రగతిశీల కవి అయినాడు.[7]

ఆరుద్ర :

"వైష్ణవాన్ని బమ్మెర పోతురాజుగారు పద్యకావ్యాలలో రచిస్తే అన్నమయ్య పదకవిత్వంగా రూపొందించారు. విశిష్టాద్వైతాన్ని మతంగా స్వీకరించినందువల్లనే అన్నమయ్య ఈ సాహసాన్ని చేశారు. ఏమంటే అనాటికే పదకవిత్వమంటే పండితులకు ఊసడింపు. తెలుగు

పండితులు ఏమనుకొన్నా సరే ద్రావిడ వేదంతో తమిళ కవిత్వంతో ప్రత్యక్ష సంబంధమును విశిష్టాద్వైతాన్ని స్వీకరించిన అన్నమయ్య ఆ భాషలోని మధురభక్తినంతా అనుభవించి తత్తుల్యమైన గేయాలను తెలుగులో వ్రాయాలనుకొని ప్రపంచంలోని ఏమొదటిరకం కవిత్వానికి తీసిపోని రచనలు చేశారు.

తమిళంలో కవిత్వమంటే పాటలే. వాటికి సాహిత్య గౌరవముంది. అన్నమయ్య సంకీర్తనలను ఉత్తమసాహిత్యం అనకపోతే అనని వాళ్ళదే లోపం.8

డా॥ సి. నారాయణరెడ్డి :

అన్నమయ్య ముప్పదిరెండు వేల కీర్తనలు రాశిపోసిన కృషీవలుడు. ఎంతెంత పలుకున్న గింజలా పదాలు. భావనా క్షేత్రంలో నుంచి ఉబికి వచ్చిన మూలాలుకదా! అందుకే వాటికంత పచేశిమ. నాద ప్రధానంగా ఉండవనసిన గుణమున్న పదాన్ని కవితానిధానంగా మలచిన అన్నమయ్యలో కవియుందా! గాయకుడు ముందా! భక్తుడు ముందా!

కళాత్మకంగా రాగిల్లిన భక్తుడతడు. పదకవితకు కావ్య పట్ట-భద్రతను సంతరించిన మహనీయుడతడు.9

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమున డా॥ కేసర్ల వాణి గారి "అన్నమయ్య పదకవితలలోని అలంకారాల పరిశీలన", డా॥ పొన్నా లీలావతమ్మ గారి "అన్నమయ్య పదకవితల్లో జానపదగేయఘటితులు" డా॥ చిట్రాజు గోవిందరాజు గారి "తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవవిశేషాలు", డా॥ ఉమాదేవి గారి "అన్నమయ్య – కవి సమయములు", డా॥ దానెట్టి శివప్ప గారి "తాళ్ళపాక అన్నమయ్య

సాహిత్యంలో తెలుగునాడు", డా॥ జె. మునిరత్నంగారి"అన్నమయ్య-ఆళ్వారుల తులనాత్మక పరిశీలన", హిందీ భాషయందు డా॥ యం. సంగమేశం గారి "అన్నమయ్య ఔర్ సూర్‌దాసు సామాజిక్ జీవన్" డా॥ యం. నాగరత్నమ్మ గారి "అన్నమయ్య-సూరదాసుల ప్రేమ మాధుర్యతత్వములు" అను సిద్ధాంతవ్యాసములు వెలువడినవి.

ఇవేగాక అనంతపురం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయము, గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయము, వాల్తేరు ఆంధ్ర విశ్వ-విద్యాలయము, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయము, మదరాసు విశ్వవిద్యాలయములందు తాళ్ళపాక సాహిత్యమును గూర్చిన పరిశోధన వేగము పుంజుకొనినది.

వ్యక్తిగతముగ ఆచార్య కె. సర్వోత్తమరావు గారు (తిరుపతి) అన్నమయ్య సంస్కృత సంకీర్తనములపై ప్రత్యేకాధ్యయనము చేయుచున్నారు. వీరు "అన్నమయ్య హనుత్సంకీర్తనలు", "అన్నమయ్య-త్యాగయ్య" అనుపొత్తములను సైతము వెలయించిరి. జూలుకంటి బాలసుబ్రహ్మణ్యముగారు (తిరుపతి), డా॥ జి. దామోదర నాయుడు గారు (తిరుపతి) మొదలగు వారుకూడ తులనాత్మక చారిత్రాత్మక పరిశోధనాత్మక వ్యాసములను ప్రచురించిరి. ఈ రంగమున విశాఖపట్టణము, అభినయ్‌ఆర్ట్సుఅకాడమీవారు అన్నమయ్య జయంతి సందర్భమున విడిగా సంచికలు ప్రచురించుట ప్రశంసింప దగిన అంశము.

వీరందరు అన్నమయ్య సాహిత్యమందలి విషయమును వివిధ దృక్కోణములలో వ్యక్తపరచిరి. అన్నమయ్య పదములలోగల వేద శాస్త్ర పౌరాణిక కథల వ్యక్తీకరణమిప్పటివరకు జరుగలేదు. తిరుపతి

నివాసము, చిన్ననాటినుండి తల్లిదండ్రులవలన అన్నమయ్య జోల పాటల వినికి, పరిశోధనా దృష్టితో అన్నమయ్య పదములను జూడ వలయునను ఆకాంక్ష ఈ పరిశోధనకు నేపథ్యము.

ఈ సిద్ధాంతవ్యాసమున ఆరు ప్రకరణములు కలవు.

ప్రథమ ప్రకరణము ప్రస్తావన. ద్వితీయ ప్రకరణమున అన్నమయ్య వైదికత, వేద మంత్రోల్లేఖనము, వేద మంత్రార్థ వివరణము, ఉపనిషదర్థ ప్రతిపాదితములైన సంకీర్తనములు, సర్వోపనిషత్సారమైన భగవద్గీతా వాక్యోల్లేఖనము, గీతా వాక్యార్థ వివరణము వైష్ణవాగమ వైదుష్యము, అద్వైతపరిజ్ఞానము నిరూపితములు. తృతీయ ప్రకరణమున అన్నమయ్యకు గల తర్కమీమాంసా ధర్మ, యోగ, జ్యోతిష, సాంఖ్యశాస్త్రముల పరిచయమును నిరూపించి అతని శాస్త్ర వైదుష్యము వ్యక్తము చేయుట జరిగినది. చతుర్థ ప్రకరణమున అన్నమయ్యకు చతుష్షష్ఠి కళలలో లలితకళలైన సంగీతము, నాట్యము, కవిత్వము, చిత్రలేఖనము, శిల్పము, వాస్తు-కళలయందు గల ప్రత్యేకాభినివేశమును మరియు ఇతర కళల యందునుగల పరిచయము సూచితములు. పంచమ ప్రకరణము అన్నమయ్య లోకజ్ఞతకు సంబంధించినది. ఇందు మానవ మనః ప్రవృత్తులు, మాతృమనస్తత్వము, నాయికా నాయకుల ప్రవృత్తులు, గ్రామీణుల మనః ప్రవృత్తి విశదీకరింపబడినవి. మరియు ధర్మ-బద్ధులైన వారి జీవిత చరితలు-భక్తుల చరితలను పురాణకథలతో ననుసంధించి అన్నమయ్య లోకమున కందించిన సందేశములనుస్పష్టము చేయుట. ఈ ప్రయత్నమున వెల్లడియైన అన్నమయ్య లోకాను విషయ పరిశీలనాసక్తి ఆవిష్కరింపబడినది.

## షష్ఠ ప్రకరణము ఉపసంహారము.

"శ్రుతులై శాస్త్రములై పురాణకథలై సుజ్ఞానసారంబులై
యతిలోకాగమ వీథులై వివిధ మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతిక్రీడా రహస్యంబులై
నుతులై తాళులపాక అన్నయ వచో నూత్నక్రియల్"

సంఖ్యాసూచిక


| | | పుట |
|---|---|---|
| 1. | తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవసంచిక | |
| 2. | అన్నమాచార్య చరిత్రము | 34 |
| 3. | అన్నమాచార్య చరిత్రము పీఠిక | 50 |
| 4. | వేంకటాచలమహాత్మ్యము | (1-10) |
| 5. | తెలుగులో పదకవి | 31, 32, 2 |
| 6. | తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవసంచిక | |
| 7. | తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవసంచిక | |
| 8. | సమగ్రాంధ్ర సాహిత్యము 6వ భాగము | 166 |
| 9. | తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవసంచిక | |

## ద్వితీయ పరిచ్ఛేదము

## 2. అన్నమయ్య ఆధ్యాత్మ విద్యా వైదుష్యము :

"ఆధ్యాత్మ విద్య" అనగానేమో తెలిసికొనుటకు ముందు ఆధ్యాత్మ శబ్దమునకు వివిధ నిఘంటుకారుల నిర్వచనములను పరిశీలించుట సమంజసము.

అమరకోశము :

"సూక్ష్మమధ్యాత్మమపి" సూక్ష్మశబ్దము పరమాత్మకును, అపి శబ్దమువలన స్వల్పమైన దానికిని పేరు. "సూచ్యత ఇతి సూక్ష్మమ్" సూచింపబడునవి.

ఆంధ్రశబ్దరత్నాకరము : పరబ్రహ్మము, ఆధ్యాత్మ విద్య - బ్రహ్మజ్ఞానము, వేదాంతవిద్య

Apte : The Supreme Spirit or The relation between the supreme and the individual soul.

"అక్షరం బ్రహ్మ పరమం స్వభావోధ్యాత్మముచ్యతే" భ.గీ 8|3

స్వస్యైవ బ్రహ్మణః ఏవాంశతయా జీవస్వరూపేణ భావః భవనం స ఏవ ఆత్మానం దేహమధికృత్య భోక్తృత్వేన వర్తమానః ఆధ్యాత్మశబ్దేన ఉచ్యతే" (శ్రీధరీయం)

అధ్యాత్మవిద్య :

Knowledge of the supreme spirit or Theosphical or Metaphysical knowledge (The doctrines taught by the upanisads bc)

విద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ఆధ్యాత్మ విద్యా న్యాయ వైశేషిక మతే దేహభిన్నత్వేన సాంఖ్యాదిమతే ప్రకృతి భిన్నత్వేన ఆత్మనః స్వరూపాదితా, వేదాంతి మతేతు బ్రహ్మ అభిన్నత్వేన ఇతి భేదః సర్వేషాం మతేఽపి ఆత్మతత్వ జ్ఞానరూపత్వాత్ తస్యాః ఆధ్యాత్మవిద్యాత్మమ్ త్రయీ విగ్రహవత్యేవసమం ఆధ్యాత్మ విద్యయా_

అతుల వేదాంతశాస్త్ర మహాంబురాశి
ద్రచ్చి పుచ్చిన నవనీత మిచ్చితిని"।

అని వ్యాసుడు శుకమహర్షికి ఆధ్యాత్మవిద్యను గూర్చి చెప్పెను.

గీతయందు శ్రీకృష్ణుడు అర్జునునితో_

"సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున ఆధ్యాత్మ
విద్యావిధానాం వాదః ప్రవదతామహమ్" (10-32)

విద్యలలో ఆధ్యాత్మవిద్యయే నేనని యానతిచ్చెను.

మదనుగ్రహాయ పరమం గుహ్య మధ్యాత్మ సంజ్ఞితమ్
యత్త్వయోక్తం వచస్తేనమోహా యం విగతోమమ(భ.గీ.11-1)

కృష్ణుడు అర్జునుని అనుగ్రహించుటకొఱకై పరమరహస్యమైన ఆధ్యాత్మమను శబ్దము నుచ్చరించెను. దానిని విన్నంతనే అర్జునుని అజ్ఞానము పూర్తిగా తొలగినదని అర్జునుడే స్వయముగ నంగీకరించెను ఇట సవ్యసాచి హృదయమందు ప్రత్యక్ష ఫలితము కనిపించెను. దీనినిబట్టి ఆధ్యాత్మవిద్య జనన మరణ దుఃఖములనుండి జీవుని ఉద్ధరించు పరమపావనమైనదని స్పష్టమగుచున్నది.

తాళ్ళపాక వంశజుడయిన చినతిరుమలయ్య కూడ-

"దేహాత్మేశ వివేకో
త్సాహంబును లోక వేద ధర్మా ధర్మా
ద్యూహా సోహంబుగల
యా హరి సంకీర్తనంబులధ్యాత్మంబుల్"సంకీర్తనలక్షణము-61

అని వివరించియున్నాడు.

పై నిర్వచనమువలన ఆధ్యాత్మ విద్య యనగా ఆత్మనుగూర్చిన విద్య, పరమాత్మజ్ఞానము, జ్ఞానహేతువులగు సమస్త వేదములు, శాస్త్రములు విద్యలే. వీనిలో ఆత్మ ప్రతిపాదకమగునది ఆధ్యాత్మ విద్య. పలువిధములైన జ్ఞానములలో ఆత్మజ్ఞానము ముక్తినిచ్చును. కనుక శ్రేష్ఠమైనది. పరతత్వ నిర్ణయముగల బ్రహ్మయే ఆధ్యాత్మ విద్య అని తేలినది.

అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తనలయందు దేహము-జీవాత్మ-పరమాత్మలకును సంబంధించిన విభాగము-వేద ధర్మాధర్మములకు సంబంధించిన వేదాంతచర్చలు ప్రధానము. బ్రహ్మజ్ఞానియైన అన్నమయ్య ఆధ్యాత్మ విద్యావైదుష్యమునకు అతని ఆధ్యాత్మ సంకీర్తనములే నిదర్శనములు.

2.1 వైదుష్యశబ్ద నిర్వచనము :

అన్నమయ్యవైదుష్యమను అంశమును పరిశీలించుటకుముందు వైదుష్యశబ్ద వ్యుత్పత్తిని నిఘంటువుకారుల అభిప్రాయముల పరిశీలించుట సమంజసము.

శబ్దవ్యుత్పత్తి :

వైదుష్యమను మాట సంస్కృతశబ్దము. ఈ శబ్దము "విదజ్ఞానే"

అనుధాతువునుండి ఏర్పడినది. విదధాతువునకు "విదేః శతుః వసుః"2 అనుసూత్రముననుసరించి వసు ప్రత్యయము చేరగా "విద్వాన్" అను రూపము సిద్ధించును. విదుషః భావః అను వర్థమున "యన్" ప్రత్యయము చేరగా "వైదుష్యమ్" అని రూపము. దీని తత్సమరూపమే వైదుష్యము.

నిఘంటుకారుల వివరణము :

అమరకోశము : "వేత్తి సర్వం విద్వాన్" విద్యాన్విదంశ్చ - విద్వచ్ఛబ్దము ఎఱుకగల వానికిని, చకారమువలన ఆత్మజ్ఞునకును విద్వాంసునికిని పేర్లు.

"విద్యానాత్మ విదిప్రాజ్ఞే పండితే చాభిధేయవత్"

శబ్దార్థ కల్పతరువు : విదుషః భావకర్మణోః వైద్యుషమ్ పాండిత్యము.

Apte : Learning-Wisdom
Sacred knowledge
Holy learning
The scruptures of Hindus

Wilson : Erudition

సంస్కృత శబ్దార్థకౌస్తుభ్ :

శాస్త్రోంకీ తాత్పర్యకో జాన్నేవాలా
విద్వాన్ వ్యక్తి
వహవ్యక్తి జిస్‌మే సత్ అసత్ కా
వివేక్ కర్నేకి శక్తిహో

పై వివరణలనుబట్టి వైదుష్యశబ్దమునకు పాండిత్యమనుట సామాన్యార్థముకాగా ఆత్మజ్ఞానము విశేషార్థమగుచున్నది. ఇంతేగాక శాస్త్రజ్ఞానము నెఱింగి సత్తు అసత్తుల వివేచనాశక్తి కలవాడు పండితు-

డనియు, పాండిత్యమనగా పరతత్వ వేతృత్వమనియు అర్థములు స్పష్టమగుచున్నవి. ఈ యభిప్రాయమునే కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు–

"పాండిత్యమనగా ముముక్షువుయొక్క జ్ఞానము.
వేదాంతములను జరుపుట తెలిసికొనుట[3] అని స్పష్టముచేసిరి.

తాళ్ళపాక అన్నమయ్య ఆధ్యాత్మసంకీర్తనములలో ఈవిషయమునే–

వేదార్థము దప్ప దెలిసిన విద్వాంసుని వంటిది
పాదుగ జదువక తర్కించబోవు పాండిత్యమువంటిది. (2–320)

అని ప్రయోగించెను. ఈ కారణమువలన వేదార్థముతెలియుట వైదుష్యమని స్పష్టమగుచున్నది.

2.2 అన్నమయ్య వైదికత :

వైదికత అను పదమునకు అర్థమును దెలిసికొనుటకు ముందు "వైదికుడు" అనుశబ్దమున కర్థము నెరుంగుట సమంజసము.

శబ్దరత్నాకరము – వేదము తెలిసిన బ్రాహ్మణుడు.

**Apte : A brahman well-versed in the vedas**
**scruptutal character or origin**

పై నిర్వచనముల ననుసరించి వైదికుడనగా వేదాధ్యయన సంపన్నుడగు బ్రాహ్మణుడని తెలియుచున్నది. వైదికత యనగా వైదికభక్తిపరమైన కర్మలకని యర్థము. వైదికభక్తి యని యొక–టున్నది. లౌకిక–వైదిక–ఆధ్యాత్మకాది భక్తిభేదములను పద్మపురాణం చెప్పినది. అందు వైదికభక్తి యనగా....

సంహితాధ్యయ నాది ప్రశస్త పాఠ
ముల యజుస్సామ ఋగవ్యములను హవ్య
హోమ కర్మంబులను శ్లాఘ్యచుందునట్టి
భక్తిపరగును వైదికభక్తి నాగ (పాతాళఖండము.)

హవ్య హోమ కర్మలనగా దేవతా ప్రీత్యర్థము చేయబడు యజ్ఞము. సంహితాధ్యయనము ఋగ్యజు సామాది మంత్రజపము దేవతా ప్రీత్యర్థము చేయబడు కర్మ. ఇవన్నియు వైదికభక్తిలోనివి. వైదిక మార్గనిష్టమైన యజ్ఞయాగాది క్రియావర్తనముకలిగి జ్ఞానమయమైన చిత్తమును పరమేశ్వరా యత్తము చేయుట వైదికత.[4]

అన్నమయ్య వైదిక మతానురక్తిని ప్రధానముగా ఐదు కారణములచే నిరూపించవ వచ్చును.

1. అన్నమయ్య నందవరీక బ్రాహ్మణ వంశజుడు. నంద-వరీకులు-ఋగ్వేదులు-స్మార్తులు. స్మార్తులనగా స్మృత్యుక్త ధర్మము నాచరించువారు వేదవిహితములగు ప్రవృత్తి-నివృత్తి మార్గధర్మముల ననుష్ఠించు బ్రాహ్మణులు.

2. అన్నమయ్య పితామహుడు :

పంచిన చోటెల్ల బదమును గ్రమము
కొంచిక కతడు గ్రక్కున జెప్పి మఱియు
క్రమ-శిఖ-జటయు-వర్ణ క్రమసరణి
బ్రమయక నిజవెద పాఠంబు నలిపిన ఘనుడు.[5]

3. అన్నమయ్య తండ్రి నారాయణసూరి మహాత్ముడు. కారణ జన్ముడైన తనయునకు అగమోక్త ప్రకారమున జాతకర్మము, నామ కరణములు గావించెను. ఇవి గృహ్యసూత్రాదులలో విధించిన స్మార్త

సంస్కారములు. ఈ జాతకర్మ నామకరణ సంస్కారము ఆధ్యాత్మిక సాధనకు తొలిమెట్టు. ఉపనయన సంస్కారము మలిమెట్టు.

4. అచ్యుతుడే అన్నమయ్యకు స్వప్నమున సాక్షాత్కరించి—

"తెల్లంబుగా దేహదేహి భావనమున
నెల్ల వస్తువులును నీవెకా దలచి
పరచింత లుడిగి నాపైనె విన్యస్త
భరుడవై యుండ శుభంబు లన్నియును
నన ఘాత్మ నిను జెందునని వరంబిచ్చెను

5. అన్నమయ్య—

మువ్వంక వేదములను ముద్దు మాటలాత నేర్చె
యెవ్వరూ గొంత నేర్ప నేటికే వీనికి (2-387)

అని మూడువిధములైన వేదములు పలికెను. ఇందలి అంతర్థార మీ క్రింది విధముగ తెలియనగును.

"ఇతి వేదాస్త్రయస్త్రయీ"అని అమరము. వేదమునకు"త్రయీ" అని వ్యవహారము కలదు. ఋగ్యజు సామ వేదములు మూడింటికి మాత్రమే "త్రయీ" అనిపేరు. వేదములందు జ్ఞానము - కర్మము - ఉపాసన యను మూడు కొండలును, మూడు విద్యలును వర్ణింప బడును. కనుక వేదములకు త్రైవిద్యలని పేరు. 1, (1-1-4-3) శతపథబ్రాహ్మణము. "సైషాత్రయీ విద్యా యజ్ఞః" అని త్రయీ విద్య అనగా యజ్ఞమని అర్థము. అప్పుడు త్రైవిద్యాః అనుదానికి యజ్ఞములు చేయు వారనిగాని, వీటిచే విధింపబడిన కర్మకాండను చేయువారు, చేయుంచు వారని యర్థము.

నీ కథామృతము నిరత సేవన నాకు

చేకొనుట సకలసంసేవనంబటు గాన"
ఇదియె వేదసంహిత మంత్రరాజము నాకు నేప్రొద్దు
నిదియె వేదసంహిత పాఠము
యిదియె బహుశాస్త్ర మెల్ల జదువుట నాకు
నిదియె సంధ్య నాకిదియ జపమటుగాన"
యిదియె బ్రాహ్మవిద్యోపదేశము నాకు
నిదియె వుపనిషద్వాక్య పద్ధతి గాన
యిదియె తలప బరహిత కర్మము. (1-54)

శంకరాచార్యులు :

"బ్రహ్మనుగూర్చి విచారము సల్పునవి యగుటచేతను, బ్రహ్మ యొక్క సద్భావమును (అస్తిత్వమును) నిరూపించినవి యగుటచేతను బ్రహ్మజ్ఞాన సాధనము లగుటచేతను, ఆత్మకు బ్రహ్మాధీనత్వ ప్రాప్తి సాధనములు లేక బ్రహ్మత్వ ప్రాప్తి సాధనము లగుటచేతను ఋగాది గ్రంథరాశికి వేదము అను పేరు సార్థకము."

అమరకోశము :

విదంత్యనేన ధర్మాధర్మావితి వేదః "వేదజ్ఞానే" దీనిచేత ధర్మాధర్మముల నెఱుగుదురు. శ్రూయతే ధర్మాధర్మాదిక మన యేతి శ్రుతిః శ్రు-శ్రవణే దీనిచేత ధర్మాధర్మములు వినబడును. "ఆమ్నాయతే పారంపర్యేణేత్యామ్నాయః" "మ్నా-అభ్యానే" పారంపర్యముచేత నభ్యసింపబడునది.

ఆప్టే : Sacred knowledge

పై నిర్వచనములవలన తెలిసిన యంశములు—

వేదములు శబ్ద తరంగరూపములై విశ్వమంతయు వ్యాపించి

గురుశిష్య పరంపరగా నిలిచియున్నవి. బ్రహ్మజ్ఞానమును కలిగించునవి. మరియు హరివంశమునందును-కోను నామ నయో వేదత్వాం వినాసాంప్రతం పదః (3-75-19), భారతము-భీష్మ పర్వాంతర్గత విష్ణు సహస్రనామములందు "వేదో వేదవ్యంగ్యో వేదాంగో వేద విత్కవిః" వేదశబ్దము పరమేశ్వరపరముగా ప్రయోగము. ఆగమోక్తమీ హరి కైంకర్యము (8-258), వేదమంత్రముల పూజావిధి సేసేమా (10-45) పై సంకీర్తనములు అన్నమయ్య వైదికమార్గ నిష్టమైన పూజావిధానమును, తన చిత్తమును పరమేశ్వరాయత్తముచేయుటను సూచించుచున్నవి.

వంశ పారంపర్యముగా వచ్చిన శుద్ధవైదికత్వము, పితృపితామహుల వైదిక కార్యాసక్తి, వేదవిహితమైన జాతకర్మ - నామకరణ- ఉపనయనములవలన - సంస్కారము - యోగీంద్రునివలె భావించు ఆత్మజ్ఞానము-అచ్యుతుడిచ్చిన వరము - తాను స్వయముగా స్వామి నర్చించిన విధానములు అన్నమయ్య వైదికతకు నేపథ్యము.

2.2.1 వేదవైదుష్యము :

వేదశబ్ద నిర్వచనము

వేదమునందుగల నిర్వచనములే వేద శబ్దార్థ నిర్ణయమునకు ప్రమాణము. బృహదారణ్యకోపనిషత్తు "అస్య మహతోభూతస్య నిశ్వసితం యదృగ్వేదః (2-4-10) అని పరమపురుషుని నిశ్వాసమే వేద-మని నిర్ణయించినది.

"అర్థకామములకు వశులై సంసార చక్రమున పరిభ్రమించు జీవుల నుద్ధరించుటకై ప్రవృత్తి రూపధర్మము నుపదేశించుట కవ-తరించిన సనాతనశాస్త్రము వేదము. మానవునకు దివ్యత్వమును

సిద్ధింప జేయు నివృత్తి ధర్మము నుపదేశించు సనాతన శాస్త్రము వేదము." (మనుస్మృతి 12-88 నుండి 91, 94)

ఇతి వేదాస్త్రయ స్త్రయీ-అమరకోశము

యజ్ఞాత్ ఋచః సామాని జజ్ఞిరే
యజుస్తస్మాదజాయత (ఋగ్వేదము 10-90-7)
త్రయో వేదా అజాయన్త ఋగ్వేద వనాగ్నే రజాయత
యజుర్వేదో వాయోః సామవేద ఆదిత్యాత్
త్రయ్యావిద్య యేతి బ్రూయుత్
(ఐతరేయ బ్రాహ్మణము 5-32-33)

యం ఋషయః త్రయో విదుః ఋచః సామాని
యజాంషి (తైత్తిరీయ బ్రాహ్మణము 1-2-1-26)
షట్త్రింశ దాబ్దికం చర్యం గురౌ త్రై వేదికం వ్రతం
(మనుస్మతి 3-1)

ఇట్లు కోశ, శ్రుతి, శ్రౌత సూత్రస్మృతి ప్రామాణ్యములవలన ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదములని వేదసంఖ్య త్రయీ అని సూచితము.

అస్య మహతోభూతస్య నిశ్వసిత మేతద్యదృగ్వేదో
యజుర్వేదః సామవేదోఽథర్వాంగిరసః
(బృహదారణ్యకోపనిషత్తు 2-4-10)

అని బృహదారణ్యకోపనిషత్తు నాలుగనినది.

ప్రాచీనకాలము నుండియు వేదములు నాలుగని నిర్ధారితము. ఋగ్వేదము-యజుర్వేదము - సామవేదము-అథర్వణ వేదములను నీ

చతుర్వేదముల సంఖ్యయు మనకు వైదికవాఙ్మయమువలననే తెలియుచున్నది.

అన్నమయ్య వేదవైదుష్యమును వేద మంత్రోల్లేఖనము, వేద మంత్రార్థ వివరణము అని రెండు విధములుగా వర్గీకరింప వచ్చును.

2.2.1.1 వేద మంత్రోల్లేఖనము :

సకల వేదములను సంకీర్తనలుగా జేసిన ఘనుడు అన్నమాచార్యుడు. వేదములను పదములుగా రచించునపుడు శైలికూడ వేద సన్నిహితముగా సాగుట తప్పదు. పదకవితా పితామహుడైన అన్నమయ్య ఈరహస్యము నెరింగినవాడు కనుక వేదమంత్రములను కొన్ని స్థలములలో యధాతధముగా గ్రహించెను. వైదికములైన మంత్రముల కర్థములను వివరించక సూటిగా విషయ వివేచన గావించెను.

ద్వాసువర్ణ

నిండిన యీ జీవులు నీవే యన వెఱతును
దండనే బద్ధులు వీరు ద్వాసువర్ణ వున్నది గాన
మెండగు యీ జీవులను మీరు గారన వెఱతును
వుండెడి వీరలు నిత్యులు.... .... (2-121)

పై సంకీర్తనయందలి "ద్వాసువర్ణ" యను మంత్రము ఋగ్వేదము నందుకలదు.

ద్వాసువర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్నన్యో అభిచాక శీతి
(ఋగ్వేదము 1-164-20)

వైదికమైన ఈ మంత్రమును అన్నమయ్య సంపూర్ణముగా వివరించలేదు. ఇది జీవునికి దేవునకుగల సంబంధమును సూచించును.

హరి సోదరుల్ మంత్ర ప్రభావము నిట్లు చెప్పిరి—

ఉపకారకత్వా దలంకారః సప్తమాంగ మితి యాయా వరీయః
ఋతేచ తత్స్వరూప పరిజ్ఞానాత్ వేదార్థా నవగతిః

యథా ద్వా సువర్ణా సయుజా సఖాయ అని రాజశేఖరుడు కావ్య మీమాంసయందు ఉదాహరించెను. మరియు ఈమంత్రము వేదముల యొక్క నిత్యత్వమును నిరూపించుచున్నది. దీనికికొక నిదర్శనము—

ఈజిప్టునందు దొరికిన శాసనములలో మిత్రావరుణులగూర్చిన ప్రసక్తి మధ్యధరా సముద్ర ప్రాంత దేశమునందలి వైదిక విజ్ఞాన వ్యాప్తిని సూచించుచున్నది. మహెంజోదారోలో లభించిన పురాతన శిల్పములలో నొక వృక్షముమీద రెండుపక్షులుండి యందొకటి పిప్పల ఫలమును దినుచుండ రెండవది యుదాసీనముగ జూచుచున్నట్లు (చూ 1950) సంవత్సరముల్లో ప్రకటించబడిన కళ్యాణ్ పత్రిక సంవత్సరాది సంచిక 137వ పుట) గలదు. కొందరు పురావస్తు శిల్ప శాస్త్రజ్ఞుల ననుసరించి ఈ పక్షుల జంట ఋగ్వేదమునందు నిరూపింపబడిన జీవాత్మ పరమాత్మలు బైబిలు పాతనిబంధన Old Testmentలో సృష్ట్యారంభమునకు నిమిత్తమును వివరించుచు నిట్లు చెప్పబడినది. మొదట "ఆదమ్" అను పురుషుడు "ఈవ్" అను స్త్రీయు సృజింపబడిరి. వారిరువురు ఒక చెట్టు క్రింద నుండిరి. ఇట పేర్కొనబడిన చెట్టు జ్ఞాన వృక్షముగా దెలియనగును. వారిలో ఈవ్ (స్త్రీ) నిషేధము నుల్లంఘించి యా ఫలమును దినుటకై మనసు పడెను.

ఉపనిషత్తులు వృక్షమున నున్న యా రెండు పక్షులలో నొకటి ఆత్మ. రెండవది జీవుడు. జీవుడు కర్మఫలభోక్త. ఆత్మ స్వయంజ్యోతి

దాపుడు. కర్తృత్వభోక్తృత్వాది రహితుడు. ఉదాసీనుడు (సాక్షి) అని వివరించినది. బైబిలులో పేర్కొనబడిన "ఆడమ్" శబ్దము యొక్కయు, ఉపనిషత్తులలో పేర్కొనబడిన "ఆత్మ" శబ్దముయొక్క రూప నిష్పత్తికి మూలమైన ధాతువుయొక్క అర్థము సమానము.

కావున ఉపనిషత్ప్రతిపాదితాంశములే పెక్కు వైకల్యముల నొంది Old Testment లోవర్ణింపబడినవని చెప్పవచ్చును. ధాత్వర్థము ననుసరించి "ఈవ్" పదమునకు జీవించుట యని యర్థము.[10]

ద్వాసువర్ణ ప్రసక్తి శ్రీమద్భాగతమునందును కలదు.

అన్నమయ్యపై మంత్రమహిమ నెరింగి దానిని యథాతథము గానే గ్రహించెను.

ఏకాయనో సౌద్విఫల స్త్రిమూలశ్చతూరసః పంచశిష్షడాత్మా
సప్తత్వ గష్ట విటపో నవాక్షో దశచ్ఛదో ద్విఖగోహ్యాది వృక్షః
శ్రీ మద్భాగవతమ్-దశమ. ద్వితీయాధ్యాయము-26

శ్రీకృష్ణ జననమునకు ముందు బ్రహ్మేశానాది దేవగణములు దేవకీ గర్భస్థిత పరమపురుషుని స్తుతించు సందర్భమున చెప్పబడిన ఈ విషయమును పోతన క్రింది విధముగా నాంధ్రీకరించెను.

ప్రకృతి యొక్కటిపాదు ఫలములు
సుఖదుఃఖములు రెండు గుణములు మూడు వేళ్ళు
తగు రసంబులు నాల్గు ధర్మార్థ ముఖరంబు
లాఱు స్వభావము లాశోకమోహాదు లూర్ములుదాతవులొక్కయేడు

పైపొర లెనిమిది ప్రంగలు భూతంబు లైదు బుద్ధియు మహా హంకృతులును రంధ్రములు దొమ్మిదియు గోటరములు

ప్రాణపత్త్రిదశకంబు జీవేశపక్షి యుగము
గలుగు సంసార వృక్షంబు గలుగుజేయ
గావ నడగింప రాజవొక్కరుడ వీవ"॥

'అనాయధానో అసురా అదేవా' :

అదె శరశ్చక్రము లేనట్టి దేవర లేదు
యిదె హరి ముద్రాంకిత మిందే తెలియరో
"అనాయుధా నో అసురా అదేవాం యని
వినోదముగా ఋగ్వేదము దెలిపెడి
సనాతనము విష్ణు చక్రధారణకును
అనాది ప్రమాణమందే తెలియరో ॥అ॥

"యచ్చయింద్రే" యని "యచ్చ సూర్యే యని
అచ్చుగ తుదకెక్కి నది పాడడీ శ్రుతి
ముచ్చట గోవిందుని ముద్రాధారణకు
అచ్చమయిన ప్రమాణమందే తెలియరో (2-485)

అన్నమయ్య పుట్టుకతో స్మార్తుడు. వైష్ణవయుతమైన ఘనవిష్ణువు "వేదమార్గానుసారమున నాతని శంక చక్రాంకితు జేసి రీతిగా బంచ సంస్కృతులు గావించినట్లున్నది. తాను వైష్ణవ మతదీక్షను స్వీక-రించుటకు గల వేద ప్రామాణ్యమును స్పష్టము చేయుచున్నాడు. పై సూక్తము ఋగ్వేదమున నున్నట్లు కవి చెప్పెను.

"నేమి నా తప్త"

"మును నేమిగా తప్త ముద్రాం ధారమేత్తని
వెనువెంట శ్రుతి యదె వెల్ల విరిసేసేని

మొనసి శ్రీవేంకటేశు ముద్రాధారణకు
అనువుగ బ్రమాణ ముందే తెలియదో" (2-485)

అన్నమయ్య తాను చేయించుకున్న తప్త చక్రాంకణమునకు ఒక్క ఋగ్వేద ప్రామాణ్యమేకాక చతుర్వేద ప్రామాణ్యము గలదని పై మంత్రముతో నిరూపించెను. వైష్ణవ మతదీక్షా నియమములు వేదాంత దేశిక రక్షా గ్రంథములలో కలవు. వానిననుసరించి ఋగ్వేదము :-

పవిత్రం తేవితతం బ్రహ్మణస్పతే
ప్రభుర్గాత్రాణి పర్యేషి విశ్వతః
అతప్త తనూర్నత దామో అశ్నుతే
శృతాస ఇద్వహంత స్తత్సమాశత"

యజుర్వేదము : చరణం పవిత్రం పురాణం
యేన పూత స్తరతి దుష్కృతాని
తేన పవిత్రేణ శద్ధేన పూతా
"తిగ్మమాయుధం మరుతామనీకం కస్త
ఇంద్ర ప్రతి వజ్రం దధర్ష
అనాయుధాసో అసురా అదే వాశ్చక్రేణ
తాగ్ం అపవప ఋజీషిన్" (ఋ. 8-96-9)

ఈ మంత్రమునకు ఆంధ్రానువాదము :-

ఓ ఋజీష! యింద్ర! యోపియ దేవుల
చక్ర సదృశమైన శక్తివలన
నవగతాసువులుగ నతి శీఘ్రమొనరించి
వెలుగుమయ్య నీవు విశ్వమందు" 13

ఇచ్చట విష్ణుచక్ర వైశిష్ట్యము ప్రధానము.

యత్ + చ = యచ్చ = ఏదైతే (ఏ చక్రమైతే) ఇంద్రే = ఇంద్రునియందు (గలదో) సూర్యే = సూర్యునియందు (గలదో)

ఈ చక్రము ఇంద్ర సూర్యులయందు గలదని శ్రుతి చెప్పుచున్నది. ఋగ్వేదము దేవతాస్తుతి ప్రధానమైనది. ఇందు ఇంద్రుడు అగ్ని-సూర్యుడు-ఉషస్సు మొదలగు దేవతల స్తుతిగలదు. ఇంద్ర స్తుతి సందర్భమున ఇతడు "సూర్యచక్రాన్ని సర్వదా తిరిగేటట్లు చేశాడని[14] పేర్కొనబడినది. సూర్యస్తుతిసమయమున "ఒకచక్రం"[15] గను "ఇంద్రుడీతని జయించి ఇతని చక్రాన్ని దొంగిలించినట్లు"[16] చెప్పబడినది. ఋగ్వేదకాలమున ఈ చక్రప్రాశస్త్యము ఇంద్ర సూర్యుల కుండినది తరువాత వేదములలో యీ ప్రాశస్త్యము విష్ణువున కబ్బినది.

సామవేదము :- పవిత్ర మీ త్యగ్నిః అగ్నిర్త్వ సహస్రారః

మైత్రావరుణీయశాఖ : సహస్రారో నేమిః నేమినాతప్త తనూః
బ్రహ్మ స్సాయుజ్యం సలోకతామాప్నోతి

అధ్వరణవేదము : చక్రం బిభర్తి వపుషాభి తప్తం బలం
దేవా నామమృత్యస్య విష్ణోః
సపతి నాకందురితా విధూయ
ప్రయాంతి యద్యత యోపితరాగాః[17]

తాపాదీ సంస్కారములు పరమ ప్రమాణము అగు శ్రుతియొక్క సమ్మతిని బొంది యున్నవని అన్నమయ్య సహేతుకముగా నిరూపించెను. దీక్ష యనగా విష్ణు చిహ్నములైన సుదర్శన పాంచజన్యము లను లోహముతో నిర్మించి వాటిని హోమాగ్ని యందు తప్తము చేయ

వలెను. తరువాత తప్త లోహ శంఖ చక్రములతో భుజములపై అంకము లేర్పరచుట. చక్రాంకణ సమయమున....

1. "సుదర్శన మహాజ్వాల కోటిసూర్యసమప్రభ అజ్ఞానాన్ధస్యమే నిత్యం విష్ణోర్మార్గము ప్రదర్శయ."[18] శంఖాంకణసమయమున

2. "పాఞ్చ+జన్య నిజధ్వాన ధ్వస్త పాతకసఞ్చ+య పాహిమాం పాపినం ఘోర సంసారార్ణవ పాతినమ్"[19]

చెప్పబడు పైశ్లోకముల పరమార్థము నెరింగియే అన్నమయ్య జీవితకాలమంతయు దినమునకొక్క సంకీర్తనకు తక్కువ కాకుండ వేలకొలది సంకీర్తనలను రచించెను.

2.2.1.2 వేద మంత్రార్థ వివరణము :

అన్నమయ్య వేదమంత్రములలోని నిగూఢార్థములను గ్రహించిన జ్ఞాని. ఇట్టి మహత్తరశక్తిసంపన్నతకల అన్నమయ్య వేద సారమును గ్రహించి అచ్చటచ్చట వేద మంత్రార్థములను వివరించెను.

ఇదం విష్ణుర్వి చక్రమే త్రేధా నిదదే పదమ్
సమూ ఢ్లోమస్య పాంసురే (ఋగ్వేదము 1-22-17)

"విష్ణుమయం సర్వ"మనే వేదవాక్యమెవ్వనిది విష్ణువు శ్రీవేంకటాద్రి విభుడే ఆ దేవుడు (2-404) త్రివిక్రమరూపుడైన శ్రీ మహావిష్ణువు ఈ జగత్తునంతయు తన పాదములతో మూడు విధములుగా నాక్రమించెను. ధూళిధూసరితమైన విష్ణు పాదములందు భూమి, ఆకాశము, స్వర్గము అనుమూడును ఇమిడియున్నవని శ్రుత్యర్థము. అన్నమయ పై శ్రుత్యర్థమాధారముగా శ్రీమహావిష్ణువుయొక్క సర్వాంతర్యామిత్వమును సూచించెను.

ద్వాసువర్ణ :

ఇన్నిటికి ప్రేరకుడు యీశ్వరుడింతే
వన్ని యీతని దెలిసి బ్రదుకుటే జ్ఞానము

చేతులార జేసేటి చేకొన్న కర్మానకు
ఘాతల గర్తగానంటే కట్టుపడడు
ఆతల నబకముంచినట్టి వేడి చెయ్యంటదు
జాతిదేహము మోచిన సహజమింతే
వాకున నాడిన యట్టి పట్టి వల్లదాలనెల్లా
వాకొని పొరయసంటే తప్పులేలేవు (2-288)

పై సంకీర్తనమునందు "ద్వాసువర్ణ" మంత్రార్థమిమిడియున్నది. చేతులార జేసేటి జేకొన్న కర్మానకు ఘాతలకర్తగానంటే కట్టుపడడు" అనువాక్యమున క్రిందివిధముగా శ్రుత్యర్థమిమిడియున్నది. "అంద మైన రెక్కలుగల పక్షులవంటి ఇద్దరు చేతనులు" అని "ద్వాసువర్ణ" మంత్రమున కర్థము. ఆ పక్షులలో నొకటి జీవాత్మ. మరియొకటి పరమాత్మ. జీవాత్మ కర్మ ఫలభోక్త. పరమాత్మ ఆ సుఖదుఃఖ రూప మైన ఫలములను భుజింపక దేదీప్యమానుడై వెలుగుచుండును. "నిషేధము నుల్లంఘించి ఫలమును దిన్న జీవుని కర్మకు దేవుడు కర్త గాడు." కనుక ఇన్నిటికి ప్రేరకుడైన ఈశ్వరుని దెలిసి బ్రదుకుటే జ్ఞానమని అన్నమయ్య చెప్పెను.

మరియు ఈ ద్వాసువర్ణ శ్రుత్యర్థము మరియొక సంకీర్తన యందును కాననగుచున్నది.

"నీ వెరగనిది లేదు నీ యాజ్ఞమోచితి నింతే
నీవాడ నింతె హరి నేనన జోటేది

కన్నుల కెందైన జూపు కలది స్వభావము
యెన్నగ నాయందు బాపమెంచ జోటేది
విన్నపై చెవులకింపు వినుట స్వభావము
పన్నిన కర్మాలు నన్ను బైకొన జోటేది ॥నీ॥

నాలికకు జవియైతే నములుటే సహజము
నాలి అభోజ్యపు నింద నాకు బనేమి
మూలవాసన గోనేది ముక్కుకు సహజము
జోలి బంధములు నన్ను జుట్టగ జోటేది ॥నీ॥

కాయము కాయము పొంత గరగుటే ఆ గుణము
నేయని చేతలు నాపై జెప్ప జోటేది
యీయెడ శ్రీవేంకటేశ యిన్నిటిలో నన్ను బెట్టి
పాయక నాలో నుందువు పట్టగ జోటేది" (2-398)

జీవుడు శరీరధారి. పరమాత్మ సాక్షి. అనగా జీవుడు చేయు పనులకు పరమాత్మ సాక్షిభూతుడు. "నాలికకు జనియైతే నములుటే సహజము నాలి అభోజ్యపు నింద నాకు బనేమి" అనుచోట చెట్టుపైనున్న జీవాత్మ-పరమాత్మలను పక్షులలో ఒకపక్షి (జీవాత్మ) తినకూడని పండ్లను దినుట, మరియొక పక్షి (జ్ఞానియగుటచే) ఆ పండ్లను దినకుండగనే శోభించు విషయమిట సూచితము. సుఖదుఃఖాదులను ఫలమును జీవుడు అనుభవించును. పరమాత్మ అఫలమును దినక నిర్వికారుడై యుండును అన్నమయ్య వేదవిజ్ఞానమునకిఘట్టమొక మచ్చుతునక.

"అక్షరమ్"

మాయలో మోహమున మరచితి విదే హరి
వేయింటికి వింటే వివేకము

అంతటికి నొడయుడు అఖిల జీవులలోన
అంతర్యామి శ్రీహరి యట
యింటిలో నీకు హిత బంధువులు వేరి
వింత వారెవ్వరు నీకు వివేకమా ॥మా॥

అరయ "నక్షరవాచి" యతడట యిలలోన
బరమ మంత్రాలెపో పలుకులెల్ల
నిరతపు నుతియేది నిందయేది యిందులోన
వెరవెరగవు గాక వివేకమా ॥మా॥

మొదలను నడుమను ముగిసి నర్థములందు
యెదుట శ్రీవేంకటేశుడట
యిది యది యననేల యిచ్ఛా ద్వేషమేల
వెదకుము సమబుద్ధి వివేకమా ॥మా॥ (అధ్యా. 11-46)

అన్నమయ్య ఆదిక్షాంత సమస్త వర్ణ స్వరూపుడైన పరమాత్మయొక్క ఆధికృతను పై కీర్తనయందు సూచించుచున్నాడు. అక్షరము అనగా నాశనముగానిది. ఈ అక్షరశబ్దము పరమాత్మ పరముగా ఋగ్వేదము నందు—

తద్విష్ణోః పరమం పదమ్
ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా (1-164-39)

బృహదారణ్యకోపనిషత్తునందు....

ఏతద్వైత దక్షరస ప్రకాశనేగార్గి (3-9)

ముండకోపనిషత్తునందు....

యే నాక్షరం పురుషం వేదసత్యం (1-2-13)

ప్రయోగింపబడియున్నది. ఈ అక్షరము సర్వరక్షకమైన తత్త్వము. ఆ పరమాత్మయందే సర్వ దేవతలున్నారు. ఋచః అక్షరే అని అనగా ఋక్ప్రతి పాద్యమగు బ్రహ్మమందు అని యర్థము.

తైత్తిరీయారణ్యకము ఈ మంత్రమును ప్రణవపరముగ వ్యాఖ్యానించినది.[20]

అన్నమయ్య వేదోపనిషత్తులలోని అక్షర బ్రహ్మస్వరూపమును సామాన్యుల కందించిన మహాత్ముడు.

"ఆత్మావై పుత్ర నామాసి"

పొందగు నాత్మాపుత్ర నామమను
చందపు వేదమె సరి నిలిపితివి

పుత్రుడు మరుడట పుత్రుడు బ్రహ్మట నీ
పుత్ర పౌత్రులే భువినెల్లా
పుత్రకామేష్టిని బొడమితి దశరధ
పుత్రుడవై యిది పొగడగ నరులు

మనుమడు రుద్రుడు మనుమడు వశిష్టు
మనుమని మనుమలే మహినెల్లా
మనుమడవై యదితిమాన గర్భమున
జనన మంచితివి జగమున కరుదు

యిదే నీ గోత్రంబీ చరాచరం
బెదుట మెరసె నిదే యిహమెల్లా
కదిసిటు శ్రీవేంకట గోత్రంబున
నుదయించి మెరసితో హరి నీవు (అధ్యా. 10-62)

శ్రీమన్నారాయణుని రామావతార జననమునుగూర్చి చెప్పు సందర్భమున వేదమంత్రార్థమును దెలిపెను. ఈ మంత్రవాక్కు అథర్వవేదమున గలదు.

అంగాదంగాత్ సంభవసి
హృదయాత్ అధిజాయసే
ఆత్మావై పుత్ర నామాసి
సజీవ శరదః శతం (అథర్వణవేదము 19-6-8)

పూర్వజన్మలో తండ్రిగా పుట్టినవాడు ఈ జన్మలో కొడుకుగా పుట్టుచున్నాడు. తండ్రి ఆత్మయే పుత్రుడుగా జనించును.

స ఏవ సంభువ నాన్యా భరత్
స ఏవ సంభువనాని పశ్యైత్
పితాసన్న భవత్ పుత్ర ఏషాం
తస్మాద్ వై నాచ్యతే మరమస్తి తేజ.21

కాలము భువనములను పుట్టించుచున్నది. కాలమే తండ్రి కొడుకుగా నగుచున్నది. ఆత్మ పుత్రరూపమగుటకు అన్నమయ్య వేదప్రమాణము జూపెను.

## పురుషసూక్తము

పురుషసూక్తము చతుర్వేదములయందును గలదు. వేదములలో గణపతి, ఇంద్రుడు, వరుణుడు, సూర్యుడు, అగ్ని, రుద్రుడు, బృహస్పతి మొదలగు దేవతలను స్తుతించు మంత్రము లనేకములు కలవు. పురుషసూక్తము మాత్రము ప్రత్యేకించి ఏ దేవతకు సంబంధించిన స్తోత్రముకాదు. ఇది సర్వదేవతా స్వరూపమైన విశ్వరూపమును గూర్చిన స్తోత్రము, చతుర్వేదసారము.

వేదములన్నియు వేదపురుషుని మహిమను గానము చేయుచున్నవి. వేదపురుషుడే నారాయణుడు. భగవద్గీత విశ్వరూప సందర్శనయోగములో "త్వమాది దేవః పురుషః పురాణః (11-38) వర్ణింపబడిన యీ పురుషుని మహిమను తెలియజేయు దివ్యమంత్రమే పురుషసూక్తము.

సహస్ర శీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్
స భూమిమ్ విశ్వతో వృత్వాత్య తిష్ఠద్ దశాంగులమ్ (ఋ. పు.)

పరమాత్ముడవు నీవు పరంజ్యోతివి నీవె
యిరవుగ గంటి వింటి నిదివో నీ రూపము

పెక్కు రోమకూపముల పెనుబ్రహ్మాండాలు పారే
వెక్కసపు నీకు త్రివిక్రమాకృతి యేమి
అక్కడ వేదశ్రుతి యత్యతిష్ఠ దశాంగుల ద్వ
మెక్కువ యని పొగడే నిదివో నీ రూపము (11-61)

అట అన్నమయ్య పురుషసూక్త మంత్రమును యథాతథముగా గ్రహించెను. ఇందు శ్రీమన్నారాయణుని స్థానము సూచితము. దశాంగుల న్యాయమును గూర్చి డా॥ వేదవ్యాసగారి వివరణ....

దశాంగుల న్యాయమని ఈ బ్రహ్మాండ విషయములో ప్రాచీన వ్యాఖ్యానకారులు యింకొక అర్థమునకూడ చెప్పినారు. ఈ బ్రహ్మాండము ఒక అండాకారములో ఏడుపొరలు కలిగిన (సప్తావరణములతో) డిప్ప కలిగి (అండకటాహము) యున్నదని, ఈ సప్తావరణములు ఏవనగా భూమి-అగ్ని-వాయు ఆకాశములు-మనోబుద్ధి-అహంకారములు కలిపి ఏడుపొరలుగా నేర్పడి ఒకదానికంటె పదిరెట్లు ఇంకొకటి వ్యాపించియుండుటయే "దశాంగుల న్యాయమని" చెప్పబడినది.

భూమికంటె దశగుణములు హెచ్చుగా జలము, జలముకంటె శతగుణములుగా అగ్ని, దానికంటె సహస్రగుణములుగా వాయువు, దానికి పదివేలరెట్లు ఆకాశము, దానికి శతసహస్రిక సంఖ్య కలిగిన మహత్తూ బుద్ధి అహంకారములు ఇట్లు ఒకదానికంటె ఒకటి పదిరెట్లుగా నేర్పడియున్నవి. ఇట్లి బ్రహ్మాండ కటాహము పైటకూడ పురుషుడు తానే వ్యాపించి దానిని అధిష్ఠించియున్నాడని చెప్పడమే "అత్యతిష్ఠ ద్దశాంగులం" అన్న మంత్రాని కర్థము.

నారాయణసూక్తము కూడ నిట్లే పరమాత్మ బ్రహ్మజ్యోతి స్వరూపముగ హృదయకుహరము మధ్య వెలుగుచూ నాభికి పది అంగుళములపైన మన శరీరములో ప్రకాశించుచున్నదని తెలుపు చున్నది.[23]

పై వివరణము ననుసరించి విశ్వవ్యాప్తియైన నారాయణుడు భక్తునిపై గల వాత్సల్యముతో దశాంగుల ప్రమాణమైన హృదయ-ములో వెంచేసి యున్నాడని తెలినది.

పురుషసూక్త మంత్రార్థము :

చక్షో సూర్య అజాయతః
బ్రాహ్మణోస్య ముఖమాసీత్
ఊరూ తదస్య యద్వైశ్యః
పద్భ్యాం శూద్రో అజాయతః
ముఖాదింద్రశ్చాగ్నిశ్చ[23]

విశ్వమెల్ల నీ విరాడ్రూపము
శాశ్వత హరి నీ శరణులము

కన్నుల సూర్యుడు కమలాప్తుడు నీ
వెన్నిన మోమున బ్రాహ్మణులు
వున్న తి వైశ్యులు వూరువులందును
యెన్నగ శూద్రులు యిదె పాదముల ॥వి॥

యింద్రాది దేవత లీశాన బ్రహ్మము
నీంద్రు లంగముల నెసగే రదే
సాంద్రలోకములు జఠరంబున నవె
రుద్ర తేజ మదె రోమముల ॥వి॥

కాలము గర్మము గైవల్యంబును
ఆలోమ వెలియునది నీవు
శిలలనాధిప శ్రీవేంకటేశ్వర
కోలు ముందు నిమ గొలిచితిమయ్య (9-241) ॥వి॥

పురుషసూక్తము చతుర్వేదసారమైన వేదపురుషుని గూర్చి చెప్పు చున్నది. అన్నమయ్య సంకీర్తనమందు సర్వదేవతా స్వరూపమైన విరాట్పురుషుని కన్నులనుండి సూర్యుడు, ముఖమునుండి బ్రాహ్మణులు ఊరువులనుండి వైశ్యులు పాదములనుండి శూద్రులు ఏర్పడిరి. ఇంద్రాది దేవత లాయన అంగములందు కల్పింపబడిన విషయము వ్యక్తమగుచున్నది.

"చంద్రమా మనసో జాతః[24]

కోటి మన్మథాకార గోవింద కృష్ణ
పాటించి నీ మహిమలే పరబ్రహ్మము

ఆకాశమువంటి మేన నమరే మూర్తివిగాన
ఆకాశ నదియే నీకు నభిషేకము

మేకాని నీవే నిందు మేఘవర్ణుడవు గాన
నీకు మేఘపుష్పాలే వన్నీరు కావు

చంద్రుడు నీ మనసులో జనించెనటుగాన
చంద్రికలు కవ్రకాపై పరినిండెను
ఇంద్రనీలపు గనుల యిలధరుడవుగాన
తంద్రలేని యీపె చూపి తట్టుపునుగాయును (2-280)

విరాట్పురుషుని మనసునుండి చంద్రుడు జనించెనను శ్రుత్యర్థమే సంకీర్తనయందున్నది. "పురుష ఏ వేదం సర్వం", "యత్పురుషేణ హవిషా", "వేదాహ మేతం పురుషం మహాంతమ్", "బాహూ రాజన్యః కృతః"[26]

పురుషసూక్తము - పురుషుడు విశ్వవ్యాపి యజ్ఞపురుషుడు. చీకటికి అవతల ఆదిత్యవర్ణముతో వెలుగొందుమహానుభావుడు మొదలగు స్తుతులతో ఆ విరాటపురుషుని పేర్కొనుచున్నది. "క్షత్రియులు ఆయన బాహువులనుండి ఏర్పడిరి." ఈమంత్రార్థములను సూచించు సంకీర్తన

పురుషుండని శృతి పొగడెనట
ఆ పురుషుడు నిరాకారమట
విరసవాక్యము లొండొంటికి నివి
వింటే నసంబద్ధములు
మొగమున బ్రాహ్మలు మొలిచిరట ఆ పూరితి
అవయవ రహితుడట
తగు బాహువులను రాజులట, ఆ తత్వమే
యెంచగ శూన్యమట

సగటున తొడలను వైశ్యులట ఆ బ్రహ్మము దేహము బయుటట

అగపడి పాదాల శూద్రులట అతని రూపములేదట

తన వందనమును గలదట దైవము తను జూడ గన్నులులేవట
తన విన్నమును జేయునట అతనికిని వీనులులేవట
తన యిచ్చినదీ నైవేద్యంబట దైవము నోరేలేదట
తన యిచ్చేటి ధూపంబును గలదట దైవము ముక్కును లేదట

అంతా దానే దైవమటా యజ్ఞము లౌరులకు జేయునట
సంతతమును దాపృతంత్రుడటా జపముల వరముల చేకొంటట
చింతింప దానే యోగియటా చేరున మోక్షములేదట
వంతపు శ్రీవేంకటపతి మాయలు పచారించిన విధియట 2-252

"ఇట్టి నాస్తికుల మాట యేమని నమ్మేది దింక
అందుక పురుషసూక్త మర్థము జెప్పుదురు
కందువనప్పటి నిరాకారమందురు." 8-33

ఈ సంకీర్తనలయందు అన్నమయ్య నాస్తికులను నిరసించుట గోచరించును. పురుషసూక్తములో వర్ణింపబడిన పురుషుని శైవులు శివునిగాను, వైష్ణవులు విష్ణువుగాను, సాంఖ్యులు ప్రకృతి పురుషులలో పురుషునిగా వ్యాఖ్యానించుకొనిరి. సాంఖ్యపరమైన పురుషుడు నిరాకారుడు. అన్నమయ్య దీనికి సమాధానము—

"అదె బ్రహ్మము సాకారమౌటకు పురుషసూక్తమెదుట విశ్వరూపము యిది సాక్షి" 8-287 అని పేర్కొనెను.

2.2.2 ఉపనిషద్వైదుష్యము :

ఉపనిషత్తులు చతుర్వేదములలోని సారాంశమును నిరూపించు గ్రంథములు. తత్త్వజ్ఞాన పూర్వకమగు బ్రహ్మజ్ఞానమును పొందు

మార్గములను, వాని ప్రయోజకత్వము ను బోధించు వేదభాగములు జ్ఞానకాండములు, ఉపనిషత్తులు జ్ఞానకాండకు సంబంధించినవి కనుక నివి జ్ఞానమును బోధించును. వేదములలో పేర్కొనబడిన పరమాత్మ, వేదాంతములైన ఉపనిషత్తులచే నిరూపితము. ఇవి వేదములయొక్క అంతిమ భాగము లగుటచే వీనికి వేదాంతములని వ్యవహారము. ఉప నిషత్తులకు వేదశిఖలు - వేదరహస్యములు. అంతరంగికములని నామాంతరములు గలవు.

ప్రస్థానత్రయమునందు ఉపనిషత్తులు మొదటివి. భగవద్గీత బ్రహ్మసూత్రములు తరువాతవి. ఈ మూడింటియందును బ్రహ్మ జ్ఞానము వివరింపబడినది.

ఈ ఉపనిషత్తులలో నూరయెనిమిది ప్రధానములు. వీనిలో ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండ, మాండూక్య, తైత్తిరీయ, ఐత రేయ, ఛాందోగ్య, బృహదారణ్యకోపనిషత్తులను దశోపనిషత్తులే ప్రసిద్ధోపనిషత్తులు. మరియు యోగోపనిషత్తులు, సామాన్యవేదాంతో పనిషత్తులు, సన్యాసోపనిషత్తులు, శైవోపనిషత్తులు, వైష్ణవోపనిషత్తులు శాక్తోపనిషత్తులు గలవు.

### ఉపనిషదర్థము

ఉపనిషత్ శబ్దము ఉప-ని- అను ఉపసర్గలతో చేరి షద్లు యను ధాతువుతో నేర్పడును. ఈ ధాతువునకు విశరణము, గతి, అవ సాదనము అను నర్థములు గలవు. దీనినిబట్టి ఉపనిషత్తనగా అవిద్యా నాశము, బ్రహ్మప్రాప్తి దుఃఖనాశము కలిగించు విద్యయని అర్థ మేర్పడును.

మరియు "ఉప" యనగా సమీపమని యర్థము. "నిషద్"

అనగా కూర్చొను నట్టిది అనగా పరతత్త్వమునకు సమీపమున చేరి కూర్చొనునట్టి జ్ఞానమే ఉపనిషత్తు అని స్పష్టమగుచున్నది.

అన్నమయ్య బ్రహ్మజ్ఞాన సాధనములైన ఈ యుపనిషత్తుల లోని మంత్రభావములను గ్రహించి సంకీర్తనారూపముగా వెల-యించెను.

ప్రసిద్ధోపనిషత్తులైన ఈశ, కఠ, తైత్తిరి, ఛాందోగ్య, బృహదారణ్యకోపనిషత్తులలోని మంత్రార్థములను, ఇతరోపనిషత్తులైన శ్వేతాశ్వరోపనిషత్తు స్కందోపనిషత్తు, అమృతబిందూపనిషత్తు, నారాయణోపనిషత్తులలోని మంత్రార్థములను వివరించెను.

2.2.2.1 ప్రసిద్ధోపనిషత్తులు :

ఈ విభాగమున ఈశావాస్య, కఠ, తైత్తిరీయ, ఛాందోగ్య బృహదారణ్యకోపములు చేరును.

ఈశావాస్యోపనిషత్తు

ప్రసిద్ధమైన దశోపనిషత్తులలో ఈశావాస్యము ప్రథమగణ్యము శుక్ల యజుర్వేదాంతర్గతము. బ్రహ్మతత్త్వము సులభరీతులలో బోధించునది. ఈశావాస్య మంత్రముతో నీ యుపనిషత్తు ప్రారంభ మగును.

"తద్దూరే తద్వన్తికే" సేవ మంత్రము
చేరువవో మోక్షము-శ్రీహరి భక్తికిని
ధారుణి గర్భమునకే దవ్వుగాని (9-110)

ఈశావాస్యమునందలి ఐదవ మంత్రము ఆత్మస్వరూప స్వభావమును వివరించునట్టిది. బ్రహ్మము తన్నుపాసించువారికి చేరువలోను ఉపా

సింపని వారికి దూరముగా ఉన్నదని శ్రుతి. మోక్షము శ్రీహరి భక్తికి సమీపమున గలదు. కర్మమునకే మిక్కిలి దూరముగ నున్నది: ఇంద్రియములనించుక దాటినే జ్ఞానమార్గము గలదు.

## కఠోపనిషత్తు

ఈ ఉపనిషత్తు కృష్ణ యజుర్వేదములోనిది. యమ నచికేతుల సంవాదమువలన బ్రహ్మపదార్థము వ్యక్తమగుట ఈ ఉపనిషత్తులోని ప్రధానాంశము.

ఇన్నియు గలుగుటే జన్మమునకైన
తెన్నలర హరిసేవ సిద్ధించుకొరకు

అరయ వేదాధ్యయన మది బ్రహ్మశుద్ధికొర
కిరవైన శాస్త్రంబు లెరుకకొరకు
తరియజ్ఞములు రుణోత్తారమయ్యేదికొరకు
సరిలేని దానములు జన్మములకొరకు

మమకార దూరంబు మనసు గెలుచుటకొరకు
సమ వివేకంబు శాంతములకొరకు
అమర శ్రీతిరువేంకటాద్రీశు మనసు నీ
జము గెలుచు బ్రహ్మవిజ్ఞానంబుకొరకు" (అధ్యా1-34)

అన్నమయ్య కఠోపనిషత్తులోని ముఖ్యాంశమును "జము గెలుచు బ్రహ్మవిజ్ఞానంబు కొరకు" అను మాటతో సూచించెను. నచికేతుడు యముని మెప్పించి తృతీయ వరఫలముగా గూఢమైన ఆత్మవిద్యను సంపాదించెను. ఈ శ్రుత్యర్థ మీ సంకీర్తనమందు సూచితము.

శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేత

సౌ సంపరీత్య వివినక్తి ధీరః
శ్రేయోహి ధీరో భి ప్రేయసో వృణీతే
ప్రేయోమందో యోగ క్షేమాద్వృణీతే (కఠో. 1-2-2)

ఏమి సేయువాడ నివి విరస మొకటొకటి
తామసంబొక వంక-తత్త్వమొక వంక
ఇతరోపాయ రాహిత్యుండు గాడేని
అతిశయంబగు మోక్షమిది యబ్బదు

సతతోద్యోగాను చరితుండు గాడేని
వితత సంసార సుఖవిధి నడవదు
వివిధేంద్రియ విషయ విముఖుండుగాడేని
యివల వైష్ణవ ధర్మమిది యబ్బదు

అవిరళంబగు దేహానుసరణము లేక
భవమాత్రమున సుకృత ఫలమబ్బదు
పరమానంద సంపన్నుండు గాడేని
చరమ విజ్ఞాన నిశ్చలుడుగాడు (10-63)

శ్రేయస్సు-ప్రేయస్సు అను నీరెండును పురుషుని బంధించుచున్నవి. విద్వాంసుడగు వాడు ఈ రెంటిలో శ్రేయస్కరమైన దానిని స్వీకరించును. మందబుద్ధియగు వాడు ప్రేయస్సును కోరునని శ్రుత్యర్థము. ఈ సంకీర్తనమునందు పై శ్రుత్యర్థము గలదు. తామసంబు, ప్రేయో మార్గమును, తత్త్వము శ్రేయోమార్గమును సూచించుచున్నవి. పరస్పరవిరుద్ధలైమున ఈ రెండు మార్గములలో ప్రేయస్సును వదల లేకుండుట, అది వదలినగాని శ్రేయోరూపమైన మోక్షము లభించదని అన్నమయ్య విచారము. విద్వాంసుడు గనుక బ్రహ్మానందమును సంపాదించవలెనని సూచన.

బ్రహ్మానందము లభించవలెనన్న జీవుడు భగవత్కృపకై పాటుపడవలెననుటయే ఈ సంకీర్తనమందలి పరమార్థము.

న జాయతే మ్రియతే వావిపశ్చి
న్నాయం కుతశ్చిన్న బభూవ కశ్చిత్
అజో నిత్యశ్శాశ్వతో యం పురాణో
నహన్యతే హన్యమానే శరీరే (కఠోపనిషత్తు 1-2-18)

దేహినిత్యుడు-దేహము లనిత్యాలు
ఈ హల నామనసా-యిది మరువకుమీ (2-41)

దేహి అనగా ఆత్మ. ఈ ఆత్మ సత్యము. శాశ్వతము కనుక చావు పుట్టుకలు శరీర ధర్మములే కాని ఆత్మ ధర్మములు కావని అన్నమయ్య గంభీరమైన ఉపనిషదర్థమును సూక్ష్మముగా తేల్చి చెప్పెను. ఈ మంత్రమువంటి శ్లోకము భగవద్గీతయందును కలదు. "నజాయతే మ్రియతే వాకదాచి న్నాయం భూత్వాభవితా వాన భూయః (2-20)

అణోరణీ యాన్మహతో మహీయ
నాత్మాఽస్య జంతోర్నిహితో గుహాయాం (కఠో. 1-2-20)

హరి హరి నిను సకలాంతర్యామిని (ని)
ఆత్మ దలచుటే యోగంబు

శరణాగత రక్షామణి నిన్నే శరణనియెడి దెంతురిపదము
ఘనమునకును మరి ఘనమైయుండే
కడు సూక్ష్మమునకు గడు సూక్ష్మంబై
యెనసిన.... (11-1555)

అతిసూక్ష్మ మీయాత్మ అందులో హరి యున్నాడు

కతలే వినుటగాని కానరాదు (8_211)

అణు మాత్రపు దేహి నరతే నేను
మఃడిగెద లేచెద ముందర గానను (9_58)

అణురూపగు మశకము లోపల నడగిన నీకంటే
గుణించి యెంచి చూచినను కొంచెమింక నేది (10_104)

అణురేణు పరిపూర్ణు డవలి మోమైతేను
అణువౌను కమల భవాండమైన (1_19)

అణురేణు పరిపూర్ణుడైన శ్రీవల్లభుని
బ్రణుతించు వారువో బ్రాహ్మలు (1_365)

అణురేణు పరిపూర్ణమైన రూపము
అణిమాది సిరి యంజనాద్రిమీదిరూపము (2 432)

ఆత్మతత్వము సూక్ష్మముకంటె మిక్కిలి సూక్ష్మమైనది. గొప్పదానికంటె గొప్పది. ఈఆత్మ ప్రాణులయొక్క హృదయగుహయందు గూఢముగా నున్నదను శ్రుత్యర్థమును అన్నమయ్య పలు సంకీర్తనములలో నిక్షేపించెను. ఆత్మను తెలిసికొను విధానము, ఆత్మతత్వమును అన్నమయ్య శ్రుతి ప్రమాణముగా చెప్పెను. ఒకే వస్తువు సూక్ష్మము ఘనమున్నూ అగుట అసంభవము అను సందేహమునకు అణుత్వ మహత్వములు పరమార్థముగా ఆత్మకు లేవని చెప్పబడినది.

"ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు
బుద్ధింతు సారథి విద్ధి మనః ప్రగ్రహ ఏవచ
ఇంద్రియాణి హయా నాహుః విషయాన్ స్తేషుగోచరాన్
ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః"

కఠో. 3_3

గుజ్జాల గట్టని తేరు కొంక కెంద్రైనా బారి
విజ్జి వీగుచు దేనిని వేడుకతో జీవుడు
సరి పిఱుదే రెండు జంట బండి కండ్లు
సరవితో బాదాలు చాపు నొగలు
గరిమ జూపులు రెండు గట్టిన పగ్గములు
దొరయై దేహరథను దోలి బో జీవుడ
పంచ మహాభూతములు పంచెవన్నె కోకలు
పంచల చేతులు రెండు బలటెక్కలు
మెంచైన శిరపే మీదనున్న శిఖరము
పంచేంద్రియ రథము దోలి బో జీవుడు (2-144)

పంచేంద్రియములనే బలుతేజీలపై నెక్కి
అంచల వయ్యాళి దోలి నడె జీవుడు (2-58)

ఆత్మ రథికుడు దేహము రథము. బుద్ధి సారథి. మనసు కళ్ళెము. ఇంద్రియము హయములు. విషయములు మార్గములు. శరీరేంద్రియ మనస్సహితుడగు జీవాత్మను భోక్తయం జ్ఞానులు పలుకుదురు. పై శ్రుత్యర్థము ఛాయగా నీ సంకీర్తనమున వ్యంజితము.

ఇందు రథవర్ణన ప్రధానము. ఉపనిషదుపమానములున్నవి. శరీరమును రథముతోను పమించుట జీవుడు. పంచేంద్రియములచే కట్టుబడిన రథము. పంచేంద్రియములే హయములు అను విషయములు శ్రుతి ప్రమాణములు.

గుజ్జములు కట్టని రథము దేహరథము ఆ రథమునకు పంచేంద్రియములే హయములు. శరీర రథమందున్న (ఆత్మ) జీవుడు రథికుడు. రథము సాగుటకు అశ్వములవసరము. దేహరథము మోక్ష

మార్గమున పయనించుటకు ఇంద్రియములే అశ్వములు. ఈ పంచేంద్రియములవలన దేహము నలువైపుల ఆకర్షింపబడుచుండును. కనుక జీవుడు దేహరథమును ఆకర్షణల ప్రలోభములను దారి త్రొక్కనీయక నడుపునని అన్నమయ్య చాటెను. "న చక్షుషా పశ్యతి కశ్చనైనం" (కఠోపనిషత్తు 2-3-9)

ఏ దుపాయము.యే నిన్ను జేరుటకు
ఆది నంత్యములేని అచ్యుత మూరితివి
తెలయ నీ గుణములు వినుతించేతినంటే
తెలియ నీవు గుణాతీతుడవు
చెలరేగి నినుమతి జింతించేనంటే
మలసి నీవ చింత్య మహిముడవు
పొదిగి చేతుల నిన్ను బూజించే నంటే
కదిసి నీవు విశ్వకాయుడవు
అదననేమైన సమర్పించేనంటే
పదరమై అవాప్త సకలకాముడవు
కన్నులచేత నిన్ను-గనుగొనే నంటే
సన్నిధి దొరక నగోచరుడవు (2-122)

పరమాత్మ రూపము చర్మ చక్షువులకు గోచరము. ఈ శ్రుత్యర్థము ననుసరించి ఆద్యంతములేని అచ్యుతుని కన్నులార గాంచవలెనన్న పరమాత్మ స్వరూపము అగోచరము. శరణాగతియే భగవత్ప్రాప్తికి సాధనమని అన్నమయ్య స్పష్టము చేసెను.

అంగుష్ఠమాత్రః పురుషోన్తరాత్మా
సదా జనానాం హృదయే సన్నివిష్టః (2-3-8)

వెలుపల వెదకితే వెస నాత్మ గనునా

వలుమారు నిదీ యభ్యాసముగావలెను
యిన్ని చింతలు మఱచి యింద్రియాల గదియించి
వన్ని వుండిన హృదయ పద్మమందును
యెన్న నంగుష్ఠ మాత్రపు టీశ్వరు పాదాలకింద
తన్ను నణుమాత్రముగా దలచగవలెను (2-198)

అంగుష్ఠ పరిమాణము గలవాడైన పరమాత్మ అంతరాత్ముడై ఎల్లపుడు జనులహృదయమునందేయున్నాడను శ్రుత్యర్థమాధారముగా బాహ్య దృష్టి గలవారికి ఆత్మస్వరూపము గోచరింపదని అన్నమయ్య సూచన. జీవుడు చింతలనుమరచి ఇంద్రియములను గ్రహించవలెను. హృదయవ కమలమున అంగుళమంత పరిమాణము గలిగియున్న పరమేశ్వరుని పాదముల క్రింద తన్ను అణుస్వరూపునిగా గుర్తించ వలెను. అన్నమయ్య భక్తిసాధనముతో శరణాగతిమార్గమున జీవాత్మ పరమాత్మల స్వరూపమును గుర్తించెను.

## తైత్తిరీయోపనిషత్తు

తిత్తిరిపిట్ట పేగముగా తిని గ్రక్కిన భాగమును తైత్తిరీయో పనిషత్తు అని యందురు. అన్నమయ్య యీ విషయమును- "వని వడి వేదాలనే పక్షులెల్లా బలుకగ జనకయాశ్రిత పారిజాత మేలుకో వయ్య (1-377) అని సూక్ష్మముగా తెలిపెను.

## ఛాందోగ్యోపనిషత్తు

ఈ ఉపనిషత్తు సామ వేదాంతర్గతమైనది. సర్వం ఖల్విదం బ్రహ్మ (ఛాందోగ్యోపనిషత్తు3-14-1) ఏకమేవా ద్వితీయం (ఛాందోగ్యో పనిషత్తు (6-2-1).

తందనాన ఆహి-తందనాన పురే

తందనాన భళా-తందనాన
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే పర
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే (2-385)

ఈ ప్రపంచమంతయు బ్రహ్మస్వరూపము. బ్రహ్మమొకటే. దీని ననుసరించి అన్నమయ్య బ్రహ్మము విశ్వమంతయు వ్యాపించి యున్నదని సోపపత్తికముగా నిరూపించెను. ఉపనిషత్తులన్నియు బ్రహ్మమొకటేయని ఉద్ఘోషించుచున్నది. దానికి నామరూపములు లేవు. ఆ బ్రహ్మము అద్వితీయము. ఏకైకము.

బృహదారణ్యకోపనిషత్తు

ఇది శుక్లయజుర్వేదములోనిది. బ్రహ్మనుగూర్చి ప్రధానముగా చెప్పినది.

"అసతోమా సద్గమయ" బృహదారణ్యకోపనిషత్తు (1-3-44)

సత్తు నసత్తని సర్వము నీవని
చిత్తగించి శ్రుతి చెప్పెడిని (8-2)

అసత్తునుండి సత్తును బొందింపుము అను శ్రుతి ప్రమాణము మరియు భగవద్గీతయందలి సదసచ్చాహమర్జున (భగవద్గీత 9-19) విషయమే వాక్యమునందు కనిపించుచున్నది. సూచ్యార్థముగానున్న శ్రుతి ధర్మమును భగవద్గీత కొంచెము విశదపరచినది.

2.2.2.2 ఇతరోపనిషత్తులు :

శ్వేతాశ్వతరోపనిషత్తు : జాత్ భవసి విశ్వతో ముఖః (4-3)

పరమాత్ముడవు నీవు పరంజ్యోతివి నీవె
యిరవుగ గంటి వింటి నిదివో నీరూపము

పెదక జీవులలోనే వేవేలు రూపుల (లు) నీకు
యెడిటి దశావతారాలేమి యరుదు
అదె విశ్వతోముఖ యనంతమూర్తివని
యిదె శ్రుతి వొగడేని యిదివో నీరూపము (11-61)

సర్వతోముఖుడవగుచున్నావు అని శ్రుతి పరమాత్మనుగూర్చి చెప్పుచున్నది. అన్నమయ్య శ్రుతి ప్రమాణముగా విశ్వరూపమును వర్ణించెను. అనంతమై సర్వతోముఖ స్వరూపము అయన విష్ణువు దశావతారములు ధరించుట అబ్బురమేమీకాదు. ఈ విషయము భగవద్గీతయందును "అనన్తం విశ్వతోముఖమ్" (11-11) అని గలదు.

నైవస్త్రీ నపుమానేష నైవచాయం నపుంసకః
యద్యచ్ఛరీర మాదత్తే తేన తేన సరక్ష్యతే (5-10)

అది నాయపరాధమిది నాయపరాధ
మదియు నిదియు నా యపరాధము
పెరయు రూపములెల్ల నీరూపమె కా
నరయని యది నా యపరాధము (1-271)

మనుజుడై పుట్టి మనుజుని సేవించి
అనుదినమును దుఃఖమంద లేలా
అందరిలో బుట్టి అందరిలో జేసి
అందరి రూపము లటు దానై (11-67)

జీవుడు స్త్రీ కాదు. పురుషుడు కాదు. నపుంసకుడును గాదు. ఏయే శరీరమును గ్రహించుచున్నాడో ఆ యభిమానముచే ఆ యాత్మ రక్షితము. పరమాత్మ ఏయే శరీరమును తాను దాల్చెనో ఆయా రూపములతో తానుండుననను శ్రుత్యర్థమిట సూచితము.

"అనాద్యనన్తం" (5-13)

ఏదుపాయము-యే నిన్ను జేరుటకు
ఆది నంత్యములేని అచ్యుత మూరితివి (2-122)

భావములనా బాహ్యమునందును
గోవింద గోవింద యని కొరునవో మనసా
అచ్యుత డితడే అదియు నంత్యము
అచ్యుతుడే యసురాంతకుడు
అచ్యుతుడు శ్రీవేంకటాద్రి మీదనిదె
అచ్యుత అచ్యుత శరణనవో మనసా (9.272)

పరమాత్మ ఆద్యంతరహితుడు. సృష్టి స్థితి-లయ కారకుడైన భగ-వంతునికి ఆద్యంతములులేవు.

"నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానాం" (6-13)

నిత్యాత్ముడై యుండి నిత్యుడై వెలుగొందు
సత్యాత్ముడై యుండి సత్యమై తానుండు
ఏ దేవుడీ జీవులన్నిటిలో నుండు
నే దేవు చైతన్య మిన్నిటికి నాధార
మే దేవు డవ్యక్తుడే దేవు డద్వంద్వు
డా దేవుడే వెంకటాద్రి విభుడు (1-75)

పరమాత్ముని నిత్యములలోనెల్ల నిత్యునిగను, చేతనములలో చేతనము గను శ్రుతి వక్కాణించినది. ఆ పరమాత్మునియొక్క నిత్యత్వము, చేతనత్వము సత్యత్వములను శ్రుతులు అనేకవిధములుగా వివరించినది. నిత్యసత్య స్వరూపుడైన పరమాత్మను అన్నమయ్య శ్రుతులు వివరించిన రీతిగా వర్ణించెను.

మామేకం శరణం వ్రజ / శరణమహం ప్రపద్యే (6.18)

నెట్టన శ్రీపతిమగనికి శరణు
దిట్టయై సర్వేశుడైన దేవునికి శరణు
చెలగి జగత్తులకు జీవులకు ప్రాణమై
నెలవై వుండే యాతనికి శరణు
తెలివై మఱపై దేహాలలో సూత్రమై
వలనై రక్షించే యట్టివానికి శరణు (2-282)

హరి నీవే సకల లోకారాధ్యుడవుగాక
ధర నీకు శరణంటె తలపిదె చాలు (10-112)

భగవత్ప్రాప్తికి మేలైన సాధనము శరణాగతియని శ్రుతి. అన్నమయ్య ప్రపత్తిమార్గము ననుసరించి హరిని శరణు గోరెను. ప్రపత్తియనగా నాత్మ సమర్పణము.

స్కందోపనిషత్తు

"దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవస్సనాతనః"
నిత్యపూజ లివిగో నేరించిననోహో
ప్రత్యక్షమైనట్టి పరమాత్మునికి
తనువే గుడియట తలయే శిఖరమట
పెనుహృదయమే హరి పీఠమటా
కనుగొన చూపులే ఘన దీపములగు
తన లోపలి యంతర్యామికిని (2-82)

దేహమే దేవాలయము. జీవుడే యందుండు దేవుడు అను శ్రుతి ననుసరించి అన్నమయ్య దేహమే దేవాలయము జీవుడే దేవుడని భావించి

తన లోపలి యంతర్యామికి మనసనే పీఠమును వేసెను. చూపులను దీపములతో నారాధించెను. దేవుడండు చోటు దేవాలయము. బాహ్య దృష్టికి లోబడక అంతర్దృష్టి గలిగి స్వస్వరూప జ్ఞానము వరయుడని అన్నమయ్య సందేశము.

అమృతబిందూపనిషత్తు

"మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః" (2)

అందుకే సుమ్మీ నే జేసే ఆచారాలు దైవమా
నిందవాయ నా మనసు నీపై నిలుపవే
బట్టబయట, దోలితేను మేయు, బసురము
పటి మేపితేను తన పనులు సేయు
ఇట్టే వదలితేను యెందైనా బారు మనసు
కట్టుక నేమస్థుడైతే కైవసమై యుండును
బడి దప్పితే బంట్లు పరదేసు తాదురు
యెడయక కూడుకొంటే హితుతౌదురు
విడిచితే నిటులానే కడకు, బారు మనసు
పొడలిలో నణచితే వొద్దికై వుండును
చేవదలితే పెంచిన చిలుకైనా మేడలెక్కు
రావించి గూడబెట్టితే రామా యనును
భావించకుండితే యిట్టే పారుబెందైనా మనసు
శ్రీవేంకటేశు గొల్చితే చేతజిక్కి వుండును (2-341)

బంధమోక్షములకు హేతువు మనస్సే అని శ్రుతి. ఈ సంకీర్తనము నందు ఈ శ్రుత్యర్థము వివిధములైన ఉపమానములతో విపులీకరింప బడినది.

మనోనిగ్రహము ప్రధానము. పశువైనను కట్టి ఉంచి పట్టుకొని

మేపిన కుదురుగా నుండును. పట్టు వదలిన అది పైరు వచ్చలు మేసి బందెలదొడ్డి పాలగును. మనము పెంచిన చిలుకైనను వేవదలితే మేడ లెక్కును. పంజరమున బెట్టిన తారకమంత్రమైనను ఉచ్చరించును. కనుక మనుజుడు మనోనిగ్రహము గలిగి శ్రీవేంకటేశు సేవించవలెను.

సామాన్యుల 'ందుబాటులో నుండు నువమలతో శ్రుత్యర్థము సూచితము.

వారి వారి మనోభావననుసరించియే జనులకు మంచిచెడ్డలు బంధమోక్షములు కలుగుచున్నవని సారాంశము.

## నారాయణోపనిషత్తు

"అథపురుషోహవై నారాయణ్ కామయత-
ఏకోనారాయణః నద్వితీయో స్తి కశ్చిత్" (నారా. 1-2)

నీకంటె నితరము మరిలేదు నేనెవ్వరితో భాషింతు
యేకోనారాయణుడవు నీవనియెన్నుచునున్నవి వేదములు10-103

పరమాత్ముడవు నీవు పరంజ్యోతివి నీవె
యిరవుగ గంటి వింటి నిదివో నీ రూపము
డింపువడి సురలు నీతిరుమేన బొడమగ
యిందరు నీవే యవుటేమి యరుదు
యెందును శ్రీవేంకటేశ యేకోనారాయణ
యిందులో శ్రుతి చాటనిదివో నీరూపము 11-6

ఈ సర్వలోకము నారాయణుడే. నిరంజనుడు నిష్కళంకుడు నిర్వికల్పుడు నామరహితుడు శుద్ధ దేవతగ నున్న నారాయణుడే రెండవవాడు లేడు అని శ్రుత్యర్థము. అన్నమయ్య శ్రుతిప్రమాణ.

ముగా శ్రీమన్నారాయణుని మహిమను సూచించెను. ఈ సంకీర్తనమున నీకంటెనితరములేదు ఏకోనారాయణుడవు అనువాక్యము "నద్వితీయో స్తి కశ్చిత్ ఏకోనారాయణ" అను మంత్రార్థములను సూచించు చున్నది.

పరమపురుషుడైన నారాయణుడొక్కడే బ్రహ్మమని చెప్పబడి నందున అన్నమయ్య వేంకటపతినే బ్రహ్మముగా భావించెను. నారాయణోపనిషత్తు - పురుషసూక్తము శ్రీమన్నారాయణుడే మోక్ష ప్రదాత యని తెల్పి చెప్పినవి. శంకరులు భాష్యములు వ్రాసిన ఉపనిషత్తులలో బ్రహ్మ పదార్థమును గూర్చిన మీమాంస కలదు. నిరాకారము నిర్గుణమునైన బ్రహ్మను, శైవోపనిషత్తులు శివుడుగను వైష్ణవోపనిషత్తులు నారాయణునిగను చెప్పుచున్నది.

2.2.3 భగవద్గీత :

అన్నమయ్య జనసామాన్యమునకు మహోపకారము చేయు టకై భగవద్గీతార్థములను సంకీర్తనా రూపముగా వెలయించెను. ఇందులో రెండు పద్ధతులు కనిపించును. మొదటిది గీతా వాక్యమును సంకీర్తనలలో పొందుపరచుట. రెండవది వాక్యార్థమునుసంకీర్తనలలో వివరించుట.

2.2.3.1 గీతావాక్యోల్లేఖనము :

భగవద్గీత : మత్తః పరతరమ్ నాన్యత్కి ఞ్చదస్తి ధనంజయ
మయి సర్వమిదం ప్రోతం సూత్రేమణిగణాఇవ (7-7)

జగమంతా నీ మయము
సర్వం విష్ణుమయంబు గాన

యెనయచునే గర్మమార్గముల
నితర దేవతల భజియించెదను
అని యపరాధం బెంచకు మీ
అన్యము నీకంటె మరిలేదు
పనివడి మత్తః పరతరంబని
పలికితి విన్నియు నీ యాజ్ఞలు (2-381)

"నాకంటె వేరుగ మరియొకటి లేదు" అను నీ భగవద్వచనము నుదా-హరించుచు వేంకటేశుని సర్వవ్యాపకత్వము పై సంకీర్తనమున సూచితము.

ప్రపంచమంతయు విష్ణుమయమని తెలిసియు, కర్మమార్గము ననుసరించి యితర దేవతలను భజించెదను అని అపరాధము నెంచకుము. నీవే నాకంటె వేఱుగ మరియొకటిలేదని పలికితివి. ఇవన్నియు నీ యాజ్ఞలు అని భావము.

పై గీతావాక్యము విజ్ఞానయోగము నందలిది. ఈ అధ్యాయ సారమంతయు పై వాక్యము నందిమిడియున్నది. ఈ గీతా వాక్కును మంత్రముగా భావించి జపము చేసినచో సర్వత్ర భగవద్దర్శన యోగ్యత కలుగునని ఆర్యుల అభిప్రాయము.

భగవద్గీత

మయి సర్వమిదం ప్రోతం సూత్రేమణిగణాఇవ (7-7)

"ఇదివో సుజ్ఞానము సూత్రమణి గణాయిచ" గాన (2-121)

దారమునందు కూర్చబడిన మణులవలె ఈ ప్రపంచమంతయు భగవంతుని యందున్నది. అన్నమయ్య పరమాత్మ వ్యాపకత్వమును

భగవద్గీత ఆధారముగా నిరూపించుటజరిగినది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి భగవత్స్వరూపమును దాని మహిమను దాని యనుభూతిని తెలుపుటకు విజ్ఞానయోగము నుపదేశించెను ఈ ఉపమానము చాల ముఖ్యమైనది. సమస్త చరాచర ప్రాణి కోట్లన్నియు మణులు. ఈ మణులకు స్వతహాగా నిలబడు శక్తిలేదు. దారమే ఆ మణులను హార రూపమున నిలుపును. మణులెన్నియున్నను దారము మాత్రము ఒకటియే. అట్లే పరమాత్మ ఈ ప్రాణులను ఒక్కటిగా కూర్చి తాను అంతర్యామియైయున్నాడు. హారమునందలి మణులు స్థూలదృష్టికి గోచరించును. అట్లు జ్ఞానదృష్టిగల వారికి మాత్రమే భగవంతుడు కనిపించును. అను భావము పై ఉపమానముచే సూచితము.

భగవద్గీత

ఆ బ్రహ్మ భువనాల్లోకాః పునరావృత్తిర్జున
మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ నవిద్యతే (8-16)

ఇదివో శ్రుతిమూల. మెదుటనే వున్నది
సదరము గాహరి-చాటీ నదివో
ఎనసి పుణ్యము సేసి-యే లోకమెక్కిన
మనికై భూమియందు మగుడ బొడముటే
పొనిగి యా బ్రహ్మ భువనాలోకాః
పునరావృత్తి యనె బురుషోత్తముడు
తటుకున శ్రీవారి-తమ్మనే కొలిచిన
పట్టుగతిన్ మోక్ష-పదము సులభమనె
ఘటన మాముపేత్యతు-కౌంతేయ మహిని
నటన బునర్జన్మ నవిద్యతే (10-71)

అన్నమయ్య పరమాత్మ స్థానమును పొందినతప్ప తక్కిన ఏలోకమున

కేగినను పునర్జన్మ తప్పదని చెప్పుచున్న గీతా ప్రమాణమును సం-కీర్తనమున పొందుపరచెను. శ్రీహరి వేదమూలంబైన పరబ్రహ్మ స్వరూపమును స్పష్టము చేసెను. పుణ్యకార్యములు చేసి ఎంతటి ఉన్నత లోకమునకు వెళ్ళినను ఆ పుణ్యము క్షీణించినంతనే మరల భూమిపై పుట్టక తప్పదు. పురుషోత్తముడైన శ్రీకృష్ణుడు బ్రహ్మ లోకమువరకు గల లోకములను పొందిన తరువాత మరల జన్మము కలుగును. నన్ను పొందిన తరువాత పునర్జన్మము లేదని చెప్పెను. మరియు తన్ను సేవించిన వారికి మోక్షమార్గము సులభమని చెప్పెను.

బ్రహ్మలోకము గూడ పుట్టుట నశించుట కలది. కాని బ్రహ్మత్వ మును పొందిన వారికి మాత్రము పునర్జన్మలేదని తెలియుచున్నది. కనుక పునరావృత్తి కలిగిన లోకములు చేరుటకై ప్రయత్నించుటకంటె భక్తితో సేవించి భగవత్సాయుజ్యమును బడయుటయే శ్రేయస్కర మని అన్నమయ్య ఆనతిచ్చెను.

### భగవద్గీత

తపామ్యహంవర్షం నిగృహ్ణామ్యుత్సృజామిచ
అమృతంచైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున (9 19)

### సంకీర్తనము

ఇదివో సుజ్ఞానము....
పొదలు చుండేటి యీ జగము పొసగ నీవు గావన వెలుతు
యిది విపరీత జ్ఞానము సదసచ్చాహం బంటివి గాన (2-121)

సత్తు అసత్తు ఒకే దైవస్వరూపము. ఇట పరమరహస్యమైన భగవంతుని సర్వాత్మ స్వరూపము సూచితము. ఎట్టయెదుటగల ఈ

ప్రపంచము భగవంతుడే అని చెప్పుటకు వెలిచి గీతావాక్య ప్రమాణముగా సత్తు అసత్తులు అమృతము మృత్యువు అని అన్నమయ్య నిరూపించెను.

భగవద్గీత

సమోహం సర్వభూతేషు నమేద్వేష్యోస్తి న ప్రియః
యేభజన్తి తుమాం భక్త్యామయి తేతేషు చాప్యహం (9-29)

ఉపకారి దేవుడు అపకారిగాడు
దేహం బొసగెను దేవుడు తను
దెలియగ శాస్త్రము గడియించె
దేహాంతరాత్ముడు మరి దేహచైతన్యుడాదాను
దేహి యే లోకంబున కేగిన దేవుడు దావెంటనే యేగును
దేహి కోరినట్టి కర్మరదేవుడను మతి ఇచ్చిగాన
చేయుటకును చేయక మానుటకును
జీవుడు స్వతంత్రుడా యంటేను
కాయపు సుఖములు గోరగ గర్తలు
కడ గనుటకు గర్తగాడా
యీయెడ నాయెడ నంతర్యామే యన్నిటికిని ప్రేరేకుడింతే
దాయక పాయక తన తలపుకొలది
దైవమే సృజియించేగాన
ఇవి యెరిగి చిత్తమా నీవితనందే
అభిరతి సేయుము
సదయుడు మన వేంకటగిరి సర్వేశుడు సత్యుడు
మొదలనే యీయర్థము కిరీటితో మొగ నానతి ఇచ్చినాడు
అదే "సమోహం సర్వభూతేషు" అని గీతలలో నున్నదిగాన
(2-384)

భగవంతుడు సమస్త ప్రాణులయందును సముడై యుండునని గీతార్థము. ఇట సర్వజీవులయెడల భగవంతునికి గల సమదృష్టి స్పష్టమగుచున్నది.

భగవద్గీత

అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః
అహమాదిశ్చ మధ్యంచ భూతానామన్త ఏవచ (10-20)

మెండగు యీ జీవులను మీరగారన పెఱతును
వుండెడి పిరలు నిత్యులు వొగి "నహమాదిశ్చమధ్యము గాన
యిడి మునుపె నీ చిక్కుయందు ద్రిష్టంబొక్కటి
తుదదొల్లె నీదాసులు గలరు
తుదదొల్లియే నీవు గలవు
వెదకు మా శ్రీవేంకటపతి నిను సేవించగను
అదన నిన్నంటిన వారల నీయంతలు సేతువుగాన (2-121)

భగవంతుని సృష్టి-స్థితి, ఆదిమధ్యాంతము లిట సూచితము.

భగవద్గీత

త్వమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత
తత్ప్రసాదాత్పరాంశాన్తింస్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ (18-62)

జగమంతా నీ విషయము
సర్వం విష్ణుమయంబు గాన
భువిలో నాకటు పూర్వకర్మముటు
తొవగదు నేనే పరతి నీయడమ
అవి నాకేమియు ఇనిలేవు

అంతరియామివి నీవు
అవలను త్వమేవ శరణంగతి యనుటది
నమ్మితి శ్రీవేంకట నిలయా (2-381)

హృదయస్థుడగు ఈశ్వరుని శరణు బొందుము అను గీతా వాక్య ప్రమాణముతో అన్నమాచార్యుడు వైష్ణవులకు పరమ ప్రామాణ్యమైన శరణాగతి మార్గమును సూచించెను. అంతర్యామియైన శ్రీవేంకట నిలయునిపై తన భారమును మోపి నిశ్చింతగా నుండు అన్నమయ్య ఈ సంకీర్తమున ప్రత్యక్షము. మరియు దేవుడే శరణాగతిమార్గమును సూచించినందున తానామార్గమును విశ్వసించియున్నాననిసూచితము

భగవద్గీత

మన్మనాభవ మద్భక్తో మద్యాజీమాం నమస్కురు
మామే వైష్యసి సత్యంతే ప్రతిజ్ఞానే ప్రియోఽసిమే (18-65)

ఇదివో శ్రుతిమూల మెదుటనే వున్నది
సదరముగా హరి చాటీ నదివో
ఇన్నిటా శ్రీవేంటేశ్వరు సేవే
పన్నిన గతి నిహపర సాధనమదే
మన్నించి యాతడే "మన్మనాభవ" యని
అన్నిటా అందరి కానతిచ్చె గాన (10-71)

నాయందు మనస్సు గలవాడవుగా నగుము అను నీ యర్థమిచ్చు "మన్మనాభవ" యను వాక్యము రాజవిద్యా రాజగుహ్యయోగము నందును మోక్ష సన్న్యాసయోగమునందును రెండుమారులు ప్రయోగింపబడినది. ఇందు శ్రీకృష్ణుడు భగవత్ప్రాప్తిని కాంక్షించు భక్తుని నియములు చెప్పెను. అన్నమాచార్యుడు గీతాసారమును దెలుపుచు

మోక్షాపేక్షగల వారందరు శ్రీవేంకటేశ్వరుని సేవించుడని సెలవిచ్చెను.

వేదమూలమైన బ్రహ్మస్వరూప మెదుటనే గలదు. ఎన్ని విధముల జూచినను ఇహపరసాధనమా శ్రీనివాసుని సేవయే. సర్వ వ్యాపారములు నారాయణాత్పరముగా చేయుట జీవిత పరమార్థమని అన్నమయ్య భావన.

"మన్మనాభవ" అను మంత్రమును జపము చేసినచో శరణాగతి యోగ్యతఫలము కలుగునని గీత పారమార్థిక ఫలితము చెప్పుచున్నది.

భగవద్గీత

సర్వాధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (18-66)

హరి "సర్వపాపేభ్యో అహంత్వా" యనె గరిమ
నా వాక్యమె ప్రమాణమైనట్టి గతియొక్కటె నాకు
యిన్ని జన్మముల బుట్టి యే జేసిన పాపములు యిక
నన్ని జన్మములుబుట్టి అట్టిపుణ్యములు సేసి అవిపాపుకోగలనా
పన్నిన దొంతులపై బడనొక్క గుదియపెట్టు
వున్నతిమోదినయట్టి హరి శరణాగతి యదియొక్కటే నాకు

యింత కాలమింద్రియముల నిట్టె సాగిన తలపుయిక నంతకాలము చిత్తమాగి నేనది దిప్పుంకో గలనా చెంత బండెడు పాలలో నొక చల్ల బొట్టు చేమిరిపెట్టినట్టు అంతటికిని శ్రీహరి శరణాగతి యది యొక్కటే నాకు పలు శాస్త్రములు చూచి బహుదేవతల గొలిచి ప్రబలైన యీ దేహము పలు సందేహములను వచ్చిన తెలుపునను పాపుకొనగలనా యిల నంధకారపు టింటిలో నొక దీపమెత్తి మెఱసినట్టు వొలసి శ్రీ

వేంకటపతి శరణాగతి నాకు సర్వధర్మములు విడిచి నన్ను మాత్రము శరణు బొందుము. నేను సర్వపాపముల నుండి నిన్ను విముక్తునిగ జేసెదను శోకించకుము.

అన్నమాచార్యుడు గీతా సందేశము ననుసరించి శరణాగతి మార్గమే సులభమని భావించి శ్రీహరిని శరణు గోరెను. ఎన్నియో జన్మల పాపఫలములను పోగొట్టుకొనుటకును భగవంతుడే చూపిన శరణాగతి తత్త్వమును అన్నమయ్య అనుసరించెను.

2.2.3.2 భగవద్గీతార్థ వివరణము :

"ఇది భగవద్గీతార్థ-మిది యర్జునునితోను
ఎదుటనే వుపదేశ-మిచ్చె గృష్ణుడు" (అ-2-186)

భగవద్గీతకు సంస్కృత భాషయందు శంకరులు-రామానుజులు-మధ్వాచార్యులు వారి వారి మతసిద్ధాంత పరముగ భాష్యములు వెల యించిరి. అవి పండితైక వేద్యములు. ఆంధ్రవాఙ్మయమున తిక్కన భీష్మపర్వమున భగవద్గీతను సంగ్రహముగ నాంధ్రీకరించి శాంత్యను శాసనిక పర్వములలో వివరించెను. సుమారు రెండు వందల సంవత్సరములకు పైగా గీతా తత్త్వావగాహన పండితులకు మాత్రమే పరిమితమై యుండినది. అట్టిసమయమున అన్నమయ్య జనసామాన్యమునకు వేదాంత విషయముల నందించుటకై గీతార్థసారమును గాన యోగ్యములైన సంకీర్తనారూపముగ వెలయించెను.

వేదములు భగవంతుని ఉచ్ఛ్వాసనిశ్వాసములని శ్రుతినిర్ణయము కానీ యీ గీత భగవంతుని ముఖపద్మమునుండి వెలువడుటచే దీని మహిమ అనంతము. ఇట్టి మహిమోపేతమగు గీతారహస్యమును పామరుల కందించిన ఘనత మొట్టమొదట అన్నమయ్యకే దక్కినది.

సాంఖ్యయోగము :

సాంఖ్యమనగా జ్ఞానము. రెండవ అధ్యాయమునందు ఆతా నాత్మ విచారణము కలదు. ఆత్మతత్త్వమును దెలిసికొనుటయే సాంఖ్య యోగ పరమార్థము. అన్నమయ్య యీ అధ్యాయము ననుసరించి ఆత్మస్వరూపమును వివరించెను. ఇందు డెబ్బదిరెండు శ్లోకములు గలవు.

దేహినోస్మిన్ యథాదేహే
కౌమారం యౌవనం జరా
తథా దేహాన్తర ప్రాప్తిః
ధీరస్తత్ర నముహ్యతి (2-13)

తెలియుట యెన్నడు దేహి తనంతట
తెలియగ హరి నీదిక్కే కలది
కొన్నాళ్ళు బాల్యము కొన్నాళ్ళు కౌమారం
మన్నిట గొన్నాళ్ళు యౌవనము
పన్నిన ముదిమియు బైపై గొన్నాళ్ళు
పున్నతి నంతట నుడుగుట కలది (అ. 10-78)

జీవుడూ నొక్కటె చిత్తమూ నొక్కటె
వేవేలు మాయలవే వెలయు గొన్నాళ్ళు
వొక్కటే దేహము పురకె బాల్యావస్థ
యెక్కడౌతానెరుగడు యిటు గొన్నాళ్ళు
చక్కగ నంతటిలోనె జవ్వనపాయమునాడు
మిక్కిలిపోకలబోయి మెరయు గొన్నాళ్ళు అ.10-296

ఈ శరీరమందు బాల్య యౌవనములు క్రమముగా కలిగినట్లు మరణా

నంతరము జీవుడు మరియొక శరీరమందు ప్రవేశించును. జ్ఞానియైన వాడీ విషయమునుగూర్చి మోహమును జెందడు. బాల్యము యౌవనము - వార్ధక్యము - దేహాంతరప్రాప్తి అను నాలుగువస్థలు జీవునికి కలుగుననిమూలమున కలదు. ఈవిషయమును పామరజనరంజకముగ మార్పులు దేహమునకే గని కాదని అన్నమయ్య చాటెను.

మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణ సుఖదుఃఖదాః
ఆగమాపాయి నో నిత్యాస్తాం స్తి తిక్షస్వ భారత (2-14)

దేహము సంబంధము-యివి దేహికి బనిలేదు
వూహించ నేర్చిన వారతే-వోరుచుకుందురయ్యా
విడువవు శీతోష్ణంబులు-విడువవు సుఖదుఃఖంబులు
పెడపెడ మరణ భయంబులు-విడిచిన యందాకా
ఉడుగవు కాంక్షలు మమతలు-నుద్యోగంబులు చింతలు
పొడవగు విరక్తి తనలో బొడమిన యందాకా (అ. 8-223)

ఇంద్రియములయొక్క శబ్దాది సంబంధమువలన శీతోష్ణములు సుఖదుఃఖములు మొదలగు ద్వంద్వములు గలుగుచున్నవి. పరస్పర విరుద్ధమైన ఆద్యంతములు సంయోగవియోగములు గలిగినవి. కనుక అవి అనిత్యములు నిత్యాత్మ విజ్ఞానము గలవాడు వాటివలన హర్ష విషాదముల నొందడు. వాటికిలొంగక సుఖదుఃఖముల నోర్చుకొనును. ఇవన్నియు దేహమునకు మాత్రమే సంబంధించినవి. దేహికి కావని అన్నమయ్య ఆత్మస్వరూపమును దెలిపెను.

వాసాంసి జీర్ణాని యథావిహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ (2-22)

దేహి నిత్యుడు దేహము లనిత్యాలు
యీహల నామనసా యిది మరవకు మీ
గుది బాతచీర మాని కొత్తచీర గట్టినట్టు
ముదిమేను మాని దేహి మొగి గొత్తమేనుమోచు (అ. 2-419)

దేహములనిత్యములు. దేహియగు ఆత్మనిత్యుడను విషయము చక్కటి ఉపమానముద్వారా నిరూపితము. చిరిగిన వస్త్రములను విడిచినను, నూతన వస్త్రములను ధరించినను దేహమునకు మార్పు లేనట్లే ఆత్మకు ఏవిధమైన వికారమున్నులేదు. అన్నమయ్య ఈ దృష్టాంతముతో "ముసలి శరీరమును విడిచి ఆత్మ కొత్త శరీరమును పొందినను ఆత్మకు మార్పులేదని" సామాన్యులకు గీతార్థమును బోధపరచెను.

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః (2-23)

అదన జంపగలేవు ఆయుధములితని
గదిసి యగ్నియు నీరు-గాలియు జంపగలేవు (అ. 2-419)

ఈ ఆత్మను ఆయుధములు ఛేదింపలేవు. అగ్ని దహింపలేదు. నీరు తడుపలేదు. వాయువు శోషింప జేయలేదు. ఆత్మతత్త్వము సామాన్యుల కగమ్యము గనుక మాటిమాటికి చెప్పుచున్నది.

అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయం
అక్లేద్యోఽశోష్య ఏవచ
నిత్యస్సర్వ గతః స్థాణుః
అచలోఽయం సనాతనః (2-24)

ఈతడు నరకువడ డీతడగ్ని గాలదు

ఈతడు నీట మునుగు డీతడు గాలిబోడు
చేతనుడై సర్వగతుండౌ-చెలియించ డేమిటను
ఈతల ననాది యీాత డిరవు గదలడు (అ. 2-419)

ఆత్మ నిత్యుడగుటచే నరుకబడడు - దహింపబడడు. తడుపబడడు, ఎండింపబడడు. నిత్యమగుటవలన సర్వగతుడగుచున్నాడు. అచలుడు సనాతనుడగుచున్నాడు.

అవ్యక్తో యమచిన్త్యోయ మవికార్యోయ ముచ్యతే
తస్మాదేవం విదిత్వైనం నాను శోచితు మర్హసి (2-25)

చేరికానరానివాడు-చింతించరానివాడు
భారపు వికారాల-బానిస వాడీ యాత్మ
అరయ శ్రీవేంకటేశు-నాధీనమీతడని
సారము దెలియుటే-సత్యం జ్ఞానము (అ.2-419)

ఈ ఆత్మ ఇంద్రియముల కగోచరుడు - మనసుచే చింతింప శక్యము గానివాడు-వికారములు పొందనివాడు కనుక ఈఆత్మను యీావిధముగా తెలిసికొనుటయే జ్ఞానము.

భగవద్గీతయందు నాలుగు శ్లోకములద్వారా వ్యక్తమయిన ఆత్మ లక్షణములు ఒకే సంకీర్తనయందు సంక్షిప్తము.

జాతస్యహి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మమృతస్యచ (2-27)

పుట్టిన వానికి దృచెల్లా భువి మరణము నిత్య
మట్టే చచ్చిన వారి కవ్వల జననము (అ. 2-421)

సామాన్యులకు దృష్టి ననుసరించి పుట్టిన వానికి చావు తప్పదు.

చచ్చిన వానికి పుట్టుక తప్పదు. అని ఆత్మకు పుట్టుకలు లేవని సూచించెను.

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధ నాన్యేవ తత్రకా పరిదేవనా (2-28)

పుట్టినాడై తేను పొడగానరాదు మేను
కొట్టగొనగానరాదు కొన్నాళ్ళ కాని (అ. 2-421)

తొల్లి యెట్టుండునో తాను తుదనెట్టుండునో తాను
యిల్లి నట్టనడుమ నింతేసి మెరసి
పుట్టినపుడే దేహి బుద్ధులేమి నెఱగడు
యిట్టె లోకుల జూచి యింత నేరిచె
ముట్టుకొన్న యింద్రియాల ముదిసి ముదిసి రాగా
తట్టువడి తనమేను తానే మరచె (అ-2-380)

భూతజాలములన్నియును పుట్టుటకు ముందు కనబడవు. పుట్టిన పిదప దేహముతోగూడి కనిపించును. మరణించిన పిమ్మటను ఎట్లుండునో తెలియదుగదా. కనుక అవి భ్రాంతి మాత్రములే! గీతార్థములను అన్నమయ్య ఒక్కొక్కచోట సూటిగా అర్థమును చెప్పినను, అక్కడక్కడ వానిని వివరించుచుండును.

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః
ఆశ్చర్య వచ్చైనమన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనం వేద నచైవ కశ్చిత్ (2-29)

ఇది యరుదును నొకడిది యరుదుని చెప్పు
యిది యరుదని విను నెవ్వడూ నెఱుగడు అ. 2-421

ఒకానొకడు ఈఆత్మను ఆశ్చర్యమైన ధానివలె చూచుచున్నాడు. ఒకడు ఇది ఆశ్చర్యకరమైనదని చెప్పును మరియొకడు ఇది ఆశ్చర్యకరమైన దని వినును. కాని వాస్తవముగ ఆత్మ స్వరూపమిట్టిదని యెరిగినవారు లేరు

దేహి నిత్యమవ ధ్యోయం (2-30)

జీవుడు నిత్యుడేమిటా జెరుప గరానివాడు

ఈ వివేకము దెలిసి యేజాతివారైనా దైవికమే నమ్మి తమ ధర్మముల బాయరాదు సావధాన మిదియే సంసారయోగము. చిత్తమా నీలోపలను శ్రీవేంకటేశ్వరుడు పొత్తున గూడున్న వాడు పొదిగి పాయకు నీవు యెత్తి నా దేహగుణము ఇది జీవగణమిది ఇత్తలాదైన గుణము యిది మణవకుమీ॥ (అ. 2-421)

మరియు దేహి నిత్యత్వమునకు నిదర్శనము....

ఎవ్వరెవ్వరి వాడో యీజీవుడు చూడ-
నెవ్వరికి నేమౌనో యీ జీవుడు
ఎందరికి గొడుకు గాడీ జీవుడు వెనక
కెందరికి దోబుట్ట డీ జీవుడు
యెందరిని భ్రమయించ డీ జీవుడు దుఃఖ
మెందరికి గావింపడీ జీవుడు
ఎక్కడెక్కడ దిరుగు డీ జీవుడు వెనక
కెక్కడో తన జన్మ మీ జీవుడు
యెక్కడి చుట్టము దనకు నీ జీవుడు యెవ్వ
డెక్కడికి నేగున్ యీ జీవుడు

ఎన్నడును జేటులేని జీవుడు వెనక....

కెన్ని దనువులు మోపడీ జీవుడు
యెన్నగల తిరువేంకటేశు మాయల దగిలి
యెన్ని పదవుల బొందడీ జీవుడు॥ (అ. 1-97)

జీవుడు నిత్యుడు యీ చింతలెట్టు దొరికెనో
భావించ నిదియేటి ప్రచారమో॥ (9.11-75)

ప్రతి దేహమందును నివసించు జీవుడు నిత్యుడు. అవధ్యుడు ప్రతీ జీవియందును దేహము-దేహి అను రెండంశములు గలవు. ఇందు దేహి నిత్యుడు చావు పుట్టుకలు కలది. క్షణికమైనది. అన్నమయ్య దేహ గుణములను జీవగుణములను సోదాహరణముగా వివరించెను.

యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే
తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః (2-46)

ఒక్కడు దప్పికి ద్రావు-నొక్కడు కడవనించు
నొక్కడేదులాడ-మదఃగొక్కటి యందే
చక్కజ్ఞానియైనవాడు సారార్థము వేదమందు
తక్కక చేకొనుగాక తలకెత్తుకొనునా॥ (అ. 2- 86)

వేదసారార్థము వేదాంతము. జ్ఞానియైనవాడు వేదరాశియందు ఏది సారార్థమో అదే గ్రహించునుగానీ తక్కిన విషయముల జోలికి వెళ్ళడు. ఎట్లన నీరు సమృద్ధిగా లభించునపుడు నూతి ఉపయోగము లేదు. వివేకియైనవాడు సర్వమునందు పరమాత్మను దర్శించును కనుక వేదముల యవసరములేదు. జలపూర్ణమైన సరస్సునందు దప్పిగొన్న వానికెంత ప్రయోజనము ఉపక్షితమో బ్రహ్మజ్ఞునకు సమస్త వేదములలో మపేక్షితమో ప్రయోజన మపేక్షితమగుచున్నది.

అన్నమయ్య సాంఖ్యయోగానుసారము ఆత్మయొక్క నిత్యత్వమును, ఆత్మజ్ఞానియొక్క మహిమను వివరించెను.

## కర్మయోగము

మానవులు తమకు నియతములైన కర్మలను ఫలాపేక్షలేక ఈశ్వరార్పణ బుద్ధితో చేయవలయును. అను విషయము ఇట ప్రధానాంశము. ఇది భగవద్గీతయందు మూడవ అధ్యాయము. ఇందు నలుబది రెండు శ్లోకములు గలవు.

ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః
అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే॥ (3-27)

ఇట్టి నా వెఱ్ఱితనము-లేమని చెప్పుకొందును
నెట్టన నిందుకు నగి నీవే దయ జూడవే!

పాటించి నాలోనుండి-పలికింతువు నీవు
మాటలాడ నేరుతునంటా-మరినే నహకరింతును
నీటున లోకములెల్లా-నీవే యేలుచుండగాను
గాటాన దొరనంటా-గర్వింతు నేను ॥ఇ॥

నెమ్మది ప్రజల నెల్లా-నీవే పుట్టించగాను
కమ్మి నేనే బిడ్డల-గంటినంటా సంతసింతును
సమ్మతి నీవే సర్వ-సంపదలు నొసంగాగాను
యిమ్ముల గడించుకొంటి-నివినేనంటానెంతు

మన్నించి యిహపరాలు-మరి నీవె యియ్యగాను
ఎన్నుకొందు నాతపో-మహిమ యిది యనుచును
ఉన్నతి శ్రీవేంకటేశ-నన్ను నేమి చూచేవు
అన్నిటా నాయాచార్య విన్నపమే వినవే॥ అ. 2-304

ప్రకృతివలన బుట్టిన గుణములచేసమస్త కార్యములుజరుగుచుండును. వివేకశూన్యమైన మనస్సు గలవాడు అహంకారముచే తానే చేయుచున్నానని తలచును భగవంతుడు మానవుని నిమిత్తమాత్రునిగా జేసికొని అతనిచే పనులెల్ల చేయించును. అను విషయమును వెఱ్ఱితో గ్రహింపలేక అహంకారించినతినని అన్నమయ్య గీతార్థమును చాటెను. అహంకారము జీవున కెంతటి చేటు దెచ్చునో తెలియుచున్నది. అహంకారము వివేకమును రూపుమాపి వెఱ్ఱితనమును గలిగించునని నిరూపితము.

## జ్ఞానయోగము

అధ్యాత్మజ్ఞానముయొక్క మహిమను విశదీకరించుట-ఆ జ్ఞానము ఎవరికి ఎట్లు లభించునో యీ అధ్యాయము విషయము. ఇది నాలుగవ అధ్యాయము. ఇందు నలుబదిరెండు శ్లోకములు గలవు.

యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥ 4-7

ఊరకైతే నిన్నుగాన మొక కారణాన గాని
పూరి జీవులము నీవు పురుషోత్తముడవు॥
అసురలు భువి బుట్టుటది వుపకారమే
అసురలు బాధింతు రమలును
పొసగ వారికిగాను పూనుక వచ్చి నీవు
వసుధ జనించి తేను వడి నిన్నుగందుము॥
అదరి ధర్మము చెడి యధర్మమైన మేలు
వెదగు మునులు విన్నవింతురు నీకు
తడవి ధర్మము నిల్ప ధరిణి బుట్టుదువీవు
బడి నిన్ను సేవించి బ్రతుకుదుమపుడే (అ. 2-161)

ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని కలిగి అధర్మము విజృంభించునపుడు నేనవతరింతునను గీతావాక్యము నాధారముగా జేసికొని అన్నమయ్య దేశకాల పాత్రముల కనుగుణముగా చక్కని కల్పనలతో వేదాంత విషయములను సరళము గావించెను.

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చదుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ
సమ్భవామి యుగే యుగే (4-8)

సటుశిష్ట ప్రతిపాలకుడవనగ :

ఘటన నక్షత్రములను గాతువుగా॥
తుత్తుమురుగ దైత్యుల దనుజులనని
మొత్తమోది చలమున జెలది
దొత్తుపాపలుగ సొరిది విరోధుల
నెత్తురు పడుతువు నీవేకా॥
తళ తళ మెఱచు సుదర్శనాయుధం
బలరుచు నొరచే నమరగను
బలుదైత్యుల దొబ్బలు బేగులునని
నిలువున జెండుదు నీవేకా॥
దిట్టవు సలాత్రవతేవతి వసురుల
జట్టలు చీరగా జతురుడవు
రట్టడి వేంకటరమణుని వాకిటి
వట్టపు సేనాపతి వటకా॥ (అ. 1-207)

దాసరి పరిపాలనము తగు దుష్టశిక్షణము (అ.8-43)

శిష్టరక్షణమును దుష్టనిగ్రహమును
సృష్టించె నొక్కవేళనే శ్రీజయంతినాడు॥
హరి కృష్ణావతార మందిన యంతలోనే
పరమ మునుల కెల్ల భయముడిగెను
తెరలి దైత్యుల గుండె దిగులు చొచ్చెనత్తరి
సిరులమించిన యట్టి శ్రీజయంతినాడు॥
గోవిందుడు వసుదేవ కొడుకైన యప్పుడే
గోవులు రంకెలు వేసె గొల్లపల్లెను
వోవి తోడ గంసునికి నూరునిండె జూడగాను
చేవలు మీరిన యట్టి శ్రీజయంతినాడు॥
నారాయణుడు భువి నరుడు దాగాగానే
మేరబండవు లెచ్చిరి మేన వావిని
కౌరవుల వనిదీరె కమ్మి శ్రీవేంకటేశుడు
చేరువనే మెరయగ శ్రీజయంతినాడు (8-258)

ఘన శిశుపాలాదులు గతమైని
తనివంది జనులాల ధర్మాన బ్రతుకరో
అనుగు గృష్ణావతార మాయ నిదివో॥ (అ. 10-20)

సురల రక్షింపగ నసురల శిక్షింపగ
తిరమై యుదయించిన దివ్యతేజము (అ. 10-169)

తోలియాడీ దిరుతేరు దుష్టులెల్లా నణగగ
చాలుకొని నిష్టులెల్ల జయపెట్టగ
తావు చేతె దిరుతేరు ధర్మములు నిలుపగ॥ అ.10-178
సురలు సంతోషించి రఘురెల్లానడగిరి॥ (అ. 10-220)

అసురుల శిక్షింప నమరుల రక్షింప
వసుధభారమెల్లా నివారింపను
వసుదేవునికిని దేవకి దేవికిని
అసదృశమగు కృష్ణుడవతారమందెను (అ. 10-287)

సాధువులను రక్షించుటకును దుర్మార్గులను నిర్మూలించుటకును, ధర్మ స్థాపనకొరకు ప్రతియుగమందును భగవంతుడవతరించును. మూలము నందు లక్షణము మాత్రమే సూచితము. ఇట దుష్టశిక్షణము శిష్ట రక్షణము అనేక లక్షణములతో నిరూపితము.

శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరితపః
సర్వం కర్మాఖిలంపార్థ! జ్ఞానే పరిసమాప్యతే॥ (4-33)

జ్ఞానయజ్ఞమీ-గతి మోక్ష సాధనము :

నానార్థములు నిన్నే-నడపె మా గురుడు (2-148)

ద్రవ్యముతోగూడిన యజ్ఞముకంటె జ్ఞానయజ్ఞామే సర్వవిధముల శ్రేష్ఠము. వేదములలో అనేకవిధములైన యజ్ఞములు ప్రతిపాదింప బడినవి. ధనముచే జ్యోతిష్టోమాది యజ్ఞములు నిర్వహింపవచ్చును. వీనివలన గలుగు స్వర్గాది ఫలములు నిత్యములుగావు. మోక్షఫల మొక్కటే శాశ్వతము. కనుక మోక్షప్రాప్తికి జ్ఞానయజ్ఞానమేసాధనము.

యథైదాంసి సమిద్ధోగ్నిః భస్మసాత్కురుదేర్జున
జ్ఞానాగ్ని సర్వాకర్మాణి భస్మసాత్కురుతే తథా॥ (4-37)

అలరి దేహమనేటి - యాగశాలలోన
బలువై యజ్ఞానపు-పశువు బంధించి
కలసి వైరాగ్యపు కత్తుల, గోసి కోసి
వెలయు జ్ఞానాగ్నిలో-వేలిచె మా గురుడు॥ (2-148)

ప్రజ్వరిల్లు అగ్ని కట్టెలను భస్మము చేయునట్లు జ్ఞానాగ్ని సర్వ కర్మలను భస్మము చేయును. జ్ఞాన యజ్ఞమునకు దేహమును యాగ శాలగా రూపించుట జరిగినది. అజ్ఞానమను బలిపశువును వైరాగ్యమను కత్తితో ఖండించి జ్ఞానాగ్నిలో వేల్చెను. కనుక జ్ఞానదృష్టిచే మోక్ష మార్గము నన్వేషింపవలెను.

## కర్మసన్యాస యోగము

కర్మము - సన్న్యాసము అను నీ రెండింటికి గల భేదాభేదముల గూర్చి చెప్పునది. నిష్కామ కర్మయోగము ఈ అధ్యాయమున ప్రధానాంశము. ఐదవ అధ్యాయము. ఇందు ఇరువదితొమ్మిది శ్లోకములు కలవు.

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖంవశీ
నవద్వారానే పురే దేహినైవ కుర్వన్న కారయన్ 5-13

జతనము జతనము సర్వేశు నగరిది
బతుకు దోవ యిదె బడకరము
హృదయము లోపల నీశ్వరుడున్నాడు
పదిలము మనసా బడకరము
తదనల కామాదుల జోరనియ్యక
వదరక కాపుము బడకరము॥
యెంచుకొనీ నిదె యేలిక మిముని క
పంచభూతము లాల బడకరము
మించినపురి తొమ్మిది వాకిళ్ళను
పంచుక వున్నారు బడకరము
నడుమ నడుమ ప్రాణము లాలా మీరు
బడివాయ కుండరో బడకరము

యెడయక శ్రీవేంకటేశ్వరునకు మీరు
బడలిక కొలువరో బడకరము (2-318)

చిత్తమని యెడి సింహాసనంబెక్కి
హత్తి బహువరాకాయ నదె జీవుడు
గుత్తపు దేహమనేటి కొలువు కూటములోన
జొత్తు ప్రకృతి నాట్యము చూచీని జీవుడు॥ (అ-2-58)

ఉప్పరమయి దేహమనేపుర బెద్దచావడి
ఉప్పతిల్లి దేహి కొలువున్నపుడు
చప్పుడుతో నింద్రియ విషయ పరివారము
అప్పుడు పొరాడదురు ఆహా మేలు॥ (అ. 2.124)

నవద్వారపురమగు దేహమున జీవుడు ఇంద్రియ నిగ్రహము గలిగి నపుడు మాత్రమే సుఖముగా నుండును. దేహి ఇంద్రియలోలమగు, ఈదేహమందున్నను కర్మసన్యాసముచే నవద్వారములనదగు తొమ్మిది రంధ్రములు గలిగిన యీ శరీరమున సుఖముగా నుండును.

## విజ్ఞానయోగము

స్వానుభవయుక్తమగు పరమార్థ జ్ఞానమునుగూర్చి యీ అధ్యాయమునందు తెలుపబడినది. ఇది ఏడవ అధ్యాయము. ఇందు ముప్పది శ్లోకములు గలవు.

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే
యతతా మపి సిద్ధానా కశ్చిన్మాం వేత్తి తత్త్వతః (7-3)

అందరి వసమా-హరి నెరుగ
కందువగా నొకడు-గాని యెరగడు

అలితపు పదిగోట్ల నొకడుగాని
కలుగడు శ్రీవారి గనిమనగ
బలిసి తెలియు పుణ్యులకోట్లలో
ఇలనొకడు గాని యెగరడు హరిని॥

ప్రతి చదివిని భూసురకోట్లలో
గతియను హరినె యొకానొకడు
అతిఘనులట్టి మహాత్మ కోటిలో
తతినొకడు గాని తలచడు హరిని॥

తుదకెక్కిన నిత్యుల కోట్లలో
పొదుగు నొకడు తలపున హరిని
గుదిగొను హరి భక్తుల కోట్లలో
వెదకు నొకడు శ్రీవేంకటపతిని॥

అనేక వేలమంది మనుజులలో ఏ ఒకానొకడో మోక్షసిద్ధికై యత్నించుచున్నాడు. అట్లు ప్రయత్నించు వారిలో ఏ ఒకానొకడు మాత్రమే నన్ను వాస్తవముగ తెలిసికొనుచున్నాడు. అన్నమయ్య ఇట మూలమునందున్న "మనుష్యాణాం సహస్రేషు" అను పదముల నాధారముగా గ్రహించి అందలి భావమును పుణ్యకోటి-భూసురకోటి-మహాత్మకోటి-నిత్యులకోటి-భక్తకోటి అని వివరించి భావమును సుస్పష్టము చేసెను.

మయి సర్వమిదం ప్రోతం సూత్రేమణి గణాఇవ (7-7)

పరమాత్ముడు సర్వపరిపూర్ణుడు
సురలకు నరులకు చొటయియున్నాడు

తనువులు మోచియు తలపులు దెలిసియూ
మెనసియు నెనయక యున్నాడు
చెనకి మాయకు మాయై జీవునికి జీవమై
యెనసిన పూసలదారమువలెనున్న॥ (అ. 2-253)

యెనసిన పూసలలో దారమవని
యెన్నుటె పరమ రహస్యంబు॥ (అ. 11-155)

పూసలు దారమందున్నట్లు భూతజాలములన్నియు భగవంతునియందు గ్రుచ్చబడియున్నవి. కంటికి కనబడక పూసలు నిలుచుటకు సూత్రమాధారమైనట్లు పరమాత్మ సర్వత్ర వ్యాపించియున్నాడు. సుప్రసిద్ధమైన ఉపమానముతో పరమాత్మకు జగత్తుకు ఆధారభూతమని సూచితము.

## అక్షర పరబ్రహ్మ యోగము

నాశరహితమైన పరబ్రహ్మను గూర్చి బోధించు అధ్యాయము ఇది ఎనిమిదవ అధ్యాయము. ఇందు యెనిమిది శ్లోకములు గలవు.

ఆ బ్రహ్మ భువనల్లోకాః పునరావృత్తినోర్జున
మాముపేత్యతు కౌన్తేయ పునర్జన్మ నవిద్యతే (8-16)

అన్నిటి కెక్కుడు యీావి హరి యిచ్చేది
మన్నించు నాలనికంటె మఱిలేరు దొరలు
తగు బ్రహ్మలోకముదాకా నెక్కి చూచిన
మగుడ బుట్టి లోకాలే మనుజులకు
చెడని వైకుంఠమిచ్చు జేటులేని పదమిచ్చు
గెడ మాయబెడ కావు విష్ణుడీతడే

యెడయక శ్రీవేంకటేశుడై వున్నాడు వీడె
జడియ కితడే కాచు శరణంటే జాలును॥

ఇతర లోకములకువలె బ్రహ్మలోకమును పొందిన వారికిగూడ మరల జన్మము కలుగును. విష్ణుని ఆశ్రయించిన వారికి పునర్జన్మ కలుగదు మరియు వైకుంఠ వాసమబ్బును.

అధ్యాత్మవిద్యా ప్రభావము చెప్పుట యీ అధ్యాయమునందలి విషయము. ఇది తొమ్మిదవ అధ్యాయము. ఇందు ముప్పదినాలుగు శ్లోకములు గలవు.

పితాహమస్య జగత్ మాతా ధాతాపితామహః
వేద్యం పవిత్ర మోఙ్కార ఋక్సామ యజురేచ॥ (9-17)

జననీ జనకుల సరవిహరే
పనివడి వేదము ప్రణవము హరియే
యొనపితని పూజ యిన్నిటి ఫలము (అ. 2-406)

జననీ జనకుల సరవిహరే
పనిపడ వేదము ప్రణవము హరియే
యొనపితని పూజ యిన్నిటి ఫలము (అ. 2-406)

తల్లియై పోషించు తండ్రియై రక్షించు
వుల్లపు బంధువుడై వొడలరతు
మెల్లనదాతై ఇచ్చు మెలుతయై యాదరించు
యెల్లవిధ బంధువుడు యీతడె పో విష్ణుడు (2-417)

దైవము దాతవు నీవే తల్లివి దండ్రివి నీవే 2-455
తల్లియు నితడే తండ్రియు నితడే అ. 8-28

ధరనీవే తల్లియును దండ్రియు నైయుండడగాను॥ 8-227
తల్లియు దండ్రివి నీవు దాత దైవమవు 8-229

తనువిచ్చి జీవునికి దల్లివి దండ్రివినై
ధనమ్మైనా దాతవు దైవమవునై॥ అ. 9-92

తల్లియై యుండేవాడు తగని తని రూపే
మెల్లగా తండ్రైనవాడు నితని రూపే॥ (అ. 10-101)

తల్లియై పెంచేవాడు తండ్రియై పుట్టించేవాడు 10-1

తల్లియు దండ్రియు మరి దైవము నాతడెకాక
యెల్ల జీవులకు మరి యెవ్వరింక దిక్కు॥ అ. 10 205

ఈ జగత్తునకు పరమాత్ముడే తల్లి. దండ్రి. తాత - సంరక్షకుడు ఋగ్యజు సామము లనబడు వేదత్రయము-ఓంకారమును ఆ సర్వేశ్వరుడే. జీవకోటికి భగవంతుడికి గల యనుబంధమిట కనిపించును. తత్త్వజ్ఞుడైన అన్నమయ్య సంకీర్తనలలో దేవుడే జీవున కన్నివిధము లైన బంధువని పలుచోట్ల నిరూపితము. గంభీరమైన గీతార్థము లలితములైన పదములచే మిక్కిలి సులభముగా సూచితము.

గతిర్భర్తా ప్రభుసాక్షి నివాస శ్శరణం సుహృత్
ప్రభవః ప్రళయః స్థానంనిధానం బీజమవ్యయమ్ 9-18

ఏలిక హరియే యిరవును హరియే
వాలాయము సర్వము హరియే
కాలము శ్రీవేంకటగిరి హరియే
నీతని శరణే సఫలంబు॥ (అ. 2-406)

ఏలికవై మన్నించు నిష్టుడై బుద్ధిచెప్పు

చాలు మానిసియై యంచల డిగుదు
బాలుడై ముద్దుచూపు ప్రాణమై లోననుండు
యీలాగుల బందు డీతడే వో విష్ణువు
దేవుడై పూజగొను దృష్టి గోచరమై
శ్రీవేంకటాద్రి మీద సిరు లొసగు
తావై యెడమిచు తలపై ఫలమిచ్చు
యివల నావల బంధు డీతడే వో విష్ణువు (2-417)

పరమాత్మయే-కర్మఫలము - పోషకుడు - ప్రభువు-సాక్షి. ప్రాణాలకు నివాసము సృష్టిస్థితి లయకర్త - స్నేహితుడు అయివున్నాడు. ఇట భగవంతుని సర్వాత్మ స్వరూపము వ్యక్తము.

పత్రం పుష్పం ఫలంతోయం యోమే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః 9-26

నీ దాస్య మొక్కటే నిలిచి నమ్మగలది
శ్రీదేవుడవు నీ చిత్తము నా భాగ్యము
చిత్రముగ నను గావు శ్రీవేంకటేశ నీవే
పత్రి పుష్ప మాత్రిమే నాభక్తి యెల్లా నీకు (అ. 2-20)

భక్తితో పత్రిముగాని ఫలముగాని జలముగాని సమర్పించినచో వానిని తాను స్వీకరించుచున్నానని భగవానుడే సెలవిచ్చెను. అన్నమయ్య తానొసగు వస్తువుయొక్క గొప్పదనమునుబట్టి స్వామి అనుగ్రహము కలుగదు. పరిశుద్ధమైన అంతఃకరణమే ముఖ్యమని భావించి తన భక్తి కూడ నిర్మలమైన భక్తియని పత్రిపుష్పములను సమర్పించెను. దీని వలన భక్తి-చిత్తశుద్ధి భగవత్కృపకాధారములని స్పష్టమైనది.

సమోహం సర్వభూతేషు

నమే ద్వేష్యోఽస్తి నప్రియః (9-29)

యే భజంతి మాంభక్త్యామయితే తేషుచాప్యహమ్ 9-29

ఇందరు నీకొక్కసరి-యొక్కవ తక్కువలేదు
చెంది నీ సుద్దులు యేమి-చిత్రమో కాని॥
నీ నామ ముచ్చరించి-నెరవేరె నొక్కమౌని
నీ నామము వినక-నెరవేరె నొకడు
పూని నిన్ను నుతియించి-భోగియాయ నొకడు
మోసమున నిన్ను దిట్టి-మోక్షమందె నొకడు॥

మతిలో నిన్ను దలంచి-మహిమందె నొకయోగి
తతి నిన్ను దలచకే-తగిలె నిన్నొకడు
అతి భక్తి బనిసేసి-అధికుడాయ నొకడు
సతతము బనిగొని-సఖుడాయ నొకడు॥

కౌగిటి సుఖములిచ్చి కలిసిరి గొందరు
ఆగి నిన్ను వెంట దిప్పి-ఆవులు మేలెందెను
దాగక శ్రీవేంకటేశ-దగ్గరైన దవ్వయిన
మాగి నిన్ను దలపోసే-మనసు గుఱుతు॥ (10-8)

భగవంతుడు సకల ప్రాణులయందును సమానుడు. అతనికి ద్వేషింప దగినవాడుగాని ప్రేమింపదగినవాడుగాని లేడు. ఎవరైతే నన్ను భక్తితో సేవించుచున్నారో అట్టివారు నాయందున్న వారగుదురు. నేను వారి యందుండు వాడనగుచున్నాను. అనగా భగవంతునిగూర్చి అనుకూలముగాగాని ప్రతికూలముగాగాని తన్ను స్మరించిన చాలును.

పై సంకీర్తనమున భగవంతుని ప్రేమతో ధ్యానించిన నారద

శుకాదులకును వైరముతో స్మరించిన శిశుపాలదులకును భగవంతుడు మోక్షమిచ్చుట ఆయన సర్వసమత్వమునకు నిదర్శనము.

అన్నమయ్య సామాన్యుల కందుబాటులో నున్న అతిసామాన్య మయిన పురాణగాథల నిదర్శనముతో గీతార్థమును చాటెను.

## విభూతి యోగము

విభూతి యనగా సంపద ఈ ప్రపంచమంతయు భగవంతుని విభూతియే। భగవానుని శక్తియే వస్తువునందున్నదో దానినిగూర్చిన వివరణము యీ అధ్యాయమున ప్రధానాంశము. ఇది పదియవ అధ్యాయము. ఇందు నలుబదిరెండు శ్లోకములు కలవు.

అహం క్రతురహం రుజ్ఞ
స్వధాహ మహమౌషధమ్
మన్త్రోహ మహ మేవాజ్య
మహమగ్ని రహంహుతమ్॥ (10-16)

క్రతువులు హరియె కర్మము హరియే
పితరులకు హరియే వెనుదృష్టి
సతత మంత్రముల సారము హరియే
యితని సేవే పో యిన్నిటి ఫలము॥
అనలము హరియే ఆహుతి హరియే॥ (అ. 2-406)

కృష్ణుడే క్రతువు-యుజ్ఞము-పితృదేవతలచేభుజింపబడు అన్నరూపము ఔషధము - యజ్ఞములందు పఠించు మంత్రము - ఆజ్యము - అగ్ని హోత్రము-హోమకర్మము సర్వము తానేయని కృష్ణుడానతిచ్చెను. అన్నమయ్య భక్తుడు గనుక "హరిసేవే యిన్నిటి ఫలమని" గీతార్థమును వివరించెను.

అహమాత్మా గుడాకేశ సర్వ భూతాశయస్థితః
అహమాదిశ్చ మధ్యంచ భూతానామంత ఏవచ (10-20)

నీవనగ నొకచోట నిలిచి వుండుటలేదు
నీవనుచు గనుగొన్న నిజమెల్ల నీవే
తన యాత్మవలెనె భూతముల యాతుమల్లెల
ననయంబును గొన్న యతడే నీవు
తను గన్న తల్లిగా తగ నితర కాంతలను
అనఘుడై మది జూచు నతడే నీవు॥
వేదోక్త మతియైన వేంకటాచలనాధ
ఆదియును నంత్యంబు నంతయును నీవే (అ. 1-232)

భగవంతుడు సమస్త భూతలములయొక్క అంతఃకరణములందు ఆత్మ రూపముతో నున్నాడు. వీనికన్నింటి ఆది మధ్యాంతములు ఆ సర్వేశ్వరుడు. ఈ సంకీర్తనమున అన్నమయ్య గీతార్థముతోబాటు "వరకాంతలను తల్లిగా జూడుడని" లౌకిక న్యాయమును కూడ బోధించెను.

దేవానా మస్మి వాసవః॥ (10-22)

ఒక్కడే దైవంబున్నతు డితడు
తక్కిన తలపులు తప్పుదిరువులు
పురుషులకెల్లా బురుషోత్తముడు
సురేంద్రాదులకు సురేంద్రుడు (అ. 9-274)

భగవంతుడు దేవతలలో ఇంద్రుడు
రుద్రాణాం శంకరశ్చాస్మి॥ (10-23)

తెలిసిన వారికి దేవుడితడే

వలవని దుష్టుల వాదము లేదా।
పురుషులలోపల పురుషోత్తముడు
నరులలోన నరనారాయణుడు
పరదైవములకు బరమేశ్వరుడు
పరుసమూఢుల కెవ్వరో యితడు॥

పలు బ్రహ్మలకును పర బ్రహ్మము
మలయు నీశులకు మహేశుడితడు
యిల నాత్మలలో నిటు పరమాత్ముడు
ఖులుల కెట్లుండునో కానము యితడు॥ (అ. 9-191)

ఏకాదశ రుద్రులలో శంకరుడు
నరాణాంచ నరాధిపమ్ (10-27)

వేదాంతంబుల వేద్యుడీతడు
ఆదికి నాదియు నన నితడే
మేదిని నరులకు మేదినీశ్వరుడు
మనుష్యులలో రాజ్యము నేలు రాజు (అ. 9-274)

భగవంతుడు భూతములయొక్క సృష్టి స్థితి లయములకు కర్తయై ఆత్మరూపముతో నున్నాడు. అనగా భగవద్విభూతి మూడు లోకము లందు సర్వభూతములందును నిండియున్నదని మొదట చెప్పి తరువాత దేవమనుష్యాదుల నొక్కొక్క వర్గముగా దీసికొనెను. వానిలో ప్రధానమైన వానిని నిర్దేశించి అవి యన్నియు తన స్వరూపములని చెప్పెను.

## విశ్వరూప సందర్శన యోగము

విశ్వరూప సందర్శన వర్ణనముగల ఏకాదశాధ్యాయము భగవ-

గీతయందు ముఖ్యమైనది. అమిత భయసంభ్రమములను కలిగించు విశ్వరూప వర్ణనము అత్యంత శక్తివంతమైన ఘట్టము. కృష్ణుని దయచే అర్జునుడు ఒక్క క్షణము యోగదృష్టిని పొంది విశ్వరూప సందర్శన భాగ్యమును బడసెను. అన్నమయ్య వేంకటేశుని యను గ్రహముచే విశ్వరూపమును సాక్షాత్తుగా దర్శించినట్లు వర్ణించెను. ఇందు ఏబదిఐదు శ్లోకములు గలవు.

ఇహైక స్థం జగత్ కృత్స్నం పశ్యాద్య స చరాచరమ్
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి॥(11-7)

నీ వొక్కడవే సర్వాధారము నిన్నె
యెరిగిన నన్నియు నెఱుగుట
భావించి యింతయు దెలియగవలసిన
బ్రహ్మవేత్తలకు నిది దెరవు
నీలోననె నదులును నగ్నియు
నీలోనవె చరాచరములును
నీలోనవె వేదశాస్త్రము మొదలగు నిఖిల శబ్దమయము
నోలోనవె అన్నియు నిన్నర్పించిన నిఖిల తృప్తికరము
శ్రీలలనాధిప శ్రీవేంకటేశ్వర శ్రీవైష్ణవులకునిదియమతము
(అ. 8-222)

స్థావర జంగమాత్మకమైన ప్రపంచమంతయు తన దేహమందొక్క (అవయవము) వస్తువై యున్నది చూడుమని కృష్ణవాక్కు. అన్నమయ్య మూలమునందలి భావమును విస్తరించి చూపెను. ప్రపంచము అందలి భావమును పదార్థములు ఈశ్వరుని యందణగి యున్నవి. అవి యన్నియు భిన్నములుగాక ఒక్కటియై యున్న

వను విషయమును "నీవొక్కడవే సర్వాధారము" అనుమాటవలన సూచితము.

దివ్య మాల్యామ్బర ధరం దివ్యగన్ధాను లేపనమ్
సర్వాశ్చర్యమయం దేవమనన్తం విశ్వతోముఖమ్॥ (11-11)

వేవేలు విధములై విశ్వమెల్లా నొకటై
పూవులు వాసనవలె బొంచియున్నాడు
భావించ నిరాకారమై పట్టితే సాకారమై
శ్రీవేంకటాద్రి మీద శ్రీపతై యున్నాడు॥ (2-232)

దివ్యమైన పూలమాలలు, వస్త్రములను ధరించినట్టియు, దివ్య గంధమును బూసికొనినట్టియు సర్వాశ్చర్యకరమైన అనేక ముఖములు గల అనంతుని అర్జునుడు చూచెను. సర్వవ్యాప్తియైన సర్వేశుడు పూలలోని తావువలె బొంచియున్నాడను భావమును మనోహరమైన ఉపమచే అన్నమయ్య సూచించెను.

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా
యది భాస్సదృశీ సాస్యాద్భాసస్తస్య మహాత్మనః 11-12

కోటి సూర్యులొక్కమాటే కూడ నుదయించినట్టు
గాటపు నీ తిరుమేని కాంతులట
మేటివి శ్రీవేంకటేశ మిమ్ము ద్రిష్టించుట మెట్లు
పోటి దేవతలకెల్లా బొడమైన వాడవు॥ (2-330)

ఆవిరాట్పురుషుని శరీరకాంతి ఆకాశమందు వేయిమంది సూర్యులొక్కమాటుదయించిన నెంతటి కాంతి పుట్టునో యా కాంతి ఆ దివ్యపురుషుని కాంతికి సాటియగును. ఇట విశ్వరూప ప్రకాశమునకు సమానము

నిరూపితము. అన్నమయ్యకు వేయిమంది సూర్యుల కాంతి కన్నను కోటి సూర్యకాంతి మిక్కుటమని తోచి విశ్వరూపుని కాంతికి కోటిసూర్య కాంతితో బోల్చెను.

తత్రైకస్థం జగత్ కృత్స్నం ప్రవిభక్తమనే కధా
అపశ్యద్దేవ దేవస్య శరీరే పాండవస్తదా॥ (11-13)

జగము లిన్నియును సకలమునీంద్రులు
నగు శ్రీవేంకటనాధుడు నిన్నే
అగణిత గిరీటి పొగడనె నీరూపు
అగణిత మహిముడ వన్నిటగాన॥ (అ. 11-162)

అర్జునుడు శ్రీకృష్ణునియొక్క శరీరమున నానా రూపములుగ విభజింప బడిన జగత్తంతయు ఒక్కటిగ నుండుట జూచెను.

ప్రణమ్య శిరసాదేవం కృతాఞ్జలిర భాషత॥ (11 14)

ఆ రూపమునకె హరి నేను మొక్కెదను॥ (11-162)

పశ్యామి దేవాంస్తవ దేవ! దేహే
సర్వాంస్తథా భూత విశేషసంఘాన్
బ్రహ్మాణ మీశం కమలాసన స్థం
ఋషీంశ్చ సర్వాంసురగాంశ్చ దివ్యాన్॥ (11-15)

ఫాలలోచనుడు బ్రహ్మయు నింద్రుదు
పోలి నగ్నులును సూర్యచంద్రులును
నీలో నుండగ నెరిగనె గింటి
మూల భూతివగు మూర్తివిగాన॥ (11-162)

నీయందె మనువులు వసువులు ఋషులు

నీయందె పురగులు (8-222)

అర్జునుడు కృష్ణుని విశ్వరూపమునకు మ్రొక్కి దేవా నీ శరీరమందు సమస్త దేవతలు - బ్రహ్మ-భూతములు-ఋషులు-సర్పములను జూచు చున్నానసెను.

రుద్రాదిత్యా వసవో యేచ సాధ్యా
విశ్వే శ్వినా మరుత శ్చోష్మపాశ్చ
గన్ధర్వ యక్షా సురసిద్ధ సుఙ్ఘా
వీక్షన్తేత్వాం విస్మితాశ్చైవ సర్వే (11-22)

నీయందె బ్రహ్మయు రుద్రుడు నింద్రుడు
నీ యందె దిక్పాలకులు
నీయందె మనువులు వసువులు ఋషులు
నీ యందె విశాఖ్య దేవతలు
నీయందె పురగులు యక్షరాక్షసులు
నీయందె గరుడ గంధర్వులు
నీయందె పితరులు సిద్ధసాధ్యులు
నీయందె ద్వాదశాధిత్యులు

నీవలనసె కిన్నర కింపురుషులు నీవలనసె విద్యాధరులు నీ వలనసె యచ్చరలు చారణులు నీవలనసె నక్షత్రములు నీవలనసె గ్రహములు చంద్రుడును నీవలనసె నభోరతరిక్షములు నీవలనసె జలధులు పవ-మానుడు నీవలనసె గిరులును భూమియును. (8-222)

నీ యందే బ్రహ్మ మరి నీ యందే రుద్రుడు
నీ యందే సచరాచరమును నీ యందే యీ జగము (10-76)

వసువులు, రుద్రులు, ఆదిత్యులు, యక్షులు విశ్వేదేవతలు. అశ్వనీ దేవతలు, రాక్షసులు, సిద్ధులు గంధర్వులును, పితృసంఘము లును ఆశ్చర్యముతో నిన్ను చూచుచున్నారు అన్నమయ్య మూలము నందలి భావమును గ్రహించి "చరాచరమంతయు నీయందే అణగి యున్నదని" బ్రహ్మవేత్తల మార్గము ననుసరించెను.

రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరు పాదమ్
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వాలోకాః ప్రవ్యథితాస్తథాహమ్॥ (11-23)

ఎన్నో శిరసులట యెన్నో పాదములట
యెన్నరాని చేతులట యిట్టి నీ మూర్తి
కన్నుల జూచుట యెట్టు॥ (అ. 2-330)

అనంత శిరసుల ననంతపదముల
అనంత నయముల నంతకరముల
ఘన నీ రూపము గనుగొనే గిరీటి
అనంతమూర్తి వన్నిటగాన॥ (11-162)

మహాబాహో ఇన్ని ముఖములు ఇన్ని పాదములు, చేతులు గలిగిన నిన్ను జూచి ప్రాణులు నేనును అధికమగు కంపము నొందుచున్నాము. వ్యాసుని అర్జునుడు విశ్వరూపమును జూచి వణికినట్లు గలదు. అన్నమయ్య కిరిటీ మాత్రము నిశ్చలతత్వముతో "యిట్టి మూర్తిని కన్నుల చూచుట యెట్టు" అని అంటూ విశ్వరూపమును గనుగొనెను.

నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా
శక్య ఏవం విధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా॥ 11-53

నీవెంత నేనెంత నేడు నాయగ్గలి కెంత
దేవ నీదాసుల జూచితేనే నిన్ను గనుట
వొక్కొక్క రోమకూపాన నొగి బ్రహ్మాండ కోట్లు
ఉక్కుమీరి ధరించు ఉన్నాడవట
నిక్కిన నీ రూపమెంతో నిన్ను గనుగొనుటెట్టు
అక్కజపు వేదముల కగోచరుడవు
అన్నిటా మునీంద్రులకు నచింత్యుడవు (అ. 2-330)

భగవంతుని స్వరూపమును సామాన్యులెవ్వరును దర్శింపజాలరు. భగవద్దర్శనము మహాదుర్లభము. అర్జునా విశ్వరూపుడనగు నన్ను జూచుటకు వేద-దాన-తపోయజ్ఞములలో నేదియు సాధనము గాలేదు, అన్నమయ్య ఇట సూక్ష్మముగా విశ్వరూపమును జూచుటకు దాసుల జూచితేనే నిన్ను గన్నుట" అను వైష్ణవ ధర్మమును సాధనముగా జూపెను.

## భక్తియోగము

ఈ అధ్యాయమున భక్తియొక్క స్వరూపము. భక్తుని లక్షణములు. ఇది పండ్రెండవ అధ్యాయము. ఇందు ఇరువది శ్లోకములు గలవు.

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ
నిర్మమో నిరహఙ్కార స్సమదుఃఖ సుఖఃక్షమీ॥ (12-13)

ఇన్ని విధాలు యికనేల ప్ర
పన్నుడై మీద బహువిధులేలా॥

సతత భూతదయ సత్యవాక్యము గలితే
కతిలపు ధర్మాల గొడవలేలా

ప్రతిలేని విజ్ఞానభావశుద్ధి గలిగితే
మతకపు గర్మాలు మరియేలా॥

పొందుగ నన్నిటను సమబుద్ధి నిలిచితేను
సందడిలో దీర్ఘా చరణలేలా
నిందమాని యాసమాని నిర్మల చిత్తులయితే
నందదైన వుపవాసవ్రతము లేలా॥

శ్రీవేంకటపతి చింతనము గలిగితే
పావసపు శాస్త్రాల పఠనలేలా
ఆవల నీతని దాసులందు ప్రేమగలిగితే
కావరపుటితర సంగతులేలా (11-128)

సర్వభూతములయందును ద్వేషభావము లేకుండుట దయా సుహృ-
ద్భావములు గలిగియుండుట అహంకార మమకారములను వదలుట
సుఖదుఃఖములను సమముగా చూచుట, ఓర్పు కలిగియుండుట అను
నవి భక్తుని లక్షణములుగా భగవద్గీత పేర్కొనినది.

జ్ఞానియైనచో సర్వభూతములయందును ఆత్మరూపమున భగవంతుడు
అంతర్యామియైయుండునను విషయమెరుంగును. కనుక ఏ భూతమును
ద్వేషింపబడు సర్వభూతములయందును దయ కలిగియుండును.
కనుక భక్తిమార్గమున పయనించుటకు జ్ఞానికే కన్నను అజ్ఞానికే
అవకాశమెక్కువయని తలచిన అన్నమయ్య భక్తుని లక్షణములు
వివరించెను. వైష్ణవసంప్రదాయము ననుసరించి దాస్యులమై ప్రేమ
కలిగియుండవలెనని సూచించెను.

సమశ్శత్రౌచ మిత్రేత తధామానావమానయోః
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః (12-18)

మంచిదివో సంసారము మదమత్సరములు మానిన
కంచును, బెంచును నొక సరిగా దాచూచినను
ఆపదలకు సంపదలకు నభిమానింపక యుండిన
పాపము, బుణ్యము సంకల్పములని తెలిసినను
కోపము శాంతము తమ తమ గుణములుగా భావించిన
తాపము శైత్యమునకు దాడడబడుకుండినను॥ అ. 1-45

చలుశయును వేడియును సటల సంసారంబు
తొలకు సుఖమొకవేళ దుఃఖమొకవేళ
ఫలములివె యీరెండు బావములు పుణ్యములు
పులుసు దీపును గలిపి భుజించినట్లు॥ (అ. 2-423)

దంబము లేకుండుట-అహింస-ఓర్పు-సద్గురువు నాశ్రయించుట త్రికరణ శుద్ధి - స్థైర్యము ఆత్మనిగ్రహము - ఇన్ని సుగుణములు గలిగిన వాడే జ్ఞానవంతుడు.

ఇన్ద్రియార్థేషు వైరాగ్యమన హంకార ఏవచ
జన్మమృత్యు జరావ్యాధి దుఃఖదోషాను దర్శనమ్॥ 13-9

ఇందుకు విరహితము లన్నియు నజ్ఞానమని
చందమున గీతలందు బాటినిదివో
అంచిత విషయ విరతి నిరంహకారములు
ముంచిన జన్మదుఃఖములు దలపోయుట (1-1-15)

ఇంద్రియ సుఖములందు అనాసక్తి-అహంకారము లేకుండుట - చావు పుట్టుకలవలన కలుగు దుఃఖములను మాటి మాటికి స్మరించుట-ఇవన్నియు జ్ఞాని గుణములు. సామాన్యముగ మానవులు ఎవరైన పుట్టినచో సంతసింతురేకాని దుఃఖింపరు. జరామరణములకు దుఃఖించుట లోకసహజము. ఇట అన్నమయ్య జన్మదుఃఖము"అను మాటలో జరా

మరణములను గూడ ధ్వనింపచేసెను. పుట్టుకవలననే జరామరణములు సంభవించుచున్నవి. కనుక జననమే దుఃఖమును కలిగించుచున్నది.

అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు
నిత్యంచ సమచిత్తత్వ మిష్టానిష్టోప పత్తిషు (13-10)

కంచపు పంసారము-గడుచుటే జ్ఞానము
అరిమిత్ర పమబుద్ధి (11-1-51)

శత్రు మిత్రులయందును మానావమానములందును శీతోష్ణ సుఖ దుఃఖములందును సమముగా నుండు భక్తుడు భగవంతునకు ఇష్టుడు. అన్నమయ్య పేర్కొన్న భక్తలక్షణములలో పులుపు తీపి రుచులకు భేదము తెలియనివాడు గూడ భక్తుడని సూచితము. మూలమున జిహ్వ చాపల్య విషయములేదు. దానిని గూడ ఒక గుణముగా పేర్కొనెను.

క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము

శరీరము-ఆత్మ ఈ రెండింటిని గూర్చిన వేదాంత విచారణ మీ అధ్యాయమున ప్రధానాంశము. ఇది పదమూడవ అధ్యాయము. ఇందు ముప్పదిఐదు శ్లోకములు గలవు.

అమానిత్వ మదంభిత్వం, అహింసాక్షాంతి రార్జవమ్
ఆచార్యోపాసనం శౌచం, స్థైర్యమాత్మ వినిగ్రహః (13-8)

మానావమానములు-మాని డంబు విడుచుట
పూని హింపకు జొరక-యారుపు గలుగుటయు
అనిమతి గరగుట-యాచారోపాసన
తానెప్పుడు శుచి యౌట-తప్పని విజ్ఞానము
అచంచల సుస్థిరబుద్ధి-యాత్మ వినిగ్రహము (11-1-51)

పై గీతా శ్లోకమున జ్ఞానియొక్క లక్షణములు వివరింపబడినవి. దానిననుసరించి అన్నమయ్య జ్ఞానసాధనములైన గుణములను పేర్కొనెను. తానే గొప్పయను దురభిమానము లేకుండుట, పుత్ర దారగృహాదులందుమమకారము ఆసక్తిలేకుండుట, ప్రియాప్రియములు కలిగినపుడు సమబుద్ధి కలిగియుండుట జ్ఞానము. భార్య-పుత్రులు-గృహము అను మూడింటి కలయికవలన ఏర్పడిన సంసారమును గడచుటయే జ్ఞానమని అన్నమయ్య మూలభావమును సంక్షేపించెను.

మయి చానన్య యోగేన భక్తి రవ్యభిచారిణీ
వివిక్త దేశ సేవిత్వ మరతిర్జన సంసది॥ (13-11)

అనన్య భక్తియు

సరినే కాంతకమును సజ్జన సంగవిముక్తి (11-1-51)

అనన్యభక్తి - ఏకాంతవాసము - లౌకిక జనసహవాస మందభిరుచి లేకుండుట జ్ఞానము.

అధ్యాత్మ జ్ఞాన నిత్యత్వం తత్త్వజ్ఞానార్థ దర్శనమ్
ఏత జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతో న్యథా॥ (13-12)

ధర నధ్యాత్మ జ్ఞానతత్త్వము దెలియుట
గరిమ లందుట శ్రీవేంకటపతి జ్ఞానము (అ. 11-1-51)

ఎల్లప్పుడు ఆత్మజ్ఞాననిష్ఠ - తత్త్వజ్ఞాన విచారము ఇవన్నియు జ్ఞానలక్షణములని చెప్పబడినది. దీనికి విరుద్ధమగు నదంతయు అజ్ఞానమే. దైవసంబంధమైన స్మృతి ఎప్పుడో ఒకప్పుడుండుట చాల దనియు, నిరంతరము ఆజ్ఞానము హృదయమున నుండవలెనని సూచితము.

## గుణత్రయ విభాగయోగము

సత్త్వ, రజ, స్తమస్సులనెడి మూడు గుణముల స్వభావము, అవి జీవుని బంధించు విధము ఈ అధ్యాయమున ప్రధానాంశము. ఇది పదునాల్గవ అధ్యాయము. ఇందు ఇరువదియేడు శ్లోకములు గలవు.

సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః
నిబధ్నన్తి మహాబాహో దేహే దేహినమవ్యయమ్॥ (14-5)

తమము రాజసము తగు సాత్త్వికమును
నమరిన నీ మాయా రతులు
కమలాధిప వేంకటగిరీశ నిన్ను
ప్రమదము మఱపును పైకొనుటెట్లా॥ (అ. 1-148)

సత్త్వము-రజస్సు-తమము అను మూడు గుణములు ప్రకృతి వలన బుట్టినవి. ఇవి నాశరహితుడైన దేహిని దేహమునందు బంధించు చున్నవి.

సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత
జ్ఞానమావృత్యతు తమః ప్రమాదే సఞ్జయత్యుత (14-9)

కొంత వడినే సత్త్వ గుణమందు నెలకొందు
అంతలో రాజస గుణిసై యుందును
చెంత తామసగుణము చేకొందు నొకవేళ
యింత పలుపంచలు వాకెన్నడో నిశ్చయము

వివరించి యొకవేళ వివేకివలె నుండు
అవల మూఢుడనౌదు నంతటిలోనె

తవిలి శ్రీవేంకటేశ తగ నిన్ను దలచగ యివల దొత్తలే వ
యివల దొత్తేయాయనెన్నడో నిశ్చయము (11-66)

సత్త్వగుణము ప్రాపంచిక సుఖమునందును రజోగుణము ప్రాపంచిక కర్మయందును తమోగుణము జ్ఞానమును కప్పి జీవుని ప్రమాదమునందు చేర్చుచున్నవి.

రజస్తమశ్చాభిభూయ, సత్త్వం భవతి భారత
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా (14-10)

వెఱవకు మీ పుట్టుగులకు మరి వివేకించి ధీరుడవగు మీ
మఱవకు మీ యలమేల్మంగకు మగడగు శ్రీవేంకటపతిని
వెఱలకుమీ మాయారతులను కేవల సాత్వికుడవుగమ్మీ 11-1-192

సత్వరజో తమో గుణములందు ఎయ్యది జీవుని యందధికముగా నుండునో అది తక్కిన వానిని అణగద్రొక్కి వర్తించుచుండును. కావున సాధకుడు మొదట సత్త్వ గుణములవరచికొని దానిచే రజోగుణ తమో గుణములను అడగించవలెను.

సమదుఃఖ సుఖః స్వస్థ స్సమలోష్టాశ్మ కాఞ్చనః
తుల్యప్రియా ప్రియోధీర స్తుల్యనిందాత్మ సంస్తుతిః (14-24)

నిండు మనసే నీ పూజ
అండ గోరకుండు టదియు నీ పూజ

ఇందు హరి గల డందు లేడనేటి
నిందకు బాయుటె నీ పూజ
కొందరు చుట్టాలు-కొందరు పగనే
అందరుకు-మానుటదియే నీ పూజ

తిట్టులు గొన్నని దీవెన గొంతని
పెట్టుకొనిదో–నీ పూజ
పెట్టిన బంగారు–పెంకును నినుమున
అట్టి సరియను టదియు నీ పూజ॥ (అ. 9–31)

సుఖదుఃఖములందు సమభావము–బంగారు–మట్టిగడ్డ–రాయి వీని యందు సమదృష్టి - కొందరు ప్రియులు - కొందరప్రియులని భేద దృష్టిని వీడుట నిందాస్తుతులందు సమత్వము గుణాతీతుని లక్షణములు. పై సంకీర్తనమున గుణాతీతుని లక్షణములే భగవత్పూజలుగ నిరూపితము.

## పురుషోత్తమ ప్రాప్తి యోగము

పురుషోత్తముఁడనగా భగవంతుడు. ఆయన సన్నిధిని పొందు-టకు గల సాధనములు సూచింపబడినవి. మరియు బ్రాహ్మణులు భోజనమునకు ముందు దీనిని వేదమంత్రములతో సమానముగా పఠింతురు. ఇది పదునైదవ అధ్యాయము. ఇందు ఇరువది శ్లోకములు గలవు.

గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా
పుష్ణామి చౌషధీ స్సర్వా స్సోమో భూత్వారసాత్మకః॥15–13

అని యానతిచ్చె గృష్ణు–డర్జునునితో
విని యాతని భజించు–వివేకమా॥

భూమిలోను చొచ్చి సర్వ–భూత ప్రాణులనెల్ల
దీమసాన మోచేటి–దేవుడ నేను
కామించి సస్యములు గలిగించి చంద్రుడనై
తేమల బండించేటి–దేవుడ నేను

నేను భూమియందు ప్రవేశించి నా తేజస్సుచేత సర్వభూతముల ధరించుచున్నాను. రసాత్మకుడగు చంద్రుడనై సస్యములనుపోషించు చున్నాను.

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాందేహమాశ్రితః
ప్రాణాపానసమాయుక్తఃపచామ్యన్నంచతుర్విధం15-14

దీవనాగ్నినై జీవ-దేహములు యన్నములు
లేపుల నరగించేటి-దేవుడ నేను
ఏపున నిందరిలోని-హృదయములోన నుందు
దీపింతు దలపు మరనై-దేవుడ నేను॥

మును దీవనాగ్ని మోచిన దేహిని॥ (అ. 10 69)

దీవన మెన్నాళ్ళు మేనదిరమై మెలగుచుండు (10-72)

దేహములోపన నున్న దీవనాగ్నియు నీవే॥ (అ.10-89)

పరమాత్మ జీవుల శరీరములలో జఠరాగ్నిరూపమున నుండును. వారు భుజించు నాలుగువిధములైన ఆహారమును జీర్ణము వేయుచున్నాడు. గీతయందు భక్ష్య-భోజ్య - లేహ్య - చోష్యములను చతుర్విధములైన ఆహారములని సూచింపబడినది. పైసంకీర్తనమున అన్నమయ్య అన్నములని ప్రయోగించి మూలభావమును సంక్షేపించెను.

వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ (15-15)

వేదము లన్నిటి చేతా-వేదాంతవేత్తలచేతా
అది నేనెరగదగిన యాదేవుడను

వేదములు అపౌరుషేయములు. భగవంతునిగూర్చి తెలుపుటయే వేదముల ప్రయోజనము. వేదములను తెలిసికొను జ్ఞానము కూడ భగవంతునిదే. వేదము లన్నింటిని ఆ పరమాత్మయే సృష్టించెను.

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోక్షర ఉచ్యతే (15.16)

క్షరము నక్షరమును సాక్షి పురుషుడని
సరవి దెలియుటే సాత్త్వికము
క్షరము ప్రపంచమక్షరము కూటస్థుడు" (అ. 1-396)

లోకమున క్షరము-అక్షరము అను ఇరువురు పురుషులు కలరు. సమస్త భూతములు క్షరములు. కూటస్థుడు అక్షరుడు. క్షరాక్షరములకంటె విలక్షణమగు నుత్తమపురుషుడు మరియొకడుకలడు. మోక్షపర్యంతము అనేక జన్మలవరకు నశింపకుండుటచే జీవుడు కూటస్థుడని చెప్పబడెను. అన్నమయ్య మూలమునందలి "కూటస్థుడు" అను పదమునే యథాతథముగా గ్రహించెను.

ఉత్తమపురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృత (15-17)
సిరి పురుషోత్తముడే శ్రీవేంకటేశుడు" (అ. 1-396)

జీవుడు పరమాత్మకంటె భిన్నుడనియు జీవాత్మ లందరు పురుషులని పరమాత్మ పురుషోత్తముడనుట స్పష్టము.

మోక్ష సన్న్యాస యోగము

త్యాగమువలన మోక్షము లభించునని తెలిపిన అధ్యాయము మరియు ఇది చివరి అధ్యాయమగుటవలన ఇంతవరకు పేర్కొనబడిన తత్త్వములన్నిటి యొక్కసారము ఇందు గలదు. ఇది పదునెనిమిదవ అధ్యాయము. ఇందు డెబ్బదియెనిమిది శ్లోకములు గలవు.

విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మ భూయాయకల్పతే॥ (18-53)

ఆసమానిన వాడెక్కడంటివి
అతని వెంట దిరిగే నంటివి
అసవడ నితరుల నాకు నీవే యాస
యని నీ దాసులమై యున్నారమయ్య (అ. 2-339)

పుట్టగా బుట్టిన నభోగపుటాస
పట్టి యేమి గట్టుకొంటి బదుకవో యాసా

ఊరు దిప్పినట్టి యాస వుగము దిప్పినయాస
చేరవచ్చి దైన్యమందించిన యాస
భారవెట్టి దేహమెల్లా బడలించిన యాస
పారిమమ్మేచితి వింక బదుకవో యాసా॥

నాలుక రుచుల యాస నాతుల కాకలయాస
కాల కాసుకైప బొంకు గరపేయాస
వోలి పుణ్య తపమెల్ల వొరుల కమ్మించునాస
పాలు మాలించితి వింక బదుకవో యాసా॥

కిందు పరచేటి యాస గెలిసేయించేటియాస
పొంది యిట్టే సంతసాన బొదిలే యాస
కందువ శ్రీవేంకటేశు గని శరణంటి నేను
పందతన మెల్ల నింక బదుకవోయాసా॥ (అ. 11-161)

ఆశను విడిచి మమకారములేక శాంతుడై యున్నవాడు బ్రహ్మ ప్రాప్తికి సమర్థుడు. చెప్పేది విషయమా వేదాంతము. తెలియవలసిన వారా పామరులు. కనుక అన్నమయ్య వేదాంత విషయములను

వివరించు సందర్భమున భగవద్గీత యందలి చిన్న వాక్యమును ప్రమాణము తీసికొని అనేక విధములైన నిదర్శనములు చూపుచుండును.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (18-66)

ఒక్కడే మోక్షకర్త వొక్కటే శరణాగతి
దిక్కని హరిగొల్చి బదికిరి తొంటివారు (అ. 2-186)

హరి గోవిందా హరి గోవిందా
ఆనందమానంద మాతుమకును
గురూపదేశాన వెదకగా వెదకగా
గరిమ నీ యర్థము కంటి మోయయ్యా

సరి నన్య ధర్మములు మానుమంటివి
శరణు నీకు జొరుమంటివి
దురితము లణచే నంటివి
పరగ మోక్షం బిచ్చే నంటివి
హరి నీ వచనము అమోఘము
నరులము నేమిది నమ్మితిమి పరమపద మిప్పుడే కలిగెను
ధర నొక్క మనసుతో నున్నారమయ్యా॥ (2-339)

విశిష్టాద్వైతులు శరణాగతి మార్గమును సూచించు యీశ్లోకమును చరమ శ్లోకమనిరి. అన్ని ధర్మములు విడిచి నన్నొక్కని మాత్రము శరణు బొందుము. నేను నీ సమస్త పాపములను హరించి మోక్షమునిత్తునని కృష్ణవాక్కు, వైష్ణవులీ శ్లోకమును మంత్రముగ భావించి సదా జపించుచుందురు. పై సంకీర్తనమందు ప్రపత్తి - శరణాగతి

మార్గములు సూచితము. ఇవియె పరమ పదమందుటకు మిక్కిలి సులభమైన మార్గములు. కనుక గొప్ప గొప్ప శాస్త్రములు చదువలేని వారు పాండిత్య ప్రకర్ష లేనివారు విద్య రానివారు మోక్షము నందుటకు దిగులు పడనవసరము లేదని హరిని చేపట్టిన చాలునని అన్నమయ్య గీతార్థమును చాటెను. మూలమున మోక్షమిత్తును అని కృష్ణ వాక్కు. సంకీర్తనమందు సద్యోఫలితముగ హరి వచనమమోఘమై పరమపద మప్పుడే కలిగినట్లు సూచితము.

## 2.2.4 వైష్ణవాగమ వైదుష్యము :

అన్నమయ్య సకల శాస్త్రపారంగతుడు. ప్రత్యేకించి "ఆగమ" విద్యలందు నిష్ణాతుడు. అతనికి గల వైష్ణవాగమానురక్తికి అతని సంకీర్తనములే నిదర్శనములు.

"వైష్ణవ" అనుపదము "తస్యేదమ్"[26] అనుపాణినీయసూత్రము ననుసరించి "విష్ణోరిదమ్ వైష్ణవమ్" అను వ్యుత్పత్తిచే విష్ణువునకు సంబంధించినది అని స్పష్టమగుచున్నది.

ఆగమము

సృష్టిశ్చ ప్రళయశ్చైవ దేవతానాం తథార్చనం
సాధనం చైవ సర్వేషాం పురశ్చరణ మేవచ
షట్కర్మ సాధనంచైవ ధ్యాన యోగశ్చతుర్విధః
సప్త భిర్లక్షణై ర్యుక్తం త్వాగమంత ద్విదుర్బుధాః[27]

1. సృష్టి క్రమము 2. ప్రళయాది వర్ణనము 3. నారాయణ - విష్ణు - వాసుదేవ-సుదర్శన - నృసింహ హయగ్రీవాది సమస్త దేవతార్చనా విధానములు 4. విద్య-రాజ్యము-ఐశ్వర్యము మొదలగు సర్వకామ్య

సుఖప్రాప్తి సాధనా విధానములు 5. సకల మహామంత్రముల పురశ్చరణ క్రమములు 6. వశ్యాకర్షణ విద్వేషణ - మారణ మోహనోచ్చాటనములను షట్కర్మ సాధనములు 7. చతుర్విధ ధ్యానయోగములు అను నీ సప్తలక్షణములతోగూడిన శాస్త్రమగుటచే నిది "ఆగమ" మని చెప్పబడుచున్నది.

వైదుష్యమన పాండిత్యమని యర్థము. వైష్ణవాగమ వైదుష్య మనగా విష్ణు సంబంధమైన శాస్త్ర జ్ఞానమని యర్థము.

అన్నమయ్య వైష్ణవము

వలెనను వారిదె వైష్ణవము యిది
వలపు దీసెవో వైష్ణవము
కోరికలుడుగుచ గుఱి నిన్నిటిపై
వైరాగ్యమెపో వైష్ణవము
సారెకు గోపము జలముమ దనలో
వారించుట వో వైష్ణవము
పొగను దేహపు సుఖదుఃఖములో
వడి దారనిదె వో వైష్ణవము
ముడివడి యింద్రియముల కింకరుడై
వడబడనిదె వో వైష్ణవము
పుదుటున దన సకలోపాయంబులు
వదలుటపోనిజ వైష్ణవము
యెదుటను శ్రీవేంకటేశ్వరు నామము
వదనము చేర్చుట వైష్ణవము (1-405)

పై సంకీర్తనమున శ్రీవైష్ణవుల బాహ్యలక్షణము, అంతరంగిక లక్షణములు రెండును సూచితములు. ముఖమందు ఊర్ధ్వపుండ్రములు ధరించుట బాహ్యలక్షణములలో ముఖ్యమైనది.

శ్రీవేంకటేశు నామము వదనము చేర్చుట అనగా కేశవ నామోచ్చారణ పూర్వకమైన తిరుమణిని నుదుటధరించుట సూచితము. అన్నమయ్యకు కేశవుడైనను, మాధవుడయినను వేంకటేశ్వరుడే!

కోరికలను విడనాడుట, వైరాగ్యము, సమత్వము, సకలోపాయంబులు వదలుట. సర్వము విష్ణుమయమని భావించుట వైష్ణవముగా చెప్పబడినది. ఇవన్నియు అంతరంగిక లక్షణములు మరియు

ఉపాయాంతరము లొల్లక భక్తి చేపట్టి
యెపుడూ తీర్థ ప్రసాదేచ్ఛ తోడ
నిపుణత శ్రీవేంకటేశ్వరుడె గతియని
పరిశుద్ధి నుండుటే వరమ వైష్ణవము (2-371)

అనన్య భక్తితో స్వామి తీర్థ ప్రసాదములను స్వీకరించుచు శ్రీవేంకటేశ్వరునికి శరణాగతుడైన పరిశుద్ధమైన మనసుతో వర్తించుటయే పరమ వైష్ణవమని అన్నమాచార్యుల భావము.

అన్నమయ్య కారణజన్ముడు. బిరుదు గజ్జియల ముప్పిడి కఠారంబగు నందకాంశ సంభూతుడు. ఒకటి అన్నమయ్య వైష్ణవము స్వీకరించినది ఆ స్వామి యాజ్ఞను అనుసరించెయే. ఘనవిష్ణుడను మౌని స్వప్నమున వేంకటేశ్వరుడు ప్రత్యక్షమై తిరుమలకు వేంచేసిన అన్నమయ్య రాకనుగూర్చి తెలిపి, నీవు ముద్రాధారణంబు గావింపు నామాలుగా వాని కనుచు దేవుడు తన ముద్రిక లిచ్చెనట.[28] ఘనవిష్ణువు అన్నమయ్యను వేదమార్గానుసారమున శంఖచక్రాంకితు జేసి పంచ సంస్కృతులు గావించి అన్నమాచార్య జేసెను.

అన్నమాచార్యుని వైష్ణవ సంస్కారము క్రింది సంకీర్తనమున స్పష్టమగుచున్నది.

సహజ వైష్ణవాచార వర్తనుల
సహవాసమె మా సంధ్య॥
అతిశయంబగు హరి సంకీర్తనమే
సతతంబును మా సంధ్య
మతి రామానుజ మతమే నాకును
చతురత మెరసిన సంధ్య॥
పరమ భాగవత పదసేవనమే
సరవి నెన్న మా సంధ్య
సిరివరు మహిమలు చెలువొందగవే
సరక వినుట మా సంధ్య॥
వంతు వెక్క తిరుమంత్ర పఠనమే
సంతతమును మా సంధ్య
కంతు గురుడు వెంకటగిరి రాయని
సంతర్పణమే మా సంధ్య॥ (అ. 1-10)

అన్నమాచార్యుడు వైష్ణవదీక్ష నందినదే తడవుగా మతి రామానుజ మతమే నాకును చతురత మెరసిన సంధ్యగా భావించి తనకు గల ధర్మకర్మములన్నియు నందే కలవని విశ్వసించి తిరుమంత్రము (ఓం నమో నారాయణాయ) జపించి విష్ణుభక్తినే త్రికాలసంధ్య గావించెను.

రామానుజాచార్యులు విశిష్టాద్వైతమతమునకు గావించిన ప్రచారము వలన, సేవవలన వైష్ణవ మతమునకు రామానుజమతమని ప్రసిద్ధ నామధేయము గలిగినది.

వైష్ణవ మతస్థులు నిత్యనైమిత్తిక కర్మలనుదప్ప కామ్యకర్మములను ఆచరింపరాదు. ఇతర దేవతలను కొలువరాదు అను వైష్ణవ

సిద్ధాంతము (2-22) సంకీర్తనమున అన్నమయ్య సూచించెను.

వైష్ణవులనగా :

మదమత్సరము లేక మనసు పేదైపో
వదలిన యాసల వాడువో వైష్ణవుడు (1-53)

ఏ కులజుడైన నెవ్వడైన నేమి
ఆకడ నాతడే హరి నెఱిగిన వాడు (1-292)

వేజాతు లన్నియు వృథా వృథా
అజామిళాదుల కది యే జాతి (2-383)

నిట్టి వారలని అన్నమయ్య భావన. ఆళ్వారులు కూడ వివిధజాతులకు సంబంధించినవారలు. వీరు విశిష్టాద్వైతసిద్ధాంతమునకు అనుగుణముగా దివ్యప్రబంధ రచనలు చేసిరి. సర్వులు దేవుని ముందు సమానులు. ప్రపత్తితో మోక్షమును సాధించుటకు జాతి భేదము అవసరములేదని వీరల శ్రీసూక్తులు. కనుక అన్ని కులములవారును ఆతురతగా ఆళ్వార్ల మతమగు విశిష్టాద్వైత మతమునకు పరుగిడిరి. అందువలన వైష్ణవము అన్ని జాతులలోను ప్రబలినది. అన్నమయ్యను తెలుగు ఆళ్వారుగా చెప్పవచ్చును. ఎందుకన —

తాను స్వతః భక్తుడు. వేంకటేశుని సన్నిధానమున దీక్షితుడు. అహోబలయతీంద్రులవద్ద వేదాంత మభ్యసించినవాడు. తాను నేర్చిన ప్రబంధమునే తన భక్తిప్రపత్తుల కాదర్శముగా మార్గదర్శిగా భావించి తదనురూపమైన రచనను తెలుగునవెలయించెను. ఆళ్వారులు నాలాయిరప్రబంధము నిర్మింప, అన్నమాచార్యుడు ముప్పదిరెండు వేల సంకీర్తనములతో ఆంధ్ర వేదాంతమును నిర్మించెను.

అందులకే చిన్నన్న-అష్టమహిషీ కల్యాణమున—

క్ష్మానుత ద్రావిడాగమ సార్వభౌము
లైన మావారల, నాళువారలను—
వనజాత జాత సర్వసురేంద్రముఖులు
గనలేని వేంకట గ్రావాదినాథు పదముల
శోభనాస్పదములౌ తనదు పదముల
బహుదేశ పదముల జనుల గనజేసి
పంచమాగమ సార్వభౌముడన బ్రసిద్ధికి
నెక్కి యజ్ఞుల విద్యలను నన్నయాచార్యుడెయన
దాళ్ళపాక యన్నమాచార్యుడాయత కీర్తి జెలగె[29]

అన్నమాచార్యుని పంచమాగమ సార్వభౌముడని ప్రశంసించెను.

ఈ సందర్భమున వేటూరి ప్రభాకరశాస్త్రి గారు అన్నమాచార్య చరిత్ర పీఠికలో వ్రాసిన పంక్తులు కూడ స్మరింపదగినవి.

"ఆళ్వార్లు రచింపగా నరవమున ద్రావిడ వేదమనీ, పంచమాగమమనీ పేర్కొనబడు దివ్యప్రబంధము నాల్గువేల సంకీర్తనములు పాట్టులు (సీసపద్యముల వంటివి) కలదికాగా, అన్నమచార్యుడొక్కడే రచించిన ఆంధ్ర వేదము ముప్పదిరెండు వేల పాటలు గలది. ఈ సంకీర్తనలు దివ్యప్రబంధముల ననువర్తించియే వరమత్మునకు భక్తజీవులకు పతి పత్నీ భావము నాయికా నాయక భావము కల్పించి యుజ్జ్వల రసానుభూతి నొదవించుచు, ననేక దేవాలయములలోని యర్చామూర్తుల నభివర్ణించుచు శరణాగతి లోకనీతి ధర్మోద్బోధ భూతదయాది విశేషాంశముల వెలయించుచు, నెంతో వింతగా వేడుకగా సంగీత సారస్యముతో సవరని భాషతో వెదవేదాంతేతిహాసాది సూక్తి

తదర్థ ప్రతిపాదనములతో వెల్వరిసి వెదియ వాచ్చాంబిళ్లైవంటి మహా వ్యాఖ్యాత వెలసెనేని యఖండానంద తాండవముగా బెద్దపెద్ద వ్యాఖ్య చమత్కారములు త్రవ్వి తీయదగినట్లు విజ్ఞాననిధులై విరాజిల్లు చున్నది. తిరువాయ్‌మొళి మొదలగు దివ్యప్రబంధ రచనలకివి తీసిపోవు.[30]

ఆళ్వారులలో నమ్మాళ్వారువలె అన్నమాచార్యునిలో కూడ శృంగార భక్తి ప్రధానము. నాయికా నాయక భావమును వర్ణించి, ప్రేమభక్తిని నిరూపించు రచన లెన్నిటికో నమ్మాళ్వారు వ్రాతలే మూల ప్రేరకములు - అన్నమాచార్యునికి కూడ ఆ రచనలే స్ఫూర్తి నిచ్చినవి. అన్నమయ్య తిరువాయిమొళిపట్ల జూపిన గౌరవ ప్రపత్తు లుమాత్రము గమనింపదగినవి.

పరమగ వేదము బహుళము చదివియు
హరి నెరగిన వారరుదనుచు
తిరువాముడియై దివ్యమంత్రమై
విరిసిన పంచమవేదమే కలిగె
కలియుగంబునకు గలదిదియె
మెలసిన పంచమవేదమే కలిగె

అన్నమయ్య సంకీర్తనమున ఆళ్వారుల ప్రసక్తి :-

కారిమార సుతుని చక్కని మాటలకు జొక్కి
చూరగా వేదాల గుట్టు చూసినవాడు
తీరని వేడుకతో తిరుమంగ యాళువారి
అరడి ముచ్చిమి కూటి కసవడ్డవాడు
పెరియాళు వారి బిడ్డ పిసికి పైవేసిన

విరుల దండల మెడ వేసిన వాడు (1-121)

పైసంకీర్తనమునసమ్మాళ్వార్, శ్రీరంగాలయ నిర్మాతయైన తిరుమంగయాళ్వార్ (విష్ణుచిత్తుడు), ఆండాళ్‌లను పేర్కొని అన్నమాచార్యుడు వారిపై తనకు గల భక్తిని చాటెను.

అన్నమయ్య వైష్ణవులుగాని వారలెవ్వరు లేరని నొక్కి వక్కాణించు సంకీర్తనము....

వైష్ణవులుగాని వారలెవ్వరు లేరు
విష్ణు ప్రభావమీ విశ్వమంతయుగాన
అంతయు విష్ణుమయంబట మరిదేవ
తాంతరములు గలవన నేలా
భ్రాంతి, బొంది యీ భావము భావించి
నంతనే పుణ్యులవుట దప్పదుగాన॥
యెవ్వరి గొలిచిన నేమి గొరత మరి
యెవ్వరి దలచిన నేమి
అవ్వలివ్వల శ్రీహరి రూపుగాని వా-
రెవ్వరు లేరని యెరుక దోచిన జాలు (1-36)

అన్నమయ్య జన్మతః స్మార్తుడు. స్వీకరించినది వైష్ణవము. తాను స్వీకరించుటయేగాక తరువాత వారినందరిని వైష్ణవులుగా జేసి అమూల్యమైన వైష్ణవ వాఙ్మయ సృష్టికి హేతుభూతుడైన అన్నమాచార్యుని వైష్ణవాగమ జ్ఞానము ప్రస్తుత విషయము.

వచ్చి తామసుల మమ్ముం బరమ సాత్వికులుగా
యిచ్చటనే సేసినాడు యెంత చిత్రము

ఇచ్చగించి మాకులాన వెన్నడులేని వైష్ణవ
మచ్చముగా గృపసేసె నన్నమాచార్యుడు[31]

చినతిరుమలాచార్యుని పై సంకీర్తనమును గూర్చి ఆచార్య కె.వి.ఆర్. నరసింహము గారిట్లు చెప్పిరి.

"తామసులైన తన వంశము వారిని సాత్త్వికులుగా జేసినాడను టయు పై యభిప్రాయమును ధ్రువపరచుచున్నది. తామస ప్రవృత్తి గల వ్యక్తులను సాత్త్విక ప్రవృత్తిగల వ్యక్తులుగా జేసినాడని యొక యర్థము. తాను మాఱుటకు మతమెంత కారణమో. అట్లే ఇతరుల ప్రవృత్తిని మార్చుటకు గూడ కారణము మతమనుట స్పష్టము. ఇందులకు మతమే కారణము కానిచో- ఇతరులను మార్చవలసిన యావశ్యకత తనకే మున్నది? శివుడు తమస్సునకు విష్ణువు సత్త్వము నకు ప్రతీకములైనవారు. తామసులను సాత్త్వికులుగాచేసినారనుటలో శివసంబంధమైన విశ్వాసముగలవారిని, విష్ణుసంబంధమైన విశ్వాసము గలవారుగా జేసినాడనుట స్పష్టము. విశ్వమెల్ల విష్ణుమయముగ దర్శించి తనిసి తరించిన ధన్యుడు అన్నమాచార్యులు."[32]

విష్ణువునకు సంబంధించిన ఈ వైష్ణవము అతిపురాతనమైనది. నారద, వసిష్ఠ, వాల్మీకాది మహర్షు లందరూ విష్ణువు నుపాసించినవారే; ఆళ్వారులు ఆచార్యులు. రామానుజాచార్యులు వైష్ణవమును లోకమున వివిధరీతులలో వెదజల్లిన మహాపురుషులు.

## ఆగమములు

వైష్ణవాగమశాస్త్రములు వైఖానసమనియు పాంచరాత్రమనియు ద్వివిధము.

వైష్ణవం ద్వివిధం వైఖానసం పాంచరాత్రమితి వైఖానసం వైదికైరర్చిత మైహికాముష్మిక ఫలప్రదమ్. పాంచరాత్రమవైదికం దీక్షితై రర్చిత మముష్మిక ఫలప్రదమ్ సౌమ్యం పరత్ర సంపూజ్యం గ్రామాదిషు హస్వంగాలయే మధ్యే వశ్చిమే బ్రాహ్మణాగృహేషు వా అర్చయేత్ ఆగ్నేయ మవాస్త్వంగాలయే పర్వతారణ్యాదిషు చార్చయేత్.

వైఖానసమున కిరువదియేడు సంహితలు పాంచరాత్రమునకు నూటయెనిమిది సంహితలు. వైఖానసము వైదికము సౌమ్యము ఐహికాముష్మికఫలప్రదమును గ్రామనగరాదులందు పూజింపదగినది. కేవలాముష్మిక ఫలప్రదము. నదీతీర పర్వతాదులందు పూజింపదగినది. వాసుదేవాది మూర్తులుగలది. ఈ వైఖానస పాంచరాత్ర శాస్త్రములకే భగవచ్ఛాస్త్రమనియు వ్యవహారము గలదు.[33]

అనాది నుండియు విష్ణ్వాలయములలో "వైఖానస" "పాంచరాత్ర సంప్రదాయముల ననుసరించి స్వామి వారి అర్చనావద్ధతులు సాగుచున్నవి.

## వైఖానసము

శ్రీమన్నారాయణుని మానసపుత్రుడు విఖనసుడు. ఇతనికి శ్రీమన్నారాయణుడే నామకరణ మొనర్చి తన్ను అర్చించు విధానమును దైవికమానుషికములగు కర్మలను విశదీకరించుచు వేదశాస్త్రములను స్వయముగా ఉపదేశించినట్లు వైష్ణవ సంప్రదాయము చెప్పుచున్నది.

"వైఖానస్సామగాయన్నః" అను ప్రమాణమువలన విష్ణువునకు విఖనసుడను పేరున్నట్లు తెలియుచున్నది. "విఖనస మునినాప్రోక్తం

సూత్రమధికృత్య తన్మార్గానుసారిణో వైఖానసాః అని వైఖానసశబ్దము పండితులచే నిర్వచింపబడినది. వైఖానస సూత్రమునందు విష్ణు పారమ్యము విష్ణ్వారాధనము చెప్పబడియున్నది.[34]

వైఖానస సిద్ధాంతమునందు నారాయణుడు పరబ్రహ్మ. నారాయణు నుండి అభివ్యక్తమైన వ్యూహములు అయిదు. విష్ణువు - పురుష - సత్య - అచ్యుత - అనిరుద్ధ అనెడి నామములతో పిలువబడు చున్నది.

శ్రీరామానుజాచార్యులు వైఖానసమును ఈ క్రింది విధముగా కొనియాడిరి.

"అనిందితాచార్య మనన్య భాజనం
దాస్యైక నిష్ఠం కరణత్రయేణ
అనారతం శ్రీపతి పాదపద్మయోః
భజామి వైఖానస మాది వైష్ణవమ్"[35]

పాంచరాత్రము :

శ్రీవైష్ణవులకు పాంచరాత్రాగమము ప్రాణపదమైన శాస్త్రము. శ్రీవైష్ణవుని నిత్యవిధుల నుపదేశించుట కిదియే మూలాధారము. శ్రీవైష్ణవ మతదీక్ష (పంచసంస్కారము), విష్ణ్వారాధనా విధానములు మొదలగునవన్నియు పాంచరాత్రము నుండియే గ్రహింపవలసి యున్నది.

శ్రీమన్నారాయణుడు సృష్ట్యాదియందు బ్రహ్మకు వేదముల నుపదేశించెను. అనంతములైన ఆవేదములు దురవగాహములుగా నున్నందున లోకహితార్థమై వానిని సులభముగా బోధపడునట్లు బోధింపుమని అనంతుడు-గరుడుడు-విష్వక్సేన - బ్రహ్మ - ఇంద్రుడు

శ్రీహరిని ప్రార్థించిరి. అప్పుడా హరి వారికి ఐదురాత్రులలో బోధించిన విషయములే "పాంచరాత్రాగమ శాస్త్రము"గా వెలసెను.

"పాంచభౌతిక వికార జన్యములగు శబ్దస్పర్శ రూప రసగంధాది విషయ సుఖ భోగములనుండి మానవుని విముఖుని జేసి భగవత్సేవలో నిమగ్నత నొందించు నదియే పాంచరాత్ర శాస్త్రము [36]

ఈ భగవచ్ఛాస్త్ర వికాసమున కాధారభూతమైన వ్యూహ సిద్ధాంతమే యిందు ప్రధానమైనది. పాంచరాత్రాగమమున వ్యూహ సిద్ధాంత మిట్లున్నది. సకలనిర్గుణ బ్రహ్మస్వరూపమే ఆది వాసుదేవుడు. అతడు శుద్ధస్ఫటికాకారుడు. అతడే జీవాత్మల కభిమానదేవత యగుటచే పరావాసుదేవ రూపమునుదాల్చెను. ఈతని యావాసము వైకుంఠము పరావాసు దేవుడు చతుర్భుజ శోభితుడు. శంఖచక్ర లాంఛనుడు శ్రీభూదేవుల సేవల గొనుచు శేషతల్పమున శయనించువాడు. కాంతి తృప్తి-శ్రద్ధ విద్య జయ క్షమ శాంతి శక్తి అను అష్టవిధ శకులు ఆ మూర్తిని పరివేష్టించుకొని యుండును. గరుడ విష్వక్సేనాదు లెప్పుడును అతని కొలువు దీర్చియుందురు, జ్ఞాన, బల, ఐశ్వర్య, తేజ, వీర్యశక్తులను షడ్గుణములచేత నాతడు శోభితుడు. ఇట్టి పరావాసు దేవుడే వ్యూహ వాసుదేవుడై షడ్గుణశోభితుడును, శుద్ధ స్ఫటికాకారుడును నై వ్యూహ లోకములందు ముక్తజీవోద్ధారమునకై సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ రూపములనే చతుర్వ్యూహములని పాంచరాత్రాగమము పేర్కొనుచున్నది.[37]

పాంచరాత్రాగమము

ఈశ స్సర్వస్య జగతః నవై నారాయణ స్స్మృతః
నారాయణం పరంబ్రహ్మతత్వం నారాయణః పరః

నారాయణ పరోధ్యాత ధ్యానం నారాయణః పరః
నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః[38]

ఎచ్చరించెద ననిన యీ జగంబనగాను
సచ్చరిత్రుడ నీకు సరకా వోరి॥

రుచుల నారాయణ పరంజ్యోతి యని
పరరించి నిను శ్రుతులు నలుకగాను
వచియింపరాని యిటువంటి నీ యెదుటనా
కుచకుంభముల కాంతి కొలువు నా వోరి॥

రమణ నారాయణ పరబ్రహ్మమని
ప్రమదమున నిను శ్రుతులు పలుకగాను
తమకమున నను నీవు తగిలితివి యీసుఖము
నిమిషమా సుఖముగా నేర్చునా వోరి॥
అరయ నారాయణ పరాత్పరంబని నిన్ను
సరస విద్యలు శ్రుతులు చాటగాను (12-314)

నారాయణ మంత్రార్థమును పాంచరాత్రాగమము నిరూపించుచున్నది. శ్రీమన్నారాయణుడు పరంజ్యోతి స్వరూపుడు. అన్నమాచార్యుడు పాంచరాత్రాగమము ననుసరించి నారాయణ పద నిర్వచనము చేసెను.

పైమంత్రములు తైత్తిరీయ నారాయణమునందును[39] మంత్రపుష్పము[40] నందును గలవు.

## శ్రీవైష్ణవ పారిభాషిక పదములు

ద్వయ మంత్రము :

తెంకినే వాదయవరై తిరుమంత్ర ద్వయాన

వంకమెల్ల బోగడిగె భాష్యకారులు (1-162)

ఈద్వయమంత్రము ప్రపన్నులగు వైష్ణవులకు ముఖ్యమైనది. దీనికి మంత్ర రత్నమని పేరు. అది పూర్వఖండమనియు, ఉత్తరఖండ మనియు ద్వివిధము,

శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే (పూర్వఖండము)
శ్రీమతే నారాయణాయ నమః (ఉత్తరఖండము)

ఈ రెండును కలిసి ద్వయ మంత్రమనబడును. పంచసంస్కారములలో ఈ మంత్రోపదేశమొకటి. ఈ మంత్రమును నిత్యమూ జపించుచుండుట శ్రీవైష్ణవ దీక్షలో ఒక భాగము.

తిరుమంత్రము

మంతు కెక్క తిరుమంత్ర పఠనమే
సంతతమును మాసంధ్య (1-10)

వైష్ణవులకు జ్ఞానాత్మకమైన నారాయణ స్వరూపమే వారికి ప్రాణము. తిరుమంత్రమనగా అష్టాక్షరీ మంత్రమే. శ్రీవైష్ణవులకు "ఓమ్ నమో నారాయణాయ" అను మంత్రమే ప్రధానమైన మంత్రము. వైష్ణవులు దీనినే మంత్రరాజమనియు, మూలమంత్రమనియు పిలుతురు. ఈ మంత్రమును అర్థయుక్తముగా ఒకసారి మననము చేసిన వైష్ణవశక్తి యొక్క సహస్రగుణ గానము చేసినట్లు వైష్ణవులు తలతురు.

శ్రీమద్రామానుజులు తిరుక్కోటియార్ గోపురమెక్కి ఈ మంత్రమునే ఉచ్చరించినది.

కులశేఖరాళ్వారులు కూడ నారాయణ మంత్రమును మానవుల కిట్లుపదేశించెను.

హే మర్త్యాః పరమం హితం శృణుతవో వక్ష్యామి సంక్షేపతః
సంసారార్ణవ మాప దూర్మిబహుళం సమ్యక్ప్రవిశ్యస్థితాః
నానాజ్ఞాన మపాస్య చేతసి నమో నారాయణా యేత్యముం
మంత్రంసప్రణవంప్రణామసహితంప్రావర్త యధ్వంముహుః[41]

మానవ శ్రేయస్సునకై సంగ్రహమైన మంత్రమును (అష్టాక్షరిని) మాటికి మాటికి వల్లించుడని కులశేఖరులుపదేశించిరి.

తిరువాయ్ మొళి :-

వివిధ పుష్పములతో వేద ఘోషములతో
అవర తిరువాముడియు— (30-209)

"తిరువాయిమొళి" యనగా-మహనీయుని వాక్కు నుండి వెలువడిన దివ్యవాణి అని యర్థము. వాయిమొళి అను శబ్దము ప్రాచీనమైన తమిళ వాఙ్మయమున వేదము అను అర్థము నిచ్చు శబ్దముగా ప్రయోగింపబడియున్నది. కావుననే ఈ తిరువాయిమొళి వేదతుల్యముగా గౌరవింపబడుచున్నది. [42]

"తిరువాయిమొళి" యను ప్రబంధము నమ్మాళ్వారులచే విరచితము. సామవేదసారము ఆళ్వారుల దివ్యప్రబంధములతో నగ్రగణ్యము. ఇందు 1102 పాశురములు గలవు. ఇందు భక్తి ప్రపత్తులు ఆచార్య ప్రభావము మొదలగువిషయములు గలవు. ఇందు జీవాత్మ పరమాత్మల నడుమగా గల నాయకుల సంబంధము మనోహరముగ వర్ణితము. ఈ దివ్యప్రబంధ నారాయణము శ్రీహరిసన్నిధిలో నేటికిని సాగుచున్నది. పుష్పయాగమును వర్ణించునపుడు వేదఘోషానంతరము ద్రావిడవేదమైన తిరువాయ్‌మొళి పఠించినట్లు పైసంకీర్తనమున సూచితము.

తిరుమణి :-

తిరుమణి ధరించితి తీర్థ ప్రసాదాలు గొంటి (2-257)
హరిణోర్ధ్వ పుండ్ర దేహు తాటే బ్రాహ్మణ్యము (2.406)

శ్రీవైష్ణవ బాహ్య లక్షణములలో ఊర్ధ్వ పుండ్రధారణమొకటి. తిరుమణియనగా శ్రీవైష్ణవ చిహ్నమైన నామము. "ఊర్ధ్వ పుండ్రము లలాటమందు ధరింపవలసినట్లు చెప్పబడినది విశిష్ట ధర్మములను బోధించు ఊర్ధ్వపుండ్రోపనిషదాదులలో ప్రథమంతు లలాటే, ద్వితీయం నాభ్యాం, తృతీయం హృదయే, చతుర్థం కంఠదేశే పంచమం దక్షిణేకుక్షౌ. షష్ఠం దక్షిణేబాహౌ, సప్తమం దక్షిణే స్కంధదేశే, అష్టమం వామకుక్షౌ నవమం వామ బాహౌ, దశమం వామేస్కంధే, ఏకాదశం పృష్ఠదేశే ద్వాదశం కంఠపృష్టే అని విశేషించి తత్తత్స్థానములందు కేశవాది ద్వాదశ నామోచ్చారణ పూర్వక పుండ్రవిన్యాసములు శిష్టాచార సిద్ధములయియున్నవి.

తిరుపళ్ళిచ్చి :-

వేకున దిరుళచ్చి విష్ణునికి జేయరో (అ-3-298)

పన్నిద్దరాళ్వారులలో తొండరడిప్పొడి ఆళ్వారు ఒకరు. ఇతనికి విప్రనారాయణుడనియు నామాంతరము. ఇతని "తిరుప్పళ్లియెళుచ్చి" అనునది పదిస్తోత్రములతో కూడిన ప్రాభాత స్తవము. ఇవి పరమాత్ముని మేల్కొల్పుచు గానముచేయుట కనువుగా రూపొందింపబడియున్నవి. శ్రీరంగనాథునికి సుప్రభాతము పలుకుచు స్వామిని మేల్కొలుపు పాశురములే తిరుప్పళ్లి యెళిచ్చి. ఇదినిత్యానుసంధానమున పొందుపఱుపబడి ప్రతినిత్యము విష్ణ్వాలయములలో ననుసంధింపబడుచున్నది.

హే మర్త్యాః పరమం హితం శృణుతవో వక్ష్యామి పంక్షేపతః
సంసారార్ణవ మావ దూర్మిబహుళం సమ్యక్ప్రవిశ్యస్థితాః
నానాజ్ఞాన మపాస్య చేతసి నమో నారాయణా యేత్యముం
మంత్రింపప్రణవంప్రణామపహితలప్రావర్త యధ్వంముహుః[41]

మానవ శ్రేయస్సునకై సంగ్రహమైన మంత్రమును (అష్టాక్షరిని) మాటికి మాటికి వల్లించుడని కులశేఖరులుపదేశించిరి.

తిరువాయ్ మొళి :-

వివిధ పుష్పములతో వేద ఘోషములతో
అవర తిరువాముడియు— (30-209)

"తిరువాయిమొళి" యనగా-మహనీయుని వాక్కు నుండి వెలువడిన దివ్యవాణి అని యర్థము. వాయిమొళి అను శబ్దము ప్రాచీనమైన తమిళ వాఙ్మయమున వేదము అను అర్థము నిచ్చు శబ్దముగా ప్రయోగింపబడియున్నది. కావుననే ఈ తిరువాయిమొళి వేదతుల్యముగా గౌరవింపబడుచున్నది. [42]

"తిరువాయిమొళి" యను ప్రబంధము నమ్మాళ్వారులచే విరచితము. సామవేదసారము ఆళ్వారుల దివ్యప్రబంధములతో నగ్రగణ్యము. ఇందు 1102 పాశురములు గలవు. ఇందు భక్తి ప్రపత్తులు ఆచార్య ప్రభావము మొదలగువిషయములు గలవు. ఇందు జీవాత్మ పరమాత్మల నడుమగా గల నాయకుల సంబంధము మనోహరముగ వర్ణితము. ఈ దివ్యప్రబంధ నారాయణము శ్రీహరిసన్నిధిలో నేటికిని సాగుచున్నది. పుష్పయాగమును వర్ణించునపుడు వేదఘోషానంతరము ద్రావిడవేదమైన తిరువాయ్‌మొళి పఠించినట్లు పైసంకీర్తనమున సూచితము.

తిరుమణి :-

తిరుమణి ధరించితి తీర్థ ప్రసాదాలు గొంటి (2-257)
హరిణోర్ధ్వ పుండ్ర దేహు తాటే బ్రాహ్మణ్యము (2-486)

శ్రీవైష్ణవ బాహ్య లక్షణములలో ఊర్ధ్వ పుండ్రధారణమొకటి. తిరుమణియనగా శ్రీవైష్ణవ చిహ్నమైన నామము. "ఊర్ధ్వ పుండ్రము లలాటమందు ధరింపవలసినట్లు చెప్పబడినది విశిష్ట ధర్మములను బోధించు ఊర్ధ్వపుండ్రోపనిషదాదులలో ప్రథమంతు లలాటే, ద్వితీయం నాభ్యాం, తృతీయం హృదయే, చతుర్థం కంఠదేశే పంచమం దక్షిణేకుక్షౌ. షష్ఠం దక్షిణే బాహౌ, సప్తమం దక్షిణే స్కంధదేశే, అష్టమం వామకుక్షౌ నవమం వామ బాహౌ, దశమం వామేస్కంధే, ఏకాదశం పృష్టదేశే ద్వాదశం కంఠపృష్టే అని విశేషించి తత్తత్స్థానములందు కేశవాది ద్వాదశ నామోచ్చారణ పూర్వక పుండ్రవిన్యాసములు శిష్టాచార సిద్ధములయియున్నవి.

తిరుపళచ్చి :-

వేకున దిరుళచ్చి విష్ణునికి జేయరో (అ-3-298)

పన్నిద్దరాళ్వారులలో తొండరడిప్పొడి అల్వారు ఒకరు. ఇతనికి విప్రనారాయణుడనియు నామాంతరము. ఇతని "తిరుప్పళ్లియెళుచ్చి" అనునది పదిస్తోత్రములతో కూడిన ప్రాభాత స్తవము. ఇవి పరమాత్మని మేల్కొల్పుచు గానముచేయుట కనువుగా రూపొందింపబడియున్నవి. శ్రీరంగనాథునికి సుప్రభాతము పలుకుచు స్వామిని మేల్కొలుపు పాశురములే తిరుప్పళ్లి యెళిచ్చి. ఇదినిత్యానుసంధానమున పొందుపఱుపబడి ప్రతినిత్యము విష్ణ్వాలయములలో ననుసంధింపబడుచున్నది.

ఉడయవరు :-

తెంకినే వొడయవరై తిరుమంత్ర ద్వయాన
పంక మెల్ల బో గడిగె భాష్యకారులు (1162)

శ్రీమద్రామానుజాచార్యులకు భాష్యకారులనియు ఒడయవర్ (ఉడయవరు) అనియు నామాంతరములు కలవు. నిత్యవిభూతి (వైకుంఠము) లీలావిభూతి (సంసారము)- ఈ రెండింటిని తన యధీనమున నుంచుకొనిన అధికారి అనియర్థము.

తిరువారాధనము :-

తిరువారాదన వేళ (30-179)

వైష్ణవాలయములందు సుప్రభాతసేవ మొదలు ఏకాంతసేవ వరకు జరుగుపూజావిధానమునకు తిరువారాధన మనిపేరు.

అన్నమాచార్యుని వైష్ణవతత్వమును గూర్చి వేటూరిఆనందమూర్తి గారి

అభిప్రాయము :-

తాళ్లపాక వంశవిఖ్యాతికి మూలపురుషుడు. ఈతడుసంగీత సాహిత్యములందు సాధారణపాండిత్యమును, సంస్కృతాంధ్రములందు నితర సాధ్యమగు కవితాశక్తియు గలవాడు. పరమ భక్తుడు. హరికీర్తనాచార్యుడు. "పదకవితాపితామహుడు" "పంచమాగమ సార్వభౌముడు" ద్రావిడవేదమును తెనుగుచేసినవాడు. వైష్ణవకావ్యములను శతకములను క్షేత్రమాహాత్మ్యములను మాత్రమే కాక తన్మతప్రచారమునకై నూతనమునగా తెనుగున పదకవితకు దొడగిన వాడు. ముప్పది రెండువేలకు పైగానీతడు తిరువేంగళనాథ దేవుని పేర శృంగారా

ధ్యాత్మ కీర్తనములను రచించినాడు. అవియెల్ల వైష్ణవతత్త్వముముల్లె గట్టినముత్యాల మూటలు. [44]

## 2.2.5. అద్వైత పరిజ్ఞానము :

ద్వైతమనగా రెండు. అనగా భక్తుడు వేరుభగవంతుడు వేరను భావమే ద్వైతము. అద్వైతమనగా జీవుడు దేవుడు ఒక్కటేఅను జ్ఞానము, అనగా రెండు కానిది అద్వైతము. అన్నమయ్య జన్మతః అద్వైతి. సంస్కారతః విశిష్టాద్వైతి.

యల్లంరాజు శ్రీనివాసరావుగారుఅన్నమయ్య అద్వైత పరిజ్ఞానమును గూర్చి ఇట్లుచెప్పిరి.

"అన్నమయ్య అధ్యాత్మిక సౌధాని కంతటికి పునాది, ఆయన అద్వైత విజ్ఞానం.అసలుఅన్నమయ్య వైష్ణవుడు కాదు. గొప్పఅద్వైతి వైష్ణవమాయసమధ్యలో చిక్కుకొన్నదే! మధ్యవైష్ణవుని నామాలు పెద్దఅన్నట్లునామాలు పెద్దగా దిద్దిఉండవచ్చు నారాయణుణ్ణే ఏకైక దైవమని కొనియాడిఉండవచ్చు. మాధవేతర కథా బధిరుడేకావచ్చు అయినా చిన్నప్పటి నుండి ఒంట బట్టిన అద్వైత తత్త్వాన్ని మరవలేక పోయాడన్నమయ్య. ఎక్కడబడితే అక్కడ అద్వైత వాసనలే గుబాళిస్తాయి ఆయిన కీర్తనలలో "బ్రహ్మమొక్కటే" - అనే తందనాన పాటేచాలు ఆయిన అద్వైతహృదయాన్ని చాటటానికి. "నెరి జైతన్య మెల్లానీపొమ్మెవుండగాను. యెరుక వొక్కటే కాకయెవరున్నారీడను ఉన్నదంతా ఒకే ఒక శుద్ధచైతన్యం. దానికి భిన్నంగా సృష్టిలో మరేదీ లేదని చాటటం ఒక అద్వైతికే చెల్లినమాట. తెలియని వారికి తెరమరుగు - తెలిసినవారికి దిష్టం బిదియే -అసన్నేవసభవతి -అసర్బ్రిహ్మేతి వేదచేత్. అస్తిబ్రిహ్మేతిచేద్వేద సంతమేనమ్ తతో

విదుః-అనే ఉపనిషద్వాక్యానికిది వ్యాఖ్యానం లాంటిది. 'కన్నులెదుటనుగాంచిన జగమిది వన్నిన ప్రకృతియు బ్రహ్మమునే" యిన్నిటనుండగ నిదితుగదనే హరిగన్నచోట వెదకగబోనేల్-ఇందుకే అద్వైతుల సర్వాత్మభావాన్ని మనముందు పెడుతున్నాడన్నమయ్య.

అంతేకాదు. అద్వైతులు తప్పమాయ అనే యోపసికను మిగతా మతాలవారెవ్వరూ ఒప్పుకోరు. అన్నమయ్య మాయావాదాన్ని ఎక్కడండే అక్కడ ప్రపంచి, పోతాడుస్తూ. తలలేదు తోకలేదు. దైవమాయలకు తెలిసియు దెలియక తిరిగేము నేము ఏమి సేయువచ్చు హరి మెలయించే మాయలివి-

మాయావాదాన్ని ఒప్పుకొన్నవాడు ప్రపంచ మిథ్యాత్వాన్ని కూడా ఒప్పినట్టే. ద్వైతికి ప్రపంచం సత్యమేగాని మిథ్యగాదు. అన్నమయ్యలో అద్వైత భావమెంతగా జీర్ణించిందోగాని అడుగడుగునా జగన్మిథ్యాత్వాన్ని మనకు జ్ఞాపకం చేస్తాడు. అద్వైత భావమే గాదు అద్వైత పరిభాషకూడా అన్నమయ్య పుదికి పుచ్చుకొన్నట్టు కనిపిస్తుంది. "వరుసలనన్నిటా వన్నె బంగారమే - పరి పరి విధముల పలు సొమ్ములైనట్లు. వెలయు వేంకటేశ వివిధజంతువులకు-అలవిలేని భూమే ఆధారమైనట్లు-ఇలాంటి దృష్టాంతాలన్నీ అద్వైతులుతరచుగా వాడే దృష్టాంతాలే. జలములోపలనున్న చందురు నీడవలె-నలుగడలగదలీ నామనసు"-ఇలాంటి ఉపమలుకూడ అద్వైతులవే. అద్వైత భావంబాగా జీర్ణించుకొన్న విశిష్టాద్వైతి అతడు. కేవలాద్వైతిలాగా శుష్కజ్ఞాని కాడు. కేవల విశిష్టాద్వైతిలాగా మార్జాలభక్తుడూ కాదు. జ్ఞానవైరాగ్యాలనే రెండుతటాలనూ ఒరసికొని పారే ప్రవాహంలాంటి భక్తి ఆయనది[45]

గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు —

అద్వైత దూషణము-భావనము

అన్నమయ్య నందవశీక స్మార్త బ్రాహ్మణ కుటుంబములో జన్మించుటచే ఆయిన పుట్టుకతో అద్వైతి. ఇతని కాలము నుండి ఆ ఇంటిపేరుగల వీరికుటుంబము నందుమాత్రము విశిష్టాద్వైతము తావు చేసికొన్నది. పరతత్వ విషయములో అద్వైత విశిష్టాద్వైతములకు ఏమంత పెద్దభేదము కానరాదు. కాని ఈయనది మధ్యవైష్ణవముగదా! కావున కొన్ని పాటలయందు సాక్షాత్తుగఅద్వైతమునేఖండనచేసినపట్టులు కానవచ్చుచున్నవి. (అ-2-252-253-415) పైఖండన లోన విషయములు కూడ అంతపెద్ద శాస్త్రీయములూ కావు, దుస్సమాధేయములూ కావు. అన్నమయ్యకు వైష్ణవమతము, ఆమతదీక్ష.దానికి సంబంధించిన సంప్రదాయ సిద్ధములగు అర్చనాదులు ఉన్నట్లు స్పష్టముగా తెలియుచున్నవి. కాని ఎన్నో జన్మల నుండి వెంబడించిన అద్వైతవాసన ఈతనిలో పూర్తిగా మాసినట్లు కానరాదు. ఒక్కొక్కపట్టులందు తనకు తెలియకనే అద్వైత భావన ఇతని పాటలలో దొరలుచున్నట్లు కానవచ్చుచున్నది. (అ.2-133, 141, 452) ఈ భావములు పరికించినపుడు ఈతడు మహాయోగియై విష్ణుపరమార్థమున ఏమతమునకు చెందని యోగివలె కన్పించుచున్నాడు. [46]

అద్వైతఖండన :-

అన్నమయ్య అద్వైతమతమును నాస్తిక మతము, రాక్షస మతమని పేర్కొనెను. అన్నమాచార్యుని కవితలో అద్వైతవాదమును ఖండించునట్టి పదములెన్నియో గలవు.

వాదమేల సారెసారెవడిముక్తి లేదంటా
వేదాంత శ్రవణము వెట్టికి జేసిరా
అరసు జెప్పులకెల్లా నభేదమైతే
గురుడు శిష్యుడు లేడు కూడ దర్థము

సొంపిది నోతుములోన సోహంభావనయైతే
పరిమునుల దేవపూజలు చెల్లవు
సహజలీలా విభూతి సర్వము మిధ్యయైతే
బహు యాగాది కర్మాల వసలేదు
మహిలోని జననాలు మరణాలుమాయమైతే
విహితాచారాలు సేయవిధిలేదు॥
ఘటన బ్రహ్మము నిరాకారమైతే బతియింప
యిటు పురుష సూక్తాదులివి మరేల
అటు శ్రీ వేంకటేశు దాస్యము లేక బిగిసితే
సటలాడు కొండెడి రాక్షస మత మవుమ (2.120)

అట్టి నాస్తికుల మాట యేమనినమ్మెడి దిక
పట్టి సముల మంటూనే భక్తుల దూషింతురు
మందపు రాక్షసు లాడే మతము నడతురు (8-33)

మోక్షమంటూ ఏదీలేదని చెప్పుదురు. వేదాంత శ్రవణము వెట్టికి చేసిరి. అంతా బ్రహ్మమందురు. గురువు ఎవరు? శిష్యుడెవరు?. కర్మ లన్ని అసత్యమైన ముక్తుడెవడు? బద్ధుడెవరు? ఇహము అసత్యమై నచో వీరందరు పుట్టట గిట్టుట ఎందులకు?

అద్వైతులకు ప్రచ్ఛన్న బౌద్ధులని పేరు. వేదము చదివెదరు. జగత్తు మిథ్యయందురు. ఈ ప్రపంచమున పుట్టిదానినే మాయగా భావింతురు. సర్వాధార భూతుడైన విష్ణువును నిరాకారుడందురు. కాని స్త్రీలతో కాపురము చేయుదురు. తామేదైవమని అందురు. తిరిగి గృహ ములలో దేవతాపూజలొనర్తురు. కర్మను బ్రహ్మయందురు. ఒకప్రక్క సన్యసింతురు. పురుషసూక్తమున కర్థము వివరించుచు పురుషోత్త ముని నిరాకారుడందురు.

అద్వైత ఖండనము గావించునట్టి కొన్ని సంకీర్తనలు:-
ఏటి మాటలివి విననింపయ్యీనామది (2-67)

పురుషుడని శ్రుతి వొగడీనట ఆ పురుషుడునిరాకారమట
విరస వాక్యములొండొంటికినివి వింటే నసంబద్ధములు
(2-252)

దోమటి నింతెరగరా తొల్లిటి వారు (2-415)

ఏకాత్మవాదు లాల యిందుకేది పుత్తరము
మీకులోక విరోధ మేమిట బాసీ నయ్యలాల (2-253)

2.2.6 పరిశిష్టము :-

నమకము—చమకము :

యజుర్వేదము నందలి చతుర్థ కాండమున నమక-చమకము లున్నవి. రుద్రునకుగల పెక్కునామములు చతుర్థి విభక్త్యంతములు గను. నమశ్శబ్ద పురస్సరములుగను నమకమున చెప్పబడినవి. చమే చమే అని పఠించువానికి కావలసిన వస్తువులన్నియు సూచింపబడి యుండుటచే "చమకము" అని సార్థకముగ పేర్కొనబడియున్నది. ఈ నమక చమకములకే "రుద్రములని" నామాంతరము గలదు. అన్నమయ్య నృసింహ వర్ణనా సందర్భమున నమక చమక ప్రసక్తి గలదు.

నగధర నందగోప నరసింహహో
సగజ వరద శ్రీ నారసింహ
నరసింహ పరంజ్యోతి నరసింహ వీర
నరసింహ లక్ష్మీనారసింహా

నరసఖ బహుముఖ నారసింహా
నర కాంతక జే జే నారసింహ
నమో నమీ పుండరీక నారసింహ వో
నమిత సురాసుర నారసింహ
నమక చమకీ హిత నారసింహ వో
నముచి సూదన వంద్య నారసింహ (1-259)

రుద్రుని అభిషేకించు మంత్రములకు నారసింహుడు హితుడుఅని వైష్ణవుడైన అన్నమయ్య అనుటలోగల అంతర్యమేమియను సందియము రావచ్చును. దానికి కారణములు ఏ క్రిందివిధముగా నూహింపవచ్చును.

1. పూర్వవాసన ననుసరించి స్మార్త సంప్రదాయము
ప్రకారము వర్ణించి యుండవచ్చును.

2. నృసింహావతారము పశుత-మానవత కలిసి
న రజోగుణ ప్రధానమైన ఆవేశావతారము
కనుక నారసింహునిలో రుద్రాంశ గలదు.

దీనికి నిదర్శనముగా అన్నమయ్య నృసింహ వర్ణన-
ఫాలనేత్రానల ప్రబల విద్యుల్లతా
కేలీ విహార లక్ష్మీ నారసింహ
ప్రళయ మారుత ఘోర భస్త్రికాపూత్కార
లలిత నిశ్వాస డోలార చనయా
కులశైలకుంభినీ కుముదహిత రవిగగన
చలన విధి నిపుణ నిశ్చల నారసింహా
దారుణోజ్జ్వల ధగద్ధగిత దంష్ట్రానలవి

కార స్ఫులింగ సంగ క్రీడయా
వైరి దానవ ఘోర వంశ భస్మీకరణ
కారణ ప్రకట వేంకట నరసింహా (1 281)

కదిరి నృసింహుడు కంభమున వెడలె
ప్రకటపు దుష్టుల భంజించె నిదివో (10-32)

పైవర్ణన ప్రళయకాల పరమేశ్వరుని లీలను తలపించుచున్నది, భాల నేత్రావలము రౌద్రసంకేతము. రుద్రాంశయైన స్వామిని రౌద్రమైన మంత్రములతో శాంతింప జేయుటయే యిందలి పరమార్థము.

అన్నమయ్య ప్రయోగించిన నమక చమకముల గూర్చిగౌరి పెద్ది రామసుబ్బశర్మ గారి అభిప్రాయేము—"స్మార్తులీనాటికిన్నృసింహ పూజ యందు నమక చమకములను వేదమంత్రములతో అభిషేకించుట కలదు. మంత్రశాస్త్రమునందు అద్వైత సంప్రదాయము నందును నరసింహమూర్తి హరి వరావతారము ఆకంఠం విష్ణురూపాయ, అత ఊర్ధ్వం శివరూపిణే 47 అని కలదు.

వాయుపురాణమున-


"నమకం చమకం చైవ పురుష సూక్తం తథైవచ
నిత్యం త్రయం ప్రయుంజానో బ్రహ్మలోకేమహీయతే" 48

అని కలదు. నమకము చమకము పురుష సూక్తములను అనుదినము పఠించి ఆచరించువాడు బ్రహ్మ లోకమును పొందుననువిషయమెరింగి యే అన్నమయ్య నమక చమకములతో నారసింహుని అర్చించి యుండును.

అన్నమయ్య సంకీర్తనములను వయో దశల కనుగుణముగా

విభజించినపుడు అద్వైత మతదూషకములయిన కీర్తనలు వైష్ణవము పుచ్చుకున్న తొలి దశలో పాడినవిగా భావించవచ్చు. వయసు మదిరినకొలది, అనుభవము పండగా అద్వైత, విశిష్టాద్వైత భావములు నీళ్లమీది గీతల వలె మిగిలిసర్వము బ్రహ్మ మయముగా భావించు పరిణతి అన్నమయ్యకు కలిగినది అనుటస్పష్టము.

"వేదంబులు పౌరాణిక
వాదయిలు వరకవిత్వవాణీ వీణా
నాదంబులు కృతసుజనా
హ్లాదంబులు తాళ్ళపాక యన్నయ పదముల్"



# సంఖ్యాసూచిక


| | | పుట |
|---|---|---|
| 1. | శ్రీమదాంధ్ర మహాభారతము శాంతి-పంచ- | 158 |
| 2. | లఘుసిద్ధాన్త కౌముది | 7-1-36 |
| 3. | పోతన్నగారి సహజ పాండిత్యము | 1.2 |
| 4. | తిక్కన హరిహర నాథ తత్వము | 61 |
| 5. | అన్నమాచార్య చరిత్ర | 8 |
| 6. | అన్నమాచార్య చరిత్ర | 25 |
| 7. | భారతీ నిరుక్తి | 329 |
| 8. | భారతీ నిరుక్తి | 9 |
| 9. | విష్ణుసహస్ర నామ స్తోత్రమ్ శ్లో | 14 |
| 10. | భారతీ నిరుక్తి | 52 |
| 11. | భాగవతము దశమ-పూర్వ | 91 |
| 12. | అన్నమాచార్య చరిత్ర | 23 |
| 13. | సమూల శ్రీమదాంధ్ర ఋగ్వేద సంహిత పద్యసంఖ్య | 1420 |
| 14. | ఆర్ష విజ్ఞాన సర్వస్వము ప్రథమ భాగము | 36 |
| 15. | ఆర్ష విజ్ఞాన సర్వస్వము ప్రథమ భాగము | 36 |
| 16. | ఆర్ష విజ్ఞాన సర్వస్వము ప్రథమ భాగము | 36 |
| 17. | శ్రీమద్వేదాంత దేశిక రక్షా గ్రంధములు | |
| 18. | శ్రీవైష్ణవ ఆహ్నికము రెండవ భాగము | 70 |
| 19. | శ్రీ వైష్ణవ ఆహ్నికము రెండవ భాగము | 70 |
| 20. | భారతీ నిరుక్తి | 40 |
| 21. | భారత కథలు-అంతరార్థము | 226 |
| 22. | పురుష సూక్త రహస్యము | 207, 208 |

| | | |
|---|---|---|
| | | పుట |
| 23. | పురుషసూక్త రహస్యము | 189 |
| 24. | పురుషసూక్త రహస్యము | 189 |
| 25. | భారత కథలు-అంతరార్థము | 11 |
| 26. | పాణిని కౌముది | 4-3-120 |
| 27. | శ్రీరామానుజ కీర్తి కౌముది ప్రథమ భాగము | 65 |
| 28. | అన్నమాచార్య చరిత్ర | 27 |
| 29. | అన్నమాచార్య చరిత్ర పీఠిక | 89 |
| 30. | అన్నమాచార్య చరిత్ర పీఠిక | 122 |
| 31. | అన్నమాచార్య చరిత్ర పీఠిక | 35 |
| 32. | శ్రీరామానుజ కీర్తి కౌముది ద్వితీయ | 85 |
| 33. | శ్రీవైష్ణవాంధ్ర వాఙ్మయము | 24,25 |
| 34 | దేవాలయములు-తత్త్వవేత్తలు | 36 |
| 35. | దేవాలయములు-తత్త్వవేత్తలు | 48 |
| 36. | శ్రీరామానుజ కీర్తి కౌముది ప్రథమ | 64 |
| 37. | శ్రీవైష్ణవాంధ్ర సాహిత్యము | 26 |
| 38. | శ్రీమన్నారాయణ సంహిత ద్వితీయ శ్లో | 34,35 |
| 39. | శ్రీభాష్యము | 231 |
| 40. | స్తోత్రకదంబము | 332 |
| 41. | ముకుందమాల శ్లో | 18 |
| 42. | శ్రీరామానుజ కీర్తి కౌముది ద్వితీయ | 85 |
| 43. | శ్రీ వైష్ణవాచార నిర్ణయము | 56 |
| 44. | తాళ్లపాక కవుల కృతులు-వివిధసాహితీ ప్రక్రియలు | 94 |
| 45. | అన్నమాచార్య జయంతి ఉత్సవ సంచిక | 44,45,47 |
| 46. | అధ్యాత్మ సంకీర్తనలు రెండవ భాగము పీఠిక | 32:35,37 |
| 47. | అధ్యాత్మ సంకీర్తనలు మొదటి భాగము పీఠిక | 37 |
| 48. | రుద్రాక్షషిక మాహాత్మ్యము మొదటిభాగము | 12 |

# 3. అన్నమయ్య శాస్త్రవైదుష్యము

అన్నమయ్య పదకవిగా ప్రసిద్ధుడు అయినను అతని రచనలో శాస్త్రవైదుష్యము ప్రదర్శితమగుటకు కారణములు :-

1. ప్రాచీన కవులందరుశాస్త్రముల చక్కగా నధ్యయనముచేసిన వారగుట.

2. తన రచన పండితుల మెప్పు పొందవలెనిని అకాంక్షించుట

3. సిద్ధాంత ప్రతిపాదనకుచెప్పదలచుకున్న అంశము ప్రామాణిక మని చెప్పుటకు వైదుష్యము తప్పనిసరి యగుట

4. అన్నమయ్య అహోబలమందు ఆదివన్ శఠగోపయతీంద్రులకడ ఉభయవేదాంతమును సకల శాస్త్రములను నేర్చినవాడగుట.

## 3.1 శాస్త్ర నిర్వచనము :-

"నిదేశ గ్రన్థయో శాస్త్రమ్" శాస్త్ర శబ్దము ఆజ్ఞకునువ్యాకరణాది గ్రంధములకును పేరు శాసనం శిష్యతే అనే నేతిశాస్త్రం శాసు అను శిష్టాశిక్షించుటయు దీనిచేతశిక్షింపబడును గనుక శాస్త్రము అని ఆంధ్ర కోశము.

## శాస్త్రవిదుడు :-

"అన్తర్వాణిస్తు శాస్త్రవిత్" అంతరంత శ్శరీరే శాస్త్రరూపా వాణీ యస్యేతి అంతర్వాణిః శరీరములో శాస్త్రరూపమయిన సరస్వతి గలవాడు.

అంతస్సభామధ్యే ప్రసరన్తీ వాణీ యస్యేత్యంతర్వాణీ :-

సభయందు వ్యాపించువాక్కు గలవాడు. శాస్త్రంవేత్తీతి శాస్త్రవిత్-దు-విదజ్ఞానే. శాస్త్రము నెఱిగిన వాడుఅని అమరకోశము.

అన్నమయ్య చిన్ననాడు అభ్యసించిన వేదశాస్త్రాదికముతో బాటు. వివాహానంతరము అహోబిలముచేరి అమరస్థాపకుడైన శఠగోపముని వద్ద ఉభయ వేదాంతములను నిష్టతో పఠించుట ఇతని శాస్త్రజ్ఞతకు నిదర్శనము.

శాస్త్రములు :-

లోక వ్యవహారమున షట్-శాస్త్రవిభజనము నాలుగు విధములు గానున్నది.

| | | |
|---|---|---|
| 1. తర్కము | 2. వ్యాకరణము | 3. అలంకారము |
| 4. మీమాంస | 5. ధర్మశాస్త్రము | 6. జ్యోతిషము |
| ఆ. 1. తర్కము | 2. వ్యాకరణము | 3. ధర్మశాస్త్రము |
| 4. మీమాంస | 5. వైద్యశాస్త్రము | 6. జ్యోతిషము |
| ఇ. 1. శిక్ష | 2. వ్యాకరణము | 3. ఛందస్సు |
| 4. నిరుక్తము | 5. జ్యోతిషము | 6. కల్పము |
| ఈ. 1. ధర్మశాస్త్రము | 2. యోగశాస్త్రము | 3. సాంఖ్యము |
| 4. వేదాంతము | 5. న్యాయశాస్త్రము | 6. కామశాస్త్రము |

అన్నమయ్యకు తర్కము -మీమాంస-ధర్మము-వైద్యము-జ్యోతిషము-యోగము-సాంఖ్య శాస్త్రములందలి పరిచయము కలదనుటకు సంకీర్తనల సాక్ష్యము.

కంటి నిదే యర్థము ఘనశాస్త్రములు దవ్వి (1-443)

అరు శాస్త్రముల నారుమతంబుల నారు గర్మముల నైనాను
యీరీతుల నీవు శరణని కొలువక
యెవ్వరి కుపాయము లేదు (2-412)

అన్నమయ్య కవిత యందు తర్కవ్యాకరణాది శాస్త్రములలో అతనికిగల వైదుష్యము వ్యక్తమగుచుండును. అన్నమాచార్యుడు విశిష్టాద్వైతధర్మ ప్రచారమే ప్రధానముగా కవితాసాధన చేసెను. ఇతనికి రామానుజమత ప్రతిష్ఠాపనాచార్యయను బిరుదుగూడగలదు. ఆచార్యుడైన ఇతడు పర విమతస్థులతో వాదించునపుడు అతనికి శాస్త్ర పాండిత్యము ఎంతగానో తోడ్పడినది. వీరి ప్రతిస్పర్థులు ప్రధానముగా అద్వైతులు. వారి మతమును ఖండించి స్వమతస్థాపనకై వలసిన తార్కిక శక్తియుక్తులు అన్నమయ్యలో గలవు.

వేరు వేరు మతములవారు పరతత్త్వమును గూర్చి చేయు సిద్ధాంత నిర్ణయములను గూడ ఇతడు ఖండించుచుండును. కానివాస్తవమున కవియన్నియు వేంకటేశ్వరుడే యనినిరూపించు సంకీర్తన-

బ్రువంతి బౌద్ధా బుద్ధ ఇతి
స్తువంతి భక్తా సులభ ఇతి
గదంతి కిల సాంఖ్యాస్త్వాం పురుషం
పదవాక్యజ్ఞాః పదమితి చ
విదంతి త్వాం వేదాంతిన
స్సదా బ్రహ్మ లసత్పద మితిచ॥

జపంతి మీమాంసకాస్త్వాంచ
విపుల కర్మణో విభవ ఇతి
లపంతి నయ సకలా స్సతతం
కృపాళం కర్తా కేవల మితిచ॥

భణంతి వేంకటపతే మునయో
హ్యణిమాది ప్రదమతుల మితి
గుణవంతం నిర్గుణం పునరితి
గుణంతి సర్వే కేవల మితిచ॥ (1.164)

బౌద్ధులు బుద్ధుడనియు, సాంఖ్యులు పురుషుడనియు, వైయాకరణులు పదమనియు, వేదాంతులు బ్రహ్మమనియు, మీమాంసకులు కర్మయనియు, నైయాయికులు కర్తయని ఒకే దైవమును పేర్కొందురు ఆ దైవమే యోగులకు అణిమాది సిద్ధులనొసంగును. మరికొందరికి కేవలుడు పై సంకీర్తనము నందలి విషయములు అన్నమయ్య సర్వతోముఖ శాస్త్రజ్ఞానమునకు మచ్చుతునకలు.

3.1.1 తర్కము :-

"తర్క్యంతే ప్రతిపాద్యంతే ఇతి తర్కాః ప్రమాణాది షోడశ పదార్థములను తర్కించునవి తర్కములని భావము. తర్కమనగా శాస్త్రీయమైన పవాదద్ధతి. దీనిని న్యాయశాస్త్రము- హేతువిద్య-అన్వీక్షికి అనియు పేర్కొందురు. ఒకానొక విషయమును యదార్థమని నిరూపించుటకు కావలసిన ఉపపత్తులతో కూడిన వాదముతర్కము. ప్రమాణము ప్రమేయాది 16 విషయములలో అవయవముఅనునదిమిక్కిలి ప్రధానము. దానికి ప్రతిజ్ఞ-హేతువు-ఉదాహరణము-ఉపనయము-నిగమనము అని ఐదంగములుగలవు. ఇవి యేవాదమునకైనను ముఖ్యము. ఇదిశాస్త్రీయపద్ధతి.

సంకీర్తనములలో తర్కవాద ప్రసక్తి :-

ఇంకా నేల తర్కవాదములు యిన్నియు
నిందునే ముగిసెను. (అ-9-64)

ఏ వల్ల నౌగాము లిక నేవి అన్నియు నీలోనే
శ్రీవల్లభ డు నిన్ను జేటితిమి నేము॥

సగుణ నిర్గుణములును సావయవ నిరవయవ
మగు దర్కవాద కలహములు ఘనము
జగములో చదువులును సంశయించే కాని
తెగనీదు నీమాయ తెలియ వసమా॥

వేదమార్గము గొంత వేదబాహ్యము గొంత
పోది మతముల వారికి పోరు ఘనము
పాదైన మునిరుషులు బహుముఖములే కాని
సోదించి నొకమాట చూపంగ లేరు॥

వెస గర్మమొక వంక విజ్ఞానిమొక వంక
వసగావు రెంటి బలవంతములును
వసుధ శ్రీవేంకటేశ్వర నీవు గావు మిక
ముసుగు వెట్టిన వాదు ముగియు దెంతైనా॥

(అ.9-281)

ప్రత్యక్షము :-

తర్కశాస్త్రమునందు ప్రత్యక్షము-అనుమానము-ఉపమానము శబ్దములను నాలుగు ప్రమాణములుగలవు.

"ప్రత్యక్షమగు యథార్థ జ్ఞానమునకు వ్యాపారముతో గూడిన అసాధారణకారణము ప్రత్యక్షప్రమాణము. ప్రత్యక్షమనగా-కంటికగవడు వస్తువు, ఆ వస్తుజ్ఞానమునకు వ్యాపారము ఇంద్రియార్థసంయోగము. ఈ వ్యాపారముతో గూడిన అసాధారణ కారణము-చక్షురింద్రి

యము. కావునచక్షురాదిం ద్రియమే ప్రత్యక్ష ప్రమాణమని తేలినది!
అన్నమయ్య తర్కశాస్త్ర పదమును ప్రయోగించిన విధము—

ప్రత్యక్షమే మాకు బ్రమాణము
సత్యరూప జోలిదవ్వి జాలిబడనోపము
కన్నవారెవ్వరు నిన్ను కన్నుల యెదుటను
పన్ని నీ దాసులుచూచే భావముపలె (అ.10.122)

ఇంద్రియమునకు వస్తువునకు అగు సంయోగము నుండిపుట్టిన జ్ఞానమే ప్రత్యక్షము.ఈ సంకీర్తనమందు-సత్యరూపత్వమును-కన్నుల యెదుట కన్నవారెవ్వరు కనుక ప్రత్యక్షమే మాకు ప్రమాణమను అన్నమయ్య తార్కిక జ్ఞానము తెలియుచున్నది. ప్రత్యక్ష మెదుట నున్నవస్తువులను మాత్రమే గ్రహింప జేయును.

అనుమానము :

తర్కశాస్త్రము నందలి ప్రమాణములలో అనుమానప్రమాణము ప్రబలమైనది. ప్రతక్ష ప్రమాణము నంగీకరింపని వారెవరు, దాని కంటె అనుమాన ప్రమాణమునే తర్క రసికులాస్వాదింతురు-అనుమాన ప్రమాణము పరోక్షముననున్న వాని నెన్నిటినో సర్యుక్తుల చేతను, సద్ధేతువుల చేతను గ్రహింపజేయును. ఇది మానవుని నిత్యజీవితములో నన్ని ప్రమాణముల కంటెబలవత్తరము విశ్వాసపాత్రము.

కార్యముచే కారణము నూహించుట. "అయూహసరియైనదగుచో నదియే అనుమాన ప్రమాణమగును. [2]

"యింకా నేలా కొందరు మోక్షంటె
వ్వరికిని లేదను మాటా

సరయువు పొంతను సకల జీవులకు
సిరుల మోక్ష మిచ్చితి వని విన్నపుడే
మరలుచు నాయనుమానము వాటెను
ధర నొకడవే దైవమని కంటినయ్యా॥ (9-64)

ఇటమోక్షము ఎవ్వరికిని లేదనుట అనుమానము. భగవంతుడు సరయూ నదీ తీరమున జీవులందరికి మోక్షమిచ్చుట కార్యము. ఈ కార్యము జరుగుటకు వేంకటేశ్వరుడొక్కడే కారణము అని ఊహించుటచే అన్నమయ్యకు కలిగిన అనుమానము తొలగెను.

పై సంకీర్తనమున తర్కశాస్త్ర ప్రసిద్ధమైన అనుమాన ప్రమాణమును అన్నమయ్య ప్రయోగించెను.

స్థితస్థాపకము :-

"ఎంత మార్చినను తిరిగి మొదటి స్థితికే తయారగునది స్థిత స్థాపకము"
"భారమైన వేపమాను పాలుపోసి పెంచినాను
తీరని చేదేకాక తియ్యనుండీనా॥

పాయ దీసి కుక్కతోక బద్దలు పెట్టి బిగిసి
చాయ కొంత గట్టినాను చక్కనుండీనా
కాయపు వికారమిది కల కాలము జెప్పినా
పోయిన పోకలే కాక బుద్ధి వినీ నా॥

ముంచి ముంచి నీటిలోన మూలనాన బెట్టుకొన్నా
మించిన గొడ్డలినేడు మెత్తనయ్యీనా
పంచమహా పాతకాల బారిబడ్డ చిత్తమిది
దంచి దంచి చెప్పినాను తాకి వంగీనా॥

కూరిమితో దేలు దెచ్చి కోకలోన బెట్టకొన్నా
సారె సారె గుట్టుగాక చక్క నుండీనా
వేరు లేని మహిమల వేంకట విభుని కృప
ఘోరమై ఆస మేలుకోర నోకీనా॥ (1-287)

ఈ సంకీర్తన మందంతయు స్థిత స్థాపక ధర్మములు వర్ణితము. కుక్క తోక యందు స్థితస్థాపక ధర్మమున్నది. ఆ తోకను చక్కగా సాగదీసి పొడవుగ నుండునట్లు బద్దలు కట్టినను దానిని విప్పగనే ముందున్నట్లే ముడుచు కొనును ఇదియే స్థిత స్థాపక ధర్మస్వరూపము.

అన్నమయ్య అద్వైతులనియే కాదు ఇతర దర్శనములననుస రించి భక్తి దూరముగా వితర్కించు పండితుల పట్లగూడ ఇటువంటి నిరసన భావము కనిపించుచున్నది. ఇట్టి సందర్భములలో అతడు పౌరాణికాధారములతో తర్కించును. ఇందులకు నిదర్శనము—

కాకుంటే యీ శూన్యవాదకఠిన చిత్తుల చేత
పైకొని వివేకులకు బ్రిదుకగ వచ్చునా
అల్లనాడు నిరాకారమనెడి మాటల చేత
వెల్లి బొయ, లోకములో విజ్ఞాన మెల్లా
కల్లని మీఱివి(క్రమాకారము చూపిమీరు
చెల్ల బెట్టితిరి వేదశిఖలందు మరియు
అలకించి యహం బ్రహ్మమనెడి బుద్ధుల చేత
గాలిబోయి భక్తియల్లా కాలముందె
యేలి (ప్రహ్లాదునిక్కిగా హిరణ్యకశిపు నొద్ద
యేలిక్క బంటు వరుస లిందె చూపితిరి॥ (అ.8-68)

ఈ శూన్యవాదము బౌద్ధ దర్శనమునకు సంబంధించినది. నాగర్జునుడు

(క్రీ. శ. 175) శూన్యవాదమును అభివృద్ధిచేసెను.

"భావములు నశించి క్రొత్త భావములు పుట్టుటఅనునదియేశూన్యత తథాగతాస్తిత్వమునుఖండించిఅంతయుఃశూన్యముఃఅనిర్వచనీయముః[4]

వైష్ణవాచారములను గూర్చి యితరులుచేయు గర్హనిందలకు బదులుగా అవి సశాస్త్రీయములే యని అన్నమయ్య శాస్త్రోక్తులతోనే వాదించి ఒప్పించుట (2-485) వ సంకీర్తనమున కాననగును.

ఈతడు తనలో తానే తర్కవితర్కములు పెంచుకొని సత్యాసత్యాన్వేషణము గావించుకొనుట (8-210) యు గలదు.

3.1.2 మీమాంస :-

"వైదిక కర్మలను, వేదవాక్యములను విచేచించుట, నిశ్చయించుట, వ్యవస్థీకరించుట చేయునదిమీమాంసాశాస్త్రము.[5] మీమాంస యనునది ప్రమాణశాస్త్రము. పూర్వమీమాంసలో కర్మకు ప్రాధాన్యము ఉత్తర మీమాంస వేదాంతమునకు సంబంధించినది. "ఇది చేయుము, అది చేయవలదు" అను విధాయక వాక్యములే వేదమందలి ప్రధాన వాక్యములు. ధర్మమార్గమున ప్రవర్తింపజేయుట. అధర్మమున ప్రవర్తింప చేయకుండుటయే వేద ప్రయోజనము. ఇది విధి వాక్యముల ద్వారానే జరుగును.

విధినిషేధములు :-

మీమాంసా శాస్త్రమున విధి నిషేధములుఅనునవి ప్రసిద్ధములు ఈ స్థలమున నిది యాచరింప వలసిన విధియని చెప్పిన విషయమే యింకొకచోట నిషేధమైవర్తిల్లును.

విధి నిషేధములకు వెఱవగ బనిలేదు
మధు సూదన నీమన్న న దాసుడై తే॥

విడిచి గోపికలు విచ్చన విడి
జాడి నిన్ను దగులుటే పరమ ధర్మమాయ
యెడయు నితర ధర్మాలిక నేటి కయ్యా॥ (అ.1-393)

గోపికలు తమపురుషులను విడువకుండుట వారి విధి. కాని వారు తమ భర్తలను విడిచి స్వామిచెంతజేరుట నిషేదము. ఈ సంకీర్తనమునవిధి నిషేధములు అను మీమాంసా పారి భాషిక పదమును ప్రయోగించి అన్నమయ్య తనకున్న శాస్త్రపరిచయమును వెల్లడించెను.

3.1.3 ధర్మము :-

"ధరతి విశ్వం ధర్మః" (అమరకోశము)

"ధ" అను ధాతువునుండి "ధర్మము" అను పదముద్భవించినది. "ధరించునది" అని యర్థము.

"ధారణాద్ధర్మ మిత్యాహు ధర్మో ధారయతే ప్రజాః
యత్స్యాద్ధారణ సంయుక్తః సధర్మ ఇతి నిశ్చయః6

శ్రీకృష్ణుడు-ధరించునదికనుక ధర్మమనబడినది. ధర్మమే ప్రజలను ధరించును. ఏదిసంఘమునుకట్టుబాటులోనిలుపునో అదే ధర్మము' అని వివరించెను

వేద స్మృతిః సదాచారః స్వస్యచ ప్రియమాత్మనః
ఏతచ్చతుర్విధం ప్రాహుః సాక్షాద్ధర్మస్య లక్షణమ్
మనుస్మృతి (2-1)

ధర్మమును గూర్చి మనువు—

వేదవిహిత ప్రమాణము, స్మృతి చోదితము, సత్పురుషుల నడవడికి అను గుణమైనది. తన ఆత్మకింపైనది అను నీ నాలుగును ధర్మలక్షణము లని చెప్పెను.

ధర్మమను పదమునకు అనేకార్థములు గలవు. భారతమున ధర్మశబ్దము పదునైదు అర్థములలో ప్రయోగింపబడినది అవి-

| | | |
|---|---|---|
| 1. ప్రకృతి స్వభావము | 2. పురుషార్థము | 3. వేదవిహితకర్మ |
| 4. వర్ణధర్మము | 5. జాతిధర్మము | 6. కులధర్మము |
| 7. లోకాచారము | 8. లోకనీతి | 9. సముచిత |
| 10. న్యాయము | 11. విధి | 12. శీలము |
| 13. అహింసాది గుణములు | 14. పుణ్యకర్మ | 15. పరమధర్మము[7] |

"ధర్మంబుబహుమార్గ దృష్టంబయి సూక్ష్మంబయి యుండు[8] ననియు భారతము చెప్పినది. ఈ ధర్మము దేశకాల పాత్రములను బట్టిమార గలదు. అంటే ధర్మము బహుమార్గదృష్టమని సూచితము.

వేదములయందు సృష్టిధర్మములు గలవు. సృష్టిధర్మము ననుసరించి మానవుని ప్రవర్తనమునుశాసించునవి గనుక ఇవిధర్మ శాస్త్రములు.

ఈ ధర్మశాస్త్రమునకు స్మృతులని పేరు. ఇదిసూత్ర వాఙ్మయముతో ప్రారంభమై కాలానుగుణముగ మను-పరాశర-గౌతమ-నారదాదులచేత విస్తరింపబడినది. శ్రౌత సూత్రములు-గృహ్య సూత్రములు కాక వ్యవహార సూత్రములు కూడ ధర్మశాస్త్రములలో విమర్శింపబడుచుండును.

అన్నమాచార్యుని వంటి భక్తునికి శ్రౌతవిధితో సంబంధము లేదు గృహస్థు కనుక ఇతనికి గృహ్యధర్మములతో సంబంధమున్నదే కాని ఈతడింట నుండియు విరాగి యగుట చేత అధర్మములు కూడ

ఈతనికి అంతంతగానె వర్తించినవి. లోకవ్యవహారిక ధర్మమునగూడ భక్తుడగుటచే నితనిధర్మము కొంతవేరయినది. అద్వైతిగా జన్మించి విశిష్టాద్వైతుడగుట ఇద్దరు భార్యలను గట్టుకొని పుత్రపౌత్రుదులతో కలిసి జీవించుచున్నను విరక్తుడగుట రాజాశ్రయమందియు తనభక్తి మార్గమున కొటంక మనుచోట దానిని నిర్ద్వందముగా నిరాకరించుట వంటివెన్నో ఇతని జీవితమున ఇతనికి గల ధర్మస్వాతంత్ర్యమును స్పష్టముచేయుచున్నవి. ఇట్లయినను మహాకవి-పండితుడు లోకజ్ఞుడ గుటచే దైవము ధర్మాను గుణమని (8-109) నొక్కివక్కాణించెను. వేంకటేశ్వరుని ఊయెలను

"వడల కిటు ధర్మ దేవత పీఠమై మిగుల
వర్ణింప నరుదాయ నుయ్యాల (7-67)

అని ధర్మదేవత పీఠముగా నుపమించెను.

అన్నమయ్య ధర్మశాస్త్ర పరిచయమును శాస్త్రధర్మములు-వర్ణ ధర్మములు-లోకాచార ధర్మములు-విధినిర్వహణ ధర్మములు-కలియుగ ధర్మములని విభజింపవచ్చును.

శాస్త్ర ధర్మములు :

అన్నమయ్య బ్రాహ్మణుడాచరింప వలసిన షట్కర్మలనురు గర్మములనైనాను (2-412) సూచించెను. ఇవి మనుధర్మ శాస్త్రము నందుగలదు. అధ్యాపన మధ్యయనం యజనం యాజనం తథాదానం ప్రతి గ్రహం చైవ బ్రాహ్మణానామ కల్పయత్ అని ధర్మశాస్త్రము.
(మనుస్మృతి 1-88)

2. జంతగాని తరుణియే జాతైన నదె చాలు (అ.1-114) ధూర్తు

రాలైన కులస్త్రీ కంటెగుణవతి యయిన వనిత తక్కువ జాతిదైనను మేలు అని అన్నమయ్య సూచించెను, "స్త్రీ రత్నం దుష్కులాదపి" (2 233) అనుమనువు నిర్వచనము కూడ పై విషయమునే నిర్ధారించు చున్నది.

3. అన్నమయ్య యజ్ఞయాగాదులను అలంకారికముగానైనను సాంగోపాంగముగ వర్ణించును. పంచమహాయజ్ఞంబులును (2-236)

"పంచమహాయజ్ఞంబులు-

"అధ్యాపనం బ్రహ్మయజ్ఞం పితృయజ్ఞస్తుతర్పణమ్
హోమో దైవ బలిర్భౌతో నృయజ్ఞో తిథి పూజనమ్
(3-70)

అని మను ధర్మశాస్త్రమున పేర్కొనబడినది.

4. చదువు గన వలసినను-శౌరి నామము దిరుగ
జదువుటే సకల శాస్త్రముల సమ్మతము (11-3-114)

మనుధర్మశాస్త్రమునందు వేదోక్తధర్మములు గలవు. శ్రీహరినామమును మాటిమాటికి చదువుటయే సకల శాస్త్రసమ్మతమైన చదువు. అనిఅన్నమయ్య సూచించెను. మనువు విద్యయామృత మశ్నుతే (మనుస్మృతి 12-104) విధ్యాఫలము అమృతవర్ధమును సిద్ధింపచేయుట అనిచెప్పెను మానవ ప్రవర్తనమును సక్రమమైన పద్ధతిలో నుండుటయే ధర్మ శాస్త్రలక్షము.

జాతకర్మము—నామకరణము

అదె చంద్రోదయ మాయె హరి యవతారమందె

మొదల జాతకర్మములు సేయరో
అదన పుత్రోత్సవ మట పుణ్యాహము చేసి
కదిసి యిట్టి నామకరణము జేయరో (9-172)

జాతకర్మ-నామకరణములు గృహ్య సూత్రాదులు విధించిన స్మార్త సంస్కారములు.

బృహదారణ్యక శ్రుతి :-

అథ జాతకర్మ - -

అథాస్య దక్షిణం కర్ణమభినిధాయ వాగ్వాగితి త్రిః (6-4-25)
ఆపస్తంభ గృహ్య సూత్రము-
వేదోసై పుత్ర వామాసి (1-15-3)

ఇట శ్రీకృష్ణజనన సందర్భమును పురస్కరించుకొనిన స్మార్తసంస్కారములు ప్రసక్తములు.

కంటి నిదే యర్థము ఘన శాస్త్రములు దవ్వి
నంటున నిందు కంటెను నాణెమోదూ లేదు
మేటి వైరాగ్యము కంటె మిక్కిలి లాభము లేదు
గాటపు విజ్ఞానము కంటే సుఖము లేదు
మీదైన గురువు కంటే మీద రక్షకుడు లేడు
జాట సంసారము కంటే వగ లేదు
పర పీడ సేయుకంటే పాపము మరెందు లేదు
పరోపకారము కంటే ప్రావము బహు పుణ్యము లేదు
నిరత శాంతము కంటే నిజధర్మమెందు లేదు
హరిదాసు డౌకంటే నట గతి లేదు

కర్మ సంగము మానుకంటే దేజము లేదు
అర్మిలి గోరిక మానేయంత కంటే బుద్ధి లేదు
ధర్మపు వేంకటేశు దగిలి శరణు చొచ్చి
నిర్మలాన నుండుకంటే నిశ్చయము లేదు (1-443)

అన్నమయ్య ఘనశాస్త్రములు తవ్వి తీసిన ధర్మములను జన సామాన్యమున కందించెను.

వర్ణధర్మము :

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః
(భగవద్గీత4.13)

బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను విభాగము జన్మను బట్టిగాక గుణకర్మలను బట్టి ఉండునని గీతావాక్కు.

అన్నమయ్య నిర్ణయించిన బ్రాహ్మణోత్తముడు —

కొంచెమును ఘనముగను గొననేల హరిదలచు
పంచ మహా పాతకుడే బ్రాహ్మణోత్తముడు

వేదములు చదవియును విముఖుడై హరికథల
నాదరించని సోమయాజి కంటె
యేదియును లేని కులహీనుడైనను విష్ణు
పాద సేవకుడువో బ్రాహ్మణోత్తముడు

పరమగు వేదంత పఠన దొరకియు సదా
హరి దలచ లేని సన్యాసి కంటె
మరిగి పసురము దినెడి మాలయైనను వాడె
పరమాత్మ గొలిచినను బ్రాహ్మణోత్తముడు

వినియు జదివియు రమావిభుని దలపకవృథా
తనువు వేపుచు దిరుగు తపసి కంటె
చనపు గల వేంకటేశ్వరుడు దాసులకు వెంట
బని దిరుగు నధముడే బ్రాహ్మణోత్తముడు (1-329)

ఈసంకీర్తనమున భారతము నందలి ధర్మవ్యాధోపాఖ్యానము నందలి ప్రధాన ధర్మముసూచితము. ధర్మవ్యాధుని దగ్గర జ్ఞానవంతుడైన కౌశికుడు అతనినీ విధముగా కీర్తించెను.

జన్మమిట్టిది, చరితంబు చందమిట్టి
దెన్నెడును నిట్టి చోద్యమేనెందు జూడ
నింక జన్మాంతరము దాక నేల? యిపుడ
పుణ్యచరితమై నీవు విప్రుడవ కావె?
పాపవర్తనుండు బ్రాహ్మణుండయ్యును
నిజము శూద్రుకంటె నీచతరముడు
సత్య శౌచ ధర్మశాలి శూద్రుండయ్యు
నతడు సద్ద్విజుండ యనిరి మునులు. [9]

అన్నమాచార్యుడిట్టి ధర్మసూక్ష్ముల నరసిన వాడని చెప్పవచ్చును భక్తియొక్కటియే ఉత్తమజాతి లక్షణము. తదితరజాతిభేదములనియు వృథా. వృథా అనిచాటు మరియొక సంకీర్తనము—

విజాతు లన్నియు—వృథా వృథా
అజామిళాదుల—కది యే జాతి?
జాతి భేదములు-శరీర గుణములు
జాతి శరీరము-సరితోడనె చెడు
ఆతుమ పరిశుద్ధం చెప్పెడును-అది నిర్దోషంబనాది

యీతలహరి విజ్ఞానపు దాస్యం-బిదియొక్కటెపో సుజాతి
హరి యిందరిలో-నంతరాత్ముడిదె
ధరణి జాతి భేదము లెంచిన.
పరమయోగులే భావమర్థమదము భవనికారమని మానిరి
ధరణిలోన బరతత్త్వజ్ఞానము-ధర్మమూలమే సుజాతి
(2-383)

అజామీళుడు జాతిచే బ్రాహ్మణుడు. అయినను భాగవతమున "పాతకుండతుల నిర్భాగ్యుండ వఙ్చుండు నష్టసదాచారి కష్టరతుడని[10] వర్ణింపబడెను. అయినను అవసాన కాలమున నారాయణ నామ సంకీర్తనచే మోక్షమందెను. ఇతని ముక్తికి కారణము జన్మ బ్రాహ్మణత్వము కాదు. భక్తియే కారణమని అన్నమయ్య స్పష్టముచేసెను.

లో కా చా ర ము

లోక వ్యవహార ధర్మములు :

కోపము మనితేనే కోటిజపాలు సేయుట
పాపము సేయకంటేనే బలుతపము
లోపల తానూరకుంటే లోకమెల్లా జరించుట
మాపుదాకా వెదకినా మరి లేదు తెలుగు
పరకాంత నంటకుంటే బలు పుణ్యాదులు సేయుట
సోరెడి నాస మానుటే సోమ పానము
సరి మోనాన నుండచే సన్యాసము చేకొనుట
యిరవైతే నంతకంటె నిక లేదు తెలుగు
పలు సుఖదుఃఖముల బాసి వుండుటే మోక్షము
అల చంచలము మానుటది యోగము

యిలపై శ్రీవేంకటేశుఁడిచ్చిన సుజ్ఞానమిది
యెలమి బుద్ధి బోల నిక లేదు తెలుఁగు (2-241)

విధి-నిర్వహణ ధర్మములు

బంటు ధర్మములు :

ఏలికను దైవముగా నెంచి కొల్చేవాడె బంటు
తాలిమి గలిగిన యాతడె బంటు
పాలుమాలక యే పొద్దువని సేయువాడె బంటు
వేళ గాచుక వుండేటా వెరవరే బంటు
తను మనోవంచన లెంతటా లేనివాడె బంటు
ధనము పట్టున శుద్ధాత్మకు డీ బంటు
అనిశము నెదురు మాటాడని వాడె బంటు
అనిమొన దిరుగని యతడె బంటు
చెప్పినట్లనె నడచిన యాతడె బంటు
మెప్పిరచుక విశ్వాసాన మెలఁగు వాడె బంటు
తప్పు లేక హితుడై నాతడె బంటు
యెప్పుడును ద్రోహిగాని హితుడు బంటు
అక్కర గలిగికడు నాప్తుడైన వాడె బంటు
యెక్కడా విడిచి పోని యిష్టుడే బంటు
తక్కక రహస్యములు దాచిన వాడే బంటు
కక్కసీడు గాక బత్తిగలవాడె బంటు
కాని పనులకు లోను గానివాడె బంటు
ఆనాజ్ఞ మీరని యాతడె బంటు (10-278)

గుణవంతురాలి ధర్మములు :

పతిచిత్త మెరిగి గొబ్బన మాటాడగ వలె
హితవు చూచుక విడె మియ్య వలెను
తతి దెలుసుకొని యత్తరి సేవ నేయవలెను
చతురతతో మెలగే జవరాలికి

చన విచ్చినపుడే సరసమాడగవలె
వొవర జాచితే పాదా లొత్తవలెను
విన నింపు గలిగితే విన్నపము సేయ వలె
పెనగి పైకొనరాదు ప్రియురాలికి

నాటిక పొందు లైతేను నవ్వులు నవ్వగవలె
చోటిచ్చితే పక్కనుండి చొక్కించవలె
మాటున శ్రీవేంకటేశ యిట్టి దలమేలుమంగ
కూటము లిట్టి చెల్లు గుణవంతు రాలికి (30-276)

వినయపుటాలి ధర్మములు :

ఎంత నన్ను బొగడేవు యెటువలె బుజ్జగించి
వింత దాన నా నీకు వినియుపు టాలను
కోరికతో మగడు యేకోమలితో నవ్వీగాను
నేరము లెంచనిదే నెలత
అరజాన తనమేన జీరలు దీయించు కొంటే
గారవించి పచ్చడాన గప్పినదే మగువ॥

వేడుక యేసతి మీద విభునికి గలిగినా
తోడుక వచ్చినదే తొయ్యలి
కూడే వేళ యెంతేసి యెక్కడు ప్రియాలు చెప్పినా
ఆడుకోక వుండినదె అంగన

పచ్చిగా రమణుడు యేపడతి బెండ్లాడినాను
ఇచ్ఛకమై యుండిననే ఇంతి (31-117)

సతి ధర్మములు :

హితవు గల సతికి యెరపరికము లేదు
పతిమాటే తనమాటై వరగు గాని
సతు లెందరుండినను చంచలము దోచదు

యిర వెరిగిన కాంతి యెడమాట లాడించదు
సరవి మాటాడు బతి సముకానను
పరుల వాదుకు బోదు భయము లేదేమిటాను

నేరుపు గల మగువ నెరసులకు జొరదు (14-107)

అన్నమయ్య సూచించిన గుణవంతురాలి ధర్మములు వినయపు టాలి ధర్మములు, సతిధర్మములు భారతమున ద్రౌపది సత్యభామకు చెప్పిన ప్రతివ్రతా ధర్మములను బోలియున్నవి.

పతులాత్మ నొండొక్క పడతుల గలసిన నలుగ
చిత్తమేక ముఖంబుగ నెల్ల ప్రొద్దు భక్తి నేయుదు॥
భర్తృ శుశ్రూష ఫలము సంతత శుభంబు గలదు
ధర్మ పాదప 12

కలియుగ ధర్మములు :

కృతయుగమున ధర్మము నాలుగు పాదములపై నిలిచి వర్తిల్లుటచే ధర్మశాస్త్రావశ్యకత లేకపోయినది. త్రేతాయుగమున ధర్మము త్రిపాదమై వర్తిల్లుటచే మనువు సూచించిన సదా చారవశ్యకత యేర్ప

డినది. శ్రీరామచంద్రుడు అవతారపురుషుడు. భూలోకమునకు తాను దిగి వచ్చినపుడు ధర్మపద్ధమైన సదాచారములను పాటించి ఆదర్శప్రా యుడయ్యెను. ద్వాపరమున ధర్మము రెండు పాదములపై నడచుటచే కొంత ధర్మపథము గతి తప్పినది. కనుక కృష్ణుడవతరించిధర్మ సంస్థాపన గావించెను. ద్వాపరాంతమున కలిప్రవేశము జరిగినది. కలియుగమున ధర్మము ఏకపాదమున నడచుటచే జనులలో ధర్మ వర్తన సన్నగిల్లి అధర్మ వర్తులగుదురు. ఇట ఒక యుగ ధర్మము మరియొక యుగమున కానరాదు. కనుక ఈధర్మ స్వరూపముకాలాను గుణము.

అన్నమయ్య సాహిత్యమున కలియుగమునందలి జన జీవన విధానము వర్ణితము. వీరు తమోగుణ ప్రధానులైనావి వరుసలు లేక ప్రవర్తించుటయును సూచితము అన్నమయ్య—

కలియుగమను యెండలు గాయగ
చెలగి ధర్మమను చెరువింకె (8.19) నని వాపోయెను
కలలోని సుఖమే కలియుగమా వెన్న

కలిలో నెక్కడిదె కలియుగమా
కడిగడి గండమై కాలము గడపేవు
కడుగ గడుగ రొంపి కలియుగమా
బడలికె వాసవు పరమేదో చూపవు
గడి చేటియును నీవు కలియుగమా॥

కరకట విడువవు కలియుగమా
తెర చీర మఱగింతే తెరువేల మూసేవు
గరుసేల దాటేవో కలియుగమా

కానిదె మెచ్చేవు కపటాలే యిచ్చేవు
కానీలే కానీలే గలియుగమా
పైనిదే వేంకటపతి దాసులుండగ
కానవా నీవిదేమి కలియుగమా (1-113)

గతులన్ని యు ఖిలమైన కలియుగ మందను
గతి యీతడే చూపె ఘనగురు దైవము (2-372)

తతిగాని యీ పాటు దైవమా విచారించవే
కతలాయ జెప్పనేడు కలికాల మహిమ
తుటుములై భూసురుల తుడెములు మొండెములు
యిటు వశె భూతములు యెట్లు మోచెనో
అటు బాలుల రొదలు అకాశ మెట్లోరిచెనో
కట కటా యిట్లాయ గలికాలమహిమ
అంగలాచే కామినుల యంగ భంగపు దోపు
లింగితాన మింట సూర్యుడెట్లు చూచెనో
పొంగు నానాజాతి చేత భువన మెట్లాసెనో
కంటి లోక మిట్లాయ గలికాల మహిమ
అరుదు గోహత్యలు సేయగ దూడలంగలావ
సరిధ్ధర్మదేవతెట్లు సమ్మతించెనో
పరధన చూరకెట్టు పట్టాయనో లక్ష్మి
కరుణ మెందణగెనో కలికాలమహిమ

దేవాలయాలు నానాదేశము లెల్లా జొచ్చి
దేవగా నెట్లుండిరో దేవతలు
తావులేలే రాజులకు దయ గొంత పుట్టరాదు
కావరమె ఘనమాయ గలికాల మహిమ

నిరపరాధుల జంపి సెత్తురు వారించగాను
తెరల కెట్టుండిరో దిక్పాలులు
వరస వర్తనులుండే విపరీత కాలమున
గురువాలు గవటాలె కలికాల మహిమ

వుపమించ దంపతులు డొకరొకరని జూడ
చపల దుఃఖములతో సమయగాను
తపములు జపములు ధర్మము లెందణ గెనో
కపురు బాపాలు నిండె గలికాలమహిమ

తలలు పట్టెడపగా తల్లులు బిడ్డల వేయు
తల పెట్టుండెనో యంతర్యామికి
మలసి ముక్కలు గోయ మరుడెట్టు వోరిచెనో
కలకలే ఘనమాయి గలికాల మహిమ

దీనతలో బడి గుండె దిగుల సురసురులు
వానిసెట్లు లో గొ (సెః) నో వాయుదేవుడు
గూను పంచి తల్లిచూడ గొడుకు గుత్తిక గోయ
గానబడె నింతేసి కలికాలమహిమ

పలుమాట నమ్మించి ప్రాణములు గొస గాసు
యిల దమలో బ్రాణాలెట్లుండెనో
సెలపై శ్రీవేంకటేశ నినే యెరుగుదువు
కలుషమే ఘనమాయి గలికాలమహిమ

(11-1-133)

కటకటా మీరితివి కలికాలమా-పుణ్య
ఘటన గరపై పోయె గలికాలమా

భూసురుల కామినులు బోయుల వామి (యః) కుల
జేసుకొని యాండ్లై చిచ్చురికిరి
యీసునను నీవలన నెక్కువ కులము లెల్ల
కాసు సేయక పోయె గలికాలమా

అన్నలును జెల్లెండ్లు మగలును నైరి
వన్నె సెడి యతులు ధనవంతులైరి
ఇన్నియును జేసితివి యింక నైనా నీకు
కన్నీరు రాదుగా కలికాలమా

అరుదగు బతివ్రతలు అభిమానవతులు వలు
దొరల కమ్ముడు వోయి తొత్తులైరి
చిరకాల సుకృ6........త్తమున గొంతైన
కరుణ మాల్చితివిగా కలికాలమా

కోవిదుల మను దొరల కులరాణి వాసములు
త్రోవలనె లంజలై తుది మీరిరి
ఏవంక జూచినా యిట్లనే ధర్మంబు
గాపు వట్టితిదిగా కలికాలమా

పట్ట భద్రుల సతులు పలుమారు నింద........
........రిపెంబులై దీనులైరి
ది (ఇ) నైన దిరు వెంకటేశు దాసులు నిను
గట్టి పేతురు సుమీ కలికాలమా (11-2-77)

3.1.4 సాంఖ్యము :-

సాంఖ్యమనగా సమ్యక్ ఖ్యాతి. సరియగు జ్ఞానము. ప్రకృతి పురుషుల వివేకము. ఇందు సంఖ్యకు ప్రాధాన్యము ఉన్నది. కాటట్టి

యిందు గుణముల ప్రకృతి పరిణామములు లెక్క (సంఖ్యానము) వేయబడినది కాబట్టియు ఇది సాంఖ్యము.[13]

సాంఖ్యశాస్త్రమున పంచవింశతి తత్త్వములు ముఖ్యమైనవి. అన్నమయ్య సంకీర్తన లందు వీనిని గూర్చిన ప్రస్తుతి కలదు.

నా పంచవింశతి తత్వంబులు నీవు
నిలిచిన వాడవు నీవేకాక దైవమా
వెలసై ప్రకృతి-నేను నీలోని పొమ్ములము
తరి నిరువదేను తత్వము లుండ గాను
మెర గని యజ్ఞానాని కెవ్వరు గురి (అ-11-6)

తెలియని వారికి దెరమరుగు
తెలిసిన వారికి దిష్టంబిదియే
కన్నుల యెదుటను గాంచిన జగమిది
పన్నిన ప్రకృతియు బ్రహ్మమునే
యిన్నిట నుండగ నిదిగాదని హరి
గన్న చోట వెదకగ బోసేలా
అగపడి యిరువది యైదై జీవుని
దగిలిన వెల్లా దత్వములే (అ.11-28)

సాంఖ్యమున వస్తు తత్వము నిరూపింపబడినది. ప్రపంచ సృష్టివిధానము నందు నిరువది నాలుగు తత్వములు గలవని లెక్కించిన వారు కనుక వీరికి సాంఖ్యులని పేరు గలిగినదందురు.

"సృష్టికి పూర్వము త్రిగుణములు సమాన స్థితి యందుండినవి వాటి సామాన్య వ్యవస్థ చెడుట తోడనే సృష్టి ఆరంభమై అనేక గుణ

ములు, నామరూప ప్రపంచము, వ్యక్తావ్యక్తములైనవి. సమస్త నామరూప ప్రపంచము ఇరువది నాలుగు తత్త్వముల నుండి కలిగినదే.

ఇరువది నాలుగు తత్త్వములు :-

సత్త్వ రజస్తమసాం సామ్యావస్థా ప్రకృతిః- ౧
ప్రకృతేర్మహాన్ ౧ మహతోఽహంకారః- ౧
అహంకారాత్ పంచతన్మాత్రాణి ఉభయమింద్రియం..౧౬
తన్మాత్రేభ్యః స్థూల భూతాని .౫
పురుషః ౧ ఇతి పంచవింశతిర్గణః 14 (సాం.సూ. 1-61)

పంచ జ్ఞానేంద్రియములు. పంచకర్మేంద్రియములు అంతఃకరణ చతుష్టయము ప్రాణాదిపంచకము మొత్తము ( 5+5+4+5 ) పందొమ్మిది అవయవములతో లింగశరీరమేర్పడెను. వీనికి పంచ భూతములను మహత్తత్వమును చేర్చి (19+5+1=25) పంచ వింశతి తత్త్వములగును.

పై విషయ పరిజ్ఞానము అన్నమయ్య సాంఖ్యశాస్త్రము పరిచయమును చాటుచున్నది.

3.3.5 యోగము :-

"యుజ్-యోగే" అనుధాతువు వలన యోగ శబ్దమేర్పడినది.ఐక్యతలేక కలయికను యోగమందురు. వేర్వేరు పదార్థములుఒక్కటిగా కలసి ఒకదానిలోనొకటివిలీనమైనఘటనను యోగమందురుఇదిసామాన్యార్థము జీవాత్మపరమాత్మలయొక్క ఐక్యమే యోగమని విశిష్టార్థముమరియు అట్టిఐక్యమునుసిద్ధింపజేయు మార్గము కూడయోగమే. అంతరింద్రియమగు మనసును బ్రహ్మము నందు స్థిరముగా ధారణ చేయుటయు యోగమే.ఈయోగముజ్ఞాన కర్మ-ధ్యాన-భక్తిమార్గములచే సిద్ధించును

ఈ యోగ విషయములను సూచించునది యోగ శాస్త్రము. తత్వజ్ఞానమునకు యోగ పరిజ్ఞానమవసరము.

అన్నమాచార్యుడు భక్తుడు. ఇతనిది విశిష్టాద్వైత భక్తి. ఇందులో అష్టాంగ యోగ ప్రశంస ఉన్నదే కాని అది కేవలము చిత్త స్థైర్యమును శాసించుట వరకే సాధింపబడును. కాని అన్నమాచార్యుని కాలమున హఠయోగమును సాధించి అట్లే రసవాదము నెరిగి నిర్గుణ బ్రహ్మోపాసకులై యోగ శక్తులు ప్రదర్శించు నట్టియోగ సంప్రదాయు లెందరో యుండినట్లు అప్పటి చరిత్ర అన్నమయ్య రచనల వలన దెలియును. ఇతని జన్మస్థానమైన పొత్తపినాడు నవనాధసిద్ధుల యోగ సాధనభూమిగా నుండినట్లు అన్నమాచార్య చరిత్ర వలన వ్యక్తమగు చున్నది.

సిరి గొల్పు నవనాద సిద్ధులు మున్ను
వరుసంబు రస సిద్ధి బడసిన చోటు

పై విషయము ఈ సిద్ధులు రసవాదులని నిరూపించుచున్నది. వీరు నాథ సంప్రదాయజ్ఞులు. నిరంజనోపాసకులు-హఠయోగ సాధకులు-మంత్రముల నెరింగినవారు

పదునైదవ శతాబ్దమున వైష్ణవక్షేత్రమున ఈ నాథ సంప్రదాయముకన నగుచున్నది.

అన్నమయ్య రచనలలో సువర్ణవిద్య. నాథ సంప్రదాయము-యోగ సాధనా ప్రక్రియలు-యోగి లక్షణము పరమ యోగీశ్వరుల పద్ధతి-హంస మంత్రము-యోగులు-నిరాదరణలు కనిపించుచున్నవి.

సువర్ణవిద్య :-

1. ఇత్తడి బంగారు సేయ నింతకు నేరుతునంట (1-360)

2. అరయ నిత్తడి దెచ్చి యపరంజి జేసె (1 202)

3. రెండు మూలికలు రేయి బగలు నున్నవి
అంద దేహ మందొకటి జతుమలో నొకటి

యిదివో రసబద్ధము యింద్రియములు మేనిలో
పదిలముగా నిలిపి బంధించుట
అదిదో వేధాముఖ మంతరంగపు మనసు
చెదరకుండా జానిపి శ్రీహరి దలచుట

తారవిద్య గంటిమి తగిలి నా సాగ్రిమందు
మేరతో దృష్టి నిలిపి మేలు బొందుట
చేరువ సువర్ణ విద్య చిత్తములో బ్రణవము
ధీరత నాదము సేసె దేవుని బొగడుట

పుట జయమాయ, నిట్టి పుణ్యపాపములందులో
కుటిలపు గోరికల కొన దుంచుట
యిటులనే శ్రీవేంకటేశు డిందిరయును
అటు ప్రకృతి పురుషులను టారవచ్చుట. (1-452)

చాల మంది యోగులు తమ మనస్సును యోగాగ్నిలో పుటము పెట్టి మెల్లి బంగారముగా మార్చుకొని అతీతశక్తులను స్వాధీనము చేసికొను విషయము (పుట జయమాయ) సూచితము. పై సంకీర్తనమున తార విద్య పేర్కొనబడినది. ఈ తారక యోగము నభ్యసించుట వలన మన శ్శుద్ధి కలుగును. అనియోగ శాస్త్ర గ్రంథము పేర్కొనుచున్నది. మరియు యీ తారకయోగము జనన మరణభయంకర సాగరము నుండి తప్పించును. అంత శత్రుప్రాయమైన కామ క్రోధములను నిర్మూలించును. బ్రహ్మాది దేవతలందరూ నుతి సేయుదురు. సకల పాపముల నుండి

తొలగించును. జ్ఞానమునుకగించును. మనోనిశ్చలతకు తారక యోగము కంటె మించిన సాధనము లేదు.

నాసాగ్రము నందు దృష్టినిలుపుట తారకయోగమునకు సంబంధించిన "భూచరీ" ముద్రను సూచించుచున్నది.

పై విషయములు అన్నమయ్య యోగశాస్త్ర పరిచయమును సూచించుచున్నవి.

నాథ సంప్రదాయము :-

వీరికి జ్ఞాన మార్గము నందు విశ్వాసము మెండు. కాన అన్నమయ్య దృష్టిలో ఈ సాధనమంతయు అవైదికము. అర్థశూన్యము. నిర్మల భక్తి కననుకూలము. అయినను అతడే మతమును ఖండించి నది తక్కువ. అతని యింటిలోనే అతని మనుమడు కోనేటి తిరువెంగళ నాథుడు—

కాయసిద్ధిని లంబికాయోగ మార్గంబు
తెలిసి యే ఘనుడు సాధించి నెగడె 16

లంబికా యోగమున సిద్ధి పొంది నట్లున్నది.

అన్నమయ్య నవనాథులలో ప్రసిద్ధుడైన గోరక్‌నాథ్‌ను వేంకటేశ్వరుని అవతారమని వర్ణించెను.

యోగి భోగి నటనం కురు పుల్లాసానన మోహన
సాగరోద్భవ కన్యకాపతి సారస శ్రీవేంకటగిరియోగి

లీలా నక్షత్ర జాలాధి కరంఢ
మాలా త్రైవిక్రమా కార యోగి

హాలా హలకర కోలాహలకర
శూలాయుధ వంద్య పరిపూర్ణ యోగి
కాళి వినుత ప్రహేళి చరితాహి
మౌళి ఘనసార విన్యస్త యోగి

గరుడ పక్షి వాహగమన విహారి

గునాగ శైలేశ గోరక్కురే
మురళి నాద శృంగ మోహన మురారిరే
కరుణా నంద సాగర శాయిరే
పరమ శ్రీవేంకటపతి యపతార
నరరూప గోపికానాథ గోరక్కురే॥ (శృ.17-588)

పై సంకీర్తనము నందలి—

గోరక్ నాథ్‌ను గూర్చి ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారి అభిప్రాయము :-

తాళపాక అన్నమాచార్యుల సంకీర్తనము లందు ఇతోదిక విశేషముకలదు. సంస్కృత బాషలోని ఒక సంకీర్తనమిది. ఇది శుద్ధ సంస్కృతము కాదు గాని ఇందు తిరుపతి వేంకటేశ్వరస్వామి యోగి, పరిపూర్ణయోగి అని మాత్రమే గాక గురునాగ శైలేశ గోరక్కు, నరరూప గోపికానాథ గోరక్కు అని కూడ ఉండుట అపూర్వ విషయము. గోరక్షపద బంధమునకు గోరక్కు అను వికృతి ఆంధ్రదేశ ప్రసిద్ధము కాదు. గోరక్షనాథునికి గోరక్‌నాథ్ అని వ్యవహారము. గోరక్ష నాథాలయము కల ఉత్తర ప్రదేశములోని ఊరునకు గోరక్‌పూర్ అను వ్యవహారము ఉత్తర భారతదేశ ప్రసిద్ధములు. ఇట్టి గోరక్ శబ్దమునకు గోరక్కు అని ఆంధ్రవికృతిని రూపొందించి సంస్కృతభాషారచనమున ప్రయోగించుట మాత్రమే గాక తిరుపతి వేంకటేశ్వరస్వామిని

ఒక్క సంకీర్తనమున రెండు సారులు గోరక్కుడనుట గోరక్షధా ప్రభావమే. అంతేకాదు అంతిమ చరణము నందు గోరక్షనాథుని గుర్తించుటకువలె అటు గోపికలకు ఇటు గోరక్కునకు కలిసివచ్చునట్లు దేహళి దీప న్యాయమున గోరక్కు పదబంధమునకు ముందు నాథ శబ్దమును కవి ప్రయోగించుటకూడ గమనార్హము. ఉపరిమురళినాద మోహనమురారి అనిన సరిపోవు సమాసము నందు శృంగ శబ్దమును ప్రయోగించుట సహితమునాథ సంప్రదాయములోని శృంగనాదము నకు శృంగ గ్రాహికగ కలదు. ఇదియెల్ల పదునైదవ శతాబ్దిని ఆంధ్ర ప్రదేశము నందు నాథసంప్రదాయము వైష్ణవము నందును వైభవ మందిన దనుటకు నిదర్శనము.

తిరుమల మీదికి కాలిబాటను పోవుదారిలో మోకాలిపర్వతము దాటిన తర్వాత రెండు గృహలు కలవని అచట గోరక్షనాథ మఠము అను పలకనుతాను 1971 లో డాక్టరు కోలవెన్ను మలయవాసిని తెలిపిన సంగతిఇపుడుపలకఉండవచ్చును ఉండకపోవచ్చును.గుహలుండును గృహలయందు ప్రవేశించుట, గుహలయందు మఠములు స్థాపించుట నాథ సంప్రదాయమునకు ఆలంబన యష్టిమే. 7

యోగసాధనాప్రక్రియలు :

అన్నమయ్యరచనలలో ఇతనికి ఆనాటియోగ సాధనాప్రక్రియలు సాధక సంఘములుమున్నగువారితో పరిచయమున్నట్లు తెలియును.

శ్రీపతి నీవు సిద్ధించుట సిద్ధులన్నియు
పై పైని శరణమే పరమ పదంబు

పరమాత్మునిపై నాత్మ ప్రవేశింప జేయుటే
పరికింప బంకాయ ప్రవేశము

గరిమ నా హృదయాకాశమున దలచుటే
గిరిపై యెప్పైన యట్టి ఖేచరత్వము

మంచి పరమ హంస నామము ప్రాణుల చేవింట
చంచుల వినేటి దూర శ్రవణము
కంచి నేరూపను ఆరు కమలాల ధ్యానించుట
యెంచగ దూరగమన మింటిలో నాట

సావధానమె లో చూపు సర్వధా నిన్ను జూచుట
తావులనే అనిమిషత్వము చేరుట
శ్రీ వేంకటేశ్వర నీసేవకుడై నిలుచుటే
వేలు వేలు తత్వజ్ఞాన విధుల నిలుచుట (2-258)

యోగశాస్త్ర విషయము లెన్ని చెప్పినను అన్నమయ్య తన ధోరణిలో వాటన్ని టినీ తన మతమునకు భక్తిసాధన కన్వయింపు కొనును.

తానే తానే యిద్దరి గురుడు
సొన బట్టిన భోగి జ్ఞానయోగి

అపరిమితములైన యజ్ఞాలు వడిజేయ
ప్రపన్నులకు బుద్ధి వచరించి
తపముగా ఫలపరిత్యాగము సేయించు
కపురుల గరిమల కర్మయోగి॥

అన్ని చేతలును బ్రహ్మార్పణ విధి చేయు
మన్నించు బుద్ధులను మరుగ జెప్పి
ఉన్నత పదమున కొనరగ గరుణించ
పన్నగ శయనుడే బ్రహ్మయోగి॥

తనరగ గపిలుడై దత్తాత్రేయుడై
ఘనమైన మహిమ శ్రీవేంకటరాయుడై
వొనరగ సంసార యోగము గృపనేయు
అనిమిష గతుల నభ్యస యోగి (11-1-60)

పై సంకీర్తనమున కపిలదత్తాత్రేయుల యోగమతములు ప్రస్తావింప బడినది.

యోగి లక్షణము :-

యోగశబ్దమునకు ధ్యానము అని యర్థము. ధ్యానించువాడు యోగి అని చెప్పవచ్చును. అన్నమయ్య సంకీర్తనములందు యోగి లక్షణములు క్రింది విధముగా కనబడుచున్నవి.

చిత్త మంతర్ముఖము సేసుకొన నేర్చినా
అత్తల నతడు యోగి యన బడును" (అ2-452)

వాసి వంతు విడిచిన వాడే యోగి యీ
ఆసలెల్లా విడిచిన అతడే యోగి

గర్దించిన పారెడు తురగము వంటి మనసు
వద్దని మరలించిన వాడే యోగి
వొద్దనే కొండల వంటి వున్నత దేహ గుణాలు
దిద్ది మట్టు పెట్టు వాడే దీరుడైన యోగి

ముంచుకొన్న యింద్రియపు మోహజలధిలోన
వంచన మునుగ నట్టి వాడే యోగి
పొంచి పుణ్యపాపములను పొట్టు వంటి కర్మములు
దంచి పారజల్లు వాడె తత్త్వమైన యోగి

వెగటు కామాదుల నెల్ల గొట్టి శాంతుడై
వగలుడిగిన యట్టివాడే యోగి
నిగిడి శ్రీవేంకటపతి నిజదాసుడై భక్తి
దగిలి నిలుపు వాడే ధన్యుడైన యోగి

పతంజలి మహర్షి యోగశాస్త్రమునందుయోగ స్వరూపమును నిరూపించుచు "యోగశ్చిత్త వృత్తి నిరోధః" [18] అని చెప్పెను. అంతః కరణ వృత్తులను నిగ్రహించుటయే యోగ మనబడును.

ఇచ్చట చిత్తమనగా మనోబుద్ధి చిత్తహంకార రూపమైన అంతః కరణము. అంతరింద్రియము యొక్క నిద్రాది వ్యాపారములను నిరోధించుట యోగము. ఇంద్రియములు తెలిచూపు కులపై లోకములోని విషయ సుఖములచే అనుభవింప జూచుచుండును. అట్టి స్వభావము గల ఇంద్రియములను నిగ్రహించి మోహజలధిలో మునుగక చిత్తమంతర్ముఖము చేసుకొని బ్రహ్మానందమనుభవించు వాడే ధీరుడైన యోగియని అన్నమయ్య చెప్పెను.

పరమ యోగీశ్వరుల పద్ధతి :

పరమ యోగీశ్వరుల పద్ధతి యిది
ధరణిలో వివేకులు దలపోసు కొనుట

మొదల నాత్మజ్ఞానము దెలిసి నిమ్మట
హృదయము లోని నారి నెరుగుట
పదుపైన యింద్రియా నొడిసి యంచుకొనుట
గుడిగొన్ని తనలో కోరికలుడుగుట॥

తన పుణ్య ఫలములు దైవము కొసగుట
పనివడి యతనిపై భక్తి చేసుట

తనివితో నిరంతర ధ్యానయోగ పరుడౌట
మనసులో ప్రకృతి సంబంధము మరచుట॥
నడుమ నడుమ విజ్ఞానపు కథలు వినుట
విడుముడి నాచార్య సేవ నేయుట
యెడయక శ్రీవేంకటేశుపై భారము వేసి
కడు వైష్ణవుల కృప గలిగి సుఖించుట॥ (అ. 3-212)

అన్నమయ్య సామాన్య యోగిలక్షణములే కాక పరమ యోగీశ్వరుల పద్ధతిని కూడ పై సంకీర్తనమున చెప్పెను.

యోగులు :

అన్నమయ్య పేర్కొన్న అనేక విధములైన యోగులు-
గచ్చుల నన్ని మఱచి గాలే ఆపటించుకొని
అచ్చపు బరమ యేకాంత సమాధి
నిచ్చలు నిద్రాభ్యాస నిర్మలయోగి- (అ.1-465)

నానా మార్గముల నాటుకొను నొకయోగి
మానిమీది తపసి సామాన్యుడా యోగి

పున్నమ నమాస గూడ బొదిగీ నొక్కొక యోగి
కన్నుల చూపులు సరిగా దూచు నొక యోగి
మిన్ను నూయిచేతాట జేదిమెచ్చు మింగు నొకయోగి
వెన్న పన్నముగా నూరి పీగు నొకయోగి

గాలి ముడియన గట్టి కలుగుడిగట్టు యోగి
నాలి మింటి విత్తు పెట్టి నగు నొక యోగి
మూల నిధానము గనిముందు గానడొక యోగి
నేల దల్లకిందు సేసి నిక్కు నొకయోగి

గత జలముల కెల్ల గట్టగట్టు నొక యోగి
తతి ఖూవుల మాటలు దడిగట్టు యోగి
యితవైన శ్రీవేంకటేశుని మఱగు చొచ్చి
గతిగనె నాతడొక్కడే యోగి (అ2-125)

పై సంకీర్తనమున ఎన్నెన్ని విధములుగనో యోగ సాధన చేయు వ్యక్తులు పేర్కొనబడిరి.

హంసః-

హంస శబ్దము మొదట కృష్ణ యజంస్సంహిత యందు ప్రయోగింపబడినది. "హంసశ్శుచిసద్వసురన్తరిక్షసత్" (1-8-15) భట్ట భాస్కరులు పై మంత్రమునకు అధ్యాత్మ అధిదైవ-అధియజ్ఞ పరాలని మూడు విధములైన వ్యాఖ్యానముల నొసగిరి. అందుమనకు అధ్యాత్మ పరమైన యర్థమే ప్రధానము.

హంస = ఆత్మ, శుచిషత్ = శుచియైన స్థలములో ఉండేవాడు
వసుః = నివసించేవాడు, అన్తరిక్షసత్=హృదయాకాశములో ఉండేవాడు

పై నిర్వచనమును బట్టి వేదవాఙ్మయము నందు హంస శబ్దము ఆత్మ అను నర్థములో ప్రయోగింపబడినదని తెలియు చున్నది. 19

ఇక యోగ శాస్త్రము నందు "హంస" శబ్దమునకు విశేషమైన ప్రాముఖ్యము కలదు. అధ్యాత్మ సంకీర్తనములలో హంస మంత్రమునకు సంబంధించిన సంకీర్తనము—

దిబ్బలు వెట్టుచు దేలిన దిదివో
ఉబ్బు నీటిపై నొక హంసా

అనువున గమల విహారమె నెలపై
వొనరి వున్నదివె వొక హంసా

మనియెడి జీవుల మానస సరసుల
వునికి నున్నదిదె వొక హంసా

పాలు నీరు నేర్పరచి పాలలో
నోలలాడె నది నొక హంసా
పాలు పడిన యీ పరమ హంసముల
వోలి నున్నదిదె వొక హంసా

తడవి రోమ రంధ్రంబుల గుడ్ల
నుడుగక పొదిగీ నొక హంసా
కడు వేడక వేంకటగిరి మీదట
నొడలు పెంచె నిదె యొక హంసా (అ1-16)

హంస శబ్దమునకు పక్షి జాతికి చెందిన హంస అని కూడ అర్థము కలదు. అన్నమయ్య సామాన్యులకు యోగశాస్త్రవిషయము సులభముగా నర్థమగుటకు అష్టదళ పద్మమున దిరుగాడు హంస మంత్రమును హంసతో పోల్చెను.

"హకారః పరమేశ స్స్యాత్త త్పదం చేతి నిశ్చితమ్
సకారో ధ్యాయతే జంతుః హకారోపిభవేత్ ధ్రువమ్'

అనెడి యోగ చూడామణ్యుపనిషత్తు రీతిగా "హ" యనగా పరమాత్మ "స" అనగా జీవుడు ఈ రెండికినడుమనుండు బిందువు పరమాత్మయే జీవాత్మయే పరమాత్మయనియు అభేదమును బోధించుచున్నది. "సం"

తారయతి తస్మాత్తారకం—

అద్వయ తారకోపనిషత్తు"స్వ ప్రకాశచిదానందఃసహంసఇతిగీయతే20

మరియు హంసమంత్రము ఓంకారముతో సమానమని పాశుపత

బ్రహ్మోపనిషత్తు చెప్పుచున్నది. "హంస ప్రణవయోరభేదః"

హృదయము నందు దీపకళిక వలె ఉన్న జీవాత్మను హంస మంత్రముతో మూలాధార చక్రమునకు తీసికొని వచ్చి అచ్చటినుండి లయ క్రమమున కుండలినీ సహిత జీవుని సహస్రారమునకు తీసికొని పోవుట మంత్రము యొక్క ఫలము.[21]

108 ఉపనిషత్తులలో హంసోపనిషత్తు కలదు. ఇందు హంసస్వరూపము విపులముగా కలదు.

గమా గమస్థం గమనాది శూన్యం
చిద్రూపదీపం తిమిరాపహారం

పశ్యామి సర్వజగదంతరస్థం నమామి
హంసం పరమాత్మరూపం"-యోగోపనిషత్తు

అనగా వాస్తవముగా రాకపోకలు లేనప్పటికిని గాలిపీల్చుట వదలుట రూపమైన హంసమునకు నమస్కారమని భావము. [22]

(జీవహంస) జీవుడు మాతృ గర్భమున ఉమ్మినీటిపై తేలియాడుచుండును. హృదయ మండలి అష్టదళ పద్మము పరబ్రహ్మకు నివాస స్థానము. ఈ హంస జీవుడు స్వాధిష్ఠానాది షట్చక్రములలో విహరించును. హంస పక్షికి మానస సరోవరమునివాస స్థానము హంస పాలలోని నీటిని వేరు చేసినట్లే పరమ హంసులు (హంస చక్రరహస్య మెరిగిన జ్ఞానులు) సారా సార వివేక సంపన్నులు.

అన్నమయ్య ఇట్టి యోగశాస్త్ర మంత్రమహిమల నెరింగియే హంస జపముచేసి తన యోగశాస్త్ర పరిచయమును వ్యంజింపజేసెను.

యోగులు-నిరాదరణ :-

అన్నమయ్య ఒక్కొక్కసందర్భమున "ఊపిరిలో దేవుడున్నాడు యోగీంద్రులకు" (అ.2-23) అని ప్రాణాయామా పరులను ప్రశంసించును. ఇంతగా చెప్పిననుఇతడు యోగులయెడ అనాదరణ భావము క్రింది సంకీర్తనమున కనిపించును.

మకుటాలు దీసి జటామకుటాలు గట్టుకొని
వెకలి రిపులు మునివేషులైరి

వేరులు విడిచి సంకు వేరులు మెడ వేసుక
సారెకు గొందరు శివసత్తులైరి
నాదించ వెఱచి సింగి నాదాలూదుకొంటాను
సోదించే రటా గొందురు జోగులైరి (అ 2-246)

అన్నమయ్య కాలమున ఇట్టి యోగమతముల వారుఎందరో ఎన్నెన్నో రీతులుగా ప్రజలలో పడితిరుగుచుండుట కొందరు దొంగ సన్యాసుల కవకాశమిచ్చినది. యుద్ధములో ఓడిపారిపోవు వారు గూడ ఇట్టిసన్యాసి వేషము ధరించి పారిపోవుచు ఆత్మరక్షణ గావించు కొనుట కూడ ఇతని దృష్టికందినది.

3.1.5 జ్యోతిష్యము :-

"జ్యోతి" అనగా కాంతి. ఈ వెలుగు కాలగర్భము నందలి అంధకారము నుండి వెలువడి జగత్తును కాంతి వంతముచేయును. జీవకోటియొక్క పూర్వాపరచరిత్రగుణగణములుఅనా వృష్టిదోషములు మొదలగు వానిని గూర్చి తెలియజేయు శాస్త్రమే జ్యోతిష్యము. గగనమందలి గ్రహములకును, నేలపై నివసించు జీవరాసులకును గల సంబంధమును నిరూపించునదియే జ్యోతి శాస్త్రము.

ఏదైన ఒక విశేష్ట కార్యముగాని, గృహ్య సంస్కారముగానీ

ఆచరింపవలసి వచ్చినపుడు అది శుభంతమగుటకుగాను నక్షత్ర-తిథి-వార-లగ్నాదులు దానికి తగినట్టివిచూసి యెంచుకొనుట లోకసహజము అట్లే విపత్కర పరిస్థితులలోను అకస్మాత్తుగా ప్రాప్తములైన ఆపదల లోను తత్ శాంతకై జపదానాదులు చేసి గ్రహశాంతి చేసికొనుటసంప్ర ధాయమైయున్నది. ఎరుగని భవిష్యత్తును గూర్చి కొంతగా కొంత యైనను తత్కాల గ్రహస్థితిని బట్టి తెలిసికొనుట్యు లోకసామాన్యమే ఇవన్నియు జ్యోతిశాస్త్రమునకు సంబంధించినవి.

మరియు యజ్ఞములను చేయుటకు సరియైన కాల నిర్ణయజ్ఞానమ వసరము. అది జ్యోతిశాస్త్రముపై ఆధారపడియున్నది. వేదమునందు ప్రత్యేక కాలములలో చేయుదగినయాగములు కలవు.

మనుస్మృతి కారులు ఆయాకార్యములకు దినశుద్ధి గృహశుద్ధి చూచుకొనవలెనని చెప్పుదురు. వైదిక కుటుంబీకుడైన అన్నమాచార్యు నకు జ్యోతిశాస్త్ర జ్ఞానము కలదు.

అన్నమయ్య జ్యోతిశాస్త్ర పరిచయము రాశుల కూటమి, లగ్న కూటమి అని రెండు విధములుగ కనిపించును.

రాశుల కూటమి :

ఇన్ని రాసుల యునికి యింతి చెలువపు రాశి
కన్నె నీరాశి కూటమి గలిగిన రాశి
కలి బొమపిండ్లుగల కాంతకును ధనురాశి
మెలయు మీనాక్షికిని మీనరాశి

కూకు కుచకుంభముల కొమ్మకును కుంభరాశి
చెలగు వారి మధ్యకను సింహరాశి

చిన్ని మకారాంకపు బయ్యెద చేడెకు మకరరాశి
కన్నె పాయపు సతికి కన్నెరాశి
వన్నెమైపైడి తులదూగు వనితకు దులారాశి
తిన్నతి వాడి గోళ్ల సతికి వృశ్చికరాశి

అము కొను నొరపుల మెరయు నతివకు వృషభరాశి
గామిడి గుట్టు మాటల సతి కర్కాటకరాశి
కోమలపు చిగురు మోవి కోమలికి మేషరాశి
ప్రేమ వేంకటపతి, గలపె ప్రియ మిధునరాశి
(12-143)

నాయక వర్ణనమున ముద్రాలంకారము సూచితము. నాయిక కనుబొమలు ధనుస్సును బోలియుండుటచే ధనూరాశి, మీనములవంటి కన్నులుండుటచే మీనరాశి అట్లే కుంభరాశి సింహరాశి మొదలగు రాశులు సాభిప్రాయములై అవయవ వర్ణనకు తగినట్లు చమత్కరించి శృంగార వర్ణనానుకూలముగ చిత్రించెను.

లగ్న కూటమి :

ఒక్కొక్క సమయమున ఒక్కొక్కలగ్న మందలి గ్రహఫలితములు వేరుగా నుండును. నవగ్రహములకు స్వక్షేత్రము-ఉచ్చ క్షేత్రము-నీచ క్షేత్రములుండను. రవికి మేషరాశి ఉచ్చక్షేత్రము తులరాశి నీచము. సింహరాశి స్వక్షేత్రము. అట్లే శనేశ్వరునకుమకర కుంభ రాశులు స్వక్షేత్రములు. తులారాశి ఉచ్ఛక్షేత్రము. మేషరాశి నీచక్షేత్రము. ఉచ్ఛస్థానముందుడు ఫలితములు లోకకళ్యాణ దాయకములు. నీచస్థానమందలి గృహగతి విపరీతము.

అన్నమాచార్యుని కాలమున ఒకప్పుడు గొప్పకాటకము సంభ

వించినట్లున్నది. అప్పుడు గోచారము వశమున శని మీనరాశి యందుం డుట సంభవించి యుండును. జ్యోతిశాస్త్రవేత్తయమున అన్నమయ్య ఈ విషయమును సంకీర్తనమున పొందుపరచెను.

చింతల చిగురులె చిచ్చులట
యింతటి లోనికి నేలాగే

చక్కని మన్మథ సంవత్సరంబున
చుక్కల రాజే సూరియుడై
యెక్కువ రాత్రుల యెండ గాయునట
యెక్కడిదిక బ్రదుకే లాగే

కాంతల నడుముల గఱవయ్యేడి నట
అంతట జవ్వన పామనిని
వింత మీన శని వెలదుల కన్నుల
నెంత గమనమౌనో యెలాగే

కుంకుమ గుబ్బ కుంభరాశికిని
వంకల చంద్రుడు వచ్చెనట
వేంకట రమణుడు వెలది గూడెనట
యింక నీ తమక మేలాగే (12-170)

ఈ సంకీర్తనమున మీనరాశి యందు శని యుండుట సూచితము. జ్యోతిశాస్త్రము మీన శని అరిష్టసూచకమనినది. మీనము పూర్ణజలరాశి ఈ రాశిఅధిపతి శుభుడు గరువు, అట్టి శుభరాశియందు పరమపాపియగు శని ప్రవేశించుటయే కరువు కాటకములకు కారణము. నీరు ప్రాణా ధారము. జగతి సస్యశ్యామల మగుటకు నీరు అవసరము. అట్టిసౌమ్య రాశిలో శని ప్రవేశము కఱవును సూచించును.

"మీనస్థితే సూర్యసుతే ధరిత్రీ వినష్ట సస్యావివిధాపమృత్యుః
నద్యశ్చగావో వనితా హిరణ్యంమృగ్యంభవేద్దారుణకర్మభూయః23

సూర్యసుతుడైన శని మీనమందుండినసస్యమనాశము అపమృత్యువులు కలుగును. నదులు గోవులు స్త్రీలు బంగారము అరుదగును. దారుణ కర్మ అధిక మగును. శాస్త్రరోగాది బాధలు సంభవము అనిశ్లోక భావము.

మరియు—

మీనంబున శని యుండిన
వానలు పైరులును జెడును వసుమతి మీదన్
నానా దేశము లందును
భూనాధులు సంగరమున బొలియుదురెపుడున్ 24

అని మీన శని ఫలితములు గలవు. అన్నమయ్య జ్యోతిశాస్త్రము పరిజ్ఞానమున కిదియొకమచ్చుతునక.

గ్రహణము :

పెట్టిన కస్తూరి బొట్టు జెరపి నీకురులతో
నట్టు నిట్టజిందు వందురై యుండంగా
మెట్టుకొని చందురుని మింటి మీది రాహువచ్చి
పట్ట వగలె యెలమింబట్టె నొసవితిమి (4-140)

అన్నమయ్య ప్రకృతి వైపరీత్యము లను-తన ధోరణిలో అలంకారికముగా చిత్రించెను. చంద్రుని రాహువు పట్టుట చంద్రగ్రహణము సూచితము. జ్యోతిశాస్త్రరీతిననుసరించి పూర్ణిమనాడు చంద్రగ్రహణము సంభవించును. నాయిక ముఖము పూర్ణచంద్రునితోనుపమింపబడినది

ఫాలము నందలి కురులు, కస్తూరి తిలకము రాహువును సూచించు చున్నవి. సహజముగా చంద్రగ్రహణము రాత్రులందే సంభవము. కాని పట్టపగలు చంద్రగ్రహణము స్పష్టముగా కాన నగుచున్నదని కవి చమత్కారము

అవల గ్రహణకాలాను స్థానము లధిక ఫలంబులు (2-328)

గ్రహణము సమయమునచేయు జపము అధిక ఫలదాయకములని సూచించుటఅన్నమయ్య జ్యోతిశాస్త్ర పరిచయమునకు నిదర్శనము.

మరియు గ్రహణసమయములలో తీర్థస్నానములు చేసిన సత్ఫలితము కలుగునని క్రింది సూచించెను.

దినకర సోమ గ్రహణ కాలములు తీర్థాచరణలు
వేసిన ఫలములు తను దానె సిద్ధించును (2-236)

అన్నమయ్య జ్యోతిశాస్త్ర పరిచయమును ఈ క్రింది విషయములు కూడ నిరూపించుచున్నవి.

అలనవ గ్రహవిహారములు (అ.2-345)

రవి చంద్ర గ్రహ తారా బలములు
భువిలో గామ్య ఫలములు (అ.2-238)

చిత్తా నక్షత్రము-సౌభాగ్యయోగము-మిధునలగ్నము
(శృ.29-597)

మాస నక్షత్రనామములు (9-69 అ)

మిధునలగ్నము ద్విస్వభావము స్త్రీ పురుషయుగ్మమగుటచే విహా

హమున కాలగ్నము యోగ్యమని అన్నమయ్య నిర్ణయిచి యుండ వచ్చును. అన్నమయ్య నాయిక తన శరీరాంగములచే రాశులను జయించినది కనుక మిథునలగ్నము యుక్తము.

3.1.7 వైద్య శాస్త్రము :

వైద్యశాస్త్రమునకు ప్రాచీనమైన నామము అయుర్వేదము. అయువును గూర్చి బోధించు ఉపవేదము అయుర్వేదమని తెలియుచున్నది. అన్నమయ్య యీ వైద్యశాస్త్ర విషయమును ఆధ్యాత్మిక మార్గమున మరచుకొని తనవైద్య శాస్త్ర పరిచయమునుచాటు కొనెను.

అన్నిటికి నిది పరమౌషధము
వెన్నుని నామమె విమతౌషధము (అ.11-62)

సామాన్యముగా మానవులకుమానసికశరీరక రుగ్మతలుకలుగుచుండును భక్తుడైన అన్నమయ్యకు"వైద్యోనారాయణోహరి' కనుకభగవన్నామ సంకీర్తనమే సర్వవ్యాధులను పోగొట్టు ఔషధమని నొక్కిచెప్పుట గోచరించుచున్నది.

అడవి మందులు-కషాయములు-లలితరసములు తైలములు (అ.2-2)
ఇవి అన్నమయ్య వైద్యశాస్త్ర పరిచయమును చాటుచున్నది.

మంచి మందు గొన్నవాడు-మహామహారోగముల

అంచెల బాసి సుఖియయ్యీనట
అంచితపు హరినామ-మనే మందు గొన్నవాడు
పొంచి పాప రోగముల-బోదల తేడా (అ.9-86)

మహా మహా రోగములకు గురియైన రోగి మంచి మందును సేవించి

ఆరోగ్యవంతుడగుచున్నాడట. హరినామ మనేమందు సేవించినవాడు పాపములేడు వ్యాధులను పోగొట్టుకొనుట సహజము.

"వైద్యుడైన వాడు మందు మాకు లిచ్చి
పొసగ దేహధారుల పోషించినట్లు" (అ.2-343)

ఇట వైద్యుని లక్షణము గూర్చి అన్నమయ్యతనదైన వేదాంత ధోరణిలో చెప్పెను. మరియు వేదాంత కోనేటిదరినున్న కూరిమి మందును సేవించిన ధృవుడు-ప్రహ్లాదుడు-నారదుడు-జనకుడు మొదలైన వారల మాహాత్మ్యము మనకు విదితమే గదా! (అ 1-237)

అని అన్నమయ్య దృష్టాంత పూర్వకముగ ఆ యౌషధ మహిమను చెప్పెను.

సకల జీవుల కెల్ల సంజీవి యీ మందు
నాడే శేషగిరి మీద నాటుకొన్న మందు
కడలేని యంజనాద్రి గారుడపు మందు
బలు శంఖ చక్రములు బదనికె లున్నవి (అ 1-468)

ఈ శేషాచలము సంజీవి పర్వతముతో సమానము. ఇందు లభించు మూలికలు మృత్యుంజయములు. వ్యాధి నివృత్తి కొరకు ఈ పర్వతములలోనడచినను,గాలినిపీల్చినను,ఈపర్వతములోని తీర్థరాజములలో స్నానముచేసినను సర్వరోగములు నశించును,శారీరక సంబంధిమైన రోగములువీటివలన పటాపంచలగును.మానసిక రుగ్మతను పోగొట్టు దివ్యమైనఔషధము శ్రీమన్నారాయణ నామ సంకీర్తన మేయని అన్నమయ్యచాటెను.

"ఓషః పాక్య ధీయతే స్మిన్నితి ఓషధిః"

పరిణామ విశేషమును కలిగియున్నవి అని అర్థము. ఓషధులను

పదముసామాన్య వాచిగాను విశేషవాచి గాను గూడ గ్రహింప దగి యున్నది. సామాన్య వాచిగాను విశేషవాచి గాను గ్రహింపదగి యున్నది. సామాన్యవాచియయినపుడు ఈపదమునకు వృక్షజాతులు అని అర్థము. విశేషవాచి యైనపుడు వృక్ష జాతులలో నంతర్గతమైన మూలికలు అనిఅర్థము. వృక్షాన్మూకాః ప్రాణిన్ వదంతి అని అర్థము ఇవి ప్రాణము కలిగియు (మూకము) మాట లేనివిగ నుండనవి. నేంద్రియం చేతనం ద్రవ్యం అని యుండుటచే వీటికి ఇంద్రియ ములు కలవని శ్రీచక్రపాణి దత్తుడుచరకటీకలో వ్రాసియున్నాడు.

అన్నమయ్యకు ఆయుర్వేదము తోను పరిచయము కలదు.

అందుల కుదాహరణము—

శృంగార మంజరి యందు—

“అడుగు కందువ గోరి యడుగు నశోకమడిగెడు
బోటి నీయడుగులా ననుచు” 26

3.1.0 పరిశేష్టము

శాస్త్ర వాక్యములు :

అన్నమయ్య కవిత యందు శాస్త్రవాక్యములు గూడ ఉన్నవి. “యద్భావంతద్భవతి” అను వాక్యము రెండు పర్యాయములు ప్రయో గింపబడినది.

మది నితరమే లేదు మాయల “యద్భావం తద్భవతి”
(2-121)

ధరలో“నెద్భావం తద్భవ తనె” గన
హరిమయమే జగమంతాను (2-435)

మనసు దేనిని గూర్చి ఎల్లప్పుడు తలచుచుండునో ఆ రూపమును దాల్చునని ఆర్యుల అభిప్రాయము. శాస్త్రములు పెద్దల యనుభవములు కూడ పై విషయమునే నిరూపించుచున్నవి. భ్రమరకోట న్యాయము దీని కుదాహరణముగా గ్రహింప వచ్చును.

చేకొన్న తుమ్మెదచే పడ్డ కీటము
లాకడ దుమ్మెదలయ్యీ నట (1-390)

కీటకము భ్రమర ఝుంకారమును వినుచు అదియే లోకమని భావించి భ్రమరరూపమునే బొందుచున్నది. అట్లేమనసును శాశ్వతానందము నొసగు బ్రహ్మ పథమునకు మళ్లించవలెను. అశాశత్వమైన దృశ్యవస్తువుల జోలికి మనసు పోనియరాదు మూర్ఖులట్లుగాకఅశాశ్వతమైన వానికి లోబడి దుఃఖముల పొలగుచున్నారు.ఆమాయకు లోబడి దుఃఖమును బొందుచున్నారు, కనుక జగమంతయు హరిమయముగా భావించమని అన్నమయ్య చాటిచెప్పెను.

"యదృష్టంతన్నష్టము"

అది వివరీత జ్ఞానము "యదృష్టంతన్నష్టము" గాన కనిపించునదంతయునశించును. చక్కగవిచారించినచో దృశ్యవస్తువులన్నియు నశించనవే ఎదుట నున్న ప్రపంచమును పరమాత్మయనుటకు అన్నమయ్య సందేహించుచున్నారు. ఎందులకన కనిపించునది నశించును గనుక అది వివరీత జ్ఞానము.

అన్నమయ్యకు శాస్త్రవైదుష్యమే కాక శాస్త్ర వాక్యములను గూడ సందర్భానుసారముగ ప్రయోగించు నైపుణ్యముగలదు.

"సారంబులు హరి కరుణా
సారంబులు విబుధ నికర సంపూర్ణ సుధా
హారంబులు బహుదేశ
విహారంబులు తాళ్లపాక యన్నయ పదముల్"

## సంఖ్యా సూచిక

పుట

1. తర్క ప్రకరణసారము 54,55
2. తర్క ప్రకరణసారము 59
3. తర్క ప్రకరణసారము 106
4. విజ్ఞాన సర్వస్వము 7వ భాగము 101
5. విజ్ఞాన సర్వస్వము 7వ భాగము 121
6. వ్యాస భారతము కర్ణ 70,53
7. భారతం ధర్మాద్వైతం 20 నుండి 31వరకు
8. భారతము అరణ్య-చతు 25
9. భారతము అరణ్య-పంచమ 136,137
10. భాగవతము 6-60
11. భారతము-అరణ్య-పంచమ 300
12. భారతము-అరణ్య పంచమ 315
13. విజ్ఞాన సర్వస్వము 7వ భాగము 115
14. బ్రహ్మజిజ్ఞాస-తృతీయ 70
15. సీతారామాంజనేయ సంవాదము 1-92
16. అన్నమాచార్య చరిత్ర పీఠిక 96
17. నాధయోగి వేమన 236
18. పాతంజల యోగశాస్త్రము (1-2) 18
19. అర్షవిజ్ఞాన సర్వస్వము 204
20 శ్రీశివకవచ స్తోత్రమంత్ర రాజము 126,127
21. బ్రహ్మజిజ్ఞాస తృతీయ 368
22. భారత కథలు-అంతరార్థము 23
23. ప్లవంగనామసంవత్సర సిద్ధాంతపంచాంగము 11
24. రెట్టమత శాస్త్రము 4-134
25. సంగ్రహాంధ్రవిజ్ఞాన కోశము2వభాగము 451
26 శృంగార మంజరి

# అన్నమయ్య కళా వైదుష్యము

## చతుర్థ ప్రకరణము

4.1 కళ-నిర్వచనము :

అన్నమయ్య కళావైదుష్యమును గూర్చి పరిశీలించుటకు ముందు కళా శబ్దమునకు నిఘంటు కారులిచ్చిన నిర్వచనములను పరిశీలించుట సమంజసము.

అమరకోశము :

"కలా శిల్పే"
కలా శబ్దము చిత్తరువు మొదలగు
పనులయందలి నేర్పునకును కళలకును పేరు
"శిల్పం కర్మ కళాదికమ్"

శీల ధాతువు నుండి శిల్పశబ్దము నిష్పన్నమైనది.

U.S Apte : కళ : Any practical art (Mechanical or fine)
Skill, ingenuity

శిల్పమ్ : 1. An art, a fine or mechanical art)
(64 such arts are enumerated)
2. Skill (in any art)
3. Ingenuity
4. Work mannual work labour

పై నిఘంటువులన్నిటి యందును కళాశబ్దమునకు శిల్పమనియు, శిల్ప శబ్దమునకు కళయనియు సామాన్యార్థము చెప్పబడినది. చంద్రునిలో

ఒక యంశము-విత్తవృద్ధికారకము-అరువది నాలుగు కళలని విశేషార్థములు సూచితములు.

"యత్తే శిల్పం కశ్యప రోచనావత్"
తైత్తిరీయబ్రాహ్మణము (2-7-25-3)

హేకశ్యప ప్రజాపతేః తే తన శిల్పం కర్మకౌశలమ్
రోచనావత్ దీప్తివత్" (సాయణభాష్యము)
శీల్యతే అభ్యసత ఇతి శిల్పం శీలఉపధారణమభ్యాసః
అభ్యసింప బడునది.

కళాధికమ్— వాత్స్యాయనుడు చెప్పిన నృత్త గీతాది చతుష్షష్టి
బాహ్య క్రియలును ఆలింగన చుంబనాది చతుష్షష్ఠాభ్యంతర క్రియలును అట్టి కళలును ఆది శబ్దముచేత
స్వర్ణకారాది క్రియలును శిల్పమనంబడును

శబ్ద రత్నాకరము :-

కల = శిల్పము.

శిల్పము = 1. చిత్తురువులు వ్రాయుటలోనగు శిల్పాలవని
2. నృత్త గీతోవాద్యాదిచతుష్షష్టబాహ్యక్రియులు
3. ఆ లింగనాది చతుష్షష్ట్యాభ్యం తరక్రియలు

సూర్యరాయాంధ్ర నిఘంటువు :

కళ = గీత హద్యాది చతుష్షష్టి కళలలో నేదే నొకటి శిల్పము.

వైజయంతి :

కాలేశిల్పే విత్తవృద్ధే చంద్రాంశే కలనేకళే

పై నిదర్శనము ననుసరించి వైదిక వాఙ్మయము నందు శిల్ప శబ్దము కర్మకౌశలము అను నర్థమున ప్రయోగింప బడియున్నది.

"కించాపి శిల్పం తవ విద్యతే కృతమ్"
వ్యాసభారతము విరాట (7-11)

శిల్పం కౌశలం కిం విషయం తవ త్వయాకృతమ్
సంపాదితితమ్ (నీలకంఠుని వ్యాఖ్య)2

వ్యాస భారతము నందుకూడ శిల్పశబ్దము కౌశలము అనునర్థమున ప్రయోగింపబడినది. తిక్కనభారతము నందు—

అమలోదాత్తమనీషనే నుభయ కావ్యప్రౌఢి బాటించుశి
ల్పమునంబారగు డంగళావిదుడ 3 —నని శిల్ప
శబ్దమును నైపుణ్యమను నర్థమునవే ప్రయోగించెను.

భారతీయుల దృష్టిలో శిల్పములనగా రమణీయార్థములను దర్శింపజేసియతాకిక నంద రసపూర్ణులగావించు లక్ష్యము గలవి. ఇదియే భారతీయ సంస్కృతి. ఈ సంస్కృతిని ప్రతిబింబింపజేయు నవియే చతుష్షష్టికలు. 4

మానవుడు అది నుండియు తన యానందముకొరకు దైనందిన చర్యకు సంబంధించిన ప్రతి వస్తువును శిల్పస్వరూపముగా నొనర్చుకొనుచున్నాడు. ధరించు దుస్తులు, ఆభరణములు. చక్కని గృహము, తెరలు గదులలో గోడలకు తగిలించు చిత్రములు, కూర్చుండు ఆసనములు మొదలగు సమస్తవస్తు జాలమును కళాస్వరూపముగానొనర్చుకొని లలిత కళలద్వారముననే గాక నీటివలనకూడ ఆనందమునుసంపాదించుకొనుచున్నాడు, కావున మానవుడు తన జీవితమును రసమయ

ముగా చేసికొనుటకుచేయు ప్రయత్నములన్నియు కళలే.

చతుష్షష్టి కళలు :-

> విద్యావ్యానంతాశ్చ కళాః సంఖ్యాతు నైవ శక్యతే
> విద్యాముఖ్యాశ్చ ద్వాత్రింశ చ్చతుష్షష్టి కళాః స్మృతాః[5]

లోకమున విద్యలనంతముగా, కళల సంఖ్యాకములుగనున్నవి. విద్యలలో ముప్పది రెండు విద్యలును కళలలో చతుష్షష్టి కళలును ముఖ్యములు.

శుక్రనీతి యందును వాత్స్యాయన కామసూత్రము లందును శబ్దరత్నాకరము నందును చతుష్షష్టి కళాప్రసక్తి గలదు గీతము, వాద్యము నృత్యము, ఆలేఖ్యము మొదలుగునవి చతుష్షష్టి కళలుగా పరిగణింపబడినవి. వాత్స్యాయనుడు సూచించిన కళలపట్టికశబ్దరత్నాకరము నందలి పట్టిక కంటెను భిన్నముగానున్నది.

> "ఓలిన కడచననరువది
> నాలుగు విద్యలును నేర్పు నైసర్గికమై
> వాలిన సుకవులకుంగా
> కేల తరమె కృతులు చెప్పనెవ్వరికైనన్ [6]

అని నన్నెచోడుడు సకవికి చతుష్షష్టి కళా నైపుణ్యము స్వతస్సిద్ధముగా నుండుననిచెప్పెను.

సంగీత రత్నాకరము నందు శార్ఙ్గదేవుడు వాగ్గేయ కారుల లక్షణముల నిట్లు పేర్కొనెను.

> రసభావ పరిజ్ఞానం దేశస్థితిషు చతురీ
> అశేష భాషా విజ్ఞానం కళాశాస్త్రేషు కౌశలమ్"[7]

పై లక్షణములలో కళా కౌశలము ప్రస్తుత విషయము.

పామర సాహిత్యమైన పదకవితలల్లిన వాగ్గేయ కారులకు కూడ కలాకౌశలము ప్రధానమని లక్షలకారులు పేర్కొనిరి.

అన్నమయ్య సాహిత్యమున ఆనాడు లోకమున ప్రచారమున నున్న కళలెన్నియో సందర్భాను సారముగ పేర్కొనబడినవి.అందు జీవనాధారమున కుపయోగపడు వివిధ వృత్తుల వారి కళలు, ఉప యోగి కళలు, మనోల్లాసకరములైనకళలుకూడ చేసికొన్నవి.చతుష్షష్టి కళలలో ఇంచుచుమించుగానన్నియునిందు పేర్కొనబడినవి. ఆధ్యాత్మ సంకీర్తనములలో లోకసాధారణమైన జీవనాధార కళలు, శృంగార సంకీర్తనలలో అభిజాత్య వర్గము వారి వినోదకళలు మనకు తారసపడు చుండును.

తాళ్లపాక చిన్నన్న అన్నమాచార్య చరిత్రమునందు అన్న మయ్యను-"కళానిధి"8 యనిపేర్కొనెను.దీనిని బట్టి అన్నమాచార్యుడు చతుష్షష్టి కళాపై పుణ్యముగల వాడని చెప్పవచ్చును.

సౌందర్య దేవతయగు శ్రీదేవియే సకల కళానిలయ. ఆజగన్మా తయే "శ్రీవేంకటేశుని దేవి చిత్తజునిగన్న తల్లి యీ విభుని కౌగిటిలో యే చినకళ" యై విరాజిల్లుచున్నది. (14-24)

కళయనునది రస సంబంధిమైన సమస్య. ఆనందము సౌంద ర్యమున కేంద్రీకృతమై యున్నది. భౌతిక సౌందర్య జన్యమైనది భౌతికానందము. ఆధ్యాత్మిక సౌందర్యమున కేంద్రీకృతమై యుండు నది ఆధ్యాత్మికానందము. అన్నమయ్యకు మాత్రముకళముఖ్యముగా వేదాంత సంబంధియే.

అన్నమయ్య కళాపై దృష్యము సు లలితకళలు, ఇతర కళలు

అని వర్గీకరించి పరిశీలింపవచ్చును.

4.1.1 లలితకళలు :-

లలిత కళలనగా సుకుమారమైన కళలు వీనినే మనోహరమైన కళలని ను పేర్కొందురు. కళలలో ఉత్తమశ్రేణికి చెందినవిగాభావించి సమాజమునందని ఉన్నతి వర్గముల వారి యాదరమునకు ప్రాత్రము లైన కళలు లలితకళలు. దీనిని ఆంగ్లమున Fine arts యందురు. అని కాని యిట్టిసుకుమార కళలకు ప్రాచీన కాలముననే లలితకళలని వ్యవహారమున్నట్లుమహాకవి కాళిదాసురచనలవలనదెలియుచున్నది. రఘువంశము అజవిలాపఘట్టమున ఇందుమతినిగూర్చిఅతడు-"ప్రియ శిష్యా లలితకలావిదౌ" అని పలికిన దానిని బట్టి దీని ప్రాచీనత వెల్లడి యగుచున్నది. ఇక్కడ మల్లినాథసూరి-లలితే మనోహరే కలావిదౌ వాదిత్రాది చతుష్షష్టికాల ప్రయోగే ప్రియశిష్యా 9 వాద్యాది చతుషష్టి కళలయందు-మనోహర కళాప్రయోగము నందు శిష్యురాలు అని వ్యాఖ్యానించెను. కాని చతుష్షష్టి కళలన్నియు లలితములు కాజాలవు వానిలో క్రియాలాలిత్యము గలకొన్ని మాత్రము లలిత కళలని చెప్పదగినవి. రసానుభూతి ప్రధానమైనవి లలితకళలు. శ్రీ ఇంద గంటి హనుమచ్ఛాస్త్రి గారిట్లు వ్రాయున్నారు.

లలిత కళలను మాటనుక్వ సాభిప్రాయముగ వాడెను. లలిత శబ్దమునకు మధురమను అర్థమును వ్రాసి మల్లినాథుడు 64 కళల పట్టికను ఇచ్చెను. మానవ హృదయమునకు ఆపాత మాధుర్యము నిచ్చు సంగీత చిత్ర కవితా నాట్యములకే ఈమాటనువాడుట సమంజ సమని తోచును. ఏమనగా అజునకు ఇందుమతి శిష్యురాలైనది. ఈ మధుర కళలలోనే గాని కుట్టుట (సీవ్యం) దండకట్టుట (మాల్యవిధి) వంటి సామాన్య విషయములందు కాదు గాదా. 10

దీనిని బట్టి లలిత కళలనగా సంగీతము నాట్యము. చిత్రలేఖనము. కవిత్వములని తెలినది. శిల్పమువాస్తువుగూడ లలితకళలుగనే పరిగిణింప బడుచున్నది.

ఈ లలిత కళలయందు కవిత్వ సంగీతములు చరకళలనియు శ్రవ్యకళలనియు వ్యవహరింపబడును. నాట్యము సమాహార కళ. చిత్రలేఖనము. శిల్పములను దృశ్యకళలనియు స్థిరకళలనియు పేర్కొందురు. వాస్తుకళయన ప్రాసాద భవనాది నిర్మాణము గనుక ఇదియు స్థిరకళయే.

కళలు ఇంద్రియ గ్రాహ్యములు. నేత్రమునకు సంబంధించినది దృశ్యకళలు. కర్ణమునకు సంబంధించినది శ్రవ్యకళలు. రెండింటికి సంబంధించినవి మిశ్రకళలు దృశ్యకళలు సొంపైనవి. శ్రవ్యకళలు ఇంపైనవి,

4.1.1 1 సంగీత వైదుష్యము :

సంగీతశాస్త్ర ప్రమేయములు సోమవేదాదుల యందు బహుళముగ గనబడుచున్నవి. యజ్ఞయాగాదులలో సోమములు గానము చేయుబడుచున్నవి ఇందు సప్తస్వరాధి ప్రక్రియగలదు.

సంగీతమునకు గాంధర్వ విద్యయనియు నాదోపాసన మనియు నామములు.

> త్రివర్గ ఫలదాః సర్వేదాన యజ్ఞ జపాదయః
> ఏకం సంగీత విజ్ఞానం చతుర్వర్గ ఫలప్రదమ్
> హరీశాది స్తుతేర్ధర్మః ధనకామౌనృపాదితః
> నిష్కామ తదనుష్ఠానాల్ మోక్షమాప్నోత్యసశయః
>
> (శివసర్వస్వము)

దానయజ్ఞ జపాదులన్నియు త్రివర్గ ఫలములు మాత్రమే యిచ్చును. సంగీతజ్ఞానము ధర్మార్థకామ మోక్షము లనెడి చతుర్విధ పురుషార్థములను కలిగించును. భగవంతుని స్తుతించుటచే ధర్మము, కృపాదుల వలన ధనకామములు నిష్కామగీతో పాసనచే మోక్షము సిద్ధించును.[11]

కావ్యాలాపాశ్చ యే కేచిత్ గీతాని సకలానిచ
శబ్దమూర్తి ధరస్యైతే విష్ణోరంశ మహాత్మనః
(విష్ణుపురాణము)

సంగీతము కావ్యముసాక్షాత్ మహావిష్ణంశవనియు ఆ మహావిష్ణు శబ్ద మూర్తియనియు విష్ణుపురాణము చెప్పుచున్నది.[12]

సమస్త దేవతలు నారద తుంబురాది మహర్షులు కిన్నర కింపురుషాదులు రావణాది రాక్షసులు సైతముసంగీత సాధనముచేతరించిన విషయము జగద్విదితము ఆరాధనా జన్యమైన సంగీతము కళదివ్యత్వమునకు సాధమైనదని పై ఉదాహరణములు నిరూపించుచున్నవి.

ఈ విధముగా సంగీతకళ వేదకాలము నుండియు విరోధ భరితమే కాక ఆధ్యాత్మ భక్తి సాధనముగను విర్యాజిల్లినది. మరియు సంగీతము రసప్రధానమైయానందజనకమగుటచే కళలలో కెల్లనుత్తమ కళయని చెపవచ్చును.

సంగీతోత్పత్తి :-

ఓంకారంచ పరబ్రహ్మ యూపతోంకార సంభవః
అకారోకార మాకార ఫతే సంగీత సంభవాః
అకారో విష్ణురూపంచ ఉకారో బ్రహ్మరూపకర

మకారో భక్తరూపేణ సర్వమోంకారరూపకం” [13]

పరబ్రహ్మ స్వరూపమే ఓంకారములోని అకారదీని నుండి యావత్ప్రపంచము సంభవించినది ఓంకారములోని అకార ఉకార మకారముల నుండి సంగీతము పుట్టినదని భావము. అకారము విష్ణు రూపము. ఉకారము బ్రహ్మరూపము, మకారము శివరూపమనియు వీని స్వరూపమే ఓంకారమని భావము. త్రిమూర్త్యాత్మక స్వరూపమైన ప్రణవ నాదోపాసనమే రాగ, తాన, రూపములలో సంగీతమునకు మూలస్థానముగా నున్నది.

మహావిష్ణువు శబ్దమూర్తియని విష్ణుపురాణము చెప్పుచున్నది. ఆ ప్రణవ స్వరూపుడె ప్రాణానల సంయోగములో సప్తస్వరములుగ మారి సంగీతమునకు మూలభూతమైనవాడని చెప్పవచ్చును.

4.1.7.1 శాస్త్రీయము :

అన్నమయ్య సంగీత శాస్త్ర వైదుష్యమును గూర్చి పరిశీలించుటకు ముందు చిన్నన్న వ్రాసిన విషయములు గమనార్హములు :-

వాల్మీకి రామాయణమెల్ల

రాగంబుతో ననురాగంబు తోడ
బాగుగా గంధర్వ బాగుగా జదివి
పాటలన్నియు దనపాట పిమ్మటన
పాట్లు పాటనె పాటపాడి చూపగను
విన్న వారెల్ల నువ్విళ్లూరి యొక్క (చొక్క)
వ్విన్న వీనుల్లు నిండు పండువుల్ నేయ
తుంబురుడో నారదుడో కాక యితని

ధంబున దిరుగు గంధర్వుడో కాక
మనుజుడో యీాయన్న మయయని సర్వ
జనులును గోనియాడి సంతపింపగను 14

తిపిరి దండెలు శ్రుతుల్ తిన్నగా గూర్చి
దండిమై నెఱ గానదండెయు వాద్య
దండెయు దాన సంతానంబు చూప
స్థాయి షడ్జమును పంచమును జే
రాగమ్ముల్ కడ్వంత డాలుగా జూప
వేంకటపతికి గావించిన మంచి
సంకీర్తనముల రసంబులుట్టగను
సింగార మొక కుప్ప జేసిన రీతి
రంగైన రాగవర్ణముల బాడుటయు— 16

పై చారిత్రకాధారములను బట్టిచూచినచో క్రింది విషయములు స్పష్టమగుచున్నవి. ఒకటి జనరంజకమైన గాన మాధుర్యము

అన్నమయ్య గాన మాధుర్యరసాస్వాదమున మైమరచిన జనులు అతనిని గాన కళాకోవిదులగు నారద తుంబుర గంధర్వులతో పోల్చిరి.

రెండవది, సంగీతశాస్త్ర విషయము

షడ్జమము :- సరిగమపదని-అనునవి సప్తస్వరములు. ఈసప్త

స్వరములలో మొదటిదైన "స" అను స్వరమును
షడ్జమం అనియందురు. ఇది ప్రకృతి స్వరము
మయూరి కేింకారము నుండి ఇది ఉద్భవించినది.
ఈ సర్వాధి దేవత "అగ్ని"

పంచమము : సప్త స్వరములలో పంచమ స్వరమైన "ప" ను పంచమమందురు. ఇదికూడ ప్రకృతి స్వరమే. కోకిల కూజితమే పంచమముగా రూపొందింది. ఆలాపనలో దీనికి "ప" అనేదిగుర్తు. ఈ స్వరాధి దేవత శ్రీహరి

రాయములు : స్వరస్థాయి సరిచేసికొనుట సప్త స్వరములలో షడ్జ-(స) పంచమ (ప) స్వరములు రెండునూ ఏవిధమైన మార్పునుపొందవు. నాదమువలన శ్రుతులు, శృతుల వలనసప్తస్వరములు,వీని నుండిరాగములుజనించును నాద రూపమైనభావ ప్రకటనమే రాగము. భావాను గుణమైన రసము.రసాను గుణమైన రాగములతో అన్నమయ్య సంకీర్తనము లొప్పుచున్నవి.

పదములలో సంగీత ప్రసక్తి :

సామవేద సామగాన సప్త స్వరములను
బాముతో నీసతి నిమ్ము బాడిన యట్టి (2-24)

సామ సంగీతరాయ సర్వమోహన రాయ (2-459)

సంగీత కళకు సప్త స్వరములే పునాదులు
సప్త స్వరముల సమ్మేళనముతో
మానసికా నందమును గూర్చునది సంగీత కళ
పై సంకీర్తనమున సప్తస్వరముల ప్రసక్తి గలదు.

స-రి-గ-మ-ప-ద-ని అనునవి సప్తస్వరములు.

1. షడ్జము : సప్త స్వరములలో మొదటి దైన "స" ను షడ్జము అని యందురు. ఇది ప్రకృతిస్వరము.ఇది మయూరి కేంకారము నుండి జనించినది.

౭. రిషభము : పై వానిలో రెండవది "రి" దీనినిరిషభముఅనియందురు వృషభధ్వనినుండి జనించినస్వరము."శుద్దరిషభము" చతురశ్రుతి రిషభము అని ద్వివిధము.

గాంధారము : మూడవ స్వరమైన "గ"నుగాంధారముఅనియందురు మేకశబ్దము నుండి "గ" జనించినది. ఇది కూడ సాధారణ గాంధారము అంతర గాంధారమని ద్వివిధము.

మధ్యమము : సప్త స్వరములలో నాలుగవది. ఆలాపనయందు దీని సంకేతము "మ"క్రౌంచపక్షి పలుకునుండి మధ్యమ ముద్భవించినది.

పంచమము : కోకిల కూజితము పంచమముగా రూపొందినది. ఇది కూడ ప్రకృతి స్వరము. ఆలాపన యందు దీని సంకేతము "ప"

దైవత్వము : ఇది గుఱ్ఱపుధ్వని నుండి పుట్టినది.ఇది వికృతి స్వరము చతుశ్రుతిదైవతము శుద్ధ దైవతమని రెండు విధములు ఆలాపనయందు దీని సంకేతము "ద"

నిషాదము : దీని సంకేతము "ని" ఏనుగు ఘింకారము నుండి జనించినది. ఇది కైసికి నిషాదము కాకలి నిషాదము అని ద్వివిధము. [16]

పదములలో సంగీత ప్రసక్తి :

అన్నమయ్య పదములలో పదముపాడువిధానము, వివిధవాద్యములు మొదలైన వాని ప్రసక్తి కనబడుచున్నది. అన్నమయ్య—

పామరుల దనమీది పాటలెల్లా బాడుమంటా
భూమికెల్లా నోర నూరి పోసినవాడు (అ 1-121)

ఆళాపించి ఆళాపించి అట్టి పాటలు పాడేవు (అ31-29)

అని పదముపాడు పద్ధతిని సంగీతము మీదగల అభిమానమును వ్యక్తముచెసెను.

పలుకు తేనెల కొసరి పసిడి కిన్నెర మీటి
వలుచ నెలుగున నిన్ను బాడినాను (శృ 4-101)

పిల్లగోవి పట్టు మంటా బెరరే చేసి మా
గొల్లవారి పిల్లగోవి కోకో చల్లా
పాడుమంటా దండె మీటె బలుమారు నుండదా
వేడుక నెవ్వతె పాటవిన వచ్చెనో
వాడలో జల్లలమ్మే వనిత నింతే శ్రుతి
గూడినే బాడేడి చల్లకోరో చల్లా (శృ-109)

మాటి కపు టుంగరాల మగువ దావాయించేటి
వీణలోనే చల్లీ దనవిరహమెల్లను (శృ 12-280)

అన్నమాచార్యులకాలమున-కిన్నెర-వీణ-పిల్లద్రోవి దండె. మొదలగు వాద్యములున్నట్లు తెలియుచున్నది. పదములను గొంతుతో పాడు కొనుటయే గాక వాద్యముల ననుసరించి శ్రుతి కలిపి పాడు నట్టి విధానము కూడ ఉండినట్లు కనబడుచున్నది.

శార్ఙ్గదేవుడు సంగీత రత్నాకరము—

1. ఏకతంత్రి 2. నకుల 3. త్రితంత్రికా 4. చిత్రా

5. వీణా 6. విపంచీ 7. మత్తకోకిలా 3. అలాపినీ
9. కిన్నరి 10. పినాకి 11. నిశ్శంక వీణా అని॥
విధములైన వీణలను సూచించెను.

ఏక తంత్రీవీణ ప్రణవ నాదోపాసనకు కూడనుపయోగింప బడుచున్నది ధనుస్సును ఎక్కు పెట్టినపుడు అల్లెత్రాటిని మోగింపగాఅజ్యాఘోషము చెవుల కింపుగా నున్నందున వానని ఆదర్శముగా పెట్టకొని ఏకతంత్రీ వీణ మొదట నిర్మింపబడినది అని ఊహ. నాగార్జున కొండ యందలి బౌద్ధరామముల త్రవ్వకములలో నిటీవల బయల్పడిన శిల్పములలో ఏకతంత్రీ-త్రితంత్రి-చతుస్తంత్రీ శిల్పములు లభించినవి. ఇవి బౌద్ధ మతముప్యాప్తిలోనున్న కాలపునాటివి. ఈ వీణలు అప్పటికేవ్యాప్తిలో నుండినట్లున్నది. ఏకతంత్రీమొదలుషట్ తంత్రీవరకు గలవీణలన్నియు వేదగానమునకే కాక లౌకిక గానమునకు నుపయోగింపబడుచున్నది[17]

సంకీర్తన భాండాగారము ప్రక్కనున్న అన్నమయ్య శిల్పము ఏకతార వాయించుచున్నట్టిది. అన్నమయ్య ఏకతంత్రీ వీణ నుపయోగించియే వేంకటేశ్వరునిభక్తిసామ్రాజ్యము నుఏకచ్ఛత్రాధిపత్యముగా నేలెనని చెప్పవచ్చును.

ఆ భగవంతుడు వైకుంఠము నందుగాని, యోగుల హృదయము లందుగాని,సూర్యమండలము నందుగాని వసించుట లేదు. భగద్భక్తు లెచ్చట దివ్యగాన మొదరించుచున్నారో అచ్చటనే నిత్యసన్నిధిని గలిగియున్నాడనియు 18 నిరూపింపబడుటయే అన్నమయ్య సంగీత వైదుష్యమునకు నిదర్శనము.

అన్నమాచార్యుని సాహిత్యమునకు సంగీతమాధారము. వ్రాసిన పదములన్నియు రాగ తాళ బద్ధములు ప్రతిపదమునకుశీర్షికయందు రాగము రేకులపై వ్రాయబడియున్నది. కొన్ని సంకీర్తనములకు

మాత్రము రేకులలో తాళములు వ్రాయబడియున్నవి. ఇప్పటికి లభించిన సంకీర్తనములలో విశిష్టమైన సంకీర్తనము-

దేశిసూళాది

మాళవిగౌళ ధ్రు (ధృ)వ

వలెవలెనని వలచితినట తన వలలకు లోగానటరే ఇక
వలమో చలమో నాకును వతతో జగడములా
నెలతలు దన కెందరు గలిగిన నేనే సతమని తెలియరె
పొలమెల్లా దిరిగిన తేటికి పూబొదయే నెలవుగదె (వల్లవి)

వాక్యం

అన గదరె వోచెలులాల అతని తోడుత నీమాటలె
వినయంబున నే నడవగ శ్రీవేంకటపతికిది దగవా

రామక్రియ - మఠెం

అల్లవాడొకతె తోడ నెట్టె మాటలాడగాను
చల్లగా నేనే చూచి జంకించితి నా
వల్లదమాతినటె పైడివంటి మాటనైన
చిల్లరే మానడాయ శ్రీవేంకటేశ్వరుడు

వరాళి - రూపకం

తానాడిన మాటలెల్లా దల చుమని
కోనేటి రాయనికి నాగుబ్బల మీదగను
అన వెట్టరే

బౌళి - ఝంపె

వెగ్గళముగ సారెకు నిక వెంగము లాడగ జాలను
సిగరి గొసరెద శేషాచలపతిని తనమున

పాడి _ తివుడ

అలిగి సాధించ దగ దండనాదీశ్వరుని
గలిగి చూపులనె మది గరగ జేసెదను

నాట - అటతాళం

చనవు గలిగిన సర మమరుగు సముకముననే మనసుదెలిసెద
మునువ నడుగరె మదన జనకుని ముద్దుటుంగరము

శ్రీరాగం _ ఏకతాళి

మాయింటికి నేడు రాగా మంకులూ బొంకులు దేరె
వేయినేల నే మొక్కనే వేంకటరాయనికి
అలరిన రతుల దొయ్యలు లాల నన్ను
గలసె వేడుక శ్రీవేంకట విభుడు ॥వలెవలె॥ (శృ.31-478)

పై సంకీర్తనమును గూర్చి గౌరిపెద్ది రామసుబ్బశర్మగారి అభిప్రాయము :-

"రేకులలో అన్ని పాటలకు ముందు రాగము పేరు "పల్లవి అని యుండుట సహజము. పరిష్కర్త అందరూ పల్లవి భాగము వ్రాసి దాని కడపట "పల్లవి' అని వ్రాసితరువాత క్రమముగ చరణములు వ్రాసిము ద్రించు చుంటిమి. ఈపాటమాత్రము రేకులోనే రాగతాళములు

తరువాతపల్లవిభాగముకొసన పల్లవి అని వ్రాసితక్కిన రాగము, వాక్యము వగైరాలు ఆయా భాగముల కడపటవ్రాసినారు. పల్లవితక్కిన వానిని నేను స్పష్టప్రతీతికై ఆభాగములకు ముందు వ్రాయుచున్నాను. సుప్రవద్ధమైనరాగమాలికతో బాటు దీనిలో తాళమాళిక విశిష్టమనిసంగీ. మర్మజ్ఞులుకీ॥శే॥ రాళ్లపల్లివారు కొండాడే వారు. 19

శ్రీరాగం-ఏకతాళి

తొల్లిటివలె గావు తుమ్మెదా యింక
నొల్లవుగా మమ్మునో తుమ్మెదా (శృ4-9)

ఆహిరి - అటతాళం

చూచియుం జూడవు సుదతి వంక
నీచే తలన్నియు నీకె చెల్లును
(శృ-4-162)

అటతాళం-ఏకతాళి అనునవి మాత్రమే అచ్చటచ్చట పేర్కొనబడినవి ఈపాటలకు తాళముఛందోగతి ననుసరించి ఏర్పడుచుండును.

పాడేము నేము వరమాత్మనిన్నును
వేడుక ముప్పది రెండు వేళల కాగాలను
(అ 9-178)

అని అన్నమయ్య చెప్పినందున నిర్ణయముచేయు శాస్త్రజ్ఞానముఇతనికి కలదని చెప్పవచ్చును. ముప్పది రెండువేళలకీఅనగా దివారాత్రము లందంతట నిన్నుగూర్చి పాడేముఅని అర్థము చెప్పకొనవచ్చునుత మరియొక యర్థమున ఇతని సంగీతశాస్త్రజ్ఞానము వ్యక్తమగుచున్నది.

శాస్త్ర విషయము :-

రాగా కాల నిర్ణయము

దేశాక్షి-దేవగాంధారి-ఛాండి-ధన్యాసి-మారువ
దేవక్రియ-మందాళి-గౌరి భూపాల రాగములు
(రాత్రి 3గం. మొదలు 6 గం॥ వరకు)
కురంజి-సాహుళి-ఘంటారవ-రామక్రియ-బిళహరి-మలహరి-
ముఖారి-యమున-రేగుప్తి-భైరవిరాగములు (ఉ.6గం)
మేఘరంజి-సారంగ-భల్లాతి-మధ్యమామతి-దేశినీలాంబరి-
మంగల-దేశిక-శ్రీరాగములు (ప.9గం-మొ. 12 గం)
మోహన-కళ్యాణి-కాఫి-ఘూర్జరి-శంకరాభరణము పూరి-
వసంత రాగము (ప 12 గం మొ. 3 గం)
నారాయణి-హిందోళి-సౌరాష్ట్ర-తోడి-రమని-గౌరి-
వరాళి-పంతువరాళి-ఉసేని-మాళవి-లలిత రాగములు.
(ప.3 గం. మొ. 6గం)
వేళావలి-కాంభోజి-సావేరి-బేగడ-పున్నాగ-నాట రాగములు-
(సా. 6గం. మొ.9 గం)
గుండ క్రియ-మనోహరి-మంగళకైశిక-కేదార-అహిరి.
అసావేరి-బంగాళ-బౌళి రాగములు (రా. 9 గం మొ. 12 గం)
జోగిని చిత్రవేళ-కర్ణాట-సురట-మంజరిరాగములు
(రాత్రి 12 గం. మొ. 3 గం. వరకు పాడదగినవి [20]

సంకీర్తన లక్షణము వ్రాసిన అన్నమాచార్యుని సంగీతశాస్త్ర పాండిత్యము ప్రతిసంకీర్తనమందును వ్యక్తము.

అన్నమయ్య ముప్పది రెండు వేళలలో పరమతంత్రములు ముప్పదిరెండువేలు రచించెను. వానిలో మచ్చునకు రెండుసంకీర్తనల రాగకాల నిర్ణయమునుగూర్చి విశదీకరింప ప్రయత్నింతును.

భూపాల రాగము

విన్నపాలు వినవలె-వింత వింతలు
పన్నగపు దోమతెర-పైకెత్త వేలయ్యా
తెల్లవారె జామెక్కె దేవతలు మునులు

అల్లనల్ల నంత నింత నదివో వారె
చల్లని తమ్మిరేకుల సారస్యపు గన్నులు
మెల్ల మెల్లనె విచ్చి మేలు కొనవేలయా॥

గరుడ కిన్నర యక్షకామినులు గములై
విరహపు గీతముల వింత తాళాల
వరి పరి విధములంబాడీరు రాగాల నిన్నదివో
సిరి మొగము దెరచి చిత్తగించవేలయా॥

పొంకపు శేషాదులు తుంబురు నారదాదులు
పంకజ భవాదులు నీపాదాలు చేరి
అంకెలనున్నారు లేచి అలమేలు మంగను
వేంకటేశుడా రెప్పలు విచ్చి చూచిరావయ్యా॥

భూపాల రాగ లక్షణము

8 వ మేళకర్తయగుహనుమత్తోడి రాగజన్యము.జాడవరాగము మధ్యమ నిషాదములు వర్జ్యములు. ప్రాతః కాలమున పాడదగినది. దీనికి గల సాధారణ గాంధారమును అంతర గాంధారముగా ఈ కాలమున పాడు చున్నారు. గాని సాధారణ గాంధారముతో పాడటే సంప్రదాయము. పురుషరాగము

ఆరోహణ : సరిగమపదస

అవరోహణ : సదపగరిస 22

భూపాల రాగము ప్రాతః కాలమున పాడదగిన రాగమని లక్షణ కారుల మతము. అన్నమయ్య సందర్భాను సారముగ స్వామివారి మేలుకొలుపును భూపాల రాగములో గానముచేసెను మరియుగానము చేయుటయే గాక ఈ సంకీర్తన రచనము గూడ ప్రాతః కాలముననే సాగించి యుండవచ్చును. ఈ రాగము కాలాను గుణమే కాక భవాను గుణముగను ఉన్నది.

సహజముగా భూపాల రాగమున మేలు కొలుపులు. మజ్జిగచిలుకుట దైవస్తుతి పరములు ప్రధానమ్ముగ వర్ణితములు. అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తనములో ఈ రాగము స్వామివారిమేలు కొలుపులు బాలకృష్ణుని లీలలకు వాడబడినది. కాని శృంగార సంకీర్తనములలో భూపాలములోని వర్ణ్యవస్తువు క్రింది విధముగానున్నది

భూపాలములో ఏకాంత సేవ

శ్రీవేంకటేశుడు నన్ను జేరి గౌగిలించుకొంటె
యీవల దోమతెర యేమి వేసేరే (18-145)

భూపాలములో శోభనము

నిండు సోబనమూ నేను సెయ్యము దంపతులకు
మెండుగ నారతు లెత్తి మీద సేసచల్లరే (15-55)

భూపాలములో విరహము

పవ్వళించి విరహాన బడలి వుండేదాన
నెవ్వరి తోడిమాట లేటికినాకు (20-127)

అక్కరతో విరహపుటసురులకును
ముక్కున, బెట్టిన నాముత్తై మే సాక్షి (24-277)

భూపాలములో శృంగారము

అప్పటి నీచెఱలచే నాగడాన బడినేల
మెప్పించేగాని మేడ మీదికి రారా (19-507)

ఆపెనాదరించ రాదా అందుకు నీవు
యేపున బొందులు దక్కెనిక నేల మరగు (20-469)

కన్నులనే దీపావళి కడు జన్నుల యుగాది
యెన్నికలు నీకు జేసెయియ్యకొనవయ్యా (27-138)

పదములలోని భావమును బట్టి రాగముల నుపయోగించుట లక్షణ కారుల నిర్ణయము. [23]అన్నమయ్య భావరాగస్వాతంత్ర్యమున కిదియొక మచ్చుతునక. అన్నమయ్య పరమభక్తాగ్రేసరుడు. తన రచనలను వేంకటేశ్వరునిభజించు నిమిత్తముగనే వినియోగించినవాడు ఇతని సాహిత్యములోని ప్రధాన విషయముభక్తి. కనుక అన్నమయ్య స్వామివారి ఏకాంతసేవకు భూపాలరాగమును వాడినను అందు అంతర్లీనమైనది భక్తి భావమే.

ఆహిరి

ఏమి సేయగ వచ్చు నిట్టుండు భాగ్యవశ
మా మనియు నా గూడె నక్కటా చెలికి

చరణము

తుదవరే కమ్మ గస్తురి బొట్టు వుసలెల్ల

కడుగాఁగి పొక్కె నదె కటకటా చెలికి
కడరే శిరసెల్ల గాఁగి జవ్వాది చే
జెడగట్టె ముంగురులు చెల్లబో చెలికి
తియ్యరే నును గౌను దీగ యొడ్డాణంబు
నొయ్యనె యికసైన నొప్పదీ చెలికి
ముయ్యరే కుచ కుంభములు బయలు వడకుండ
వయ్యదయు సవరించ భారమీ చెలికి
చూపరే నాయకుని సుదతికి మేనెల్ల
ఆపసోపము రేగె నద్దిరా చెలికి
ఏపు మీఱగ వేంకటేశు డింతట వచ్చి
తాపమింతయు మాన్చి దక్కెగా చెలికి.

(శృ.4-35)

## అహిరి రాగలక్షణము

8వ మేళకర్త హనుమత్తోడి జన్యం. జన్యరాగము ప్రాచీనరాగము. మూర్ఛన—

స రి స గ మ ప ద ని స
స ని ద ప మ గ స రి స

ఈ రాగములోని గమకవరీక స్వరాలు గురుముఖతః అభ్యసించి పాడుకోవాలి. నిదనిసఅనే ప్రయోగంలో చతుశ్రుతి దైవతం దనిదప అనే ప్రయోగంలో శుద్ధదైవతం పలుకుతుంది. స గ మ ప అనే ప్రయోగం ఈ రాగంలో తరచుగా వస్తుంది. 24

అన్నమయ్య అభిమానించిన రాగము మూడవది. శ్రీరాగములో స్త్రీ హృదయావిష్కరణము కావింపబడినది. విరహ వేదనతో కృశించిన నాయికకు చెలులు చేసిన శైత్యోపచారము లిందు

వర్ణితము. నాయకునికి నాయికను చూపుమని చెలులు పలుకుమాట. సాయం కాలము 6 గం॥ నుండి 9 గం॥ లలోపల ఈరాగము ఆలపించవలెనను శాస్త్రవచనమును అన్నమయ్య సాభిప్రాయముగా నిరూపించెను. నాయిక సమాగమమునకై ఎదురు చూచుతరుణము.

పరమ పురుష నిరుపమాన శరణు శరణు
రే యే యే యే యే ఇందిర నిజమందిరా (2_367)

పల్లవి ఒక పాదముగా చరణములన్నియు రెండేసి పాదములుగా నడచిన సంకీర్తనము. యే యే యే యే అనునవి స్వర ప్రతీరములు.

అన్నమయ్య వాడిన రాగములు నేడు ప్రచారమున లేవు, స్వర లిపి లేనందున రాగము పేర్కొన్న స్థలమున గూడ అతడే విధముగా ఎత్తుగడ చేసెనో మనకిప్పుడు తెలియదు. త్యాగయ్యకువలె అన్నమ్యకు శిష్యపరం పరలేనందున ఇతని సంగీతమునకు ఆధునికులు కల్పించిన సర్వశైలియే మార్గదర్శకమగుచున్నది. అన్నమయ్య సంకీర్తనలలో భావానుగుణమైన రాగములు వాడుకొన్నట్లు కనిపించును.

4.1.1.1.2 జానపదము :

జానపదమనగా జనులునివసించెడు గ్రామాదికము అనివిద్యార్థి కల్పతరువు పై యర్థమునను సరించి పల్లె ప్రాంతముల లోని పామరుల గేయములే జానపద గేయములనవచ్చును. జానపదగేయముల ప్రసక్తి పాల్కురికి సోమనాథుని రచనలలో నెక్కువగాకలదు. అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ ఫణితులను గూర్చి పొన్నా లీలావతి గారు సమగ్రమైన పరిశీలన గావించి యున్నారు.

వాక్కును గేయమును కూర్చు వాడు వాగ్గేయకారుడు. భావ ప్రధానమైన పదమును నాద ప్రధానమయిన స్వరమును కూర్చు

వాడు ఉభయకారుడు. ఇతనికి సంగీత సాహిత్యములందు సమాన మైన ప్రతిభయుండును.

అన్నమయ్య సాహిత్యమున అనేక విధములైన జానపద గేయ ములు చోటుచేసి కొన్నవి. ఉదాహరణకు కొన్ని-మేలుకొలుపు పాటలు సువ్వి పాటలు, అల్లోనేరేళ్లు, గొబ్బి, జాజర, సోది పాటలు, తాత్విక గేయ ములు, తందాన పాటలు, ఏలపాటలు, కోలాటపాటలు, చందమామ పదములు, శోభనపాటలు, హారతిపాటలు, నివాళిపదములు, ధవళగీత ములు, ఉయ్యాల పాటలు, మంగళ గీతములు మొదలగు ప్రాచీన దేశీయ గీతరచనలన్నింటికినీ అన్నమయ్య సాహిత్యమున ఉదాహ రణములు లభించును. చందమామ పదములు విరహగీతులుగానున్నవి

కర్ణాటద్రావిళాంధ్ర లాటవిలసద్గౌడాది భాషాస్థితిం
గర్ణాపూర్ణా సుధా సమాన రుచులం గల్గించు దేశైకదా
స్వర్ణం బాభరణత్వ మొందుకరణిన్ సంగీత శాస్త్రంబులన్
వర్ణింపందగు నానుజాతియుతమై వర్తించు బ్రత్యేకమై.
(సంకీర్తన లక్షణము 28)

దేశి కవితకుందనపు ముద్ద. ఆకుందనము ముద్దగానున్నచో విలువయిండును కానీ ఆలంకార్యము కాదు. ఆభరణ రూపత్వమందిన గాని దానికా యోగము లభ్యముకానట్లే దేశికవిత సంగీతముతో మేళ వింప బడవలెను. అప్పుడా కవిత్వము వీనులవిందై ఆనంద దాయక మగునని సంకీర్తన లక్షణము. ఇది సంగీతసాహిత్యసమన్వయము.

పై నిదర్శనములన్నియు సంగీతసాహిత్యకళలో సరస్వతీదేవికి పరిపూర్ణత కలిగించిన కళాతపస్వి అన్నమయ్య యని నిరూపించు చున్నవి.

అన్నమయ్య పదములు వరకవిత్వ వాణీ వీణా నాదంబులను మాట ప్రత్యక్షరసత్యము లు.

అన్నమయ్య అభిమానించిన రాగముల క్రమము-31వ సంపుటము వరకు క్రింది విధముగా నున్నది.

| | | | |
|---|---|---|---|
| 1. సామంతం | -744 | 2. ముఖారి | -634 |
| 3. ఆహిరి | -591 | 4. పాడి | -587 |
| 5. రామక్రియ | -546 | 6. బౌళి | -537 |
| 7. లలిత | -512 | 8. శంకరాభరణం | -488 |
| 9. శ్రీరాగం | -465 | 10. దేసాళం | -376 |
| 11. వరాళి | -347 | 12. సాళంగనాట | -347 |
| 13. భైరవి | -311 | 14. కాంబోజి | -271 |
| 15. నాదరామక్రియ | -256 | 16. దేశాక్షి | -220 |
| 17. శుద్ధవసంతం | -206 | 18. గౌళ | -189 |
| 19. మాళవిగౌళ | -188 | 20. దేవ గాంధారి | -132 |
| 21. కన్నడ గౌళ | -181 | 22. సాళంగ | -179 |
| 23. ధన్నాశి | -164 | 24. గుండక్రియ | -144 |
| 25. సౌరాష్ట్రం | -144 | 26. కేదారం గౌళ | -137 |
| 27. మంగళ కౌసిక | -137 | 28. నాట | -120 |
| 29. తెలుగు కాంబోజి | -113 | 30. మధ్యమావతి | -100 |

4.1.1.2 నాట్య వైదుష్యము :

సర్వశాస్త్రార్థ సంపన్నం సర్వశిల్ప ప్రదర్శనం
నాట్య సంజ్ఞ మిదం వేదం సేతిహాసం కరోమ్యహం

ఏవం సంకల్ప్య భగవాన్ సర్వ వేదానను స్మరన్
నాట్య వేదం తతశ్చ్రకే చతుర్వేదార్థ సంభవం
జుగ్రాహ పాఠ్యం ఋగ్వేదాత్, సామభ్యో గీతమేవచ
యజుర్వేదాభినయాన్ రసానాధర్వణాదపి
వేదోపవేదైః సంబద్ధో నాట్యవేదో మహాత్మనా
ఏవం భగవతాదిస్పృష్టో బ్రహ్మణా లలితాత్మకః 25

బ్రహ్మ వేదవిజ్ఞానమును మథించిఋగ్వేదమునుండిపాఠ్యమును సామవేదమునుండి గానమును యజుర్వేదము నుండి అభినయమును అథర్వణవేదము నుండిరసమునుగ్రహించి రమణీయముగా నాట్యశాస్త్రమును సృజించెను. దీనికి పంచమవేదమని నాట్యవేదమని ప్రసిద్ధి గలిగినది.

నాట్య శాస్త్రమును మొట్ట మొదట బ్రహ్మ సృష్టించి తనమానస పుత్రులగు భరతాదుల కుపదేశించెను. భరతుడు ఆయుపదేశములను యధాతధముగ నాట్యశాస్త్ర గ్రంధముగా రచించి అప్సరసలు మొదలగు వారల ద్వారానాట్యమును. తుంబుర నారద గంధర్వాదుల ద్వారా సంగీతమును ప్రవర్తింప చేసెను.

మన పూర్వులు నాట్యకళను దైవారాధనములో ఒక భాగముగ పరిగణిచిరి. నాట్యకళ ప్రారంభ దశ యందు ఆరాధనా నృత్యములు వినోద నృత్యములని రెండు విధములు గానుండెను. మొదటివి దేవాలయములలో జరుగు నట్టివి. రెండవది ఆలయము వెలువల జరుగు నట్టివి. ప్రభాతము సమయమున సుప్రభాత సేవ నుండి ఏకాంత సేవ వరకు జరిగెడి వివిధ పూజలందు ఆయా సమయములకు తగినట్లు

దేవదాసీలు నృత్యగానములో భగవంతునారాధించెడి వారు. ఈనృత్యములన్నియు భరత శాస్త్రము ననుసరించి పెంపొందింప బడినవి. దీనిని మార్గనృత్య రీతులుగా పేర్కొనవచ్చును. ఇందు నాట్యధర్మము ప్రధానము. ఇప్పుడు నాట్యపదము నృత్య పదమునకు పర్యాయ పదముగా వాడబడుచున్నది.

వినోద నృత్యములను దేశినృత్యరీతులుగా పేర్కొనవచ్చును. లయప్రాధాన్యమైన అంగచలనము ఈ నృత్యములలోని విశేషము. పామరజన రంజకమై ప్రకృతిపై నాధారపడు చుండిన దేశికళలందు గొబ్బికోలాటము, తప్పెట, తోలుబొమ్మలు, బొమ్మలాట మొదలగునవి చేరును.

ఇది యాగమోక్తమగు సంప్రదాయము. పూజాసందర్భమున కుంభహారతి నెత్తువేళ గీత నాట్యములుండవలెననుసత్సంప్రదాయము ననుసరించియే దేవాలయములందీ నట్టువసానులు నియోగింపబడు చుండిరి. ఇక తిరుమల తిరుపతు లందు సాళువ నరసింహరాయాగుల కాలమున తాళ్ళపాకవారి పదములు రాజసభకు సంబంధించిన నాట్యాగారములందు పాడియాడబడుచుండుటయు ఆలయమందును. ఉత్సవసమయములలో దేవుని యూరేగింపునకు ముందు తిరువీధి సానులు నాట్యమాడి గానమునేయు చుండుటయు శాసన ప్రమాణమునవ్యక్తములగు విషయములే. రాయనికి ప్రత్యేకమగు నాటక శాలయే యుండెడిది. అందు తిమ్మనాయకుని కుమారుడగు తిప్పనాయకుడను కళాకారుడొకడు గీత నాట్యచార్యుడు (నట్టువకాడు) గ నుండినట్లు తెలియుచున్నది. ఇక ఆలయమునకు సంబంధించి తిరువీధి సానులలో ఆనైమాది అనునామె కూతురు "వలంది" అనునొక నట్టువసాని ప్రశంసకావచ్చుచున్నది. వీరేకాదు వెంకటవల్లి, జక్కుల కన్నాయి

ప్రభృతులు మరికొందరు కూడ ఆదినములలో నుండిరి. వారి సంగీత నాట్య ప్రదర్శనములందు తాళ్ళపాక వారి శృంగారాధ్యాత్మ రచనలే అధికముగా గానముచేయబడు చుండెను. కాబోలును. 26

పై చారిత్ర కాధారములను బట్టిచూచినచో అన్నమయ్య కాలమున నృత్యకళకెట్టిస్థానము గలదో తెలియుచున్నది. అన్నమయ్య సంకీర్తనలలో నాట్యమునకు సంబంధించిన కీర్తనలుగలవు ఈకీర్తనల పరిశీలనకన్నను ముందుగా అన్నమయ్య పదాభినయమును గూర్చి శ్రీ బాలత్రిపు రజనీకాంతరావు గారి అభిప్రాయమును తెలిసుకొనుట సమంజసము-

అన్నమయ్య పదాలను వెలుగులోకి తెచ్చిన వాటినుండి శంకరాభరణ రాగంలో అనంతకృష్ణులు సుపరిచితం చేసిన "అలరులుగురియగ" నాడెనదె అనె ప్రసిద్ధపదంరెండక్షరాల జాగాతోనే పాడాలికదా! ఈ పల్లవిలోని భావం సిద్దేంద్రయోగి భామాకలాపంలోని సత్యభామ రంగ ప్రవేశానికి ముందుజరిగే "జడపట్టు" అనే ఘట్టాన్ని స్ఫురింపజేస్తుంది. ఆ తర్వాత చరణంలోని "అరతెరమరగున నాడెనదే" భామా నాట్యంలో తెరను అడుగుభాగం సగం పైకెత్తి చేసే పాదవిన్యాసాన్ని సూచిస్తుంది. ఆ వెనుక వచ్చే అపూర్వ దువాళపు తిరుపులు మట్టపు మలపులు, మట్టెల కెలుపులు గేవాగ్గేయ కారుని నాట్య ప్రయోగదక్షతను వెల్లడిచేస్తాయి. వాటిని అన్నమాచార్యుల కాలము నాడే రాజనర్తకులు దేవదాసీలు రాజుల కొలువుల్లోను, దేవర కోవెలల్లోను నాట్య ప్రయోగం ద్వారా ప్రదర్శించేవారు. 27

శంకరాభరణము - ఆదితాళం

అలరులు గురియ-నాడెవదె

అలకల గలుకుల-నలమేలుమంగ
అరవిరి సొబగుల-నతివలు మెచ్చగ
అరతెర మరుగున-నాడె నదే
వరుసగ పూర్వదు-నాళపు తిరుపుల
హరి గరగింపుచు-నలమేలు మంగ॥

మట్టపు మలపుల-మట్టెలకెలపుల
తట్టెటి నడపుల-దాటె నదే
పెట్టిన వజ్రపు-వెండెంపు దళుకులు
అట్టిటు చిమ్ముచు-నలమేలుమంగ॥

చిందులపాటల-శిరిపొలయాటల
అందెల మ్రోతల-నాడెనదే
కందువ తిరువెం-కటపతి మెచ్చగ
అందువు తిరుపుల నలమేలుమంగ॥ (శృ.12-24)

పై సంకీర్తనమున అన్నమయ్య అలిమేలు మంగ నాట్యమును క్రమ పరిణతితో వర్ణించెను హరి యంతరంగమును కరిగించుటే అమ్మ నాట్యఫలితము. ఆమె అలకల కులుకులుతో అలరులు కురిసేటట్లు ఆడి నదట. అంతఃపుర స్త్రీలు మెచ్చుకొనునట్లు తెరమగున ఆడిన నాట్యము అరవ్చిన పూల సొబగులతో కూడినదివివిధనాట్య విన్యాసములతో శ్రీనివాసుడు మెచ్చుకొనునట్లు అలిమేలు మంగ నాట్యమున్నదట ఇటరసమునకు తగిన భావవ్యక్తీకరణము కన్పట్టుచు అన్నమయ్య నాట్యకళా నైపుణ్యమును వ్యక్తముచేయుచున్నది.

ఈ పదమందు విద్యావిషయమునకు గాను లభించిన వజ్రపు పెలడెరముల ప్రదర్శనము సూచితము

4.1.1.2.1. దేశి-నాట్యము

ఒక్కొక్క ప్రాంతంలోని భాష భౌగోళిక స్థితి గతులు మతంర సాంఘిక వ్యవస్థమొదలైన వాటిపైని అధారపడిఆయాప్రాంతాలవారి అభిరుచుల ననుసరించి అభివృద్ధి చెందిన నాట్యకళ దేశి, దేశి అంటే జానపద నృత్యం కాదు. జానపద నృత్యం శాస్త్రానికి కట్టుబడి యుండదు. [28]

కాంబోది

ఉపచరించగరాదా పువిద గడు నలవె
నెవమున పురుడల్ల నెరపీ నీమీదను
........నలువంక నీకు నభిరయము చూపిని
తెరమఱగున వచ్చి దేశి శుధాంగములను
సరవి నాడి చూపులు సళుపుచును
తిరుపుగొని కమ్మడి తీగె చేతులటుచాచి
పరగ నంగరంగ వైభవము మెరసీని
పదముల జిందు జక్కిణి బహుతాళమానము
నిదె నాట్యమున నిన్ను నింతి మెప్పించె

(శృ.30-555)

స్థూలముగా దాక్షిణాత్యుల నాట్యపద్ధతి దేశినాట్యమని చెప్ప కొనవచ్చును. ఇది సామాన్య ప్రజారంజక మైనది. ఆంగికసాత్త్విక వాచికాభినయ రూపము నృత్యము. మొదటి చరణమున సాత్త్వికాభి నయము సూచితము. తెరమరుగున విచ్చి దేశిపద్ధాంగములను వర వినాడి చూపులు సళుపుచును, తిరుపుగొని కమ్మటి తీగచేతులట చాచి పరగ నంగరంగ వైభవము మెరసీని అనుటలో అప్పటి వీధి

నాటకముల తీరుకొంత తెలియుచున్నది. ఈ నాట్యములలో పాత్రలు రంగ ప్రవేశమునకు ముందు కొంతసేపు తెరమరుగున నిలిచి నాట్య గానములు ప్రదర్శింతురు. ఈ పట్టున ఈ నడకలు దేశి సంప్రదాయములు యథావకాశముగ పాటింపబడుచుండును. తిరుపుల యిచ్చి చేతులుచాచి తెర అందుకొని గుగ్గిలపు ధూపపు కాంతిలో తళుక్కున మొగమును చూపి నలువంకల చూపులు ప్రసరింపజేయుదురు. దీనినే అడ్డీయము అనికూడ అందురు.

మూడవ చరణమున చిందు. జక్కిణి అనునవి పేర్కొనబడినవి చిందు తాళమానముల ననుసరించి ఉద్ధృతముగా అడుగులు వేసి నటించు నాట్యవిశేషము.

జక్కిణి :- మృదంగ జతులు స్వరంకలిగి యుండి పల్లవి అనుపల్లవి చరణాలతో అలరారే సాహిత్యం, సర్వజతి శొల్లు కట్టులు. కలరచన జక్కిణి. ఇదిప్రాచీన రచన. దీనిని పోలియున్న ఆధునిక రచన తిల్లానా. ఈ రెండింటి ఆటల్లో స్వల్పభేదాలున్నాయి, జక్కిణిలో గూఢనృత్తనృత్యాలు ప్రదర్శింపబడతాయి. ఈజక్కిణి జక్కిణిదరువు అని కూడా అంటారు.

పూర్వం దీనిని దక్కిణి అట అనేవారు. ఒక పాటకు ముందుగా ఒక జతిని ఆడాలి. తర్వాత స్వరాల్ని పాడాలి. తర్వాత పాటకు అటను ప్రదర్శించాలి, ఈక్రమంతో కూర్చబడిన సంగీత రచనను జక్కిణి అంటారు. ఉత్తరాది వారి ప్రభావం మనమీదపడనంత వరకుమనకు తిల్లానా లేదు. ఈ జక్కిణి ఆధారంగానే ఆనాటి సంగీతరచనలుసాగుతూ ఉండేవి. దీనిలో సొల్లుకట్టు అటకుప్రాధాన్యం ఇవ్వబడింది. మృదంగ శబ్దాలను ఒక రాగవరుసలో కూర్చడం సొల్లుకట్టు.[29]

ధరణి దేవరామయ మంత్రి దశావతార చరిత్రలో సీతాకల్యాణ

సందర్భమున అనేక నాట్యములు వర్ణించెను. వానిలో జక్కిణి నాట్య మును గూర్చి యిట్లున్నది.

దురువదంబులు సొక్కమై నిరులు నొసగ
సరిగ నిరుగేల గుంచియల్ సవదరించి
వెక్కవగ జక్కిణి కోపుద్రొక్కి నొక్క
చక్కని మిటారి నరపతుల్ సొక్కిచూడు 30

దీనిని బట్టిచూడగా నాట్యకర్త్రి యక్షిణీ వేషముతోవచ్చి రెండు చేతుల తోను నెమిలి పింఛముల వంటివి పట్టుకొని తాళానుగుణముగా వాటిని ఊపుచునటించు నాట్యవిశేషమే జక్కిణియని భావింప వచ్చును.

4.1.1.2.2. జానపద నృత్యము: కోలటము :

అర్వాచీన కాలమున నాట్యపదము నృత్యపదమునకు పర్యాయ పదముగ ప్రయుక్తమగుచున్నది. నృత్యమునకు సంబంధించిన గేయములు. జానపద నృత్యములు అనేకములు గలవు. వానిలో కోలాటమొకటి. దీనిని గ్రామీణులు పండుగలు, ఉత్సవములు, జాత రలు మొదలగు సమయములందు ప్రదర్శింతురు. ఇప్పటికిని తిరు మల యందు శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ సమయము లందు భక్తులు గుంపులు గట్టి కోలాటమాడు చుందురు. (వీరిని పండభజన వారుఅని పేర్కొందురు) అన్నమయ్య సంకీర్తనము లందు కోలాట మునకు సంబంధించిన గేయములు కొన్ని గలవు. కానివానిలో కోలాట మాడు పద్ధతిని స్పష్టముగాతెలుపుకీర్తనలు రెండు కనిపించుచున్నవి.

బౌళిరామ క్రియ

వాడే వాడే అల్లరి వాడదివో
నాడు నాడు యమునా నదిలోన (శృ.25-343)

## వసంతం

వేడుక వసంత వేళనిదే
వాడల వాడల వెంట వనిత లాడేరు
కేలు గేలు జుట్టివట్టి కెందామర మోము లెత్తి
కోల గోల దాక జేసి గుంపు వాయక
చాలుకొని యెద్దేరేసి జంటలై సతులు గూడి
వోలి వేరాకతే కోల నొడ్డులా నాటేరు॥

పాలిండ్లు గదలగ బరువైన తురుముల
చీలుచు నోలుచు కొంత వెనకకును
మేలిమి పిఱుదుంతో మెరయుచు మురియుచు
కోకిల వెడమరిలి కోలాట మాడేరు॥

కదిశాందురు మోములు కన్నుల దేలించి చూచి
వదతాళ గతులకు వడతు లెల్లా
అదివో శ్రీవేంకటేశు డలమేలు మంగ
ముదనుంది చూడగాను ముందట నాడేరు.

(శృ.25-346)

మొదటి సంకీర్తనమందు యమునా తీరమందలి గోపికల కోలాటము వర్ణితము. రెండవ సంకీర్తనమున లావణ్యవతులగు స్త్రీలు వసంత కాలమున కోలాట మాడుచున్న తీరు వర్ణితము పేరు ఒకరి చేయిఒకరు పట్టుకొని వలయా కారమున వుద్దులు వుద్దులుగా నిలబడి ఒకరికోలలు ఒకరు తాకించుచుముందు గతులుగా వద తాళగతులను మార్చునుకోలాటమాడుటను అలిమేల్మంగా శ్రీనివాసులు తిలకించుట వర్ణితము.తవసం

కాలమున చేయుబడు కోలాటమునకు వసంత రాగము వాడుట గమనించదగినది.

కోలలు-కోలాట ప్రసక్తులు వచ్చిన కీర్తనలు :

కోలల చాచిపుట్లు గొట్టగా టాలు బెరుగు
కాలువలు గట్టి పారె గదవమ్మా (10-161)

కోలలెత్తు కొని గోపాలులును దాను
యీతల పోదించె యీతడే కదవె (10-288)

కొట్టేటి పుట్లు కోలల గుంపులు
గుట్టుల బొంచెడి గోపాలులు (14-51)

వన్నెల నీవచ్చడాన వ్రాసిన కోలాటపు
అన్నువ పతిమలను అటుచూచి (15-74)

కొట్టేటి పుట్లును కోలల సాములును (22-180)

అన్నమయ్య సాహిత్యమున నృత్యాభినయమునకనుకూనములగు పదములు :-

అదివో అల్లదివో హరి వాసము
వది వేలు శేషుల పడగల మయము (1-23)

కొండలలో నెలకొన్న రాయుడు వాడు
కొండలంత వరము గుప్పెడు వాడు (1-151)

బ్రహ్మ గడిగిన పాదము
బ్రహ్మము దానె నీపాదము (1-191)

తందనాన అహి తందనాన పురె
తందనాన భళా తందనావ (2-38)

ముద్దుగారె యశోద ముంగిట ముత్యము (9-288)

సకలం హేసఖి జానామి (12-22)

నవరసముల దీనళినాక్షి (12-123)

అన్ని రాసుల యునికి యింతి చెలువపు రాశి (12-143)

ఏల రాడమ్మా యింతిరో వా
డేల రాడమ్మా-ననేఁలినవాడు (12-234)

రాడాయ నతడిందు రాపులనె పొద్దువోయ
రాడాయ నిమిషము అంతలోనె చెలియా (26-310)

ఏమొకొ చిగురుట ధరమున—
యొడనెడ కస్తురి నిండెను (13-82)

ఇచ్చకాలు నీకు నాకు నింక నేలరా-నీ
అచ్చపు గోరి నాతో నాన తీయరా-వోరి (12-11)

మరియు సంకీర్తన లక్షణము నందు హల్లిసకాది (64) నాట్యములు పేర్కొనబడినవి:

బాపు దైవమా మాపాలి భవమా (1-120)

తత్తా తిగుడి దింధితక దిం ధిం
తిత్తి తిత్తి తితి తతి తితి (4-46)

ధిమి ధిమితోంగ తొంగ దిద్ధి మిక్కి ఆరే మమారే
ఝక జక్కి జంఝం ఝణ కిణాని
ప్రకటపు మురువొప్పె భళాభళా (4-47)

పై పదములలో మృదంగ శబ్దములు బోలులు వంటి నాట్యోప యుక్తపద బంధములు సూచితములు.

4.1.1.3 చిత్రలేఖనము :

చీయస్నై వర్ణా ఆత్రేతి చిత్రం చిఞ్ చయనే-దీనియందు అన్ని వర్ణములు గూర్చ బడును. (అమరకోశము) చిత్ర శబ్దమునకు వర్ణ రూప చిత్రణము అనియర్థము. గోడపైననో లేక పటముపైననో హస్త నైపుణ్యముచే చిత్రింపబడునది చిత్రలేఖనమని యర్థము చెప్పు కొనవచ్చును.

రాజాంతఃపురములలోను, అభిజాత్య వర్గములలోను ఉన్న స్త్రీ పురుషులకు చిత్రలేఖన కళయందభిమానము ఆ కళాభ్యాసమునకు తగినంత పరిచయము కలదని మన పురాణములు గాథలు స్పష్టముగా చెప్పుచున్నవి. వాత్స్యాయన కామసూత్రములతో చిత్రలేఖన కళను గురించి చెప్పబడినది.

చిత్ర కళలో బొమ్మలు చేయుట మనకవుల వర్ణనములోమూడు విధములుగా గనబడుచున్నది.

1. కరువున బోయుట-మూసలో గరగిన బంగారు మొదలుగునది అచ్చున బోసి బొమ్మచేయుట అట్లుపోసి చేసినది పోతబొమ్మ.

2. గండరించుట-చెక్కిన బొమ్మ.

3. చిత్తరువు, పలక, పటము మొదలగు వానిపై రేఖలు గీచి, రంగులు తూలికతో బూసిచేయుట [31]

అన్నమాచార్యుని సాహిత్యమున రెండు విధములైన చిత్తరువులు కనిపించుచున్నవి.

ఎన్ని టీకికదయ యేడనున్న ది
వల్నె చిత్తరువు వ్రాసి వనిత జేసితివా॥
చిత్తమెల్ల నీరాయ సిగ్గులెల్ల నెగ్గులాయ
వత్తివలె విరహాన వాడె దేహము
యిత్తల నీవెట్ట బొంది యెన్న డిక వడదేరు
కొత్తగా కరుగు గట్టి కోమలి జేసితివా॥ (శృ 14.63)

1. వర్ణ రూప చిత్తరువు

2. పోతపోసి చేసిన కోమలి

మరియొక నిదర్శనము-

అతివ చూచిన చూపు అచ్చొత్తినట్లు (శృ.30-554)

అన్నమయ్య చిత్రకళా నైపుణ్యము ఈ క్రింది విధముగా వ్యక్తమ గుచున్న ది.

గోవిందుని కటు మొక్కని మొక్కులు
గోడ లేని పెను చిత్రములు (అ.2_235)

ఇట గోవిందునికి మొక్కని మొక్కులు గోడలేని చిత్రములతో నుపమింపబడినది. గోడ అను ఆధారము లేనిచో చిత్రమే ఉండదు గాదా!

చిత్రము అని యనగానే ఏదో ఒక ఆధారము ఉండవలెను ఆయాధారము వలకో, గోడో లేక పటమో ఏదైననూ కావచ్చును. ఆధారము లేని చిత్రము చిన్నదైననూ పెద్దదైననూ ఒకటే. అది కంటికి కానరానట్లే గోవిందునికి మొక్కులు వ్యర్థములని కనిసూచన.

ఇట చిత్తరువు వ్రాయుటకు కావలసిన ప్రధాన సాధనము సూచితము.

చిత్తము లోపలి.రూపు చిత్తరు వటాన వ్రాసి
హత్తి కౌగిలించు కొను నంగన నిన్ను (శృ.22-284)

కావ్యములలో నాయికా నాయకులు పరస్పరము చిత్రములు చిత్రించుకొనుట తరచుగా కొనబడుచుండును. ముఖ్యముగా విరహ వేదనలలో ఇది ప్రణయ ప్రదర్శనమునకును కాలయాపనమునకు తోడ్పడుటను. అన్నమయ్య వాగ్గేయ కారుడైనను అతని సాహిత్యము నందు కూడ ఇట్టి ఘట్టములు కాననగుచున్నవి.

విరహవేదనతో కుములుచున్న నాయిక యవస్థను గూర్చి చెలులు శ్రీనివాసుని ఈ విధముగా ప్రార్థించుచున్నారు.

దయగలవాడవు ఉత్తమ నాయకుడువు. మాచెలి హృదయములో అచ్చొత్తిన రీతినున్న నీరూపును చిత్రపటముపై వ్రాసిదానిని నీవుగా భావించుచు ఆమె కౌగిలించుకొనుచున్నదినీకు ప్రియములు చెప్పి పిలువ వచ్చితిమి. ఇకనైననూ మా చెలిని అనుగ్రహించుటకు రమ్ము

ఇట మనసులోని భావనకు చిత్రపటముపై
రూప కల్పన చేయుట సూచితము.
కొంత వడి తానున్న కొలువు చిత్తరువు చూతు
కాంత యీరీతి బొద్దుగడుపుదునే నేను (శృ.15-78)

ఇందు నాయికా విరహము నాయకుని వెదికి వచ్చిన చెలిని చూచి నాయిక తనకాలహరణమును గూర్చి ఈ విధముగా వినిపించు చున్నది.

ప్రియుడు తన చెంత లేని సమయమున గూడ అతని గుణ గణ గానముచేయుచు, కొంత పొద్దు అతనిదూరుచు లేఖలు వ్రాయుచు మరికొంత దడవు అతని కొలువు చిత్తరువును చూచుచూ దినదినము

ప్రతి గడియనిట్లు జరుపుదును. ఇప్పుడు నిన్ను చూచినచో అతనిని చూచినట్లున్నది మరతానెట్లు నున్నాడోతరుణ వినిపింపవే యని ఉత్కంఠతతో ప్రశ్నించుచున్నది.

ఇట అంతఃపురములలోను,రంగ శాలాదికము లందును నిర్మింప బడిన కుడ్యచిత్రములు సూచితము.

వరుసతో నీరూపు వ్రాయగా వ్రాయ గాను
ఆరుదై చేతికి జిక్కిట్టితో చీని (శృ.30-242)

నాయిక నాయకుని నిరంతర సాహచర్యమును, సాన్నిధ్య మును కోరుకొనుట సహజము. కాని బహు వ్యాపకుడైన నాయకుడు వెనువెంటనే రాక కొంత ఆలస్యముగ వచ్చినపుడు నాయిక తన మనో భావము నిట్లు వెల్లడించుచున్నది.

స్వామీ! నిన్ను దలచగా యెక్కడ చూచిననూ నీవై తోచుచు న్నావు. వరుసతో నీ చిత్రమును వ్రాయగా వ్రాయగా నీవే నాచేతికి చిక్కినట్లుతోచుట ఆశ్చర్యము. కాని ఇప్పుడు నీవువచ్చితివి. ఈద్వైదీ భావమేమిటో నీవే చూసి చెప్పుము.

ఇచ్చటి చిత్రలేఖనా నైపుణ్యము చిత్రమే సజీవమైనదను భ్రాంతిని కలిగించుట వలన వ్యక్తమగుచున్నది.

చిత్తరువటము చూచి సెలవుల నవ్వు నవ్వి
తత్తరాన బొన్సు చూచి తలవంచీని (శృ.25-273)

నాయిక విరహవేదనను జూచి దయ తలచిన చెలులు ఆమె ప్రాణేశ్వరుని తోడి తెమ్మని చెప్పుచున్నారు.

నాయిక ప్రాణనాధుని చిత్తరు వటమును జూచిప్రాణేశ్వరుడని

తలచి చిరునవ్వు నవ్వి త్తతరుపాటుతో పొన్నుచూచి తలవంచినది.

ఇటనాయకుని చిత్తరువుఆమెకు సజీవమగు నాధుడను భ్రాంతిని కలిగించినది. పొన్ను చూచినది కనుక సిగ్గుతో తలవంచినది. లేనిచో బిజనాధుడనియే గదా ఆమెకు తోచిది. బొమ్మను జూచిసజీవపదార్థమ నుకొనునట్లు చిత్రించుటయే చిత్రకళానైపుణ్యము.

వన్నెల నీవచ్చడాన వ్రాసిన కోలాటపు
అప్పువ పతిమలను అటు చూచి
మున్ను పురకామినుల మోహము మఱవలేక
పన్నుక వున్నాడవని పకవక నవ్వేను
చెడే వురకె భ్రమసి సిగ్గు వడనిదివో (శృ.15-74)

మానిని భావమును జూచి వెరగందిన చెలులు శ్రీవేంకటేశునికి ఆమె చేతలనిట్లు వివరించుచున్నారు.

చిత్ర విచిత్ర వర్ణములతో నున్న మీవట్టు పంచెపై చిత్రించిన కోలాటపు బొమ్మలను జూచి ఆమె కృష్ణావతారము నాటి పురకామిను లమోహమును మఱవలేక వారి మధ్య నున్నావని పకవకనవ్వినది.

ఇట వాస్తవిక మనిపించు మూర్తి నిర్మాణము గోచరించు చున్నది. కోలాటపు బొమ్మలు సజీవ సుందరాంగులను భ్రమను మానినికి కలి గించినదట. చివరకు నిజమెరిగిఆమె సిగ్గుపడుట. ఇదియే చిత్రమునకు జీవకళను దెచ్చినది. వురుష వస్త్రములపై కోలాటమాడు అంగనలను చిత్రించినట్లే స్త్రీల చీరలపై నెమళ్లు చిత్రించుటయు అన్నమయ్య కాలమున నుండియున్నట్లున్నది.

పన్నుకొని మేఘానకు బరిణామ మవుగాని

చిన్న నెమ్మళ్లు వ్రాసిన చీర గట్టరే॥ (శృ,30-545)

మేఘమును చూచి నెమిలి పరవశమై పురివిప్పి నాట్యమాడుట లోక సహజము. కవులు కూడ ఋతు వర్ణనలలో నెమిలి యానందమును నాయిక కన్వయించి వర్ణించుటయుగలదు ఇట నాయకుడు వచ్చు సమయమునకు చెలులు నాయికకు చేయు ఉపచారములు వర్ణింపబడు చున్నవి. మేఘవర్ణుడైన నాయకుడు వచ్చు వేళకు నాయికకు చెలులు నెమళ్లు చిత్రించిన చీరకట్ట బెట్టుటలో చమత్కారము గోచరించుచున్నది మరియొక సందర్భమున నాయకులకు అన్యోన్యమును వర్ణించుచు "తోరపుమేఘపు తురుము విభునితో అరయ మయూర యానము బలికె" అని నాయికా నాయకులను నెమిలి--మేఘముల ఔపమ్యమును సూచించెను.

4.1.1.3.1 చల చిత్రములను అన్నమయ్య చిత్రించిన తీరు :-

"వేకువ జామున లేచి వేడుక కృష్ణుడు తల్లి
ఆకలయ్యీ ననుచు వొయ్యనె మంచము దిగి
కాకలతో వసివాడి కన్నులు పులుము కొంటా
యే కరచు నున్నవాడు" (30-160)

నిద్రలేచినప్పుడు తల్లి తన చెంత లేకపోవుటచే అమ్మా ఆకల నుచు వెంటనే మంచము దిగిన బాలుని, నిద్ర లేచినపుడు కన్నులు పులుముకొను బాలుని ఏచిత్రకారుడు చిత్రింపగలడు. అన్నమయ్య చిత్రరచనా నైపుణ్యము మిట స్పష్టమగుచున్నది. ఇట్టి చలచిత్ర ములుమరికొన్ని.

"నోరు నిండా జొల్లు గార నూగి ధూళిమేనితో
పారేటి బాలుని" (1-311)

ముద్దుల మోమునగార మూల మూలలదాగే
బద్దుల బాలుని" (1-311)

కన్నుల నే జూచితినే కవ కవ నవ్వేవు (30-110)
వక వక నవుదువు (30-121)
ముసి ముసి నవ్వులివి (30-129)

తొంగలి రెప్పలు రాత్రులు బగలును
సంగడి కనుగవ సరి దివ్వచ్చు
చెంగలించి వెస జేతులు విసరుచు
దంగుడు చియ్యముగా దంచీమాయ (1-130)

అన్నమయ్య మాయను దంపుడుకత్తెగా గ్రహించెను. అమాయ రోకలితో దంచు విధానము కళ్లకు కట్టినట్లు చిత్రింపబడినది. జీవులు దివా రాత్రములలో ఆమాయచే నలుగుడు వడు చిత్రముతో పాటు దంపుడుగత్తె చిత్రము గూడ పాఠకులకు స్ఫురింపక మానదు.

4.1.1.3.2. అచలనచిత్రములను అన్నమయ్య చిత్రించిన విధానము:

ఒకటి కొకటి హసనుండ జెలి భావమిది
మొక మెదుటనె నన్ను మోవ వ్రాసెనే॥

పోలతి కురులు వ్రాయ బోతే దుమ్మెదలాయ
తలగ కుండగ మోముదమ్మి వ్రాసెనే
కలికి కన్నులు వ్రాయ గండు మీలై పొదచూపె
చెవల చెమట నీటి చెక్కులు వ్రాసెనే॥

సరి గుచములు వ్రాయ జక్కవలె పొడ చూపె
నిరుదెప బహులత లిటు వ్రాసెనే

గరిమ నడుము వ్రాయగా సింహమై తోచె
వరుస దొడల యంటివనము వ్రాసెనే
కోమలి పాదాలు వ్రాయ గూర్మములై పొడచూపె
ఆమని జవ్వనపులో తటు వ్రాసెనే
యీమేర శ్రీవేంకటేశుడే ననుచు గూడె
రామ యిట్టే యిదివో నారతి వ్రాసెనే (15-70)

నాయకుడు తన భావనతో నాయికా రూపమును చిత్రించు కొనిన తీరు యిందు వర్ణితము చిత్రలేఖనమును సూచించు కొన్ని సందర్భములు :-

చెలి నీ యింట బెట్టిన చిత్తరు వ్రాతపటము
కొలదితో నాపెముని గోడ నున్నది (20-466)
నీ రూపే వ్రాసుకుంటా (20-88)

చిత్తరు పటము చూచి చెలి లోలో దలపూచి
చిత్తడి చెమట తోడ సిగ్గు వడెను (13-398)

ఈ విధముగా చిత్రరచనా నైపుణ్యమును, అట్లు రచింపబడిన చిత్తరువును జూచినపుడు కలుగు ఫలమును మనోహరముగా చిత్రించిన అన్నమయ్య చిత్రకళా నైపుణ్యము అపూర్వము.

4.1.1.4 కవితాకళావైదుష్యము :-

కవిత్వమున వాగర్థ చిత్రణమందును గాన
నిది చిత్రకళ మరియు కవితాకళ శ్రీతయొక్క
ఊహాతీత శక్తి ననుసరించి ఇందలి విషయము

చిత్ర విచిత్ర గతులతో సాగు చుండుటచే నిది చరకళ

కవితా కళను గూర్చి పింగళి గారి అభిప్రాయము

ఏ కళా నిర్మాణము నందు భౌతిక ద్రవ్యాపేక్ష అత్యల్పముగా నుండునో అది తదితర కళలకంటె గుణాధిక్యము కలది అని చెప్ప దగిన ఇంకొక ప్రమాణమున్నది. శ్రవ్యకళలలో ఈ భౌతికపదార్థా పేక్ష ఈ షణ్మాత్రము సంగీతమున కలదు గాని కవిత్వమున అది యును లేదు. సంగీతము మానవుడు గాత్రముతో పాడ దగినది. మానవ శరీరము భౌతికమే గనుక సంగీతమునకు తదపేక్ష అపరిహా ర్యము కాబట్టి సంగీతము కూడ భౌతిక పదార్థ సహాయమును అపే క్షించు కళయే. ఇట్టి అపేక్ష కవిత్వమునకు అమాత్రమేననియు లేదు. కవిత్వము వ్రాయుటకు కవిచేతబట్టెడి కలము కాగితము భౌతికములే యైనను చిత్రకారుని కుంచెవలె రచనకు ఉపకరణములే గాని సాధన ద్రవ్యములు కావు. కవిత్వ సృష్టి యంతయు భావనా ద్రవ్యముతో మనో గోళమున జరుగును. కవి తన పద్యమును ముందు మనస్సు ననే రచించును. అతనికి తజ్జన్యమైన తృప్తి అంతతోనే తీరునులోకము కొరకును తన యశము కొరకును దానిని కాగితము మీద వ్రాయునే కాని ఆ వ్రాయుట మాత్రము కవిత్వ రచన కాదు కావున భౌతిక పదార్థాపేక్ష ఏమాత్రమును లేని కవిత్వము మాత్రమే కవిత్వము జగ త్సృష్టికి ప్రతిసృష్టి చేయగలదు. ఈ సామర్థ్యము తక్కిన ఏకళకునులేదు విజ్ఞానోప దేశము ప్రత్యక్షముగా గాకుండ వ్యంగముగా చేయగల కళ కవిత్వము తప్ప ఇంకొకటి లేదు. అందుచేతనే కవిత్వము అత్యుచ్ఛస్థితిలో ఆనందదాయకమే కాక విజ్ఞాన దాయకము అగు చున్నది. కన్నులేని వాడు చిదివిలచుకొనియు, చెవి లేనివాడు చూచి చదువుకొనియు ఆనందింప వచ్చును. ప్రపంచమున లిపి పుట్టని ఆది కాలములో ఈ కళ చెవులతో ఆలకింపబడినదే గాని కన్నులతో చూడ

బడికాదు. కనుక కవిత్వమే ఉత్తమోత్తమ కళయని నిర్ణంవబడినది[32] పై నిర్వచనము వలన తేలిన విషయము--

దృశ్య కళలగు శిల్ప. చిత్రలేఖన కళలచే బ్రదర్శింవ వీలు కాని పై చిత్రములను, శ్రవ్యకళలగు సంగీత సాహిత్యములు ప్రదర్శింవ గలవు. సంగీతమునకు సాహిత్యమాధారము. కావున కవిత్వ సంబంధములేని కేవల నాదాత్మకమగు గానమున కంతటి శక్తి లేదు. కావున శిల్పము-చిత్రలేఖనము-గానకళలు ప్రదర్శించు సకలపై చిత్రములను కవితా కళ యొక్కటియే ప్రదర్శింవ గలదు. దానికట్టి సామర్థ్యముండుటచే కవితాకళయే లలితకళలలోసర్వోత్కృష్టమయినది రవిగాననిచో గవి గాన నేర్చునన్ను నాను కవితా కళయందు సత్యమగుచున్నది.

సాహిత్య కళాపై భవము రసము అలంకారము గుణము రీతి వక్రోక్తి ధ్వని, ఔచిత్యము, చమత్కారము అని వాని వలన వ్యక్త మగునని అలంకారికుల అభిమతము. వాటినన్నిటిని విశదీకరించుటకు అవకాశము లేనందున అన్నమయ్య రస దృష్టి మాత్రము వివరింవబడను.

రసము—వాగ్గేయకారుడు :-

రస భావ పరిజ్ఞానం దేశస్థితి షుచాతురో
అశేష భాషా విజ్ఞానం కళాశాస్త్రేషు కౌశలమ్. [33]

సాహిత్య పరముగా వాగ్గేయ కారున కుండవలసిన ముఖ్య లక్షణములలో రసభావ పరిజ్ఞానమొకటి.

సంగీత రత్నాకరమునకు లభించిన వ్యాఖ్యలలో సర్వజ్ఞసింగ

భూపాలుని సంగీతసుధాకరము చతుర కల్లినాధుని కలానిధి యనునవి ముఖ్యముగా పేర్కొనదగినవి.

చతురకల్లి నాధుని వ్యాఖ్యలో పై శ్లోకము నిట్లు వివరించియున్నాడు.

"రసాః శృంగారాదయః భావాః విభావాదయః
దేశస్థితిషు పాంచాలాదిషు కళాశాస్త్రేషు
సంగీత శాస్త్రాదిషు" 34

సింగభూపాలుని వ్యాఖ్య :-

రసాః శృంగారాదయః భావాః నిర్వేదాదయః
అశేష భాషావిజ్ఞనం దేశైలాది నిర్మాణాది-35

ఈ యిరువురు వ్యాఖ్యాతలు వాగ్గేయ కారున కుండవలసిన లక్షణములను వివరించుటలో రసపరిజ్ఞానమును గూర్చి శృంగారాదుల ప్రావీణ్యమును ఐక్య కంఠ్యమును నడివియున్నారు. కనుక వాగ్గేయ కారుని లక్షణములలో రస ప్రయోగ నైపుణ్య మత్యంత ముఖ్యమైన దిగా నిశ్చయింప దగి యున్నది. తొలి వాగ్గేయ కారుడైన అన్నమయ్య సంకీర్తనములలో ప్రదర్శితమైన రసభావములు పరిశీలింప దగిన విషయము.

రస శబ్ద ప్రాచీనత-వ్యుత్పత్తి :

రస శబ్దము ప్రారంభమున ఋగ్వేదము నందు సోమరసము క్షీరము, నీరము సారము అను నర్ధముల నుపయుక్తమైనది. అథర్వ వేదమునను శతపథ బ్రాహ్మణమునను నీశబ్దము "రుచి"యనునర్థమున ప్రయోగింప బడినది. వేదాహి రసాతేషా మేతే రసాః అనియు, రసోవైసః రసం హ్యేనాయం లబ్ధానందీ భవతి" అనియు ఉపనిషత్తు లలో వాడబడిన రసశబ్దము అట రుచి సారాంసము అను నర్థములలో

కనిపించుచున్నది. యోగులకు రుచ్యమానమై సకల జగత్తునకు ప్రధాన సారమైన పరమాత్మయే ఇచ్చట రసశబ్దవాచ్యుడు.[36]

రస్యతే ఆస్వాద్యతే ఇతి రసః సహృదయులచేత ఆస్వాదింపబడుచున్నది కనుక రసమని చెప్పబడుచున్నది.

"విభావను భావ వ్యభిచారీ సంయోగాద్రస
నిష్పత్తిః[37] అని భరతుని రససూత్రము
విభావాను భావ సంచారీ భావ సంయోగము
చే రసము నిష్పన్నమగునని యర్థము

రసములు :- శృంగారము, హాస్యము, కరుణము, వీరము భయానకము, బీభత్సము, రౌద్రము, అద్భుతము, శాంతము అనునవి రసములు రతి, హాసము, శోకము, ఉత్సాహము, భయము, జుగుప్స క్రోధము, విస్మయము శమము అనునవి క్రమముగా వాని స్థాయి భావములు.

సాహిత్య దర్పణకర్త వాత్సల్యమను కూడ రసమనియు దానికి ప్రేమయుక్త రతిస్థాయియని జెప్పెను.

అన్నమయ్య-రసదృష్టి :

భావ రసాలంకృతి శ
య్యా విధముల దప్పులేకయందములగుచున్
దైవిక మానుష రచనా
పావన బంధంబులైన పదములు వెలయున్
బూటుగు కాయం గొటికిన
నీరస తూలంబు దిశల నిండిన గతి ని

స్ఫార పదబంధ కవితా
పారీణుల పదము హాస్య పదమై యుండున్.

అని సంకీర్తన లక్షణమున చెప్పబడినది. దీనిని బట్టి ప్రతి పదము భావ రసాలంకృతితో అందముగా వెలయవలెననియు, రస హీనములైన పదములు హాస్య పదములనియు తెలియుచున్నది.

అన్నమయ్య వేంకటపతికి గావించిన మంచి
సంకీర్తనముల రసంబు లుట్టగను 38-న్నవి
అని చిన్నన్న ప్రశంస

అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తనలయందు శాంతరసము, శృంగార సంకీర్తనములయందు శృంగార రసము ఆలంకార్యములు గానున్నవి. అన్నమయ్య సాహిత్యమున ప్రత్యక్షముగా నవరస ప్రసక్తి కానవచ్చు సంకీర్తనములు-

నవ నారసిహా నమో నమో
భవనాశి తీర యహోబల నారసింహా

సతత ప్రతాప రౌద్ర జ్వాల నారసింహా
వితత వీరసింహ విదారణా
అతిశయ కరుణ యోగానంద నరసింహ
మతి శాంతపు కానుగు మాని నారసింహ॥

మరలి బీభత్సపు మట్టె మళ్ల నరసింహ
నరహరి భార్గోటి నారసింహ
పరిపూర్ణ శృంగార ప్రహ్లాద నరసింహా
సిరుల సద్భుతపు లక్ష్మీ నారసింహ

పదన భయానకపు వరాహా నరసింహా
చెదరని వైభవాల శ్రీ నరసింహా (1-453)

అన్నమయ్య కూడ ప్రబంధ పరమేశ్వరునికే మాత్రము తక్కువకాని రీతిలో నవరసాలంకార నారసింహా అని వర్ణించెను.(1-259)

ఎట్టి నృసింహుని దివ్యరూపమును శృంగార వీర కరుణా ద్భుతానేక రసనికర సంకుల ప్రకార దుర్మియాహోపప్లావమై [39] యొప్పుచున్నట్లు వర్ణించెను.

నవ రసముల దీ నళినాక్షి
జవకట్టి నీకు జవి నేసీని
శృంగార రసము చెలియ మొకంబున
సంగతి వీర రసము గోళ్ళ
రంగగు కరుణ రసము పెదవులను
అంగపు గుచమున నద్భుతరసము॥

చెలి హాస్యరసము చెలవుల నిండీ
పలుచని నడుమున భయరసము
కలికి వాడు గన్నుల బీభత్సము
అల బొమ జంకెన (ల) నదె రౌద్రంబు

సతిరతి మరపుల శాంతరసంబదె
అతి మోహము శాంతరసంబదె వదియవరసము
ఇతవుగ శ్రీవేంకటేశ కూడితివి
సతమై యీపెకు సంతోష రసము (శృ.13-282)

అవధరించ గదయ్యా అన్ని రసములు నీవు
తివురుచు నబ్బెనిదె తేనెమోవి రసము
చెలియ చక్కదనాన శృంగార రసము
వెలయు బొమ జంకెనల వీరరసము

కలయు రతి కాంక్షలను కరుణారసము
అలరు మైషలకలను అద్భుతరసంబు

వనిత ఆనందముల వడి శాంతరసము
వనువు మంతనములను నవరసములు
యెనలేని శ్రీవేంకటేస నీతో గూడి
దిన దిన వినోదాల తిరమాయ రసము (13-263)

పైసంకీర్తనము లందు అన్నమయ్య నవరసములతో నాయికా నాయకులను, కూడ అలంకరించెను. అన్నమయ్య సాహిత్య మందలి రసదృష్టిని సమగ్రముగా వ్యక్తము చేయుట కష్టము. కనుక లక్షణ కర్తలు సూచించిన నవరసములను వత్సల భక్తి రసములు రససంక్ర రము వివరింపబడును. అన్నమయ్య పదియవ రసముగా మోహ రసమును పేర్కొనెను.

"శంగారీ చేత్కవిః కావజాత రసమయం జగత్"40 కావ్యము నందు కవి శృంగారియైనచో జగత్తే రవమయుమగునని ధ్వన్యా లోకము.

శృంగార రసము :

శృంగారము రసరాజము. శృంగార రససిద్ధి జీవేశ్వరుల ఐక్యము వంటిది. శృంగార రసాధి దైవతము శ్రీమహావిష్ణువు. అతని మూర్త్యంతరమే శ్రీవేంకటాచలధీశుడు. శృంగార రసమునకు ఆలం బన విధావములు నాయికా నాయకులు. వారి రూపము, యౌవనము హావ భావదికము, భూషణములు, మదన మలయానిల చంద్రుడు ఉద్యానసన చకోర శక పిక శావ మధుకరదులు ఉద్దీవనములు. కటాక్షివీక్షణములు, భ్రూవిక్షేపములు మొదలగు అంగిక వికారములు

అనుభావములు స్తంభ ప్రళయ రోమాంచస్వేద వైవర్ణ్యాదులు సాత్త్వికభావములు. నిర్వేద గ్లాని శంకాదులు సంచారులు.

"సంభోగ విషయ ఇచ్ఛా విశేషోరతిః" 41

శృంగారము రసమునకు స్థాయి భావము రతి. సంభోగ సంబంమైన చిత్తవృత్తి విశేషమురతి. సంభోగ మనగా యౌవనములోనున్న స్త్రీ పురుషుల పరస్పర సందర్శనము, అలింగనము చుంబనము మొదలగున . శృంగారము సంభోగము విప్రలంభము అని ద్వివిధము. అన్నమయ్య ఈ రెండింటిని విస్తారముగా పోషించెను. కొన్ని చోట్ల ఈ రెండింటిని మేళవించియు రచన సాగించెను. మచ్చునకొక సంకీర్తనము విరహమో సంభోగంబో వేడుక శృంగారమోయిది సరసిజ ముఖిగని ప్రాణము జల్లన గలగెడిని.

చరణములు

కుటిలాలకిమై బూసిన కుంకుమ గంధపురసములు
చిటి పొటి చెమటల బెనగొని చిప్పిలి రాల గను
విటరాయని యమ్ములు వీపున వెడలగ నాటిన
తొట తొట దొరిగిన నెత్తురుతో దుల దూగెడినే॥

మృగలోచన చనుగవపై మెత్తిన కమ్మని తావుల
మృగ మద మంటిన చోట్లు మెఱుంగులు వారెడిని
చిగురాకున మరుడేసిన చిచ్చరబాణంబులచే
యెగసిన పొగలై తోచె నేమని చెప్పదునే॥

యోగ వియోగం బులచే నొనగూడిన యీ చెలియకు
నాగరికంబుల చేతలు నటనలు మీర గను

శ్రీ గురుడైన చెలువొందెడు శ్రీవేంకటగిరి నిలయుని
భోగించిన పరిణామపు పొందులు దెలిపెడినే (శృ.12-79)

ఈ సంకీర్తనమున మొదటి చరణమునందు విరహము, రెండవ చరణమందు సంయోగము వివరింపబడినది. "నవినా విప్రలంభేన సంభోగః పుష్టి మశ్నుతే" 42 అని అలంకారిక మతము కేవల సంభోగమున కన్నను విప్రలంభానంతర సంయోగ శృంగారమున కే పుష్టి యెక్కువ. కనుక అన్నమయ్య పై సంకీర్తనమున ఆవిధముగా సూచించెను.

దివ్యదంపతులైన అలిమేలుమంగా శ్రీనివాసులు నాయికా నాయకులు-ఆలంబన విభావము.

పరస్పరానురక్త చిత్తులైన వీరికి ఒండొరుల పైగల అనురాగ విశేషమురతి-అది స్థాయి భావము

చిగురాకున మరుడేసిన చిచ్చిరబాణములు కుంకుమ, గంధపు పూతలు-ఉద్దీపన విభావములు,

ఇట నాయికా నాయకులకు ఒండొరులపై గల రతి అనుస్థాయి భావము పరస్పరాలంబవమై మరుని బాణములు. కుంకుమ చందనమై పూతలతో ఉద్దీపితమై, భోగించిన పరిణామపు పొందులు, చెమటలు మొదలగు సాత్త్వికభావములచే పోషితమై వ్రీడా, హర్షము, ఔత్సుక్యము మొదలగు సంచారి భావములచే పోషితమై శృంగార రస స్ఫూర్తి జరిగినది.

## హాస్యరసము

వికృతిములైన యాకారము, వాక్కు వేషము చేష్టలు ఇత్యాదుల యొక్క వేడుక వలన హాస్యము కలుగును. కుబ్జ, వామన వికృత

లాంగ విదూష కాదులైన స్త్రీపురుషులు ఆలంబనములు అసత్వాలాపము అసత్ శ్రవణము,వికృత వరపేష అలంకార చేష్టాదులు ఉద్దీపనములు ఓష్ఠ వివరణము, వికృత స్పందనము మొదలుగునవి అనుభావములు స్వేదము, రోమాంచాదులు సాత్త్వికభావములు. శ్రమము. నిద్ర మొదలగునవి సంచారి భావములు. హాస్యమునకు స్థాయి భావము హాసము.

"వికృతి దర్శనాది జన్యో మనో వికారో హాసః43

వికృతములైన వేష భాషా చేష్టాదులు దర్శించుటచే కలుగు మనోవికారము హాసము.

సాళంగ నాట

ఎట్టి వారికి నెల్ల నిట్టి కర్మములు మా
యెట్టి వారికి నింక నేది తోవయ్యా॥

పాము జంపిన యట్టి పాతకమున బెద్ద
పాము మీద నీకు బవళించవలెనె
కోమలి జంపిన కొఱత పల్ల నొక్క
కోమలి నెద బెట్టుకొని యుండవలనె॥

బండి విఱిచి నట్టి పాతకమున బెద్ద
బండి బోయిడనై పని చేయవలనె
కొండ వెఱికి నట్టి గుణమున దిరుమల
కొంనమీద నీకు గూచుండవలనె (1-277)

కొండమీద వెలసిన వేంకటేశ్వరుని స్థితిని గూర్చి స్వామినే నిల దీసి ప్రశ్నించిన నైజమిందు వర్ణితము.

వేంకటేశ్వరుడు అలంబనము. పాముపై పవళించుట, బండిబో యిడగుట, కొండపై నుండుట ఉద్దీపన విభావములు. స్వామిని మెత్త మెత్తగా నెత్తి పొడిచిన ఈ సంకీర్తనములోని పరిహాసము సుకుమార మైన హాస్యమును సృజించినది.

కరుణరసము

కరుణరసమున అలంబన విభావము శోచనీయులైన బంధు వులు. ఇష్ట జన వియోగము. శాపము, స్థాన భ్రంశము ఉద్దీపనవ భావములు.వక్ష శ్శిరోవదన తాడనము మహీలుంఠనము హాహాకారము దైవోపాలంభము అనుభావములు. అశ్రుపై స్వర్యాదులు సాత్త్వికభావ ములు నిర్వేదము సంచారీ భావము.

కరుణ రసమునకు స్థాయి భావము శ్లోకము
ఇష్ట జన వియోగాదినా ఆత్మని దుఃఖాతిభూమిశ్శోకః 44

ఇష్ట జన వియోగము మున్నగు వాని వలన మనస్సునకు ప్రాప్తించు దుఃఖాతి శయము శోకము.

బౌళి

ఇందిరా రమణు దెచ్చి యియ్యరో మాకిటువలె
పొంది యీతని బూజించ బొద్దాయ నిపుడు॥

చరణములు

ధారుణి మైరావణు దండించి రాముదెచ్చి
నేరుపున మించిన యంజనీ తనయా
ఘోర నాగ పాశముల గొట్టివేసి యీతని
కారుణ్య మందినట్టి ఖగరాజ గరుడా

నానాదేవతలకు నరసింహు గంభములో
పానివట్టి చూపినట్టి ప్రహ్లాదు డా
మానవుడై (డా) కృష్ణ మహిమల విశ్వరూపు
పూని బండినుంచు కొన్న పోటు బంట యర్జునా॥

శ్రీ వల్లభునకు నశేష కైంకర్యముల
శ్రీ వేంకటాద్రిపై న శేషమూరితీ
కైవసమైన యట్టి కార్త వీర్యార్జునుడా యీ
దేవుని నీవేళ నిట్టి తెచ్చి మాకు నియ్యరే (అ.11-135)

ఒకప్పుడు అన్నమయ్య దేతార్చన విగ్రహములు కానరాక పోయినవి. అప్పుడు అన్నమయ్య హృదయము అంతులేని పరితాప వేదనలకు గురైనది. ఆంజనేయుని గరుత్మంతుని ప్రహ్లాదుని, అర్జునుని, కార్తవీర్యార్జునుని పేరు పేరునా పిలిచి వాపోవు సందర్భమునదే పై సంకీర్తనము.

ఇట శోకించు అన్నమయ్య ఆలంబన విభావము ఇష్టదైవమైన ఇందిరా రమణు నుండి కలుగుచున్న వియోగము ఉద్దీపన విభావము పూజించే సమయము-అను బాధ అనుభావము. దైన్యము గ్లానిచింత విషాదము సంచారిభావములు.అన్నమయ్య గతమైన శోకరూపస్థాయి భావమువిభావానుభావసంచారి భావముల సంయోగముచే పోషింపబడి కరుణ రసముగా పరిణమించినది.

## రౌద్రరసము

ఉద్ధతులైన శత్రువులు ఆలంబన విధానము వారిచేష్టలు-నరకుట, చీల్చుట పోరాడుట, గర్జించుట, తిట్టుట మొన్నగునవి ఉద్దీపనములు. భ్రూకుటి కపోల స్ఫురణము రక్త నయనములు, భజస్ఫాల

నము, బహూత్థాపనము పెదవి కరచుట. వళ్లు కొరుకుట మొదలైనవి అనుభాగములు స్వేదము రోమాంచము, వైస్వర్యము మొదలుగునవి సాత్త్వికభావములు ఉగ్రత, మోహము, అరరయ మొదలుగునవి సంచారి భావములు రౌద్రరసమునకు క్రోధముస్థాయి భావము.

శత్రుకృతాప చారేణ మనః ప్రజ్వలనం క్రోధః
శత్రువులు మొదలగు వారుచేసిన చెడు కార్యము
లవలన జనించెడు మనః ప్రజ్వలనము క్రోధము

నాట

ఇలయును నభమును నేకరూపమై
జలజల గోళ్ళ జళిపించితివి॥

ఎడసిన నలముక హిరణ్య కశిపుని
డొడికి పట్టి చేతుల బిగిసి
కాడపి తొడలపై గిరికొన నదుముక
కడుపు చించి కహకహ నవ్వితివి॥

రొవ్వుల నూర్పుల రొచ్చుల కసరులు
గుప్పుచు లాలలు గురియుచును
కప్పిన బెబ్బులి కసరు హుంకృతుల
దెప్పర పసురల దృతి యణచితివి॥

పెళ పెళ నాచ్చుచు బెడ బొబ్బలిడుచు
ఢళ ఢళ మెఱుగ దంతములు
ఫెళ ఫెళ వీర విభవ రసరుధిరము
గుళ గుళ దిక్కుల గురియించితివి

చాతిన ప్రేవుల జన్నిదములతో
వాతెర సింహపు వదనముతో
చేతులు సింహపు వేయు జెలగి దితి సుతుని
పోతర మణపుచు భువి మెఱసితివి

అహోబలమున నతి రౌద్రముతో
మహా మహిమల మలయుచును
తహ తహ మెదుపు చు దుగు వెంకటపతి
యిహము బరము మాకిపుడొసగితివి॥ (1-8౨)

ఈ సంకీర్తనమున భక్తుడైన బాలప్రహ్లాదుని బాధించిన హిరణ్యకశిపుని పై ఆగ్రహముతోనవతరించిన నరసింహావతారము వర్ణితము.

ఇందు నారసింహుని క్రోధమునకు హితరణ్యకసిపుడు ఆలంబనము. గోళ్లు జళిపించుట-కహ కహ నవ్వుట-ఊర్పులు, హుంకృతులు, పెడ బొబ్బ లిడుట సింహపు వదనము అను భావములు. ఆవేగము అమర్షము-ఉగ్రత సంచారి భావములు. ఇచ్చట నారసింహుని క్రోధము ఉద్రిక్తమై రౌద్ర రసముగా రూపొందింది.

వీర రసము :

ఇది ఉత్తమ నాయకాశ్రయము. ఎవరిని జయింప వలయునో అతడు లోనగు వారు అలంబనవిభాగములు. వారి చేష్టలు భేరీపటహాద్ధి ధ్వనులు ఉద్దీపన విభావములు. ధీరత్వము స్థిరత్వము శౌర్యము ఔదార్యము త్యాగము మొదలుగునవి అనుభావములు. రోమాంచము వెపధువున్నగునవి సాత్త్వికభావములు ధృతి. మతి, ఆవేగము మొదలుగునవి సంచారి భావములు వీరరసమునకు స్థాయి భావము ఉత్సాహము లోకోత్తరేషు కార్యేషు స్థేయాన్ప్రయత్న ఉత్సాహః[46]

లోకోత్తర కార్యములను నెరవేర్చుట యందు ధృఢమైన దీక్ష ఉత్సాహము.

భళి భళి రామా పంతపుదామా నీ
బలిమి కెదురు లేరు భయహర రామా
విలు విద్యరామా వీరవిక్రమ రామా
తలకొన్న తాట కాంతక రామా (అ.11-62)

వాలినొక్క కోలనేసి వారిధి గట్టినవాడు
కుచ్చి పరమెండెముగా కుంభకర్ణు గొట్టినాడు
హెచ్చి రాకాసుల జంపె నీ రాముడు
తచ్చి రావణాసురుని తలలు చెండాడి నాడు (11-307)

విశ్వామిత్ర యాగ సంరక్షణార్థము తాటకిని శరణార్థుని గాచుటకు వాలిని, లోక కంటకులైన రావణ కుంభకర్ణులను దునిమిన వీర రాముని ఉత్సాహమిందు వర్ణితము.

తాటకి, వాలి, రావణ కుంభకర్ణులు ఆలంబన విభావములు. వారి చేష్టలు విశ్వామిత్రుని యాగ ధ్వంసము, సుగ్రీవుని రాజ్య బహిష్కరణము సీతపహరణము ఉద్దీపనవిభావములు. వారిధి గట్టుట అనుభావము ధృతి యనెడి సంచారి భావముచే వీరరసము పరిపోషితము

భయానక రసము :-

భయము దేనివలన ప్రాప్తించునో అది ఆలంబనము. తచ్చేష్టలు గాండ్రించుట, బుసకొట్టుట మొదలైనవి ఉద్దీపనములు. ఉలికి పడుట దిక్కులు చూచుట మున్నగునవి అను భావములు.

రౌద్ర సందర్శనాదిభి రనర్థా శంకనం భయమ్ 47

రౌద్రము లైన స్వరూపములను కతుటవలన భీకరములైన శబ్దములను వినుటవలన కీడు కలుగు నేమో యని శకించుటభయము

శ్రీ రాగం

భాల నేత్రానల విద్యుల్లతా
కేళీ విహార లక్ష్మీ నారసింహా

ప్రళయ మారుత ఘోర భస్త్రికాపూత్కార
లలిత నిశ్వాస డోలా రచనయా
కులశైల కుంభినీ, కుముదహిత రవి గగన
చలన విధి నిపుణ నిశ్చల నారసింహా

వివర ఘనవదన దుర్విధ హసన నిష్ఠ్యూత
లవదివ్య పరుష లాలా ఘటనయా
వివిధ జంతు వ్రాత భువన మగ్న్ని కరుణ
నవ నవ ప్రియ గుణార్ణవ నారసింహా

దారుణోజ్జ్వల ధగ ద్ధగిత దంష్ట్రానల వి
కార స్ఫులింగ సంగ క్రీడయా
వైరి దానవ ఘోరవంశ భస్మీకరణ
కారణ ప్రకట వేంకట నారసింహా (అ.1-281)

నారసింహు పూత్కారములకు కుల పర్వతములు, భూమి, ఆకాశము సూర్య చంద్రులు చలించుట మొదలగు విషయముతో సంకీర్తనమున వర్ణితములు.

వేంకట నారసింహుడు ఆలంబన విభావము. ప్రళయ మారుత ఘోర భస్త్రికా పుత్కారము ఉద్దీపనము భూమి కులపర్వతములు

సూర్య చంద్రులు చలించుట అనుభావములు.దఫాల నేత్రాల ప్రభలు దగద్ధగిత దారుణోజ్వలలు జ్వాలలు భయానక స్ఫోరకములు.

బీభత్స రసము :-

బీభత్స రసమువ ఆలంబన విభాగములు మరణించిన సైనికులు, జంతువులు మొదలైన వాని రక్త మాసాదులు కాకులు, గద్దలు దుర్గంధము మొదలుగునవి వైముఖ్యము సాసాపి విధానము అదోముత్వము అను భావములు రోముంచము వైవర్ణ్యము వేవధువు సాత్త్వక భావములు అపస్మారము విషాదము చింత మొదలుగునవి సంచారి భావములు బీభత్స రసమునకు స్థాయి భావము జుగుప్స.

"అర్థానాం దోష నందర్శ నాది భిర్గర్హణా జుగుప్సా" 48

రక్తము వమనము మున్నగు కదర్యవస్తువులను దర్శించుటచే ఎదలో ఉదయించు ఏవగింపు జుగుప్స.

ఆర్పులు బొబ్బలు నవె వినుడు
నసురుల నిటువలె గెలిచె

కూలిన తలలును గుబ్బపు డొక్కలు
నేలపై బారిన నెత్తురులు
వోలి జూడు—

వడిన రథంబులు బహుదండములు
కెడసిన గజములు గొడగులును
అడియాలము లివె అక్కడ నిక్కడ
చిడుముడి విష్వక్సేనుడు గెలిచె (అ.2-108)

విష్వక్సేనుడు రాక్షసులను గెలిచిన సందర్భము నందలి

యుద్ధభూమి వర్ణనము ఈ సంకీర్తనమున సూచితము.

కూలిన తలలు. గుజ్జుపు డొక్కలు-నెత్తురు నేలపై పారుట-తొండములు తెగిన ఏనుగులు మొదలుగునవి పరమ జుగుప్సావహమై బీభత్సమును స్ఫురికపచేయు చున్నది.

అద్భుత రసము :

విచిత్రములు లోకాతీతములైన వస్తువులు అలంబన విభావములు వాని గుణములు శిల్పములు చిత్రములు మాయములు ఇంద్రజాలములు మొదగునవి ఉద్దీప విభావములు. విప్పారిన కన్నులు నిర్నిమేషదృష్టి, సంభ్రమము అవయవ సంచలనము అను భావములు. స్తంభ ప్రళయ రోమాంచాదులు సాత్త్వికభావములు. ఆవేగము, త్రాసము, హర్షము సంచారి భావములు. అధ్భుత రసమునకు స్థాయి భావము విస్మయము.

అపూర్వార్థ సందర్శనాశ్చిత్త విస్తారో విస్మయః 49
అసాధారణములైన వస్తువుల నవలోకించుటచే కలుగు ఆశ్చర్యము విస్మయము.

గామ క్రియ

ఎక్కడి కంసుడు యిక నెక్కడి భూభారతము
చిక్కువాప జనియించె శ్రీకృష్ణుడు॥
అదివో చంద్రోదయ మదివో రోహిణపొద్దు
అదన శ్రీకృష్ణుడందె నవతారము
గదయు శంఖ చక్రాలు గల నాలుగు చేతుల
నెదిరించి యున్నాడు యిదివో బాలుడు॥

వసుదేవు డల్లవాడే వరుస దేవకియదే
కొనలే బ్రహ్మాదుల కొండాట మదే
పొవగ బొత్తుల మీద బురుటింటి లోవల
సిసువై మహిమ సూపె శ్రీకృష్ణుడు- (10-1)

శిశువైన వేంకటాద్రి కృష్ణుడు ఆలంబన విభావము. గద శంఖ చక్రములు గల చతుర్భుజముల ఉద్దీపనవిభావము. బ్రహ్మా దుల కొండాటము అనుభావము.

శ్రీ కృష్ణుడు పురుటి పొత్తులలోని పాపాయిగా నున్నప్పుడే గద శంఖచక్రములు గల చతుర్భుజుడై తన మహిమను జూపెను. ఈ మహిమ బ్రహ్మాదులకు విస్మయము కలిగించినది-ఈవింత అనుభవము వారి హృదయములకు అద్భుత రసస్ఫూర్తిని కలిగించినది.

శాంతరసము

శాంతమునకు పరమాత్మ స్వరూపము తత్త్వజ్ఞానము,వైరాగ్యము ఆలంబన విభావములు. పుణ్యాశ్రమములు,హరిక్షేత్రములు తీర్థములు మహా పురుష సంగము, తపో వనములు మొదలుగునవి ఉద్దీపన ములు. పుణ్యదృష్టి నిర్నిమేషత్వము,యమనియములు ఉపాసనము మొదలుగునవి అనుభావములు స్తంభము రోమాంచము సాత్త్విక భావములు నిర్వేదము హర్షము మొదలుగునవి సంచారి భావములు

శాంతరసమునకు స్థాయి భావము శమము

శమో వైరాగ్యాదినా నిర్వికార చిత్తవృత్తిత్వమ్

వైరాగ్యము భక్తి మొదలగుకలుగు నిర్వికారమైన చిత్తవృత్తి విశేషము శమము.

మలహరి

సర్వోపాయముల జగతి నాకితడే
పూర్వోధరుడు పురుషో త్తముండితడే॥

సకల గంగాది తీర్థస్నాన ఫలము లివి స్వామి పుష్కరిణీ
జలమే నాకు
సకల పుణ్యక్షేత్రావాస యాత్రలివి సరివేంకటాచల
విహార మిదియే

సకల వేదాధ్యయన శాస్త్ర పాఠంబులివి శౌరి సంకీర్తనంబిదియె నాకు సకల కర్మానుష్ఠానముల యితని కిచ్చట జాతువడి కైంకర్య మిదియే. ఉపవాస తపములివి యితని ప్రసాదంబులొగి భుజింపుటే నాకు దిన దినంబు జపరహస్యోప దేశంబు లితని పాదజలంబులు శరణనేటి సేవయొకటే ఉపమిప పుణ్యపురుషుల దర్శనము నాకు నొగిని చటి బహు వృక్ష దర్శనంబు యెపుడు బుణ్య కథాశ్రవణంబు లిచ్చోటి యెన్నగల బహుపక్షి కలకలంబు.

తలపు గల యోగంబులందు శ్రీవైష్ణవులదగులు సంవాససహమోగంబు వెలయ నిండు మహోత్సవంబు లన్నియు నితని విభవంబు లెసగు తిరునాళ్లునాకు చెలగి యిటు దేవతా ప్రార్థనింతయు నాకు శ్రీవేంకటేశ్వరుని శరణాగతిని అలరు నాసంపదలు యితనివట్టపురాణి అలమేలు మంగ కడకంటి చూపు (అ 2-132)

శ్రీవేంకటేశ్వరుడు అలంబన విభావము. స్వామి పుష్కరిణీ జలము, శౌరి సంకీర్తనము, వృక్షంబు దర్శనము మొదలుగునవి ఉద్దీపన విభావములు. శ్రీవేంకటేశ్వరుని శరణాగతి అను భావము తత్త్వజ్ఞాన రూపమైన అన్నమయ్య భక్తిస్థాయి భావము. అది పరిపుష్టమై శాంతరస స్ఫూర్తి భవించ చేసినది

వత్సల రసము

అన్నమయ్య వత్సల రసమును వాచ్యముగ పోయినను బాల కృష్ణుని లీలావర్ణనా సందర్భములోని సంకీర్తనము లన్నియు వాత్సల్య భావమునకు ప్రతీకలుగా నున్నవి.

"ఇక మునీంద్ర సమ్మతము వత్సలరసము ఉత్కంటముగా చమత్కారి యగుటం బట్టివత్సల రసమును గూడ రసమని తలంతురు దానికి స్థాయి ప్రేమతోడి రతి. పుత్రాది అలంబనము. పుత్రాదుల చేష్టలు విద్యా శౌర్య దయాదులు ఉద్దీపనములు ఆలింగనము, అంగ స్పర్శము, మూర్థాఘ్రాణము, పులకము ఆనంద బాష్పాదులు అను భావములు" 5।

చిన్ని శిశువూ చిన్ని శిశువూ
యెన్నడూ జూడమమ్మ యిటువంటి శిశువూ
తోయంపు గురుల తోడ దూగేటి శిరసూచింత
కాయల వంటి జడలగముల రోడ
మోగియుచున్న కనకంపు మువ్వల పాదాలతోడ
పాయక యశోద వెంట బాణాడు శిశువూ॥

ముద్దుల ప్రేళ్ల తోడ మొరవంక యుంగరాల
సిద్దపు జేతుల పైడి బొద్దుల తోడ
అద్దపు జెక్కుల తోడ నప్పలవ్వ లనినంత
గద్దించి యశోద మేమ కౌగిలించు శిశువూ

ఖలుపైన పొట్ట మీది పాల చాఖల తోడ
నుతి వేడి వెన్న దిన్న నోరితోడ
చెలగి నేడిదే వచ్చి శ్రీవేంకటాద్రిపై
నిలిచి లోకము లెల్ల నిలిపిన శిశువూ॥ (శృ.4-17)

ఇట బాలకృష్ణుని రూపము బాల్యచేష్టలు కన్నులకు కట్టినట్లు వర్ణితము. వేంకటాద్రి బాలకృష్ణుడు ఆలంబనవిభాగము అవ్వలవ్వ లనుట-ఉద్దీపనము. యశోదమేను కౌగలించుట అను భావము.

చింతకాయల వంటి జడలు, బంగారుమువ్వలు గల పాదము లతో యశోద వెంట బాఱాడు శిశువు, అవ్వలవ్వలని యశోదమేను కౌగిలించి శిశువు వలన వాత్సల్యభావము పరిపూర్ణమైన వత్సలరస పుష్టి కలిగినది.

భక్తి రసము :

భక్తి రసమగునా? కాదా? యని ప్రాచీనలంకారికులు అనేక విధములుగా చర్చించిరి. వారిలో కొందరు భక్తి రసము కాదనియు భావమనియు, కొందరు భక్తిని శాంత మందంతర్భవించుననియు, మరికొందరు భక్తికి రసత్వము కలదని సిద్ధాంతములు చేసిరి.

రూప గోస్వామి ఈ భక్తిని మొదట రసముగా పరిగణించెను. ఇతడు భరతుని రససిద్ధాంతమును ఆధారముగ జేసికొని ప్రేమను గూర్చి విశేషముగ చెప్పెను.

తరువాత మధు సూదన సరస్వతి-భక్తిని జ్ఞానమందు అంతర్భ వింప జేయదగదనెను. భక్తికి భగవంతుడాలంబనము. తులసీ చంద నాదులుద్దీపన విభావములు. నేత్రవిక్రియాదులు అను భావములు నిర్వేదాదులు వ్యభిచారులు. పూర్వులు దీనికి రతిస్థాయి భావమనిరి. దీనినితడు ఖండించి భగవదాకారత స్థాయి భావమనెను. భక్తియే నిజమైన రసము. సుఖదుఃఖ స్పృష్టము కాని యనిర్వచనీయా దంఽదము భక్తి రసమువలననే లభ్యము.

భారతీ యేతరులు సైతముదేవతా విషయకమైన శృంగారము భక్తియనిరి. సంవేదనమగు రసచర్వణ శుద్ధము అక్లిష్టము, స్ఫుటము

నగు విశ్వప్రేమయని, ఈ విశ్వప్రేమయే పైశద్యము నంది తీవ్రత్వముతో నభివ్యక్తమై మానవుల విషయమున శృంగారమని, దేవతా విషయమున "భక్తి"యని పిలువ బడుచున్నదని కోహెన్ [52] చెప్పెను.

అన్నమాచార్యుడు రసవిషయమున పూర్వ సంప్రదాయమునే పాటించెను. శృంగారాది నవరసములను పేర్కొనెను, ఎక్కడను భక్తిని రసముగా పేర్కొనలేదు.

అన్నమయ్యకుపూర్వుడగు పాల్కురికి సోమనభక్తిని రసముగా భావించినట్లు ఒకచో కానంబడు చున్నది........ ...భక్తి రసము

వింతయై తనుముంప విభ్రాంతి వదలి [53]

ఇట భక్తి రసమని వీలు లేకున్నది. భక్తిభావమును రసముతో నుపమించి నాడనుటయే యుచితము. కారణమేమన-10వ. శతాబ్దము వాడగు ధమంజయుడు భక్తి రసమ భావమే యగునని ప్రతిపాదించెను. ఈభక్తి 16 వ శతాబ్దమున రసముగా నిర్ధారితమైనది.

అన్నమయ్య భక్తి భావన :

భక్తి యింతా ఘంటాపథము నీశావలే (1-497)

హరి భక్తి వోడ— (2-56)

సంసార మనెడి మంటి కిందటి నాదే
ధర భక్తియను బిలద్వారమే దిక్కు (2-146)

నానా భక్తులివి నరుల మార్గములు
గట్టిగా శ్రీవేంకటేశు కైంకర్యమే నేసి
తట్టుమట్టు లేనిదే తగనిజభక్తి (2-469)

శ్రీపతి భక్తియనేటి చింతామణి (అ.3-279)

పై నిదర్శనములు అన్నమయ్య-భక్తిని భావముగను మోక్ష సాధనముగను భావించినట్లు కనబడుచున్నది. కాని రసము లన్నింటను భక్తి కలిసి యుండునను భావమే అన్నమయ్యది.

"నానాజంతువు లందు నవభక్తి గలిగితే" (అ 3-479)

అని-నవవిధ భక్తి మార్గములను అన్నమయ్య సూచించెను. వైష్ణవమున శాంత, దాస్య. సఖ్య వాత్సల్య, మాధుర్యములు ముఖ్యములు.

రససంకరము :

రస సంకరమునగా అనేక రసముల కలయిక. విరుద్ధ రసములను ఒకచో కూర్చుట దోషమని ఆలంకారికులు చెప్పుదురు. అయినను సందర్భము ననుసరించి ఒక రసమును ప్రధానముగా వర్ణించిమిగిన రసములను తదంగములుగా వర్ణించుట దోషముగాదు.

శృంగారము-బీభత్సము

ఆలంకారికులు ఆయారసములకు కొన్ని పోషక రసములనియు మరికొన్ని విరోధి రసములనియు తెలిపిరి.

శృంగారమునకు కరుణ, రౌద్ర బీభత్స భయానక రసములు విరోధి రసములు. అద్భుత హాస్య వీరములు పోషకములు.

శృంగారమున బీభత్సమున కొక ఉదాహరణము:

బౌళి

ఇప్పుడును గల్ల నిజమేరు పడడిది మాకు

కొవ్వు పువ్వులు రాలె గొపరు పైననగా॥

కొంత నీనెన్నుదుటికమ్మ గస్తురు బొట్టు
వంతమున జెలుల నిటు భ్రమ ఇంచెనే
కంతు సమరము గెల్చి కడసారె బగదీర
ఇరత నెత్తురున బొట్టిడు కొనిన గతిని॥

వడటి నీపురముపై పచ్చి పగడపు దండ
బడిబడినే మమ్మునిటు భ్రమ ఇంచెనే
కదలేని చలిగాలి గలని లోపల గెల్చి
వెడ బేగుం జంధ్యములు వేసితివో యనగ॥

చెలియ నీమెయి బొడము చెమట ముత్తైపుసరము
వలుమారు మమ్మునిటు భ్రమయించెవో
వలచి శ్రీవేంకటేశ్వరు గూడి చంద్రుర్ని
బలిగొనుచు వెన్నెలలు పై గురిసి తనగా (28-18)

ఈ పదమున రత్యనంతర స్థితి యందలి నాయిక వర్ణితము. ఆమెను చూచి చెలులుమేల మాడుట యందు శృంగార బీభత్సములు రెండును కల్పించుచున్నవి. కొవ్వు పువ్వులు రాలుట,కంతుసమరము, చెమటలు, చంద్రుడు మున్నగునవి శృంగారమునకును, సమరము నెత్తురు, పేగులుమొదలగునవి బీభత్సమునకు సూచకములు. ఇట ప్రస్తుతార్థము ననుసరించి అంగి శృంగారము అంగము బీభత్సము.

అలంకారము :

కావ్యమున కవి తాను చెప్పునట్టి భావము పాఠకుల మనస్సునకు హత్తుకొనునట్లు చెప్పుటకై స్వీకరించిన చమత్కార పూర్ణరచనా విధానమునకు కావ్య శాస్త్రమున అలంకార యోజమని చెప్పుదురు.

విభావాను భావాదులు ఎంత స్పష్టముగా పాఠకుని మనసున ప్రతి బింబించనో అంత ఎక్కువగా తద్భావ భావనకవి తోడ్పడి రసాను భూతి కవకాశము కల్గించును. ఇదే దృష్టితో శాస్త్రకారులు రసమున కుత్కర్ష కలిగించు అలంకారములనుకావ్యోపయుక్తములుగ వివరించిరి అందుకు భిన్నమైన అలంకారములను చమత్కార మాత్రముగ పేర్కొనిరి.

తెలుగు సాహిత్యమున అన్నమయ్య కాలమునకు నాచనసోమ నాదుల మార్గము అనుకరణీయమై వెలసినందున నాటి కావ్యములలో అలంకారములు, జాతీయమైన పలుకుబళ్లు మృదు మధురమైన శైలీ పరిపాకము వంటివి హెచ్చుగా కనిపించుచున్నవి. ఇదే పద్ధతి నను సరించిన అన్నమయ్య కవితలో గూడ రసోత్కర్ష కుపకరించు అలం కార విధానముతో పాటు కేవల చమత్కృతికే తోడ్పడిన అలంకార ములు చోటు చేసికొన్నవి.

భావ విశదీకరణకు కవులు ప్రధానముగ స్వీకరించు అలంకార ములు సామ్యమూలకములైన ఉపమ, ఉత్ప్రేక్ష రూపకాదులు. ఉప మాది అర్థాలంకారములును యమకాది శబ్దాలంకారములు కవితా సౌందర్యము నినుమడింప జేయును. ఉక్తి చాతురి, భావ దీప్తినిడెలు పునవి అర్థాలంకారములు. భావమాధుర్యమునకు నాద సౌందర్యము తోడ్పడ కవితాశోభనుకలిగించునవి శబ్దాలంకారములు. అన్నమయ్య వాఙ్మయము నందలి అలంకారములు ప్రత్యేకమైన సిద్ధాంత వ్యాస రూపమున నున్నవి మచ్చునకు కొన్ని-

ఉపమ :-

అలంకారములలో నత్యంత ప్రధానమైనది, ప్రాచీనమైనది ఉపమ, ఇది సకలాలంకారములకు బీజ ప్రాయము. "ఊహగలవారికి ఉపములు దోచును" (18-168) అని అన్నమయ్య భావన.

ఒకటి బోలిచిన వేరొకటి మరి తోచేని
సకలము బోలిచేము సతి సింగారములు

కలువలు జకోరాలు గండుమీలు దామరులు
చలిముత్తెపు జిప్పలు సతి కన్నులు
అలులు నీలపు మణులంధకారము మేఘము
నలుపుల రాశివో నలినాక్షి తురుము

జక్కనలు నిమ్మపండ్లు సరి బూగుత్తులు గొండ
లెక్కువ మరు మిద్దెలు యింతి చన్నులు
చుక్కలు సురపొన్నలు సూది వజ్రాలు గోళ్లు
అక్కర యేనుగ తొండాలరంట్లే తొడలు

సోగతీగెలు తూండ్లు సుదతి బాహుపు విపె
చేగ చిగురు లత్తుక చెలి పాదాలు
యీగతి శ్రీ వేంకటేశ యింతి నీ పురము మీద
బాగుగ నమరి పైడి పతిమ బోలినది (13-287)

అన్నమయ్య నాయికను పైడి పత్రిమ్మతో బోల్చెను. అంతటితో తనివిదీరక కలువలు, చకోరాలు, గండుమీలు, తామరలు, ముత్తెపు చిప్పలు, అలులు, నీలపుమణులు, అంధకారము, మేఘము, నలుపుల రాశి, జక్కవలు, నిమ్మపండ్లు పూగుత్తులు, కొండలు, మరుమిద్దెలు, చుక్కలు, సురపొన్నలు, వాడియైనవజ్రములు ఏనుగ తొండములు, అరంట్లు, సోగతీగెలుచిగురులను ప్రసిద్ధమైన ఉపమల నన్నింటిని రాశిపోసి సతి సింగారములు సర్వోపమల బోలియున్నవలెను.

ఈ చమత్కారము కాళిదాసును తలపించును కుమార సంభవమున పార్వతీదేవి సౌందర్య వర్ణన యందు-

"సర్వోపమా ద్రివ్య సముచ్చయేన
యథా ప్రదేశం వినివేశి తేన
సానిర్మితా విశ్వ సృజా ప్రయత్నాత్
ఏకస్థ సౌందర్య దిదృక్ష యేవ" (1-49)

బ్రహ్మ సౌందర్య సర్వస్వము నొక్కచోట చూడదలచి ఏచోటున నుంచవలసిన ఉపమా ద్రవ్యము నా చోట నుంచి ప్రయత్న పూర్వకముగా పార్వతిని సృజించినట్లు వర్ణించెను.

అన్నమయ్య కూడ ఏచోట నుంచ వలసిన ఉపమా సామగ్రి నాచోట నుంచి ప్రయత్న పూర్వకముగా నాయికను సృజించెను. రమ్యమైన ఔపమ్యము.

ప్రతీపము :-

ఉదయ చందురు జూచి వువిద నిమోమనుచు
అదన రాపై తి వని యలిగి యవ్వలి మోమాయ విభుడు
యెదిటి మేఘము జూచి యిదియె నితురుమనుచు
కొదలుచును తలవంచి కొసరె నిన్ను

చిలుక వలుకులు నీడు వలుకులని యిందాక
యెలయించి తనిగొటగి యెడసి వీనులు మూసుకొనియుండెను
తళుకునను మెరుప నంతట నీదు చూపులని
తెలియని భ్రమల దోమ తెరలోని కేగె

కోవిలల రొదలు విని కొమ్మ నీ యెలుగనుచు
భావజుచే బరచితని వదరి నిను వేవేలు మాటలాడె (15-80)

ఇట ఉపమానములైన ఉదయ చంద్రుడు, మేఘము, చిలుక

పలుకులు, కోవిలల రొదలు ఉపమేయములగను, ఉపమేయములైన కాంతముఖము, తురుము, పలుకులు, ఎలుకులు ఉపమానములుగ మార్చి చెప్పుటచే ప్రతీపము. స్మృతి, భ్రాంతి మదలంకారములు గూడ గలవు.

రూపకము :-

అంగన ముఖమనేటి అంబుజాకరము పొంత
ముంగిట జూపుల లేళ్లు మోహరించగా (30-195)

ఇచ్చట కాంతముఖము అంబుజాకరముగ తాద్రూప్య రంజనము కలిగినదిగాన రూపకము.

ఉల్లేఖము :

తనలోనె తలపోసి తప్పక చూచే వేళ
వనితను దేవగన్య యన వచ్చును
వనివి నిన్ను దలచి పాటలు పాడే వేళ
అనుగు గంధర్వకాంత యనవచ్చును

చలపట్టి విరహన జలకేళి సేయు వేళ
అలివేణి నాగకన్య యన వచ్చును
చలువకు జంద్రకాంత శిలపై బొరలు వేళ
అలరిన చంద్రకన్య యన వచ్చును.

శ్రీ వేంకటేశ నీవు చెలియ గూడిన వేళ
ఆవటించి నిజలక్ష్మి యన వచ్చును
దోవల నీ సొమ్ములలో పురమున మోచు వేళ
దేవి యలమేలు మంగ దిష్టమన వచ్చును (15-56)

దేవి అలిమేలు మంగ దేవకన్య, గంధర్వకాంత, నాగకన్య, చంద్రకన్య, నిజలక్ష్మి యని అనేక విధములుగా ఉల్లేఖింపబడినది.

భ్రాంతిమదము :

నిండు సిమ్మై సొమ్ముల సిగ్గు మాణికములలో
అండ దన నీడ చెలియన్నిటా జూచి
కొండుక పదారు వేలు గోపాంగనలు నీమై
నుండ వారని తలచి వొగిదలవంచెను (15-74)

నాయిక భ్రాంతిచేనాయకుని యాభరణములలో ప్రతిబింబించు తన బింబమును జూచి పదారు వేల గోపాంగనలుగా భావించుటచే నిట భ్రాంతిమదలంకారము.

ఉత్ప్రేక్ష :

జగదేక పతి మేన జల్లిన కర్పూర దూళి
జిగిగొని నలువంక జిందగాను
మొగి జంద్రముఖి నురమున నిలిపె గనుక
పొగరు వెన్నెల దిగిబోసి నట్లుండె (పీఠిక పుట 32)

ఇట స్వామి వారి అభిషేక వర్ణనలో ఉత్ప్రేక్ష రూపకముల సాంకర్యము మనోహరముగా నిర్వహింపబడినది. స్వామి నల్లనయ్యే కర్పూరపు ధూళి నలువంకల చిందినను చంద్రముఖి ఉరముననుండుట హేతువుగా వెన్నెలదిగిబోసి నట్లుండెనని చమత్కారము

విషమము :-

నిక్కముగ ననలమున నీరు జనియించెనను
టిక్కడనె పొడగంటి మిదియు గదవె

పొక్కుచును విరహాగ్ని బొరలగా జెలిమేన
జక్క బైపై బొడమె జవ్వాది చెమట (4-77)

అనలమున నీరు జనియించుటకాస్కారము లేదు. కారణమునకు విరుద్ధమైన కార్యముత్పన్నమైన విషమాలంకారము. కారణమున కనురూపమైన కార్యము జరుగుట లోక ధర్మము. అట్లుగాక కార్య కరణములకు విరుద్ధ సంబంధమిటసూచితము. విరహిణి యగునాయిక చెలులు శైత్యోపచారములు చేయుటలో జవ్వాది అద్దిరి, అగ్ని నుండి నీరు పుట్టుట విరుద్ధ ధర్మము కనుక విషమాలంకారము.

వ్యాజస్తుతి :

సామాన్యమా పూర్వ-సంగ్రహంబగు ఫలము
నేమమున బెనగొనియె-వేడు నీవనక

ఉండనీయక జీవ-నోపాయమున మమ్ము
కొండలను గొబల తతి-గొని త్రివ్పఫలము
కొండలను నెలకొన్న-కోనేటి పతి వనగ
నుండవలసెను నీకు-నోపలేననక (1-200)

ఇట స్వామిని నిందించినట్లున్నను నిజముగా స్తుతిలోనే పర్య వసించుచున్నది గాన వ్యాజస్తుతి.

విశేషోక్తి :

ఘనుండవు నీవు చంద్రకావి గట్టుకుండగాను
వనజాక్షి యయ్యు నిన్నె వడిం జూచెను
మును సంపెంగ విరులు ముడుచుక నీవురాగా
వనతలి వేడి యయ్యు హడికె మాటాడెను

సరసుండ నీవు సింహాసనముపై నుండగాను
కరి గమన యయ్యు నీదగ్గర వచ్చెను
కామించి నీవు నెమలిగతి రతినాటలాడ
పాము వంటి యూరుగల వడంతిగూడె (3-221)

జాతి వైరముగల సింహము-ఏనుగు, నెమలి-పాము ఒకచోట నున్నను విరోధము లేనట్లు వర్ణితమగుటచే నిట విశేషోక్తి

నిరుక్తి :

జలజ బంధుడతడు జలజాక్షి వదనపు
జలజ బాంధవు డవు సరస నీవు
అలరి నాకాశమందె యతనికి విహరించు
గలికి నడిమి యాకస మిదె నీకు (15-41)

జలజాక్షి వదన జలజ బాంధవుడైన శ్రీ వేంకటేశునికి జలజ బాంధవుడను సమాఖ్య సంప్రాప్తించినది. పద్మముల మిత్రుడు జలజ బంధుడని ప్రసిద్ధియుండగా, జలజ బాంధవ శబ్దమునకు మరియొక వ్యుత్పత్తి చెప్పి అన్యార్థము కల్పింపబడినది గాన నిరుక్తి.

శబ్దాలంకారములు

అంత్యాను ప్రాసము :

చాలదా బ్రహ్మమిది సంకీర్తనం మీకు
జాలెల్ల నడగించు సంకీర్తనం
సంతోషకరమైన సంకీర్తనం
సంతాప మణగించు సంకీర్తనం
జంతువుల రక్షించు సంకీర్తనం
సంతతము దలచు డీ సంకీర్తనం

సామజము గాంచినది సంకీర్తనం
సామమున కెక్కుడీ సంకీర్తనం

సామీప్య మిందరికి సంకీర్తనం
సామాన్యమా విష్ణు సంకీర్తనం
జము బారి విడిపించు సంకీర్తనం
సమబుద్ధి వొదమించు సంకీర్తనం

జమళి సౌఖ్యము లిచ్చు సంకీర్తనం
శమదమాదుల జేయు సంకీర్తనం
జలజాసనుని నోరి సంకీర్తనం
చలిగొండ మత దలచు సంకీర్తనం

చలువ గడు నాలుకకు సంకీర్తనం
చలపట్టి తలచుడీ సంకీర్తనం
సరవి సంపద లిచ్చు సంకీర్తనం
సరిలేని దిదియపో సంకీర్తనం

సరుస వేంకట విభుని సంకీర్తనం
సరుగ నను దలచుడీ సంకీర్తనం (1-343)

పదాంతమున గాని పాదాంతమున గాని అక్షర సామ్యముండు నట్లు చెప్పుట అంత్యానుప్రాసము- ఇట అయిదు చరణములలో పాదాంతమున "సంకీర్తనం" అను అక్షరములు గలుగుటచే నిది అంత్యాను ప్రాసము.

లాటాను ప్రాసము :

పాల చవి యితడెఱుగు పాల బవళించ గో

పాలుడని నేమితని భజియించగా
పాలువడి తల్లి చను బాలు సహితంబునే- (1-293)

పాల శబ్దమునకు పునరుక్తము వచ్చినవి కమక లాటాను ప్రాసము. రెండు మూడు పాదములలో "పాలు" శబ్దమునకు అర్థ భేదము, అవృత్తి కలిగినది,

ఛేకాను ప్రాసము-వృత్త్యను ప్రాసము :-

రామ నిను బాసి నీ రామ నే జూడగ నా
రామమున నిను బాడె రామరామ యనుచు
ఆమెలుత సీతయని యపుడు నే దెలిసి
నీ ముద్రపుంగరము నే నిచ్చితిని

కమలాప్త కులుడ నీ కమలాక్షి నీ పాద
కమలములు దలపోసి కమలారి దూరె
నెమకి యీ లేమనె నీ దేవి యని తెలిసి
అమరంగ నీ సేమ మటు విన్న వించితి

దశరథాత్మజ నీవు దశ శిరుని జంపి యీ
దశనున్న చెలిగావు దశదిశలు బొగడ
రసికుడ శ్రీ వేంకట రఘు వీరుడ నీవు
శశిముఖి జేకొంటివి చక్కనాయబనులు (26-229)

ఇందు "రామమున నినుబాడె రామరామ యనుచు" అను పాదమున "రామరామ" అనుచోట ఛేకాను ప్రాసము. మొదటి చర ణమున రామ శబ్దము పునరావృత్తము, రెండవ చరణమున "కను" శబ్దము, మూడవ చరణమున "దశ" అను శబ్దము పునరా వృత్తియై వృత్త్యను ప్రాసము అలరారు చున్నది.

వర్ణనా వైచిత్రి :-

వర్ణనా నిపుణత్యము కవియొక్క సామర్థ్యమును వ్యక్తము చేయును. అన్నమయ్య వర్ణనా నిపుణత్వము ప్రతిపదము నందును కాననగును.

కంటి మిదివో నేము కన్నుల వండుగ గాను
జంటల గొలుపై నీవు చనవియ్య గాను
హేమంత కాలము నేడు యిటు నీ తిరుమేన
అనుకొని జనియించి నట్లుండెను

భూమిగల కప్పురము పొడిసేసి నిలువెల్ల
నేమముతో నిందరును నీకు జాతగాను
వానా కాలము నీలవర్ణముతో దురుమేన
సోనయై కురిసినట్టు చూపట్టెను

సేనగా దట్టపుణుగు చిత్తడిగా సర్వాంగాల
పూని యిందరును నీకు బూయగాను
వసంత కాలము తానె వచ్చి నీ తిరుమేన
యెసగినట్టు శ్రీవేంకటేశ తోచెను
వెస నలమేల్మంగతో వింతసొమ్ము నీవు రాన
పొసగించందరు నిన్నందరు బొగడగాను (29-142)

ఈ సంకీర్తనమున కవియొక్క ఊహలలో ఋతు వర్ణనము కూడ మిళితమై నాయకుని హేమంత, వర్ష, వసంత కాలమునందలి మూర్తిగా వర్ణింప జేసినది. అన్నమయ్య ఋతువర్ణనలు రెండు విధములుగా జేసినట్లు అతని సంకీర్తనముల వలన స్పష్టమగుచున్నది

మూడు ఋతువులను నాయకుల శృంగారమునకు సమన్వయించి వర్ణించుట రెండవది.

రెండవది :

కాలము లారును గలిగె నీకు నిదె
బాలకి యందే పైపై నీకు

సతి కొవ్వు విరులు జల జల రాలిన
లతల వసంత కాలము నీకు
కతగాదన మై కాకలు చూపిన
అతి వేసవి కాలమప్పుడే నీకు

కౌగిట చెమటల తడు నిను దడిపిన
కాగల తొలకరి కాలమది
వీగని చూపుల వెన్నెల చల్లిన
రాగిన మతికి శరత్కాలంబు

లంచపు బులకల లలన నీరతుల
కంచపు హేమంత కాలమది
యెంచగ శ్రీ వేంకటేశ వలపు సతి
వంచ శిశిర కాల వైభవ మాయా (26-88)

భావనా ప్రౌఢిమ :

అన్నమయ్య పద వాఙ్మయమున భావనా ప్రౌఢిమతో భాసిల్లు పదము లెన్నియో గలవు. ప్రబంధ కవులకు సయితము ఈ భావనా ప్రౌఢిమ మూలమని విజ్ఞుల అభిప్రాయము.

చెలులాల యీ భావము చెప్పగ నలవిగాదు
వలపుల పంట వండి వలసినట్లున్నది

వనిత చెక్కు చేతితో వక్రాలకమ్మ వొరయ

ఎనసి చింతించే భావ మెట్లున్నది
ఘనతాప సూర్యుడును కమల బాణమును
తనపై దండెత్తి యేకాంత మాడినట్టున్నది

పమ్మిన నిట్టూర్పులు పళ్లెపు మోవి నొరయ
యిమ్ముల గందిన భావ మెట్లున్నది
చిమ్మిరేగి చల్లగాలిచి చిగురుటడిదమును
కొమ్మను సాదించ పొత్తు గూడి నట్టున్నది

దిట్ట శ్రీ వేంకటేశు రతివేళ కాంతకు
యిట్టె బొమ్మలపై గురులెట్టున్నది
తొట్టి మరువిండ్లును తుమ్మెదల యీకెతోడి
చుట్టరి కానకు వచ్చి జోడైనట్టున్నది (13-417)

ఇట వలపుల వండి వలసినట్లున్నదట. ఈ సంకీర్తన మందలి పల్లవిలో పదములోని భావము చెప్పగ నలవిగాదని కవియే సూచించుట రెండు చరణములందును రెండవ పాదమున భావమెట్టున్నది! అన్న ప్రశ్న తరువాత సమాధానము. ఇది కవి యొక్క భావనా ప్రౌఢిమ కొక నిదర్శనము.

అన్నమయ్య భావ సౌందర్యమునకు మరియొక మచ్చుతునక-

ఏరు పరచగ రావు యెవ్వరి సొమ్ములో యివి
చేరి నిన్ను నడిగేము చెప్పవయ్య తగవు

అలులు నరచంద్రుడు నతనును విండ్లును
కలువలు సంపెంగయు గమ్మజిగురు
పలుచని యద్దములు పచ్చి పోకయు శ్రీలు
చెలియ సింగారాలో చిత్తజుని పొజులో

తిన్ననిసంకున్కను మంచి తీగెలును దాషురులు
చిన్ని జక్కవపిల్లలు సింహమును
యెన్నరాని చిమి తరి ఇసుక దిబ్బలును
కన్నె సింగారాలో ఇవి కాముని బలములో

అనటి కంబములును అమ్ముల పొదులును
మినుకు గూర్మములు మించు వజ్రాలు
యెనసితివి శ్రీ వేంకటేశ యల మేల్మంగను
వనిత సింగారాలో వలరాజు మూకలో (30-564)

ఇట నాయిక ప్రత్యంగ సౌందర్య వర్ణనమును కాముని బల ముతో మేళవించి భావ గ్రహణమును పాఠకుని ఊహకే వదలుట యొక విచిత్రము. పాద కేశాది వర్ణనమున ఏ సామ్యము దెని కమరున్ యను భావన రసజ్ఞులైన పాఠకులు గ్రహింతురని కవి భావన.

నుతులు :

నిత్యానంద ధరణీ ధర ధరారమణ
కాత్యాయనీ స్తోత్రి కామ కమలాక్ష (1-25)

వందే వాసుదేవం
బృందారకాధీశ వందిత పదాబ్జం (1-53)

నమో నారాయణాయ
నారాయణాయ సగుణ బ్రహ్మణే సర్వ
పారాయణాయ శోభన మూర్తయే నమో (1-269)

నందనందన వేణునాద వినోదను-
కుంద కుంద దంతహాస గోవర్ధనధరా (1-312)

త్వమేవ శరణం త్వమేవ శరణం
కమలోదర శ్రీజగన్నాథా (1-323)

పరమ పురుష హరి పరమ పరాత్పర
పరరిపు భంజన పరిపూర్ణ నమో (2-453)

నవనీత చోర నమో నమో
నవ మహిమార్ణవ నమో నమో (3-24)

నమో నమో దశరథ నందన రామ
కమనియ్య యాగ భాగకర్త కామా (10-144)

మాధవ కేశవ మధు సూదన విష్ణు
శ్రీధరా పదనభం (?) చింతయామి యూయం (మోవయః)
(11-35)

నమో నమో కేశవ నమో నారాయణ
నమో నమో మాధవ నమా గోవింద
నమో నమో విష్ణు నమో మధుసూదన
నమో త్రివిక్రమ నమో వామనా

నమో నమో శ్రీధర నమో హృషీకేశ
నమో పద్మ నాభ నమో దమోదర
నమో సంకర్షణ నమో వాసుదేవ
నమో ప్రద్యుమ్మతే నమో యనిరుద్ధా

నమో పురుషోత్తమ నమో యధోక్షజ
నమో నారసింహ నమోస్తు యుచ్యుత
నమో జనార్థన నమోస్తు ఉపేంద్ర
నమో శ్రీవేంకటేశ నమో శ్రీ కృష్ణా

(11-130)

4.1.1.41. భాషా వైచిత్రి :

అన్నమయ్య సకల భాషలను ప్రతిలేని నానా ప్రబంధములు చేసిన తొలి వాగ్గేయ కారుడు. చినతిరుమలయ్య సకల భాషలనుఅని పేర్కొననే గాని ఆభాషలేవియను విషయ వివరణము మాత్రముచేయ లేదు. అన్నమయ్యకు సకల శాస్త్ర జ్ఞానముతో పాటు భాషపై గూఢ సముచితాధికారము గలదనుటకు నిదర్శనము అతని పదములు. వాగ్గేయకారుడైనందున సంగీత సాహిత్యము లితని కవితలోని ప్రధా నాంశములు. సంగీతమునకు స్వరము, సాహిత్యమునకు భావము. ప్రాణములు. ఈరెండింటి సముదాయమే భక్తిరసములు జాలువారు అన్నమయ్య సంకీర్తనములు.

అన్నమయ్య సాహిత్యమున ప్రపంచింప బడిన ప్రధాన విష యము. వేంకటేశ్వర భక్తి. అంచచంచల నందున తన సంకీర్తన ములను వేంకటేశ్వరుని భజించు నిమిత్తముగనె వినియోగించెను ప్రజా పమూన్యమునకు సుభోధకమైన శిష్టవ్యావహారికభాషను సరళసంస్కృత పాదజాలమును ఎన్నుకొనెను. పండితులెకాక పామరులునై తమాలకించ్చి ఆనందించ దగిన సంకీర్తనములు అన్నమయ్య పదములుసంకీర్తన లక్షణము నందు పద ముల భాషా నియమమును గూర్చి యిట్లున్నది.

పదము సంస్కృతమున బ్రాకృతమున దేశ
భాషనైన బొనగ బలుక వలయు
బ్రాసములును యతులు బద్యభంగిన చెల్లు
ననిరి భరత దత్తిలాదిమునులు 27

అన్నమయ్య సంకీర్తనలోని భాషా పరిశీలమునకు మునుపు అతడు ఏయే భాషలలో రచనలు సాగించెనను వంశ తెలియదగినది. గీర్వాణాంధ్ర భాషల యందు అన్నమయ్య కోవిదుడగుటచే నీ రెండు భాషలలోను సంకీర్తనములను రచించెను. సంకీర్తనలక్షణముద్విపద రామాయణము - వేంకటాద్రి మహత్యము లనునవి ఇతని సంస్కృత రచనలు. శృంగార మంజరి 12 శతకములు-సంకీర్తనములాంధ్రములు

అన్నమయ్య సంకీర్తనములను భాషాపరముగా మూడు విధములుగా విభజింపవచ్చును.

1. సంస్కృత సంకీర్తనములు. ఇవి సుమారు వందకు పైగా కానవగు చున్నవి.

2 మణి ప్రవాళము

మణి అనగా ముత్యము. ప్రవాళమనగా పగడము ఈ రెండు రకములైన రత్నములతో గలిసి యున్న అభరణము వలె సంస్కృతముతో గాని, తమిళముతో గాని, తెలుగులో గాని యే రెండు భాషలలో నైనను కలిసిన సాహిత్యము గలది మణి ప్రవాళము.

అనేక విధములైన రచనలలో మణి ప్రవాళ మనునది ఒక విధమగు రచన. ఇందుగల సాహిత్యము కవి యొక్క బహు భాషా పాండిత్యమును వ్యక్తము చేయును. ఇట్టి మణి ప్రవాళ సంకీర్తనములలోని సాహిత్యము రెండు మూడు భాషలలోని పదములతో గూడి ఛందశ్శాస్త్రమునకు గాని వ్యాకరణ శాస్త్రమునకుగాని విరుద్ధములేక యుండును ప్రతి వాక్యమున కవి సంపూర్ణమైన అభిప్రాయమును స్పష్టము చేయగలడు.

అన్నమయ్య వాఙ్మయమున తెలుగు సంస్కృతము కలినపి సంకీర్తనలు మచ్చునకు కొన్ని —

ఇదివో సుజ్ఞానము "సూత్రేమణి గణాయిన" గాన
మది నితరమే లేదు మాయల "యథ్భావంతద్భవతి"
యెదుట గను యీజగము యిది నీవనవెలతును
అది విపరీత జ్ఞానము "యదృష్టం తన్నష్టముగాన"
నిండిన ఈజీవులు నీ వేయన వెలతును
దండనే బద్ధులు వీరు "ద్వాసువర్ణ" వున్నది గాన
మెండగు యీజీవులను మీరు గారన వెలతును
వుండెడి వీరలుని నిత్యులు వొగి "నహమాదిశ్చ
మధ్యము" గాన 2-121

తటుకున శ్రీహరి తన్నునే కొలిచిన
వటు గతితో మోక్షపదము సులభమనె
ఘటన "మాముపేత్యతు కౌంతేయ మహిని
నటన బునర్జన్మ నవిద్యతే
అన్నిటా శ్రీ వేంకటేశ్వరు నేపే
పన్ని నగతి నిహపర సాధనమీదే

10-77

ఉందు పడి సురలు నీ తిరుమేన బొడమగ
యుందరు నీపే యవుటేమి యరుదు
యెందును శ్రీవేంకటేశ "యేకోనారాయణ"
యిందులో శృతి చాటినిదివో నీరూపము

11-61

తెలుగు - తమిళ పదములు కలిసిన సంకీర్తనలు మచ్చునకు కొన్ని —

వివిధ పుష్పములతో వేద ఘోషములతో
అవల "దిరువాముడియు" నంగనలయాటతో
30-209

వేకున "దిరువళచ్చి" విష్ణునికి జేయరో
3-298

లెంకినే "వొడయవరై" తిరుమంత్రిద్వయాన
వంక మెల్ల బోగడిగె భాష్యకారులు
1-162

తిరువారాధ నవెళ తిరువంది కాప్పువేళ
అరిదియప్పాలు నన్నాలారగించునీవేళ
30-119

కలదు తిరుమంత్రము కలదిహము బరము
9-242

దేవుని లాంఛన మిదె తిరుమణి చూచు కోరో
10-245

పెట్టినది నుదుటను పెరుమాళ్ల లాంఛనము
70-132

చదివేరు వెష్ణువులు సారె దిరువాముడిదె
8-195

వరుసతో విణ్ణాంపజి వారు తాళము లొత్తుచు
24-281

తెలుగు - కన్నడము కలిసిన సంకీర్తనలు —

బెళకే పొద్దూ ప్రేమ బెనగ గరాచా
24-280

బెళక సేనా సంది భేదమున్నదా
22-363

పమ్మతించి అప్పడియ్య జాల వలెగా
22-227

ఒక మహావిషయమును గ్రంథస్థము చేయునపుడు ఆ విషయమును సుప్రసన్నముగా నావిష్కరించుటకు ఏయే పదములు అవశ్యకమో ఆయా పదములు అన్యోన్యమైనితో సంఘటిత మైనపుడు అది శయ్యా సౌభాగ్యమనిపించుకొనును. పదముల అన్యోన్యమైత్రి శయ్య అని చెప్పుటలోని ఔచిత్యము ఇది. శబ్దముల కూర్పులోని అందమే శైలి శిల్పము. ఇట అన్నమాచార్యుని శయ్యా సౌభాగ్యము మఱి ప్రవాళ శైలిలో సువ్యక్తమగుచున్నది.

3. మిగిలిన వన్నియు తెలుగు భాషయందున్న సంకీర్తనములు ఇవి వాగ్గేయకారుని భాషాపై దుష్యముసుస్పష్టము చేయును.

పై పరిశీలనము వలన అన్నమయ్య రచనలు అధిక భాగము తెలుగు నందే యున్నవను విషయము తేలినది. మరియు వాని యందలి తెలుగు శిష్టవ్యవహారిక భాషయేయను ప్రత్యేకాంశమిటనెన్న దగినది.

అన్నమయ్య భాషా పై చిత్రిని పరిశీలించుటకు ముందు అభిప్రాయమును తెలిసికొనుట సమంజసము. శ్రీగౌరి పెద్ది రామసుబ్బశర్మ గారి అభిప్రాయము-''ఇందలి భాష యంతయు గ్రాంథిక వ్యవహారిక పదములతో సంకీర్ణము. వ్యావహారిక పదము లన్నియు గ్రాంథిక సన్నిహిత రూపములలో అరసున్నలు, బండిఱాలను విడువక వ్రాత కెక్కినవి. ఇది భాషా శాస్త్రము Phylologyలో వ్యాకరణ శాస్త్రములో సాధన చేయు వారికి తంగేటి జున్ను. గ్రంథముల కెక్కుయోగ్యత కోల్పోయితిమే అని వెనుక కొదిగి కుంగుచున్న వ్యవహారికపదములకు జళుకుదిర్చి వాటికి తన పద వాఙ్మయమున వలసినంత విడిది యిచ్చి అర్థ సౌలభ్యముతో పాటు కావ్య భావనా సౌరభము గూడ గల్గించిన వ్యావహారికముల యందెంతో చొరవ వానిని కలిపి ప్రయోగించుటలో

ఏంతో తేగువ నలుగు రావధమున మెరసు లేక నడిచి తన్నానుసరించు నట్లు చేయుటలో పెద్ద చట్టరితనము కావలెను. ఈ అన్ని చక్కటులు మన అన్నమయ్య తీరు మహాకవులకు బాటగాఏర్పడి ఈతని తర్వాతీ పదవాఙ్మయ పద్యవాఙ్మయములు చౌకళించిదవుడు దీసినవి.

అన్నమయ్య కాలమునాడు గ్రాంధిక భాషకు సన్నిహితమై వ్యాకరణ లక్షణములకు దూరము కాని వ్యవహార భాషయే గ్రంధముల కెక్కట కర్తవ్యముగా కనబడినది. అందువలనే వ్యావహారిక పదము లందు సైతము అరసున్నలు శకటరేపలు భద్రముగ నిల్చినవి. వ్యాకరణము మిశ్వామిత్ర సృష్టి అని అన్నమయ్య దృష్టి ఇంత చెల్లు బడి గల తెగుపరి తెలుగు కవులలో ఇంకొకడు లేడు.

లోకమున భక్తి ప్రచారమునరించుటకై కీర్తనలు రచింపబూని యున్నందున అవి సామాన్యుల కనువైన భాషలో నుండవలయునని అన్నమయ్య ఆలోచించి నందుననే అవి యిట్లు సులభతరమగు శిష్ట వ్యవహారము సూతగా గొని యావిర్భవింపెనవి. భజన సంప్రదాయ సంకీర్తనలు, ఉత్సవసంప్రదాయ సంకీర్తనలు, జానపదగేయ ఫణి తిని రచించిన మరికొన్ని పదములు ఈయెడ చక్కని తార్కాణములు

వరలబ్ద కవితా మాధురి, తాత తండ్రుల సంప్రదాయ వర్తనము మొదలగు సంస్కార బలము వలన పెరిగిన అన్నమయ్య చిన్ననా టనే వైరాగ్యవంతుడై ఆధ్యాత్మికానుభూతికి లోనై రచనా వ్యాసంగ మున కుపక్రమించెను. ఆకాలమున ప్రభువులు సాహిత్య ప్రియులగు టచే తెలుగు భాష ప్రజలలో విస్తరిల్లి యుండినది. అన్నమాచార్యుడు తన పూర్వుడైన జయదేవుని ప్రస్తుతించి నందున అతని సాహిత్యము, కృష్ణమాచార్యుని భక్తి సాహిత్యమును కూలంకషముగా నాస్వాదించి వందుననే ఇతని రచనలలో శిష్ట వ్యావహారికముతో బాటు, సరళ సుందరమైన భషయు కానవగును.

అచ్చు తెనుగు పదములను సముచిత రీతిని ప్రయోగించి ఆ భాషపై తనకు గల ఆసక్తిని అధికారమును సముచిత రీతిని నిరూపించెను. దీని కొక నిదర్శనము

శిఱుత నవ్వుల వాడు శిన్నెకా వీడు
వెఱత వెఱగడు సూడవే సిన్నెకా
పొలసు మేనివాడు బోరవీపువాడు
సెలసు మోరవాడు సిన్నెకా
గొలసుల పంకల కోరలతో బూమి
వెలసినాడు సూడవే సిన్నెకా
మేటి కుఱచ వాడు మెడమీది గొడ్డలి
సీటకాల వాడు సిన్నెకా
ఆటదాని బాసి అడవిలో రాకాశి
వేటాలాడీ జూడవే సిన్నెకా
బింకపు మోతల పిల్లగోవి వాడు
సింక సూపుల వాడు సిన్నెకా
కొంకక కలికియై కొనరి కూడెనను
వెంకటేశుడు సూడవే సిన్నెకా (12-182)

సంస్కృతాంధ్రములు ఆయన శిష్ట వ్యావహారిక పరిధిలోనిదైనందున ఆయన రచనలలోని భాష తెలుగు నుడికారమున కాశ్రయమై వఱలినవి.

జగతి గల బెల్లు బల్లె
నగినగి భాషించు నట్టి నానుడి పలుకుల్
తగదన రహిచెడు బువ్వుల

సొగసుడుగం బిసికి కంపు చూచిన భంగిన్
వల్లవ నారీ మ్లేచ్ఛా
ద్యుల్లాస మనోజ్ఞ బంధు రోక్తులు చవియై
చెల్లును గ్రామ్యము లైనను
హల్లీసక ముఖ్య నాటకాధిక ఫణితిన్
సంకీర్తన లక్షణము 59-58

అన్నమాచార్యుల సంకీర్తన లక్షణము ననువదించిన వాగ్గేయ కారుడు. ఆయన పౌత్రుడు నయిన చిన తిరుమలాచార్యుడిట్లు వివరించెను.

ఈలక్షణముల కనుగుణముగా అన్నమాచార్యుని సంకీర్తనములలో ఎన్నియో నుడులు, నానుడులు. సామెతలు. జాతీయములు చోటుచేసి కొన్నవి.

తెలుగు అజంత భాష కావున నది శ్రావ్యము. దాని తత్త్వము నెరిగిన నాదబ్రహ్మ అన్నమయ్య. అయినను తెలుగు ఇతని మాతృభాష యగుట చేతను. ఆయన సంకీర్తన రచనమునకు ప్రాయికముగ తెలుగునే ఆశ్రయించెను.

అన్నమాచార్యుడు ప్రయోగించిన సంస్కృతము సులభము. సరళము. అందు అను ప్రాసాదులను గుప్పించి తన రచనలను మరింత శ్రావ్య తరముగా గావించెను

సకలం హేసఖి జానామి తత్
ప్రకట విలాసం పరమం దధనే
అలిక మృగమదమయ మషికలనే

జ్వలతాం హేసఖి జానామి
లలితం తవ వల్లవిత మనసిని—
శ్చలతర మేఘ శ్యామం ధధసే
చారు కపోల స్థల కారాంచితవి
నారాయణ మహినాయక శయనం
శ్రీరమణం తవ చిత్తే ధధసే
ఘన కుచ శైలాగ్రస్థిత విధుమణి
జననం హేసఖి జానామి
కనదురసా వేంకటగిరి పతే—
ర్వినుత భోగసుఖ విభవం ధధసే 12_22

ఓసఖీ ! నీ విలాసములన్నియు నెరింగితి నీలమేఘశ్యాముని నీహృదయమున ధరించితివి. అహృద్గత శైల్యము ఫాలభాగమునకు వ్యాపించి కస్తురి తిలకము మరింతగ శోభింప చేయుచున్నది, అహి నాయక శయనుని నీచిత్తమున ధరించుటచే నీవు చెక్కిట చేయిడి చింతించు చున్నావు గమని వేంకటపతితో కలిసిన నీవిలాస చిహ్నము లను గమనించిరి.

అత్యంత సరళములు శ్రావ్యములు నైన సంస్కృత సమాన ములతో గూడిన రచన, సంయుక్తాక్షరములు. ద్విత్వాక్షరములుఎక్కు వగా ఉపయోగించక శైలిని మధురముగా మలచుట మొదలగు విశేషము లెన్నియో అన్నమయ్య వాఙ్మయ సాగరమున గోచరించును.

ఈ యంశములను బట్టి చూచినచో అన్నమయ్య తన కందు బాటులో నున్న భక్తి సాహిత్యమును చదివి. పరిసరముల నుండి సేక రించిన భాషాజ్ఞానమును చక్కగా వినియోగించి నట్లు తెలియును.

ఆభాషా పరిజ్ఞాన పరిధి నుండి భావ వ్యక్తీకరణమునకెంతవరకు సము చితమో అంతవరకే గ్రహించినట్లున్నది. ఇది అన్నమయ్య భావ పరిజ్ఞానమున కొక నిదర్శనము. ఈ వాగ్గేయ కారుడు ప్రయోగించిన భాషావిశేషములు—

1. నిఘంటువుల కెక్కని పదములు.

ఏటికి 12-2

ఈ వాఙ్మయము నందు తప్ప తక్కిన స్థలముల యందెచ్చటను ఈపదము సార్థానుసారముగా నగపడదు. ఇది ఏమిటి శబ్ద వికారము గనుక మధ్యనున్న మకారము లోపించినప్పుడు తత్స్థానమున అర్థాను స్వారముండుట న్యాయమే. ఈపద్ధతి ఈవాఙ్మయమునందంతటను గానవచ్చుచున్నది. ఇది "ఏంటిదబ్బా" ఇత్యాది వ్యవహారము నందు గూడ గుర్తింపవచ్చును.

బాయట - బాయిట : (12-3)

బహిశ్శబ్ద భవము బయలు కాగా, బహ్యశబ్ద భవము బాయట - బాయిట కావచ్చును. ఈరెండు రూపములు ఈవాఙ్మయమున తరచుగా నగపడు చుండును. వీని సంగ్రహ ఔపవిభక్తిక రూపమే బయట- బయటికి, బైటికి ఇత్యాదులు కావచ్చు.

బాలులు - బాలులాల : (12-230)

అదన్త దీర్ఘ పూర్వ లోపధముల పై విభక్తి లకారమునకు రేఫము లేకుండ ప్రయోగించుట ఈవాఙ్మయమున విరివిగా గన్పట్టు చున్నది

చింక— (12-112)

జింకకు మారు రూపంగానో మూలరూపంగానో ఈ వాఙ్మయ మున నిది పలుతావుల గలదు.

చదురాలు— (12-71)

చతురు రాలునకు తద్భవముగా తోచుచున్నది.

అయిరాటి— 12-139

ఇది 'అయిరేని' అని మన ఇతర తెనుగు వాఙ్మయము నందు గలదు. అరివేటి కుండలు అని లోక వ్యవహారమీనాడును కనవ్పట్టు చున్నది. కాని అయిరాటి అను ప్రాకృత రూపము శుద్ధముగా పైకీర్త నలో నున్నది.

2. నిఘంటువులలో నున్నను వ్యవహారమున రూఢీ నొంది యున్న యర్థమున గాక నూత్నార్థములలో ప్రయోగింప బడిన పదములు—

అవ్పసము — (24-146)

నిచ్చలు - సతతము అని శబ్దరత్నాకరము సూర్య రాయాంధ్ర నిఘంటువు. కాని ఇక్కడ ఎప్పుడూ కావలిగ నుంచుట అను నర్థముగ తోచుచున్నది.

దోమటి — (-4-186)

అన్నము అని శబ్దరత్నాకరము. అయర్థ మీ వాఙ్మయమున సరిపడదు. మడ్డి తనము మొరటు తనము దొమ్మి వంటివి కావచ్చు. ఈపదమే వాఙ్మయమున విపులముగ నున్నది.

ఏతువులు — (24-563)

హేతు శబ్ద భవము కావచ్చును అర్థమూ అదే ఏవత లెత్తి మాట లాడి నాడు అను వ్యవహారమీ నాటికిని గలదు. సెవము లెత్తి చూపుట అను విశేషార్థమున పైవ్యవహారము గలదు.

జాతులు — (27-355)

ఈపదము మామూలు అర్థములలో కాక ప్రకరణమును బట్టి సైగలు, ఎగతాలి ఇత్యాది అర్థములు గలదిగా తోచుచున్నది.

చూపరి— (27-409)

పంతమాడి నీతోడ బలిమి పెనగ నేల
హొంత కాడిపై న నన్ను నోడించనేల
ఎంతమాను రాచినాను ఎదుట జూపరే గాక
బంతినే గందము వలె పరిమళించినా

ఈపదము చూచువాడు, చూడబడువాడు, చూడదగు వాడు ఇత్యాది అర్థములలో ప్రసిద్ధము కాని ఇక్కడ ప్రకరణములు బట్టి చూరగా రాలేపొడి" అనే అర్థంగా కానవచ్చుచున్నది.

వీడు— (28-182)

ఈశబ్దమునకు "త్యాగము" అను నర్థము కలదు గాని "చాలించరే జోలి వీడు చదివే వేళ అను సందర్భమును బట్టి కన్యాదానము అను నర్థమున ప్రయోగించి నట్లున్నది. నేటి చదివింపులని కొందరు చెప్పిరి కాని అది ప్రాచీన సంప్రదాయము కాదు.

3. సమాసములలో నూతనత్వము

| | |
|---|---|
| కన్నుల కలువలను గక్కన నిన్ను జూపితే | 24-171 |
| చిగిరించే నాలోని సిగ్గులకు గాక | 24-231 |
| "నాలో చిగిరించె సిగ్గులు" | |
| తుమ్మెదలు బెదరని తోరపు గుంపు | 24-239 |
| బెదరని తుమ్మెదల కొంపు | |
| కాంతుడు మన్నించగానే ఘనురాల పైతివి | 25-26 |
| చేతి నీవుంగరమును శిరసున నెత్తుకొనె | 25-496 |

సిగుతో బెట్టిన యట్టి చేలినీ చెక్కిటి చేయి 25-583

జీడి వంటి గింజ వంటి పెగియుండె నీగుణము 25-427

యెగ సక్కెలకు నీమై నెవ్వతో చేతలు చూచి 25-333

యిత్తల నీయాపెన స్పృది నెంతవనికో 24-126

యేడ కేడ తన నాకంతే చాలు 25-362

గటి వలిపెవు చంద్రికావి యిది 12-284

పిడికిట తలబాల పెండ్లి కూతురు 12-185

చేసిన దోసము వాసు (చేసిన దోషము వాయు) 22-2

సిగ్గువడకు వయ్యె (సిగ్గు వడకుమయ్యె) 22-2

నిజమీయవయ్య (నిజంచెవ్వవయ్య) 22-2

పారనీల వేసేవు (ఏల పారేశేవు) (22-192)

దయగలడాతడు (అతడు దయగలవాడు) (22-217)

అపె పై బత్తి గలవు (అపెపై బత్తిగలవాడవు) (22-423)

నీ చక్రము అతి ప్రతాపి (నీచక్రము అతి ప్రతాపము గలది) (24-248)

మనసేల కరగవురా (నీ మనసేల కరగదురా) (224-90)

వచనము

ఏకవచనానికి బదులు బహువచనం

మాకు నీవు లోగుదురా (లోగుదువా) (24-74)

బహువచనానికి బదులు ఏకవచనం

నీకు బాకై (కాచుకొన్నది) కాచుకొన్నవి (24-86)

వివిధములైన వింతప్రయోగములను చేయుట అన్నమయ్యయు

స్వాతంత్యమును. అతనికి భాషపై గల అధికారమును స్పష్టము చేయుచున్నది. 56

సంస్కృతములో లేని యతి ప్రాస లితని పదములందుండుట:—

దురిత దూరాయ కలిదోష విధ్వంసాయ
హరియచ్యుతాయ మను ఆత్మాయ తస్మై (2-23)
అనేక వంతగాడవు అందగాడవు (24-136)
పగడ వాతెర యెత్తి పలికెను చాలదా (25-550)
దొంతుల నాయాసలకు తుద యెందు లేరు (25-441)

పండు మోవి తేనె దక్కె వంతము మాకేలయ్యా (26-79)
కంచపు మోవి యిచ్చి కన్నులనే నవ్వు నవ్వి (26-414)

లక్షణ విరుద్ధము లైనను స్వతంత్రతా ధోరణిలో ప్రయోగింప బడిన ప్రయోగములు—

క్త్వార్థంబైన యిత్తునకు సంధిరాదని లక్షణకర్తల మతము
కాని ఇట క్త్వార్థంబైన ఇత్తునకు సంధికనబడు ప్రయోగములు
ఆకు మడచి + ఇచ్చేటి - ఆకుమడచిచ్చేటి (22-263)
కలసి మెలసి + ఉండగా - కలసిమెలసుండగా (25-13)
పవ్వళించి + ఉండగా - పవ్వళించుండగా (22-21)
చెల్లి + ఉండగా -చెల్లుండగా (22-112)
కూడి + ఉండేము - కూడుండేము (22-71)

ఒక విచిత్రమైన త్రికసంధి

ఒక + బుద్ధి - ఒబ్బుద్ది (24-529)
నీ + ఎద - నియ్యెద (26-208)

నీ + అన - నియ్యాన (25-488)

నీ + ఇచ్చు - నియుచ్చు (25-192)

ఓకారమునకు, నీ శబ్దము లోని ఈకారమునకు త్రికసంధి

ఆమ్రేడిత సంధి :

మోము + మోము - మోమోము (22-437)

ఇతరములు :

చేతలాడి - (24-104) నగలు వన్నెలు మొదలగు బహువచనాంతములపై మతుబర్థమున ఆడి వచ్చుట సహజము. చేతలు శబ్దము పై అట్టి వచ్చుట వింత.

సెజత నీడు (26-515) సెజతనము కలవాడు

నీవూ జట్టమ వౌదువు (24-241) దీర్ఘముపై

ద్విత కార్యము

మెత్తగాడు (24-540)

కొన్ని విశేషాంశములు :

చరణము మొదటనున్న పదమును ఆపాదమున నే సభంగ సమ్మతమైన (వింపునంగి) కరించు మరి యొక పదము ద్వారా పునరుక్త మగునట్లునొనర్చి చక్కని శబ్ద చమత్కారమును సాధించుట.

శబ్దమును బట్టియే కాక అర్థమును బట్టి కూడ ఇదియొక విలక్షణమైన రచనా విశేషముగా భావింపబడుచున్నది.

పాలు నోయవుగా గొల్లవడుచా - యీా -

పాల కుండలివి లోలోపల నున్నవి

పాలు మాలే వేలే గొల్లవడుచా - మా

పాలు నీకేలయ్యా ఏల్ల వారి వాదవు

వచ్చి తేనే దేవే గొల్ల వడుచ-మాకు
వచ్చి తేనే లేదు మొవి వంటనే కాని
వచ్చి మాట లేలే గొల్లవడుచ-పూవు
బచ్చి తేనెలివినో నీవలుకుల కొనలు
వసి చల్లమ్మే గొల్ల వడుచా-వీపె
బసివడి తిరిగేవీ బడి నాయక
వసిబాలవటె గొల్లపడుచా-కురు
బసల బాల వటె గిరివతి నన్నేలితివి (12-197)
లేమా విలాసంబు లేమవి మంచి
లేమావి జే చావ లేమా యటంచు
దెలకంబు దీర్చక తిలకించి చూడు
తిలకంబు మానినీ తిలకుంబ యనుచు
నడుగు కందువ గోరి యడుగు నశోక
మడిగెడు బోటి నియడుగులాననుచు
గర్ణికారంబు లాకరింవ బలుకు
గర్ణికా రమణీయ కాంతిగాననుచు
గురవ కావలికి జేతుఅవకా విరులు
కొమ్ము కౌగిట జేర్చుకొమ్ము కాయనుచు
గేసరంబుల బోటి కేసరంబులుగ
వారుణి దోచు దై వాఱగా ననుచు
జతుర భావంబుల సరస భాషణము
లాడుచు విహరించు వంతలోవలను
(శృంగార మంజరి)

యౌవన వతుల కరస్పర్శముచే మామిడిచెట్టు, చూచుటచే తిలకము తన్నుటచే అశోకము పాడుటచే కర్ణికారము, కౌగింత గోరంట,

ఉమియుటచే కేసరములు చిగురించునవి దోహదశాస్త్రము. ఇట వానిని ననుసంధించి శబ్ద చమత్కారముచే కవి వివరించెను.

వ్యావహారిక భాష :

అన్నమయ్య సాహిత్యమున సంగీతమున కన్నను సాహిత్యము నకే ప్రాముఖ్యమిచ్చినట్లు విమర్శకుల అభిప్రాయము. ఇతడు పండితులనేగాక పామరులను సయితము మురిపించు భాషను ప్రయోగించి నట్లు స్పష్టమగుచున్నది.

మచ్చునకొక్క ఉదాహరణము :

నిన్న వాడవని నమ్మ నెల్లదు నిన్ను
సిన్నైన యాటదెల్ల సిక్కుసిరై పోయను
అవుర బాల కిసున రాయడ నీవు సంటిపాలు
సవులంటా నెత్తురెల సప్పరించగా
కవకవ నవ్వినవ్వి కన్నులు దేలగిలగ
సవరన్ని యాటదెల్ల సప్పుసారై పోయను
రారా గోపాల కిసునరాయ నీవదె గొల్ల
వారి మగుపల సూవు వల్లె వేయగా
సూర బోయె రేపల్లె సొక్కని యాగుబ్బెతల
నేరలంతల కన్నుల సిన్ని సిన్ని సిగ్గులు
కిన్నెర వెంకటగిరి కిసున రాయడ నీవు
వన్నెలుగ వీది వాయించగా
మిన్నుదాకి లోకానకు మేటియైన లకిమమ్మ
నిన్ను నేరి సరుగన నిలుసుండే సొక్కెను

(12-15)

ఇందు పూతన సంహారము గొల్లెతల వలపు దోచిన బాలకృష్ణుని లీలలు వ్యావహారిక భాషయందు వర్ణితము. వల్లవ నారీ మ్లేచ్ఛాద్యుల్లానోక్తులు గ్రామ్యములై నను చెల్లునన్న సంకీర్తన లక్షణమునకు లక్ష్యములుగా అన్నమయ్య వాఙ్మయమున నెన్నియో పదములు గలవు. ఉదాహరణకు కొన్ని -

వద్దే గొల్లెత వదలుకునే - నీ
ముద్దు ముద్దు మాటలకు మొక్కేమయా
ఏలే యాలే యాలే గొల్లెత
నాలాగెలువవా నన్ను నే చేవు
చాలు చాలు నిక జాలు నీ రచనలు
బోలవు బొంకులు పోవయ్యా
రావా రావా రావా గొల్లెత
శ్రీవెంకటగిరిచేలువుడను
నీవె నీవె నను నించితి కౌగిట
కైవస మైతిని గదవయ్యా

(12-61)

రావె కోడల రట్టడి కోడల
పోవె పోవె అత్తయ్య పొందులు నీతోజాలును

(3-379)

మూటల్ మాటల్ మూరల్ బారల్
బాటల్ సదివే బాపలు తా
వేటల్ వీపుల్ వేలుపు గుడుపుల్

12-268

నేనెందు వోయె తానెందు వోయీ
తానీలే రానీలే రానీలే

(12-276)

ఈ వ్యావహారిక భాష పాత్రోచితమనియు చెప్పవచ్చును.

అన్నమయ్య సాహిత్యములోని రాయలసీమ మాండలికములను పరిశీలించిన వారిలో డా॥ ఎస్ గంగప్పగారు ప్రముఖులు. అన్నమయ్య సాహిత్యములోని రాయల సీమ మాండలికములలో కొన్ని —

పదములు :

అప్పా (తండ్రి) (2.2)
అసిమి (అమ్మేటి దొకటియు నసిమిలోని దొకటి) (22-327)
ఒడ్డారాలు (ఒయ్యారము) (24-170)
ఒబ్బిడిగా (నిశ్చింతగా, హాయిగా, ప్రత్యేకంగా) (24-280)
కణజాలు (పాతరలు) (24-235)
కిమ్మల (కిమ్మల్నే) (రహస్యంగా) (22-220)
బిగ్గె (బిర్రగా - గట్టిగా - ఉచ్చారణ) (24-429)
సరాకా (సరాకా - తమాషా)
మంకు (మూర్ఖత్వం) (24-425)
సైకమే (సన్నని, సూక్ష్మం, ఇంకా తేలిక, చులకన (12-304)

పదబంధాలు :

అవనోవము (22-198)
ఉద్దు పుద్దులై (జతలు జతలై) (2-74)
నెల్లిచెట్టు (ఉసిరికచెట్టు) (25-435)

క్రియలు :

అగడైతిమి (వలచనైతిమి, నిందమోస్తిమి) 24-271
ఎగబోసి (సన్నల యెగ పోసి) (25-368)
వంగించు (ఎత్తి పొడుచు) 22-120)
వెంపరలాడు (ఆత్రంగా వెదకు) (12-51)

వాక్యములు :

అకుమడ చిచ్చెను (తమల పాకులు చిలకలు కట్టి ఇచ్చెను
(3-187)

ఉపద్రా రాదు కదే (ఉపద్రవం) (3-190)
ఎగదిగ బోతలై తే నేడ చోచ్చేది
నీవుగన ఆదరించితే (25-256)
పూచుకునే మాటాడిశి (22-144)
ముయికి ముయాయే (3-203)

వింత ప్రయోగములు :

అన్నమాచార్యుని సంకీర్తనలోని ధ్వనులలో పదాల్లో పదబంధాల్లో క్రియల్లో ఈ పెక్కువింతలు మనం చూడగలం

ధ్వనుల మార్పులు :

"గ" కు బదులు "వ"

అదివో (అదిగో) (12-14)
అల్లదివో (అల్లదిగో) (22-124)
ఇదివో (ఇదిగో) (12-19-44)

"జ" కు బదులు 'చ"

చింక చందురుడు [జింక చందురుడు] (12-261)
చింక చూపులది (జింక చూపులది) (24-166)
చింక బెదరులాడి (జింక బెదరులాడి) (12-261)

"జ" కు బదులు "స"

సింక సూపు నాపై సూవడుగా (జింక) (12-32)

"ట" కు బదులు 'త'

తక్కులు మాను (టక్కులు మాను) (12-151)

తెంకి (టెంకి) [26-27)

తక్కరి (టక్కరి) (26-27)

తక్కరిడు [టక్కరీడు] [25-204]

నగుతగాక [నగుడగాక] [25-213]

దూరతగాక [దూరుటగాక] [25-461]

జోడా తెరుగవా [జోడెటెరుగవా] [25-523]

"డ'' కు బదులు "ర/ఐ"

జరసేరా [జడసేరా) [25-189]

జరయుచు [జడయుచు) [25-199)

"ణ"కు బదులు "డ"

సుగుడవన్నిట (సుగుణవన్నిటం] (22-506]

"ద' కు బదులు "త"

తిట్టమై [దిట్టమై] [9-64)

"న" కు బదులు "ణ"

తట్టుపుణుగు [తట్టుపునుగు (2-198]

కుందణము [కుందనము) (24-422)

అయిరాణి (అయిరేని) (12-189]

యోగిణి [యోగిని] [22-537]

"న' కు బదులు ''ర"

చిరుకులు [చినుకులు] [24-73]

"హ్రస్వానికి బదులు దీర్ఘం

తోగి చూచి [తొంగి చూచి] [24-73]

పానివట్టి [పనివట్టి] [25-265]

బాయిట వేయగనేల [బయటవేయగనేల]
[25-252]

అద్విరుక్తత

నిసుదులెల్ల [నీ సుద్దులెల్ల 3-514]
ముఁగురెరిగిన [ముగ్గురెరిగిన 25-507]
పూనివటి [పూనివట్టి] [26-89]
మక్కువ చలితి [మక్కువ చల్లిరి] [26-90]
పానివటి [పానివట్టు] [26-121]

లేని ద్విరుక్తత

అద్దలింపుచు [అదలింపుచు] [12-242)
అద్దలించు [అదలించు) [3-115)
అద్దిగో [అదిగో] [3-213)
అద్దరి పాటుండగాను [అదరి పాటుండగాను]
[26-176)

అక్షర లోపము

ఉపారము [ఉపాహారము] [22-537]
దాకొని (దాగికొని) (25-32]
చిత్తరున [చిత్తరువున] [25-330)
తను పైజేయివేసి (తనువుపై జేయివేసి (26-75)
తిరుగుకంటె తిరుగుటకంటె (2-3)
మోహము గత్తే మోహము గలిగితే (26-44)

పదములు

ఘనురాలు 25-26 జాణడు (21-201)
నావాళ్ళి నావల 2-4 భ్రమత భ్రమ (22-217)
సంగతాలు స్నేహితులు (24-119)
భాగ్యమంతులు భాగ్యవంతులు (24-399)

లేసుగా లెస్సగా 25-33

సంతము సొంతము 25-119

పద బంధములు

ఊడిగ మావె దాసి పనిమనిషి 22-5

జంపుల సిగ్గులు జంపు - పొడవు-సిగ్గుల యొక్క జంపులు 22-544

సిగ్గరి పెండ్లి కొడుకు ‖
సిగ్గరి పెండ్లి కూతురు ‖ 24-76

అంటురాయి (అయస్కాంతం) (24-20)

వాలుక చూపులు (వాలుచూపులు) 22-478

పొరుగిరుగువారు (ఇరుగుపొరుగువారు) (24-313)

పూతసిగ్గు (24-561) ఊత చెక్క చేతులతో (24-561)

క్రియలు :-

అసలాసలు పుట్టించు (మిక్కిలి ఆశపుట్టించు) (24-50)

యాల దగ్గరేవు (ఎందుకు దగ్గరకు వస్తావు) (12-89)

అతడెవ్వరౌతా (అతడు నాకేమవుతాడు) (12-60)

గయ్యాలించు (గయ్యాలి మీద ఇంచుకు) (24-342)

నోకింపించు (నోకించి ప్రేరణ రహితంగా) (25-208)

ఊదింపించరాదా (ఊదించరాదా ప్రేరణరహితంగా (25-205)

వాక్యములు

అక్కర గలవు నీవు (అక్కఁగ గలిగిన నీవు)
(24-443)

హరి + అచ్యుతాయ అనుచోట విసంధి, యడాగమము వంటివే కాక "ఆత్మనే" అనుటకు బదులు ఆత్మాయ అని స్వతంత్ర ప్రయోగము చేసెను,

అన్యదేశ్యములు :

అన్నమయ్య సాహిత్యమున అరబ్బీ, ఉర్దు, హింది మొదలైన అన్యదేశ్యములు కనిపించుచున్నవి.

| | | | |
|---|---|---|---|
| జులుప (10-241) | | సెభాసందురటె | (12-153) |
| జూటరి (24-173) | | జూటు | (24-230) |
| బాపురే (12-147, 115) | | జగడించె | (12.317) |
| పొలుచును తాసు వలె నున్నదిదే | | | (3-394) |

'చాంగు'అన్నది మహారాష్ట్ర పదము ఇప్పటికి మహారాష్ట్రులలో అందమైన దానిని "చాంగ్ అ' అందమయిన వ్యక్తిని "చాంగ్లా"అనుట సార్వత్రికము బాగు అను అర్థములో తెలుగులో రూఢి కెక్కినది.

చక్కని తల్లికి - చాంగుభళా తన
చక్కెర మోవికి - చాంగుభళా తన
జందెపు ముత్యపు - నరులహారముల
చందన గంధికి - చాంగుభళా
విందయి వేంకట - విభుబెనచిన తన
నంది దండలకు - చాంగుభళా (12-101)

కన్నడము :

బెళక (24-280) అప్పటి (22-257)

తమిళము:

తిరువాముడి (30-209) (తిరువళచ్చి) (3-298) తిరుమంత్రము (9-242) తిరుమడి (10-24ం) పెరుమాళు (10-132) విణ్ణావజి (24-281) తిరువారాదన. తిరువంది కాపు (30-119) వల్లాండు (3-256)

అన్నమయ్య సంపుటములన్నియు వెలువడిన పిదప అతని భాషావైచిత్రిని గూర్చి సమగ్రముగా పరిశీలించుట తగును.

4:1:1:5 వాస్తుకళా వైదుష్యము:

వాస్తువు :

వస నివాసే అను ధాతువు నుండి వాస్తు శబ్ధముత్పన్నమయినది "తాంవాం వాస్తూన్యుశ్మసి గమధ్యై:'

(ఋగ్వేదము (1-156.6]

ఋగ్వేదము నందు వాస్తు శబ్దము నివాస స్థానము అను నర్థమున ప్రయోగింపబడినది.

దేవతనాం నరాణాంచ గజగోవాజినామపి
నివాస భూమి: శిల్పిఃజ్ఞైవాస్తు సంజమితీరితే 57

దేవతలు, నరులు, గజములు, గోవులు, అశ్వములు, నివసించు భూమిని శిల్పపండితులు వాస్తు వనుచున్నారు.

జగత్ స్థితి కాధారమైనట్టిది. పంచభూతములలో నాది భూతమైనట్టిది భూమి కావున నదియే ముఖ్యవస్తువు. అభూమిపై పుట్టిన వస్తువులచే దానిపై నిర్మింపబడు ప్రాసాదాదులు వాస్తువులలోని గుణదోషాదులను తెలుపునది వాస్తు శాస్త్రము.

**Architecture -**

The art of building to secure beauty and utility by arranging plan masses and emblishments of a structurer to enhance its appearance.

Encyclopedia Britanica
Vol. IIP, 276.

వస్తుసముదాయమును సాలంకృతముగా సక్రమముగా సమర్చి యాకృతి కందమును ప్రయోజకమును సిద్ధింపజేసి దాని, దర్శనీయత నధికము చేయు గృహనిర్మాణ కళకే వాస్తుకళ యనిపేరు. 58

అన్నమయ్య కాలమున వాస్తుకళ ఉన్నత దశలో నున్నట్లు అతని సాహిత్యము వలన బోధపడును. అనాడు ముఖ్యముగా దుర్గ నిర్మాణ వాస్తువు దేవాలయ నిర్మాణ వాస్తువు ఉచ్ఛస్థితిలో నుండినవి' సమాజములోని వేరువేరుస్థితి గతులు గలిగినవి వ్యక్తులు వారివారి అంతస్తుకు తగినట్లుగా మేడలు మిద్దెలు నిర్మించు కొనుచుండిరి. సాముహికముగా సమాజమున కుపయోగపడు నాట్యశాలలు యాగ శాలలు వంటివి కూడ అ రోజులలో నిర్మిపబడుచుండెడివి.

అన్నమయ్య వాస్తుకళా వైదుష్యము భాండాగారము పురము' దుర్గములు అని మూడు విధములుగా వర్గీకరించి విశదీకరింపవచ్చును.

భాండాగారము :-

దాచుకొని నీపాదాలకు దగ నే జేసిన పూజలివి
పూచి నీకిరితి రూప పుష్పములివి యయ్యా
ఒక్కసంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించగ
తక్కినవి భండారాన దాచి వుండనీ

(అ 2-338)

దీనిని బట్టి చూచినచో మొట్ట మొదటి అన్నమాచార్యుడే సంకీర్తన భండారమును నెలకొల్పినట్లు కనబడుచున్నది.

ధన సంరక్షణ శాలా భాండాగార మితీరి తా
తాం శాలాం స్థపతిశ్రేష్ఠః స్థాపయే లక్షణాన్వితమ్

ధన సంరక్షణార్థము నిర్మింపబడు భాండాగారము స్థపతి వర్యుడు శాస్త్రమున చెప్పబడియున్నది. మహాభక్తుడైన అన్నమయ్య ధనము సంకీర్తనములే. కనుక యీనిధిని దాచియుంచుటకై ఒక భాండాగారమును నిర్మించెను. ఈ సంకీర్తన భాండాగారము వాస్తులక్షణోపేతముగా నిర్మింపబడెనని చెప్పవచ్చును. అన్నమయ్య వాస్తు కళా పైదుష్యమున కిదియొక ప్రత్యక్ష ప్రమాణము.

పురము :

అష్టాదశ వర్ణనములలో పురవర్ణనము ముఖ్యమైనది. ఇది వాస్తు విద్యా విషయము. పురవర్ణనమును బట్టి యాకాలము నాటి వాస్తుకళా విశేషములు తెలియును. అన్నమయ్య సాహిత్యమున గయ ప్రయాగ మధుర. అయోధ్య. సింహాచలము, శ్రీరంగము మొదలగు పురముల ప్రసక్తి (1-278) కాననగును మరియు 128 దివ్య తిరుపతుల ప్రసక్తి గలదు. వానియందలి ముఖ్యమైన తిరుపతి పురవర్ణనము గలదు.

అదె చూడు తిరువేంకటాద్రి నాలుగు యుగము
లందు వెలుగొంది ప్రభ మీరగాను
తగ నూట యిరువై యెనిమిది తిరుపతుల గల
స్థానికులను చక్రవర్తి పీఠకములును
అగణితంబైన దేశాంత్రుల మఠంబులును
నధికమై చెలువొందగాను

మిగుల నున్నతములగు మేడలును మాడుగులు
మితిలేని దివ్య తపసులును గృహములును
వొగి నొరగు చెరుమాళ్ళవునికి పట్టయి వెలయు
దిగువ తిరువతి గడవగాను ॥ అదె ॥
పొదలి యరయోజనము పొడవునను బొలు పొందు
వదినొండు యోజనంబుల వరవునను బరగి
చెదర కేవంక చూచిన మహాభూజములు
సింహ శార్దూలములును
కదిసి సురవరులు కిన్నరులు కింపురుషులును
గరుడ గంధర్వ యక్షులును విద్యాధరులు విదితమై
విహరించు విశ్రాంత దేశముల
వేడుకలు ధైవార గాను ॥ అదె ॥
యెక్కువల కెక్కువై యెసగి వెలసిన పెద్ద—
యెక్కుడతిశయముగా నెక్కినంతటి మీద
అక్కజంబైన పల్లవరాయని మటము
అల యేట్ల పేడ గడవన్
చక్కనేగుచు నవ్వచిరి గడచి హరి దలచి
మొక్కుచును మోకాళ్ళ ముడుగు గడచిన మీద—
నక్కడక్కడ వేంకాద్రీశు సంపదలు
అంతంత గాన రాగాను ॥ అదె ॥
బుగులుకొను పరిమళంబుల పువు దోటలను
పొందైన నానావిధంబుల వచనంబులును
నిగిడి కిక్కిరిసి పండిన మహవృక్షముల—
నీడలను నిలిచి నిలిచి

గగనంబు దాకి శృంగారరస భరితమై
కనకమయమైన గోపురములను జెలువొంది
జగతేధరుని దివ్య సంపదలు గలనగరు
సరుగనను గానరాగాను ॥ అదె ॥

ప్రాకంటబైన పావవినాశములోని
భరిత మగు దురితములు వగిలి పారుచునుండ
ఆకాశగంగ తోయములు సోకిన భవము—
లంతంత వీడి పారగను

యీకడను గోనేట యతులు బాశుపతుల్మును
లెన్న నగ్గలమై వున్న వైష్ణవులలో యేకమై
తిరువేంకటాద్రీశు డాదరిని
యేప్రొద్దు విహరించగాను ॥ అదె ॥

1—2:7

పై సంకీర్తమున 128 తిరుపతిలోని స్థానికుల చక్రవర్తి, పిఠములు, దేశాంతుల మఠములు, ఉన్నతములైన మేడలు, మాడుగులు, తపస్సుల గృహములు, పల్లవరాయని మఠము, పూదోటలు. అవ్వచారి కనుమ, ఉద్యాన వనములు. కనక మయములైన గోపురములు, దేవాలయములు. కోనేరు దానిసమీపమున వైష్ణవయతులు పాశుపతులు వారి అవాసములు వివరింపబడినవి. ఇవన్నియు వాస్తు శాస్త్రము ననుసరించి నిర్మింప బడవడినవే. కనుక యీ జ్ఞానము లేనిచో ఈ వాస్తు శాస్త్ర సంబంధము గల విషయములను విడిచి యుందురు,

యాగశాల :

"అలరి దేహమనేటి యాగశాల లోన"

ఆ2—148

అని అన్నమయ్య యాగశాలను గూర్చి ప్రస్తావించుటయే గాక యజ్ఞము చేయించుట, సభ, సోమపానము, స్వరూప దీక్ష నొసగుట మొదలగు విషయములు పేర్కొనబడినవి. యాగశాలను యజ్ఞవేదికలు నిర్మించు సమయమున శాస్త్రోక్తముల్లైన మంత్రమునుపఠించుట నిర్ణీత సంఖ్యగల యిటుకలతో వేదికలు నిర్మించుట చేయవలెనని ఆర్యులందురు.

నాటకశాల :

"నాటకసాల లోన నాతియాడి నిన్నుగని"

30—133

అని నాటక శాల ప్రసావింపబడినది. మరియు నరసింగరాయడు టంగుటూరులో కేశవస్వామి యాలయమునకు ప్రక్కన అన్నమాచార్యున కొక పెద్ద నగరు నేర్పాటు చేసెను. ఆనగరులో సంగీత నాట్య నాటక శాలలుండి యుండవచ్చును. ఇవన్నియు వాస్తు శాస్త్రము ననుసరించి నిర్మింపబడినవి.

పట్టణము :

కట్టుడు కలువడోలు ఘనమైన తోరణాలు
గట్టిగా బట్టణము సింగారించరే

15—55

మేడలు :

నిక్కి మేడలోన నొక్క నెమలి నటించ జూచి
15-67

అదివో యుప్పరిగెపై నాకు మడిచి నీవిగా
4-2

మంచి మ్మంచి మణులు దాపించిన గద్దియమీద
4-5

ఏనుగుపై నిలుచుండి యింతికి జెయి చాచగాని
న్నానించి యెక్కించి తన అందకు దీసి

దుర్గములు :

మనుస్మృతి ఆరు విధములైన దుర్గములను సూచించినది.
ధన్వదుర్గం మహీదుర్గ మబ్దుర్గం వార్షమేనవా
నృదుర్గం గిరి దుర్గం వా సమాశ్రిత్య వసే త్పురమ్
7-70

అన్నమయ్య వాఙ్మయము నందు మానుష దుర్గము, గిరిదుర్గము, జలదుర్గముల ప్రసక్తి గలదు. అవి ఆయన ఆధ్యాత్మతత్త్వమును గూడ వ్యక్తము చేయుచున్నవి. శరీరమునే పెద్ద కోటగా భావించి పదిలము కోట వగవారు ఆరుగురు అని సూచించును.

మానుషదర్గము :

చతురంగ బలముతో గూడిన సేనలచే రక్షితము. సామ్రాజ్య భారము నిలువ వలెనను పటిష్ఠమైన కోట యవసరము. అట్టి కోటలు వాస్తు శాస్త్రను సారము నిర్మించబడును, ఈ కోటలు రాజ

రక్షణార్థము కట్టబడినవి. అన్నమయ్య కాలమున అతని ఆశ్రియ యదాతయైన నరసింహరాయలకు వెనుగొండ మొదలగు స్థలముల యందు దుర్గములుండి యుండును. వాటి నిర్మాణపు తీరు తెన్నులు అన్నమయ్యకు బాగుగా తెలిసియుండుటకు నిదర్శనము—

కాంబోది

చెల్ల నెక్కి కొంటివిగా జీవుడు యీ బలుకోటా
బల్లిదుడ నీకు దేడు పట్టమాయ గోటా
తొమ్మిది గవనులైన దొడ్డ తోలు గోటా
కొమ్మల చవుల మూల కొత్తశాల కోటా
వమ్ము లేని మెడవంపు వంక దార కోటా
వమ్మి పగవారి నెల్లా పట్టుకొన్న కోటా ॥
తలవాకిలి దంతపు తలుపుల కోటా
తలరు జేతుల పెద్ద దంతెనాల కోటా
వెలియాసలనే దండు విడిసిన కోటా
గలుగై యింద్రియములు కొల్లకొన్న కోటా ॥
నడ చప్పరములనే నలుపైన కోటా
జడిసిన చెవుల మించు స్ఫురణ కోటా
పడని పాట్ల బడి ఫలించె గోటా
యెడమి శ్రీ వేంకటేశు డేలె గోటా

2-84

పై సంకీర్తనమున తొమ్మిది ద్వారములు, వంటశాలలు, జలధారలు సింహ ద్వారమునకు దంతపు తలుపులు, పెద్ద పెద్ద దంతియలు, సైన్యము మొదలగునవన్నియు గల పెద్దకోట వర్ణితము.

ప్రాకారస్థ ధనుర్ధారి సర్వత్ర అవలోకనే
తథా భిత్తి, ప్రకర్తవ్యా సుధృడా విస్తరా శుభా
ఏవం మయా వినిర్దిష్టాన్ కోటాన్ కరోతు బుద్ధిమాన్
కోటస్థాన్ బాహ్యభాగస్థాన్ కారయేత్ స్థపతిః క్రమాత్. 60

ఈ కోటలన్నింటిని వాస్తుశాస్త్రానుసారముగ నిర్మింపవలయును

సీటున వయ్యాళి వోయి నీవురాగా నదె చెలి
కోటకొమ్మ నొరగుండి గొబ్బున జూచి
(15-277)
అక్కడ నిద్దురలనే అంతః పురాలకేగి
(2-124)
కోటలో నున్న అంతఃపురము సూచితము

గిరి దుర్గము :

దుర్గము లన్నింటిలోను గిరిదుర్గము శ్రేష్ఠమైనది. నలువైపుల కొండలచే,జుట్టబడి లోపలికిపోవుటకు వీలుకాక సన్నని యిరుకు దారితో గూడి లోపలనే నదులు, సెలయేళ్ళు గలిగి బహుధన దాన్యసమృద్ధితో నొప్పునది గిరిదుర్గము. 61 రాయలు విజయనగర ప్రభువైనను చంద్రగిరి యందు నివాస మేర్పరచుకొని యుండెను. అన్నమయ్య ఈ చంద్రగిరి దుర్గమును మనసు నందుంచుకొనియే తాళ్లపాక చుట్టు ప్రక్కల గల కనుమలను పేర్కొనియుండును. 'సోమశిల కనుమ — గద్దె రాతికనమ — - ఎర్రశిల కనుమ — దొంగల సాని కనుమ-గుబ్బలి కొండ కనుమ" (శృ. 12-116) ఇవి సహజ దుర్గములు.

జల దుర్గము :

అగాధోదకేన సర్వతః పరివృతం
ప్రగండీః కారయేత్ సమ్యగాకాశజననీ తథా

అపూరయేచ్చ పరిఘాం స్థాణున|కఝషాకులామ్
స్థాణవః సహూలాః న|కాః ఝషాశ్చత్రై స్వమాకులం
యస్యాః పతితః స్థాణు భి ర్విదార్యతే న క్రై ర్యాభక్ష్యతే

[ప్రగండియనగా కోట వెలుపలిగోడ బహిః |ప్రాకారము నాను కొని పరిఘు యుండును. అయగడ్తను శాలములతోను. మొసళ్లతోను. చేపలతోను నింపపలయును. అందుపడిన శతృవుల నాశాలము లు చీల్చి వేయును జలచరము లు వారిని భక్షించును. 62

అన్నమయ్య వాఙ్మయమున —

జలమార్గాన నిలిచిన వాడనింతే
(అ. 3-334)
జలదుర్గ [పసక్తి కనబడుచున్నది.

4 : 1 : 1 : 6 శిల్పకళాప్రైదుష్యము :

మనోజ్ఞమై దష్టి నాకర్షించు ఆశ్చర్యమైన కర్మ శిల్పమన బకును. ఈ శిల్పము దారు మయము శిలామయము - లోహమయము నని మూడు విధఘులు. దీనిని అంగ్లమున Sculpture అని అందురు.

అన్నమయ్య కాలమునాటి శిల్పకళ వాస్తుకళ రంగముగానే వెలసినది. ఏ దేవాలయము చూచినను గోపుర [ప్రాకారాదులు వివిధ లతాపుష్పాదిక శిల్పములతోను, అశ్వగజాది సేనా సంచార విభ్రమ ములతోను, కోలాటాది నాట్య చిత్రములతోను అలంకరింపబడి యుండును. దేవాలయములోని రంగమండపాదులలో ఈ విధమైన శిల్పములు విశేషముగా కన్పట్టును. తిరుమల దేవాలయము లోని రంగమండపమున ఇట్టి నాట్యచిత్రములు ఎన్నియో కన్పించును. వీనిలో ఏకపాత్రాభినయములు, బహు పాత్రాభినయములు. వాద్య యంత్రాదులు సభా నాట్యములు విదూషక నృత్యములుకూడ కలవు.

అన్నమార్యుని సాహిత్యమున పై శిల్పకళా ప్రభావము కన్పించు చున్నది. అన్నమయ్య శిల్పకళా వైదుష్యమును దారు శిల్పము శిలా శిల్పము - అని వర్గీకరింపవచ్చును.

దారు శిల్పము :

భారతదేశమునందలి ప్రాచీన కాలము నుండియు దారుశిల్పము గలదు.

> Houses were of wood the beeams (vamsi) being made of bamboo (also vamsi) the socalled strong holds or foots probably had a series of concentric alls.
>
> (Social and Economic conditions in the vedic age P. 399)

వైదిక యుగము నందు జనులు తినుటకు త్రావుటకు నుప యోగింపబడు పాత్రలను కొయ్యతో జేసికొనెడువారు. దారు నిర్మితము లయిన గృహములలో నివసించెడి వారు. 63

యజ్ఞోపకరణములగు స్రువము - చమసము - ఇర్మము - ఉప మద్దిని - అను నీ పాత్రలను మేడి మ్రానితో జేయవలెనని - బృహ దారణ్య కోపనిషత్తు చెప్పుచున్నది. 64

వ్యవసాయము నందుపయోగింపబడు వివిధములగు వస్తువులు కూడ దారు నిర్మితములే. మరియు వేదకాలము నందు రధ నిర్మాణ మొక ప్రత్యేక కళగా గణింపబడుచున్నది.

అన్నమయ్య –

మించు నానామేఘముల మేలుకట్ల తేరు
చుంచుల నక్షత్రాల కుచ్చుల తేరు
అంచె దేవతలే బొమ్మలై వుండినట్టి తేరు

అని రధ వర్ణనము చేసెను. ఈ వర్ణనము (అ. 2–139)

నమేఘముల వేలుకట్లు, నక్షత్రాల కుచ్చులు,
దేవతలే బొమ్మలుగా గలవు
మానిబొమ్మ (1–286) (మాగి వోడ) (10–124)

శిలాశిల్పము :

శిల్పకారులు తమ శిల్పకళా నైపుణ్యమును ప్రత్యక్షముగా మాత్రమే చూపగలరు. కాని కవి తన కవితానైపుణ్యముచే శిల్పమును దేశాంతర కాలాంతరము లందు మనోగోచరము గావించును. ఇట అన్నమయ్య కోలాట ప్రతిమలను వర్ణించినతీరు మనకెక్కడగావలసిన నక్కడ. ఎప్పుడు గావలసినప్పుడు మనో గోచరమగునట్లు అన్నమయ్య సృష్టించెను.

బౌళి రామక్రియ

వాడే వాడే అల్లరివాడిడివో
వాడు నాడు యమునా నదిలోన
కాంతల వలయపు కంకణ రవముల
వంతంత గోలాట మాడగను
చెంతల నడుమను శ్రీరమనుడమరె
సంతతపు జుక్కలలో చంద్రుని వలెను

మగువలు ముఖపద్మములు దిరిగిరా

నగవడి కోలాట మాడిగను

నిగిడీ నడుమ నదె నీలవర్ణుడు

వగటుతో గమల బందుని వలెను

గోపిక లీరీతి గోలాట మాడగ

(25-343)

పై సంకీర్తనమున కోలాటము ఒక క్రమ పరిణామమున శిల్పింప బడినది.

కొలువు పతిమె నెల్లా గోడ చేరుపులె కాక

కుంది వయ్యాళికి రాతి గుఱ్ఱము గద్దు

(13-319) (శృ. 14-212)

రాత్రి వీరునికి బీరము ఇంచుకా లేదు

(12-494)

శ్రీవేంకటేశ నీసేవ సేయగ మరి

మోవకే కోపురము మోచే ప్రతిమరీతి

రాతిబొమ్మ (1-286)

(శృ 21-202)

కోరి వాక రాతివీరు గొల్చి (2-508)

పై నిదర్శనములు అన్నమయ్య శిల్పకళాచాతుర్యమును మూర్తి నిర్మాణమును వ్యక్తము చేయుచున్నది.

లోహ శిల్పము :

తేజోమయము మూసలో గరగిన బంగారు మొదలగునది యచ్చున బోసి బొమ్మ చేయుటను లోహ శిల్పమందురు. అట్లు పోసి

చేసినది. పోతబొమ్మ మరియొక విధమేమన మెత్తని పదార్థము పై నచ్చుతో నొత్తి చేసినదియు నీరకములో చేరవచ్చును.

మగువ పాదమున బొమ్మల పెండెమున్న ది
నిగనిగ మనీనదే నీవిచ్చినదా
(18-436)

బొమ్మల పెండెము పాదమున ధరింపబడినది. సహజముగా పాదములకు వెండి కడియములు, గొలుసులుతో చేయబడిన అందెలు, కడియములు గొలుసులు మొదలగువానిని ధరింతురు. చెక్కపై మనము కోరిన యాకృతులు గల బొమ్మలను చెక్కికొని, బంగారు లేక వెండి లేక మరి ఏఇతర లోహమునో కరగించి వానిలోపోసి తయారు చేసుకొనుట కాననగును. అన్నమయ్య ప్రేర్కొను బొమ్మల పెండెము లోహ శిల్పమునకు ఒక ఉదాహరణము.

4 : 1 : 2 : సామాన్య కళలు

చతుష్షష్టి కళలన్నియు సమాన ఫలప్రదములుకావు. సంగీతము కవిత్వము మొదలగు కళలకు ఆనందమే పరమ ప్రయోజనము మిగిలిన గృహనిర్మాణ వస్త్రధారణాది కళలయందు ఆనందము కన్న ఉపయోగిత్వమధికము. ఇవి ధనార్జన సాధనములగుటచే నివి కూడ కళలుగా పరిగణింపపడినవి. వీనిని సామాన్య కళలనియు చెప్ప వచ్చును.

4 : 1 : 2 : 1 ప్రసిద్ధ కళలు

సామాన్య కళలు ప్రసిద్ధములు ఇతరములని ద్వివిధము. ఇట ద్యూతము. చోరకర్మము శాకునము సాముద్రికములు ప్రసిద్ధకళలుగా పరిగణింపబడినవి.

ద్యూత్యము :

నేర్పరులకు జూదమొక కళగా పేర్కొనబడినది.

ఆడుమంటే నీతో దూజ మాడగల దాన (30-329)

జూదమాడ వచ్చు గాక సులభాన గెలిచితే (30-585)

అన్నమయ్య సంకీర్తనములలో జూదప్రసక్తి పులిజూదము - పాచిక ఆట అని రెండువిధములుగా కనబడుచున్నది.

పులి జూదము

ప్రాచీన కాలమున ఇండ్ల ముందున్న తిన్నెలపైనను, దేవాలయ ప్రాంగణములలోని బండలలోని బండలపైనను పులి జూదపు గళ్ళను చెక్కించుచుండిరి. పులివాత పడకుండ మేకలను కాచుకుంటూ పులిని కట్టివేయుట ఈ ఆటలో గెలుపు. దీనికి బుద్ధికుశలత ప్రధానము. పులికి పెద్ద గులకు రాతిముక్క మేకలకుచిన్న గులక రాతిముక్కలను ఉంచి ఆడుదురు.

వొలిసి పులి జూదము వొడి గట్టుకొని రాగా
అలరి నన్నాడించేవు అందగాడా
(13-167)

ఆట నాయికా నాయకులు పులిజూదమాడి నాయికకు ఆనందము కలిగించుట సూచితము.

పాచికల ఆట

ఈ యాటను పచ్చీస్ అనియు, సొగసాలాట యనియు అందురు.

అంతలోనో వగడ సాలాడుమనే వాకెను
యింతి యలపె బాపిక లెత్తియరాదా
(13-151)

వక్కన నాడీగాని వగడసొలైనను (29-438)
పానివట్టి పెత్తమాడే వరాకై వున్నవాడు (30-136)
పాసిక విద్యల వారి పక్షపాతివి (20.155)

చదరంగము :

చాల పూర్వకాలము నుండి ఆడబడు ఆకులలో చదరంగమొకటి, రాజులుకూడ ఈ యాటను విశేషముగ నాడుదురు. ఒక ఆటగాడు తన బుద్ధి బలము నుపయోగించి మరియొక ఆటగాని రాజును బంధించుటను ఈ ఆటలోని ప్రధానాంశము.

చతురత నాడీగాని చదరంగమైనను (29-438)
చయ్యన నాపె నీవు చదరంగ మాడుతా
పై యెత్తు చెప్పి మంటివి బాపురానన్ను (26-285)

చదరంగము కాలము గడుపుకొనుటకును, వినోదము కొరకును నాడబడు ఆటయని పలువురు తలంతురు. ఇది క్రీడ మాత్రమే కాదు. మేధాశక్తి సముపార్జనకు తోడ్పడు కృషిరూపమగు శాస్త్రము ముక్తి మార్గ సాధన కనుకూలించు క్రీడారూపమగు కళ. మనోబలమును పెంపొందించుటకు ఉపయోగము. మేధాశక్తిని పరీక్షించు క్రీడగనుకనే పండితమాన్యులచే జరుపబడు ఆధారముల యందు చదరంగమునకు ప్రాధాన్యము కలదు. 65.

చోరకర్మ :

ఇది అర్ధసాధన కళలలో నొకటి. దీనిని వాత్స్యాయనుడు పేర్కొన లేదు. ఇతరుల వస్తువులను అపహరించుట నింద్యము. అయినను ఇట్టి జ్ఞానము దొంగలను పట్టుకొనుట కవసరమున్నందున దీని నొక కళగా భావించి యర్ధశాస్త్రము అన్నమయ్య తన నాయికకు శకున ములు చూచి పెండ్లిచేయుట, నాయకుని రాకకై ఆమె శకునములు చూచుట చేసెను.

"నీ పెండ్లాడిన సిగినాలు మంచివే" (.31-37)

సమ్మతి నీ రాకకు సగినాలు చూచిచూచి (30 - 37)

శుభ శకునము గనుక నాయకుడు నాయిక కోరిక నెరవేర్చుట జరిగినది నాయకుని రాక ఆలస్యమైనపుడు సిగినములు చూచుచు నే జరుపుదు నే వొక గడియ (15-78) అని నాయిక తలచును "పాటించిన సగినాలు పనికి నచ్చెనో అయ్య (29-223) అనుట శకునము పాటించిన శుభ మగునని సూచించును.

సాముద్రికము :

భాగ్య సూచక దేహ లక్షణములను దెలుపునది (శాస్త్రము)

(శబ్ద రత్నాకరము)

హస్త పాదతలముల యందలి రేఖలు, శరీరావయవ పరిమాణ మును జూచి వాని శుభా శుభ ఫలితములను సాముద్రిక శాస్త్రము చెప్పును. ఈ సాముద్రిక శాస్త్రము తెలిసి యుండుటయు ఒక కళ. ఇది అర్థ సాధన కళయు నగును. అన్నమయ్యకీ సాముద్రిక శాస్త్ర జ్ఞానము కలదనుటకు నిదర్శనము —

అంగము ఏడు జానలు - 2-349
ఇల ఏడు జానల మేను - 2-427
దేహమైతే - సదరమైన ఏడుజానలంత
(30-213)

4 ః 1 ః 2 ః 2 ఇతర కళలు

ఇతర కళలుగా ప్రహేళికలు, యంత్రమాతృక, విశేష భక్ష్య పానయోజనము, తుండులకుసుమ బలి వికారము, దేశ భాషాలిపి జ్ఞానములుగా పరిగణింపబడినవి. నందు పేర్కొనిరి.

ఇదినో మాయింట నేడు యింతసేసె గృష్ణుడు
అదివో మాయింటాను అంతసేసె గృష్ణుడు
గంట వాగకుండా నిండ గసపు దురిగి మా
యింటి వారు నిద్దిరించ నిల్లు చొచ్చెను
అంటివచ్చి వొక దూడ అపూరి మేసితేను
గంట గణగణ వాగె గక్కన మేల్కొంటిమి

(అ. 2-166)

ఈ సంకీర్తనమున అన్నమయ్య కృష్ణుని దొంగతనము వర్ణితము. దొంగతనములో దిట్ట అయిన అన్నమయ్య కృష్ణుడు గంట వాగకుండ దాని నిండా కసవు దురిగి ఆ యింటివారు నిదురించునపుడు ఇంటిలోనికి ప్రవేశించెను. ఇల్లుగలవారు తమ యింటి తలుపులకు గంటలు పెట్టి జాగ్రత పడిరి. ఇతడు దానికి పైయెత్తుగా కసవుదురిగెను. అప్పుడొక దూడవచ్చి ఆ పూరి మేయగా గంట గణగణమ్రోగి యింటి వారు మేల్కొనిరి. అన్నమయ్య కృష్ణుడు, చౌర్యము చేయుటలో కళాప్రదర్శనము చేసిన కర్మకుశలుడు.

శౌ కు న ము :

శకునమును కళగా వాత్స్యాయనుడు పేర్కొనలేదు. కాని ఇది అర్థ సాధన కళలలో నొకటిగా పేర్కొనబడినది. 66

మన పంచాంగము లందు శుభ శకునములు. అశుభశకున ములు సూచింపబడి యున్నవి. కార్యార్థము బయలుదేరినపుడు శుభ శకునం మొదలయినచో సత్ఫలితముగా కొనసాగుననియు, ఇట్లు గాక అశుభ శకునమైనచో కార్యభంగమగునని తలచుట లోకసహజము.

ప్ర హే ళి కా :

ప్రహిలతి అభిప్రాయం సూచయతీతి కూటార్థ
భాషితా కథా :శబ్ద కల్ప ద్రుమము'
ప్రహేరతి అభిప్రాయం సూచయతీతి
ప్రహేళికా హిల భావకరణే - అభిప్రాయమును
సూచింపజేయునది 'అమరకోశము'
ప్రహ్లికా - పర్యాయపదము గూఢముగా
నుంచబడిన యర్థముల కావ్యవిశేషము

(శబ్దరత్నాకరము)

శబ్ద రత్నాకరము నందలి అర్థము స్పష్టముగా
లేదని సురవరము ప్రతాపరెడ్డి గారిట్లు చెప్పిరి
తెనుగులో తట్టు - తట్టు వేయుట అమటనిదియే
కొందరు, ఇందురు ముందర పెట్టుకొని ఏడ్తురు
అంటే యేమి? అనగా 'ఉల్లిగడ్డ' అని చెప్పుట
తట్టు అని యందురు. 67

పై నిర్వచనములను బట్టి చూడగా వీనిని స్థూలముగా పొడుపు కతలు అని చెప్పుకొనవచ్చును. ఇట్లు చెప్పుకొనుట తెనుగువారి సాంప్రదాయము అయివున్నది. ఈ పొడుపు కతలు ప్రశ్నరూపముగా నుండును. కొన్ని కథలు ఉద్దేశ్య పూర్వకముగ జటల ప్రశ్నరూపమున కల్పింవబడియుండును. మరికొన్ని సులభముగా అర్థమయినట్లు అనిపించినను అందలి గూడార్థము మాత్రము దురాలోచనమై యుండును. అబాలగోపాలమున కివిశక్తిని పెంపొందించి జిజ్ఞాసను రేకెత్తించుటకు తోడ్పడును. ఇదియొక కళగా చతుష్షష్టి కళలలో పేర్కొనబడినది. మనోవిజ్ఞానమునకు సంబంధించినది వినోదాత్మకము అన్నమయ్య పదవాఙ్మయము నందు యిట్టి పొడుపుకథలు కల సందర్భముః-

రామక్రియ

అంత సిగ్గుపడకువే అతివ నీవు
  వంతమున దెలియదే పాయమెల్ల గడువు

గొంది నొక్క సింహమట కొండలు మోచినదట
  ఇందు ముఖుల నడుమె యిరవట
  కందువ యీ పొడుపుడు గత యిది నీవు నాకు
  అందముగ నానతీవే ఆరుసెల్ల గడవు

మొగి నొక్క తామరలో మోవిపండు వండెనట.
  జిగిదేనె వావాత జిందెనట
  మగువ యీ యాదచి మతి నీవు దెలియవే
  తొగరు నెపలుకుల తుదదాకా గడువు॥

కంతుని గురుతు రెండు గంబంముల మేడలు
దొంతి వలపుల సిరి దొలకునట
ఇంతి నేను శ్రీవెంకటేశుడ యీకత
మంతనాన నిన్ను మరపింపే గడువు.

(30-4)

దేసాళం

అన్నియు నీయందే యమరెనట
కన్నియ యిందుకు మారుగత చెప్పవే॥

కలువలు వికసింప గమలములై తోచె
గలికి నిన్నిట నీకత చెప్పవే
అలులంటా బడి బోతే అన్నియు నీలములాయ
కలగాదు ఇదియొక్కకత చెప్పవే॥

జక్కవలు గండుమీరి సరి బైడి కుండలాయ
గక్కన విచారించి కత చెప్పవే
మక్కువతో బులినాలు మదన చక్రములాయ
కక్కనము మాని నాకీకత చెప్పవే॥

ఆకసము చూడ జూడ నదె సింహమాయ నట
కాకు గాదు ఇది యొక్కకత చెప్పవే
యీకడను శ్రీవేంకటేశుడను
పైకొన్న దిది యొక్క కత చెప్పవే॥

(30-7)

యంత్ర మాతృక :

ఇది వాత్సాయనుడు చెప్పిన చతుష్షష్టి కళలలో నొకటి.

దీనికి జయమంగళ వాఖ్య యిట్లున్నది :

యంత్ర మాతృ కేతి సజవానాం నిర్జీవానాం యంత్రాణాం
యానోదక సంగ్రామార్థం ఘటనా శాస్త్రం విశ్వకర్మ ప్రోక్తం 68

యంత్ర మాతృక సంజీవమని నిర్జయమని ద్వివిధము. ఈ యంత్రములు ప్రయాణములందు, జలక్రీడలందు, యుద్ధము శాస్త్రములందు ఉపయోగపడును. ఇట్టి యంత్ర నిర్మాణ శాస్త్రము విశ్వకర్మ ప్రోక్తము.

"మాయ యంత్రపు వెర బొమ్మలు
(అ. 2-213)

ఇట యంత్రపు బొమ్మలను పేర్కొనుట అన్నమయ్య కళా వైదుష్యమున కొక మచ్చుతునక.

విశేష భక్ష్య పాన యోజనము :

రుచిగ వంటచేయుటయు ఒక కళ. శాస్త్రజ్ఞానము వలన నిది తెలియదు. పాకములను రసవంతముగ జేయుటయందు నేర్పరులైన వారి వలన ఇది కళగా పేర్కొన బడినది. నైపుణ్యము గలవారికి ఇది కళయగును.

"జారిన తురుము తోడ జవులాకె యడుగగ
ఆటడి కూరలు మెచ్చి నంతో నీదేవుడు"
(శృ. 20-376)

ఇట నాయిక చేసిన వంటను దేవుడు మెచ్చుకొనుట ఆమె పాక కళా నైపుణ్యము వ్యక్తము.

శుక శారికా ప్రలాపనము :

చిలుకలకు శారికలకు మాటలు నేర్పుటయు కళగా వాత్స్యాయన కామశాస్త్రమున చెప్పబడినది.

వలుమరు చిలుకల బలికించితి బో
వలపు మాటలివి వచ్చీని (26-258)

తాము చిలుకకు చదువులు నేరిపేరు (29-2)

ఇట చిలుకలకు చదువుచెప్పుట యనగా మాటలు నేర్పుటయే. అన్నమయ్య సాహిత్యములోని చిలుకలు వలపు వలుకులు వలుకుచు ఆనంద దాయములగుచున్నది.

తండ్రుల కుసుమ బలివికారము :

ముగ్గులు బియ్యము మొదలగు వానిచే నిర్మించుటను ఒకకళగా వాత్స్యాయనుడు పేర్కొనెను.

వాకిటి యందు తీర్చిదిద్దిన రంగవల్లులు స్త్రీల కళా ప్రావీణ్యమును ప్రదర్శించును. శుభకార్యములు మొదలగు దైవకార్యక్రమములందు ఈ ముగ్గులకు అత్యంత ప్రాధాన్యమున్నది.

వెన్నెలల ముగ్గుపెట్టె విరుగాలి తూరుపెతె
(29-63)

పిక్కటిల్లు నవ్వులనే పెట్టి ముగ్గులు (18-484)

ముత్యపు ముగ్గులు (4-71)

ఇట వెన్నెల ముగ్గు - నవ్వుల ముగ్గు - ముత్యపు ముగ్గు పేర్కొనబడినవి.

దేశ భాషా లిపి జ్ఞానము :

పరస్పరాభిప్రాయములను దెలిసికొనుటకు భాష సాధనము. ఇది వాగ్రూపముగను, లిఖిత రూపముగను ఉండును. భాషాశాస్త్రము ననుసరించి కొండజాతులవారు మాట్లాడునది కేవల వాగ్రూపమైనది. తెలుగు, సంస్కృతము, తమిళము మొదలగు భాషలు వాగ్లిఖిత రూపములు. చతుష్షష్టి కళలలో నిది కూడ ఒక కళగా పేర్కొనబడినది. అన్నమాచార్యునకు సంస్కృతాంధ్ర భాషల పరిచయమే గాక తమిళ బడ్డె భాషల జ్ఞానముగూడ కలదని క్రింది దృష్టాంతములు నిరూపించు చున్నవి.

తమిళపదములు : ఉడయవరు

(1-162)

తిరువళచ్చి (3-298) తిరుమటి (2-257)

వొడ్డి నొడ్డె భాష లాడి వొడ్డె వాడనై తిని

(9-90)

అన్నమయ్య వాఙ్మయసాగరమున ఇతర కళలెన్నియో చోటు చేసికొన్నవి. సాధ్యమయినంతవరకు విశదీకరించుటకు ప్రయత్నించి తిని. ఈకళావైదుష్యమొక ప్రత్యేకాంశముగ పరిశోధనజేసిన న్యాయము చేకూరునని నాభావన.

"పావనములు హరి భక్తి వి
భావనములు సర్వ మంత్ర రహస్యో
ద్భావనములు గాయక నిక
రావనములు తాళ్లపాక యన్నయ పదముల్.

—·····—

# సంఖ్యా సూచిక


| | | పుట |
|---|---|---|
| 1. | శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము | 25,26 |
| 2. | శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము | 26 |
| 3. | నిర్వచనోత్తర రామాయణము | (1-13) |
| 4. | భారతీ నిరుక్తి | 588 |
| 5. | శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము | 24 |
| 6. | నన్నెచోడ కుమార సంభవము | 1-42 |
| 7. | సంగీత రత్నాకరము శ్లోకము-4 | 150 |
| 8. | అన్నమాచార్య చరిత్ర | 23 |
| 9. | రఘువంశము | 8-67 |
| 10. | కాళిదాస కళామందిరము | 222 |
| 11. | గాంధర్వ వేదామృతము | 5 |
| 12. | గాంధర్వ వేదామృతము | 5 |
| 13. | ఉదా. అన్నమయ్య పదసాహిత్యములో స్త్రీ | |
| 14. | అన్నమాచార్య చరిత్ర | 30 |
| 15. | అన్నమాచార్య చరిత్ర | 33 |
| 16. | అన్నమయ్య పదసాహిత్యములో స్త్రీ | |
| 17. | గాంధర్వ వేదామృతము | 78 |
| 18. | గాంధర్వ వేదామృతము | 5 |
| 19. | శృంగార సంకీర్తనలు | 320 |
| 20. | విద్యార్థి కల్పతరువు ప్రథమభాగము | 69 |

| | | |
|---|---|---|
| 21. | అన్నమాచార్య చరిత్ర | 45 |
| 22. | అన్నమార్య సంకీర్తన స్వరకుసుమాంజలి | 25 |
| 23. | క్రొత్త సంగీత విద్యా దర్పణము | 31 |
| 24. | ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలు స్వర రచన | 30 |
| 25. | భరతుని నాట్య శాస్త్రము | 16, 17 |
| 26. | తాళ్లపాక పద కవితలు ద్వితీయ భాగము | 51–52 |
| 27. | తెలుగులో పద కవిత | 258, 259 |
| 28. | భరత శాస్త్రం - ప్రశ్నలు - సమాధానాలు | 132 |
| 29. | " " | 78 |
| 30. | దశావతార చరిత్ర | 71–226 |
| 31. | కుమార సంభవ విమర్శనము | 157 |
| 32. | సాహిత్య శిల్ప సమీక్ష | 22–24 |
| 33. | సంగీత రత్నాకరము | 150 |
| 34. | సంగీత రత్నాకరము | 150 |
| 35. | సంగీత రత్నాకరము | 151 |
| 36. | శ్రీనాథుని సాహిత్య ప్రస్థానము | 38 |
| 37. | భరతుని నాట్యశాస్త్రము | 93 |
| 38. | అన్నమాచార్య చరిత్ర | 93 |
| 39. | నృసింహ పురాణము | 5–82 |
| 40. | ధ్వన్యాలోకము | 492 |
| 41. | ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము | 192 |

42. తాళ్లపాక పద కవితలు ద్వితీయ భాగము 198

43. ఆంధ్ర ప్రతాప రుద్ర యశో భూషణము 193

44. ఆంధ్ర ప్రతాప యశో భూషణము 193

45. ఆంధ్ర ప్రతాప రుద్ర యశో భూషణము 194

46. ఆంధ్ర ప్రతాప రుద్ర యశో భూషణము 195

47. ఆంధ్ర ప్రతాప రుద్ర యశో భూషణము 186

48. ఆంధ్ర ప్రతాప రుద్ర యశో భూషణము 196

49. ఆంధ్ర ప్రతాప రుద్ర యశో భూషణము 197

50. ఆంధ్ర ప్రతాప రుద్ర యశోభూషణము 197

51. ఆంధ్ర సాహిత్య దర్పణము 101, 102

52. క్షేత్రయ్య పద సాహిత్యము 177

53. పండితారాధ్య చరిత్ర దీక్షా ప్రకరణము 198

54. శృంగార సంకీర్తనలు పీఠికలు 12, 25, సంపుటాలు

55 సందిగ్ధ పద సమీక్ష 24, 25, 27 సంపుటములు

56. తెలుగులో పదకవిత 195 నుండి 200 వరకు

57. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 42

58. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 44

59. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 208

60. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 168

61. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 165

62. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 162

63. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్పనము 4

64. బృహదారణ్య కోపనిషత్తు 6-3-13

65. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము 610

66. ఆర్య విజ్ఞాన సర్వస్వము 64

67. ఆంధ్రుల సాంఘిక చరిత్ర 143

68. శ్రీమదాంధ్ర మహాభారత శిల్పకళా దర్శనము 48

# అన్నమయ్య లోకజ్ఞత

**నిర్వచనము :**

లోక్యతే సర్వ మస్మిన్నితి లోకః
లోకృదర్శనే - సర్వము దీని యందు గానబడును
జానాతీతిజ్ఞః - ఎరుగువాడు (అమరకోశము)
జ్ఞ: - విద్వాంసుడు (శబ్దరత్నాకరము)
"లోకస్తుభువనేజనే" లోక్యతే ఆలోక్యత ఇతిలోకః
లోకృదర్శనె - చూడబడునది

పై నిర్వచనముల ననుసరించి లోకజ్ఞత యనగా లోకసంబంధ మైన జ్ఞానము అను నర్థమును గ్రహింపవచ్చును.

జగతి గల జెల్లు బళ్లె
నగినగి భాషించునట్టి నానుడి పలుకుల్
దగదన రహిచెడు బువ్వల
సొగసుడుగం బిసికి కంపు చూచిన భంగిన్.

(సంకీర్తనల లక్షణము-59)

పై లక్షణముల కనుగుణముగా అన్నమాచార్య సంకీర్తనము లలో ఎన్నియో నుడులు, నానుడులు, సామెతలు, జాతీయములు ఆయన వాక్కున వెలునడినవి.

సంగీత రత్నాకరమున - సాహిత్య పరముగా వాగ్గేయకారున కుండవలసిన ముఖ్య లక్షణములలో " దేశస్థితిషు చాతుర్ " - ఒకటిగా నేర్కొన బడినది. దేశ స్థితిషు చాతురీ యనగా పాంచాలాది దేశ కాల పరిజ్ఞానము వివిధములైన దేశి - ఏలాది రచనలను గూర్చిన జ్ఞానము.

కవికి లోకజ్ఞత చాల ముఖ్యమైనది. లోక వృత్తమును నిశితముగా పరిశీలించి అందలి విషయములను గ్రహించి, తన ప్రతిభతో కల్పించిన కవిత యందు కూర్చినట్లయిన కవితా సౌందర్య మినుమడించును. ఇట్టి లోకవృత్తులను నిశితముగా పరిశీలించి తన కవితలో పొదిగిన మహాకవి అన్నమయ్య.

అన్నమయ్య జీవితానుభవమే ఇతని లోకజ్ఞతకు కారణమయినదనవచ్చును. ఇతని జీవితము అనేకములైన చిత్ర విచిత్ర సంఘటనలతో కూడుకొన్నది. బాల్యమున స్వగృహము నందే పెద్దలు కసపు దెమ్మనగా విసిగి ఎన్నటి చుట్టంబులని విరక్తి చెందెను. పరుషవారితో కలిసి తిరుమలకు వెళ్ళి వైష్ణవ దీక్షితుడయ్యెను. ప్రాయమున నిద్దరు భార్యలను వివాహము జేసుకొని సంసారి యయ్యెను. భక్తితో భగవంతుని కైవశము చేసికొని తనకుటుంబమున కతడే దైవమైనిలిచెను. బాల్యమైత్రీ పూర్వకమగు అభ్యర్థనమును పురస్కరించుకొని సాళువ నరసింహరాయల వద్ద కొంతకాలముండి, తన ప్రతిభా పాటవముతో రాజ సన్మానమందెను. మతావేశమున పరులతో వాదించెను. తనవాక్కు నరాంకితము చేయనని పట్టుబట్టి నరబలముచే సంకెళ్లు బడెను. దైవ బలముచే శృంఖలమును చేదించుకొనెను. ఎన్ని కష్టములు వచ్చినను పదరచనము మానలేదు. భక్తి కంతరాయము కలుగ నివ్వలేదు. తుది వరకు తాను సంసారియే. కాని మొదటి నుండియు విరాగియే. ఇట్టి వ్యక్తి కెంత లోకానుభవ ముబ్బునో చెప్పనక్కరలేదు. ప్రజ్ఞాచక్షుపైన అన్నమయ్య కెంతో లోకానుభవముండుననుటలో ఆశ్చర్యమేమియును లేదు. మరియు అన్నమయ్య సంచార భక్తుడు. అతడు సంచరించిన ప్రదేశము లెన్నియో గలవు. అందలి ప్రజా జీవనము

నుండియు కొంత గ్రహించి తన లోకానుభవమును మేళవించి తన లోకజ్ఞతను వ్యక్తము చేసెను.

ఎంత లోకానుభవము అంతయు వృథానష్టి
కొంతైనా బ్రహ్మ చింత కోటిలాభము

(2-185)

అని లోకానుభవమున కన్నను దైవచింతన కోటిరెట్లు లాభమని స్పష్టము చేసెను.

అన్నమయ్య లోకజ్ఞతను మనఃప్రవృత్తుల చిత్రణము సాంఘికము - పౌరాణికము అని మూడు విధములుగ వర్గీకరించి పరిశీలింప వచ్చును.

5 : 1 మనః ప్రవృత్తుల చిత్రణము :

ఎదుట వేమైన గోరు నింతలోనె మనసు
అది సంపింభచకున్న నలమట పడును
కదిసి చేకూరితేను ఘనమై హర్షించును
వెద నీరు వంక తుంగ విధమాయ మనసు

(11-122)

కంచూగాదు బెంచూగాదు కడు బెలుచు మనసు
యెంచరాదు ఫంచ్చరాదు యెట్టిదో యీ మనసు

(2-21)

మానవ మనస్తత్వము చాల చంచలము అయినను శక్తిమంతము. అది లోహమైన కంచుగాదు మట్టి పెంకునుగాదు. చాల చిత్రమైనది మానవుని ప్రాపంచిక ప్రవర్తన సర్వము అతని మన

సుపై ఆధారపడి యున్నది. ఎదుట వేమయిన గోరును. కోరినది దక్కకున్న బాధపడు. లభించినచో ఆనందము నీరువంక తుంగ వంటిది మనసని అన్నమయ్య వివరించెను.

తనకే సంతసమయితే - తన భాగ్యము వొగడు
తనకు జింతపుట్టితే దైవము దూరు
మనుజుని గుణమెల్లా మానవుదాకా నిట్లానే.

(8-77)

ఏదైన ఆపదలు కలిగినపుడు యితరులపై నిందలుమోపి వారిని దూషించుట మానవ స్వభావము. మానవుడు తనకేదయిన సంతోష కరమయిన పని జరిగినచో తన భాగ్యమును పొగడుకొనును. విచార ప్రకరమయిన సంఘటన జరిగినచో దైవమును నిందించును. జన్మాంతం మానవ స్వభావమిట్లె యున్నదని అన్నమయ్య మానవ మనస్తత్వమును అద్దములో చూచినట్లు గ్రహించి వర్ణించెను.

ఆపదలు కలిగినపుడు దైవ దూషణమును జేయు మానవుని మనస్తత్వమును సూచింన అన్నమయ్య.

మనసు తన పాలింటి మమకార భూతమ్మై
అనయంబు నిన్నిటికి నాధారమాయ
ఆపదల కన్నిటికి నది మూలమాయ

(4-153)

అని వాపోవుట కద్దు

మనసు యొక్క తత్వమును సమగ్రముగా నవగతము చేసి కొన్న ప్రతిభావంతుడైన కవి అన్నమయ్య. యిట్టి కవి కవితలో మనస్తత్వ చిత్రణము తప్పక తానయ్యే కుదురును.

అన్నమయ్య సంకీర్తనములు ముక్తకములు. దేని కదే మహా .కావ్యము. రస వములతో పరిపుష్టియై సహృదయ రంజకములైన పదములైన పదములలో మనకు పాత్రలు ఎక్కువగా కనిపింపవు. అన్నమయ్య పదములలో ముఖ్యముగా తల్లి, దూతి, నాయికా నాయకులు గ్రామీణులు అను పాత్రలు మనకు తటస్థపడును. నాయకుల సంఖ్య చాల తక్కువ. నాయికలు మాత్రము చాల యెక్కువ మంది గలరు.

మాతృ మనస్తత్వము :

బిడ్డలపై మమకారము తల్లికి ప్రకృతి సిద్ధము. బిడ్డపై తల్లీ హృదయములోని ప్రేమ అవశ్యకతను బట్టి అనేక విధములైన రూపములు దాల్చుచుండును. ఆ ప్రేమే ఆకలిని గుర్తించి అన్నము పెట్టును. నిద్దుర వచ్చినపుడు జోలపాడి జోకొట్టును. చందమామ పాటలు పాడి సంతసింప చేయును. ముస్తాబుచేసి కావలసినవన్నియు సమకూరును. అయినను కాని పనులు చేసిన మందలించును. ఇతరులెవరయినను తన బిడ్డను నిందించిన సహించదు. కన్నెర్ర చేసిన వారిని నిందించును. ఈ గుణములన్నియు మాతృమూర్తికి స్వభావ సహజములు.

అన్నమయ్య మాతృ మనస్తత్వమును మలచిన తీరు.

కడుపులోని శిశువు కన్న దల్లి దన్ని తేను
బెడగు లెంచక కనిపించెనట.

(9-'48)

పై మాట లోక సహజము. గర్భస్థ శిశువు తల్లిని తన్నినచో ఆ బాధను మధురముగా గ్రహించి బిడ్డను కనిపెంచును. అన్నమయ్య వాఙ్మయము నందు మాతృమనస్తత్వ చిత్రణమునకు ప్రతీకగా యశోద పాత్ర మన కన్నులయెదుట దర్శన మిచ్చును. బాలకృష్ణుని దుండగములకు విసుగెత్తిన గోపికలు యశోదతో—

ఇదివో మాయింట నేడు యింతసేసె గృష్ణుడు
ఆదివో మా యింటాను అంతసేసె గృష్ణుడు

.................................

ఒక్కరోలు దాపువెట్టి పుట్టి యెక్కి అందుమీది
చక్కెరెల్లా మెసిగి మా చంటివానిని
వుక్క బెట్టి పుట్టి మీద నునిచి రోలు దీసె
చొక్కి కాసెందున్నాడో చొప్పు ఇదే కంటిమి

(2-160)

అనరాదు వినరాదు అతని మాయలు నేడు
దిన దిన క్రొత్తలాయ దిష్ట మీదే మాకు

(2-167)

నిట్లు విన్నవించిరి. అప్పుడు యశోద ప్రేమాకుల హృదయము వారికి ప్రత్యుత్తర మిట్లొసగినది.

శుద్ధ దేశి

కానరటే పెంచరటే కటకటా బిడ్డలను
నేను మీవలెనే కంటి నెయ్యమైన బిడ్డను
బాయిట బారవేసిన పాలు వెన్నలను

చేయిపెట్ట కుందురటే చిన్నిబిడ్డలు
మీయిండ్లు జతనాన మీరుచేసుకొనక
పాయక దూరేరేల ప్రతిలేని బిడ్డను॥
మూసిన కాగుల నెయ్యి ముంగిటి పెరుగులు
ఆసపడకుందురా ఆడే బిడ్డలు
వోసరించి మోసపోక వుండలేక మీరు
నేసేరింతేసి దూరు చెప్పరాని బిడ్డను
చొక్కమైన కొప్పెరల జున్నులు జిన్నులును
చిక్కిన విడుతురా చిన్నిబిడ్డలు
(12-253)

ఈ ఘట్టమున ఇతరకవులు యశోద పాత్ర చిత్రణమున చూపిన వైవిధ్యము గమనార్హము.

అన్నమయ్య కంటె పూర్వులైన ఆళ్వారులందరు తనివిదీర కృష్ణలీలలను వర్ణించినవారే. వారిలో విష్ణుచిత్తనామధేయుడైన ఆళ్వారు అందరు కృష్ణావతార చేష్టితములనెక్కువ తన్మయత్వముతో వర్ణించెను. శ్రీకృష్ణుని బాలభావమును తల్లిగా గ్రహించి వివరించుట చేతను స్వామికి ఇతడు పెరియాళ్వారుగా వన్నెకెక్కెను.
పెరియాళ్వార్

కేశవనే ఇజ్ఞే, పోతరాయే కిళ్లే సెన్నా శిజ్ఞే పోతరాయే

................

ఓ కేశవ ఇటు రమ్ము నేమ రానని చెప్పక త్వరగా నిటురమ్ము నీయెడ సెనను లేని ఇండ్లకు తిరిగెదవే అయ్యో తగదు. నిన్ను తెడ

డుట యందే కోరికడల నీచులుండుచోట వసించ కిటురమ్మ. తల్లి వలుకుల నాదరించుట బరమ ధర్మముఃకదా దామోదర ఇటురమ్మ. 2

ఎఱ్ఱన :

హరివంశమునందు ఇదే ఘట్టమునందలి యశోద -

మీ సేగులెల్ల నచ్చెద
వేసరకుడు మీరు లేక వేగునె మాకున్
జేసెం జేయడు బాలకు
డాసురపు బనులు నిజము లనియెదడు. 3

ఇట యశోద గోపికల ననునయించి, తాను వారి కష్టములను గుర్తెరిగినదనియు, బాలు నడుపులో బెట్టెదననియు చెప్పిపంపినది.

అన్నమయ్యకు సమకాలికుడైన పోతన - భాగవతమున -

చన్ను విడిచి చన డిట్టటు
వెన్నడు బొరుగిండ్ల త్రోవ లెరుగడు నేడుం
గన్నులు దెరవని మా యీ
చిన్నికుమారుని రవ్వ సేయందగునే.

అన్యమెరుగడు తనయంత నాడుచుండు
మంచివాడీత డెగ్గులు మానరమ్మ
రామలార త్రిలోకాభి రామలార
తల్లులార గుణవతీమ తల్లులార

అని యశోద వారల నొడం బరిచి పంపి కొడుకుం గోపింప్ర జాలకు యుండె 4

యశోద - ఎప్పుడు పాలు పాలని నా ఒటియందే యుండును గాని క్షణమైనను నన్ను విడిచి వెళ్లడు. పొరుగిండ్లకు వెళ్ళుదారులు

తెలియవు. ఈచిన్నవానిని ఇట్లు అందురా ఒక్కడే కూర్చుని తనయంత తానే ఆడుకొనుచుండు బాలుని ఏమీ అనకండి అని వారిని పొగడి, బతిమాలి వారి ఇండ్లకు పంపినది గాని కుమారుని మాత్రము కోపింప జాలకు యుండినది. పెరి ఆళ్వార్ మొదలు అన్నమయ్య వరకు వారి వారి తత్త్వముల ననుసరించి బాలకృష్ణుని లీలలను వర్ణించుట యందు బహిరంగమున మోహన తత్త్వము అంతరంగమున పరతత్త్వమును దర్శించినవారే కృష్ణావతార తత్త్వము నెదిరించిన వారే.

పెరియాళ్వార్ యశోద తన బిడ్డను తానే నిందించు కొని పొరుగిండ్లకు పోకుమనియు, వారెప్పుడు తన బిడ్డను ఆడిపోసుకుందురని తన బిడ్డను పిలిచినది.

ఎట్టిన యశోదయందు లౌకికము, మంచితనము, సామర్థ్యము వ్యక్తము లగుచున్నవి.

పోతన యశోద తన కుమారుని అమాయకత్వమును తననువిడిచి ఎన్నడూ పొరుగిండ్లకు వెళ్లడని ప్రబల సాక్ష్యమిచ్చి వారి నంపినది. కానీ తనబిడ్డను మాత్రము కోపింపలేకపోవుట మాతృ మన స్తత్త్వమును స్వభావోచితము. సహజ సుందరము.

అన్నమయ్య యశోద గోపికలను లోక స్వభావోచితముగ ఏమి మీరందరు కనరా పెంచరా నేను మీవలె నెయ్యమైన బిడ్డను కంటిని. లోకమెరుగని పసిబిడ్డలు బయట పారవేసిన పాలు వెన్నెలలో చెయ్యి పెట్టకుందురా ఆడకునే బిడ్డలు నెయ్యి, పెరుగుల కాశ పడకుందురా జున్నులు, చేతికి చిక్కిన చిన్నిబిడ్డలు విడుతురా దబాయించినది అన్నమయ్య యశోదమ్మకు తనబిడ్డ పొరబాటు తెలియదు. మరియు అవన్నియు చిన్నబిడ్డల తీరు తెన్నులన్నది. ఆత్మీయతా భావము

ఆమె హృదయపు లోతుల నుండి పెల్లుబికినది.

అన్నమయ్య భక్తుడు. బాలకృష్ణుని శిశుత్వమును వర్ణించుట యందు సహజమైన రామణీయకతను ప్రదర్శించెను. మాతృత్వ భావా కృతిగా యశోద చిత్రణము ఈ సంకీర్తన మందలి విశిష్టాంశము. ఈ యశోద అహంకృతితో వ్యవహరించి మాతృత్వ భావవిలసమునకు ప్రతీకగా నిలిచినది. ఇట్టి యశోద పాత్రయొక్క మనస్తత్వమును అన్నమయ్య మలచిన తీరు మనోహరము.

ఇట్టి సంకీర్తనములు మరికొన్ని —

మానరే మాయలు, మగువలు నేకాను కానందు కనతీశిశువు

(3-283)

ఈడ నుండె నిందాక నింటిముంగిట
ఆడ నెందు బోడు గద అప్పుడే

(5-65)

పారెకు నంటకురే జడనందురు
బయిటం బెట్టకురే పక్షులు పారెడి ప్రొద్దు
పోయిమ్మ బాలులకు నొవ్వదందురు

(3-315ఎ)

కన్నతల్లి బిడ్డలకు కాచుక వేన్నయు బాలు
నన్నము నిడి రక్షించి నటువలెను

(2-343)

అడి వచ్చిన బిడ్డని నవరాధి జేసి తల్లి
పోడక యన్నము వెట్టకుండ వచ్చునా

(2-214)

ఉగ్గు పెట్టరే వోయమ్మా - చె
య్యొగ్గె నిదె శిశువోయమ్మా -
(శృ 3 - 483)

ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు - వాని
బట్టి తెచ్చి పొట్టనిండ బాలు వోయరే
(11-2-20)

ముద్దుగారగా నిదె ముంగిట నిలుచున్నాడు
వొద్దికేగి చెలులెల్ల వురడించరే
(30-160)

ధావతి దల్లి దండ్రులు తమ బిడ్డల తనువుల
బంకము లంటినను యేవిధముల నీరార్చి పెంతురట.
(3-392)

శిశు మనస్తత్వము

అన్నమయ్య శిశు మనస్తత్వమును చిత్రించుటకు బాలక్రిష్ణుని చిలిపిచేష్టలే ముఖ్యకారణములు. ఇతని దృష్టియందు బాలకృష్ణుడు పరబ్రహ్మమైనప్పటికి పాత్ర చిత్రీకరణము నందు మాత్రము, లోక సామాన్యమైన బాలుడే !

వేకువ జామున లేచి వేడుక క్రిష్ణుడు తల్లి
ఆకలయ్యీ ననుచు నొయ్యనె మంచము దిగి
కాకలతో పసివాడి కన్నులు పులుముకొంటా
యే కరుచు నమ్మ్నవాడు.

బాలుల తో పురసెల్ల బరువులు పెట్టి పెట్టి
చాలుకొని యాడి యాడి దామెక్కగా వచ్చి

కేలు చూచి వెన్న డిగి కిందువడీ —

(30-160)

వేకువజామున నిద్రలేచి స్త్రీలు గృహకృత్యములలో నిమగ్న మగుచుందురు. బిడ్డ నిద్రలేవగనే ప్రక్కన అమ్మ కనబడదు, అప్పు డాబాలుడు వెంటనే మంచము దిగి అమ్మా! అకలనుచు కన్నులుపులుము కొనుచు నిబడుట వేళకు తినక తోటివారితో చేరి ఊరంతయు తిరిగితిరిగి ఇంటికి వచ్చి తినుట కేమయినను అడుగుట లోకమున సాధారణముగా జరుగుచుండును. మరియు 'ఆకసమున నున్న చందురుని వెన్నముద్ద యని భావించి చేయిచాచి అందులేక మారాముచేయుట, నీటిలోన తన నీడజూచి పట్టనెంచి కలతపడిన నీటితో తిరిగి తన ప్రతిబింబముగనబడు వరకు వేచి చూచుట' — (శృ 3-534) మొదలగు చేష్టలన్నియు శిశు మనస్తత్వమున అద్దములో కనబడినంత స్వచ్ఛముగా అన్నమయ్య చిత్రించెను.

శిశు మనస్తత్వము కనబడు సందర్భములు :—

తల్లి దండ్రి గలవాడు తప్పులేమైనా జేసి
తల్లితో ముద్దు గుసి తప్పించినట్టు

(9-166)

ఆశ తల్లి దండ్రి మోము అట్టె చూచి శిశువులు
ఏ సుఖ దుఃఖములు దామెరగనట్టు

(9-101)

తల్లి బాసి బిడ్డలెల్ల దల్లడించినట్టు

(11-2-31)

తల్లి గోపించి మొత్తిన దనయుడు తల్లికొంగే
యెల్లగా బట్టి పెనగి యేడిచినట్టు

కన్నతండ్రి బాలుని, జంకంబెట్టి దించితేను
కొన్నేసి విలుచు ముద్దు గునిసినట్లు

(2-455)

కోపగించి పంకబిడ్డ గిరి తల్లిడించి తేను
పై పైనే వడుగాక పాసి పొయ్యా నా
చెక్కు మీటి పాలు పెంచిన దాది వోయగాను
గక్కున మింగుట గాక కారనీనా.

(2-400)

చందమామ బాడి తల్లి సరి పొత్తుకు రమ్మంటే
చందురు జూచి కృష్ణుడు సన్న జేసెను.

(10-358)

ఒక్కరోలు దాపువెట్టి పుట్టి యెక్కి అందుమీది
చక్కెరల్లా మెసగి మా చంటి వానిని
పుక్కటబట్టి పుట్టి మీద నునుచి రోలు దీసె
చొక్కి తా నెందున్నాడో

(2-166)

పసిబిడ్డలకు నాస పాలచంటిపై నున్నట్లు

(21-46)

అదెడి బాలుల వారి అంగిలి చూపుమని
తోడనే వాండ్ల నోర దుమ్ములు చల్లి
తేట తీగెలు సొమ్ముంటా దేహము నిండా గట్టి
తీటకు గాక బాలులు తెగి వాపోగా
కాకి జున్ను జున్నులంటా గంపెడేసి తినిపించి
వాకొలిపి బాలులెల్ల వాపోవగా.

(2-167)

గామడై పారితెంచి కాగెడి వెన్నలలోన
చేమపువు కడియాల చేయి పెట్టి
చీమ గుట్టెనని తన చెక్కిట గన్నీరు జార
వేమరు వాపోయే వాని వెడ్డు వెట్టరే
ముచ్చువలె వచ్చి తన ముంగమురువుల చేయి
తచ్చెడి పెరుగులోన తగ బెట్టి
నొచ్చెనని చెయిదీసి నోరనెల్ల దొల్లుగార
వొచ్చెలి వాపోవు వాని నూరడించిరే.

(11-2-20)

తల్లి దండ్రి గలవారు తమ లేము లెఱుగక
చెల్ల పిల్లలై యాటల జెందిన యట్టు

(8-54)

పెంచేటి తల్లి దండ్రులు ప్రియమై వడ్డించుగాను
కొంచము కాలదన్న సంగతియా బిడ్డలకు

(8-20)

రోల గట్టించుక పెద్ద రోలలుగా వాపోవుబాలుని

(1-311)

అంట బారి పట్టుకోరె అమ్మలాల యిదె
కాగెడు పెరుగు చాడె కవ్వముతో బొడిచి
లేగల దోలుకొని అలిగి పోయీని
కాగ తనమున వాడె రాతిరి నారగించడు
అగి నన్ను గూడడిగె నయ్యో ఇందాకను
కొలదిగాని పెరుగు కొసరి కొసరి పోరి

కలవూరు గాయలెల్ల గలచిపెట్టి
పలుకడు చేతిచట్టి పారవేసి బోయీనదె
చెలగుచు పూగట్టె జెల్ల బోయిందా కను ॥

మట్టు వడకిటు నూరు మారులైనా నారగించు
యెట్టు నేడాకట ధరియించెనో యిందాకను
(1-1€2)

చదివించే అయగారు జంకించి చూచితేను
వొదిగి చదువుగాక దోవననీనా
(1-400)

అన్నమయ్య తల్లిదండ్రుల పెంపకములో లేని బిడ్డలు కాకులని ఒకచోట చెప్పిరి.

తల్లి దండ్రి పెంచనట్టి తగు బలు గాకి చూర
చల్లు బుప్పాడి దొంగిలిన జాజర కాదు
(13-324)

దూతీ మనస్తత్వము ః

"దూయతే స్త్రీవా పుమాన్ వా అనయేతి దూతీదూజ్ పరితాపే
దీని చేత స్త్రీ గాని పురుషుడు గాని అన్యోన్య విషయమై
పరితపింప జేయబడును. (అమరకోశము)
స్వగమంరరీ కారుడు—
"దూత్య వ్యాపార పారంగతా దూతీ తస్యాః సంఘటన
విరహ నివేదనాదిని కర్మాణి" అని దూతీ నిరూపణము
గావించి యున్నాడు. 5

దూతికకు కళాకౌశలము, ఉత్సాహము, భక్తి, చిత్తజ్ఞత, స్మృతి, మాధుర్యము, పరిహాస విజ్ఞానము, మాట నేర్పు, ఉండవలసిన గుణములు. 6

వీరు నాయిక మనోభావమును తమమాట పై పుణ్యముతో నాయకునికి దెలుపుదురు. అట్లె వీరలు నాయిక కడకుం బంపుటకు నాయకులనును దూతికిలగుదురు. నాయికుడు తనంతట తానుగా విరహమును వ్యక్తము చేయుట చాలతక్కువ. కానీ దూతి తెలిపిన నాయకుని విరహావస్థ చమత్కారముగా నుండును. మరియు నాయికా నాయకులకు సన్నిహితులై వారి గుణములను కొనియాడి వారి చిత్తవృత్తులెెరింగి పైయుక్తికా కావసరములు తీర్చుట యందు చాకచక్యమును ప్రదర్శించు నేర్పు దూతికల కుండవలయును. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికామాలాడి నాయికా నాయకుల మెప్పును పొందగలది దూతి. ఒక విధముగా వీరిరువురి బాహ్య హృదయమే దూతి యనవచ్చును. అట్లని దూతి కొక ప్రత్యేక వ్యక్తిత్వము౦డక పోదు. తన కార్యతత్పరతను నాయికా నాయకుల యెదుట చక్కగ వ్యక్తము చేయగలదు. తన ప్రాజ్ఞతను మా నేర్పును ప్రదర్శించి వారిరువురి అన్యోన్య విషయమై పరితపింప జేయును.

అందులకు ఒక చక్కటి ఉదాహరణము—

సామంతం

అతని దెసచూచి నిన్నపుడు దూరితి మమ్మ
వెతదీర నికనైన విచ్చేయవమ్మా
ఉదయ చందురు జూచి పువిద నీమోమనచు

అదన రాపైతి వని యలిగి యవ్వలి మోమాయ విభుడు
యెదిటి మేఘము జూచి యిదియె నీతురు మనుచు
కొదలుచుమ తలవంచి కొసరెనిన్ను

చిలుక వలుకులు నీదు వలుకులుకని యిందాక
యెల యించితని గొఱిగి యెడసి వీనులు మూసుకొని
యుండెను

తళకునను మెరువ నంతట నీదు చూపులవి
తెలియని భ్రమల దోమతెరలోని కేగె
కోవిలల రొవిదలు విస్తికొమ్మ నీయెలుగనుచు
భావజుచే బరచితని వదరి నిను వేవేలు మాటలాడె

(15-80)

ఇట నాయకుని విరహావస్థను, నాయకునకు నాయిక పైగల అమితానురాగమును చతురముగా చెప్పగలిగిన దూతి పాత్ర చిత్రణ మత్యంత మనోహరము.

నాయిక విరహ వేదనము :-

హిజ్జజీ

తరుణిపై మరునికి దయలేదు నీవు
మరునినే పోలితి మరియేటి బ్రదుకు
ఎదురు చూచి చూచి యింతక యేమౌనో
హృదయము ఝల్లనీ నిటు దలచి
పొదల తీగెల యింట బొరలి యేమౌనో
మదిరాక్షి కౌగలైన మరియేటి బ్రదుకు

ఇంతి గలయకున్న నింక నెంత యానో
పంతపు వేంకటరాయ భయమయ్యీని
ఇంత నీకరుణ నిక నెంత నెంత యానో
మంతన మింత లేకున్న మరియేటి బ్రదుకు॥
(12-60)

దూతి నాయకునివద్ద కేగె, అతనికి జాలి పుట్టునట్లు నాయిక పరిస్థితిని వివరించును. పరేంగిత జ్ఞానమరసిన దూతి మనస్తత్వ మిందు చిత్రితము.

నాయిక విరహము

చిత్తగించి చూడవయ్యా చిగురు బోడి దిక్కు బత్తి నీవుగల దాపె భాగ్యము కొలదయ్య (17-442) నీకెదురు చూచిచూచి నెలత వన్నెంపె నిదె రాకుండితే నాపెవచ్చి రావయ్యా నీవూ (17-594) వనితభాగ్యంబు దేవర చిత్తము - మాకు బనిగాదు యింక నీపాదంబులాన - వేంకటేశ నీవిపుడిట్టె పాలించకున్న నీపాదంబులాన (శృ 12-23) ప్రాణము సందియమైన యీ పడతికి బ్రాణము వచ్చెను. ప్రాణేశుడు తిరువేంకట పతి కరుణించినను ఏణాక్షి కొకతెకుగానీ యఖిలంబునకీ దేవుడు ప్రాణము, ప్రాణంబునియెడు పలుకిది నిజమాయ- ఈ విధముగా దూతిచేత వివరింపబడినది, ఇట నాయకుని దైవత్వమునుగూడ అన్నమయ్య చాటి చెప్పెను.

నాయిక మనస్తత్వము :

అన్నమయ్య బహు విధ నాయికా భేదములను వారి మనస్తత్వములను బహు సున్నితముగా చిత్రించెను.

## ఆ హి రి

ముచ్చట కెవ్వరు లేరు మోహమిదె బలుదూరు
యెచ్చట నెవ్వరు లేరు ఏటికి నాపేరు
మంచముపై నుండరాదు మలగుపై బొద్దుపోదు
నించిన పుయ్యాలలో నిద్దురరాదు
అంచెల గన్నుల అపరాదాతనింటాసి
యించుకంత నిలువలే నెట్లు ధరియింతున్‖

చప్పరించే టిల్లు చూచి ప్రాణము నిలువరాదు
దిప్పెచూచి తాలిమైన దిప్పగరాడు
దుప్పటపు బయ్యదపై దోగిన తటు పుణుగు
దుప్పటపు నాటసమై పొక్కె నేమి సేతునే.
చింతతో ధరించరాదు చెల్లబ మేనైన బోదు
ఇంతట జెలులకైన యెఱుకలేదు

(12-267)

నాయకుడు తనచెంతలేని సమయమున నాయిక మనస్తత్వ ము ను లోకసహజముగా అన్నమయ్య చిత్రించెను. మాటలు నేరుతు వుగామయమ్మా, యింటికి దాతని నీవే యేలవమ్మా - (3-425) నీ కంకణము గట్టి నట్టి నెలత నేను ఆకంబు దీరుచవయ్యాఅపరాధి నేను (14-9) మొదలగు సంకీర్తనములలో స్త్రీ మనస్తత్వమును చక్కగా చిత్రించెను.

నాయకుని మనస్తత్వము

ప్రత్యక్షముగా నాయక ప్రసక్తి గల పదములు అన్నమయ్య సాహిత్యమున చాల తక్కువ, నాయకుడు నాయికను తలచితన విర హమును వ్యక్తముచేయుట ఒక విధము, మరియొక విధమున నాయ

కుడు నాయిక సౌందర్య వర్ణనము చేయుట, మరియు ఆమె యందా తనికి గల ప్రేమాధిక్యము వర్ణింపబడినది.

రామక్రియ

ఆకెవో నాప్రాణ మోహనపు రాణి
దాకొని వేవేలు కాంతలలోన మన్నది
ముదిత కురుల నెల్లా ముత్యములు మాణికాలు
గుదిగుచ్చి కీలుగంటు కొన్నది
సదరపు పసిడి వజ్రాల చనుకట్టుది
అదెపైడి పూవుల వయ్యారదవల్లె నాటురి॥

పచ్చలు దాచిన యట్టి పాదుకలు మెట్టినది
అచ్చున మొగపుల మొల నూల్లది
అచ్చపు టుంగరముల అందెలు బాయపట్టాలు
గచ్చుల ముంజేతుల కంకణ సూడిగేలది

నానా భూషణముల నానాసింగారాల
పొని పట్టి వాదెక్కె తప్పక చూచేది.

(15_79)

పురుష మనస్తత్వముపై సంకీర్తనమున చిత్రీకరింపబడినది.

మనఃప్రవృత్తి చిత్రణా కౌశలము కవుల కొక ముఖ్యలక్షణము. పాత్రల బహిరాకార చేష్టలతోబాటు తదీయ హృదయ గతాభిప్రాయములను గూడ వ్యక్తము నేయుటయే కౌశలము. అట్టి భావ వ్యక్తీకరణము అన్నమయ్య వాఙ్మయమున పెక్కుచోట్ల గాంచవచ్చును. అన్నమయ్య మానవ మనస్తత్వమును చక్కగా విమర్శించి పరిశీలించి

సందర్భానుసారముగ, పాత్రల సన్నివేశాను గుణమున విశ్లేషించిన తీరు రమణీయము.

అన్నమయ్య వాఙ్మయ రాశియందు వ్యక్తమగు స్త్రీ పురుషుల మన స్తత్వము—

స్త్రీ మన స్తత్వము—

అలిగేదే సహజము ఆడువారికి (15-6)
ఇంతి గుణము కఠినమా (15-75)
అంతేసి యెరగలేము ఆడువారము (14-85)
పతితోడి చలములు పడతుల కేటికే
యితవు దెలుసు కోవే యిడేరు బనులు (28-519)

మగవానితో బలిమి మగువల కమరునా
వెగటు లేక యిట్టె వినియమే సేయవే (28-511)
దొరపాటి వనితలు దూరుదురావతులను
తొరలుచు గొనియాడుదురుగాక (28-421)

పురుషతత్వము—

మగవాడు మాయకాడు (4-54)
మగవాడేమి సేసినాను మరియేడా నెగ్గులేదు
తగవులు దప్పినాను తప్పులెంచరు (30-516)
మనివాని కేటి యెగ్గు— (30-246)
వెలయాండ్లయిన వారి వేడుక చూతురుగాక
బలిమి నిల్లాండ్ల మీద బత్తి సేసేరా (30-244)
మగవాడు ధీరుండు మనసుదివ్వంగనోపు (3-558)

మగవాడెంత చక్కని మగువ గలిగినను
మిగుల ఎరొకతెతో మేలమాడును (3-96)

దొడ్డ వాడైన వానికి దోసము లేదు
వొడ్డా రాలేమి సేసివా వొద్దనే వారెవ్వరే (31-46)

వరకాంత గూడే లోక భయము (అ. 3-311)

మగవాని మనసు మెత్తనిది (13-248)

రాజును గూర్చి అభిప్రాయము :

మత్తిలి జీవుడనేటి మహిమ గలుగు రాజు
చిత్తమనియెడి పెద్ద సింహాసనంబెక్కి
బత్తితో బంచేంద్రియపు పరివారము గొలువ
చిత్తజం పారుపత్యము సేసీ నిదివో॥

కడు మదించి నహంకారమనే యేనుగపై
యెడనెడ నెక్కి తోలీనిదె జీవుడను రాజు
బడిబడి గర్మముల పౌజులు దీర్చురో
వెడమాయ పట్టణపు వీధుల నేగిని

మించిన సంసారమనే మేడలో నేకాంతమున
పొంచి జీవుడనే రాజు భోగము భోగించగా
(9-97)

కాముడనియెడి రాజు గద్దె మీదనుండగాను
దీము గోవపు ప్రధాని దిక్కులేలేని (1-488)

భూవతి యీతడే పొగిడి కొలువరో (8-28)

దొరయైన వాని చేత తుదకెక్కకుండునా (28-423)

రాజాజ్ఞ మరలించర రజేకర్త (2-447)

ఎన్న నొక బంటునేలి యేలికె నేననుకొందు
(2-428)

బలముగల రాజుకు భయమేమియు లేదు
(2-254)

ఎన్నగ బంట్ల నేలే యేలిక జీతాలు వెట్టి
మన్నించి కాచుకొని మనిపిన యట్లు (2-343)

సరిగాడు వీడన వలదు జగమున రాజువలసినదేవులు
యిరవుగ నందరు లోకము లోవల నానుడి మాట
(2-298)

ధరణీశు వసులకు దగు బందె లీదట
(10-245)

నీకడ నిన్నే కొలిచి నీయువ్వఁబడెచ్చి వాని
పైకొని చోవుటగాక బలిమా రాజాజ్ఞతో
(7-209)

అరిద్దైన దధియు రాజాజ్ఞ గనక
రాజు బెండ్లాడిన యట్టి రమణి యేజాతైనా
పూజితమ్మై యిన్నిటాను భోగించినట్లు
(అ 3-449)

రాచయీనికి గజ మున్నదా (10-243)

రాజు చేసిన యాజ్ఞ రాజుకంటె నెక్కుడు (2-72)

బంటును గూర్చి అన్నమయ్య అభిప్రాయములు :—

ఏలికె గల బంటుకు యెక్కడిద్ది విచారము
(2-237)

ఏలికకై పగవారి నెదిరించి బంటోకడు
మేలై పదవులంది మెరసీనట
(2-352)

వన్ని నే నొకరి గొల్పి బంట నందును (2-428)

సేవసేయు చుండగాను జీతము మానువరాదు (2-434)

రాజువద్దనున్న బంటు రాజే తానౌనా
రాజసపు చనవరి రచనే కాక (2-139)

సొమ్ము దిన బుట్టినట్టి సోమరి బంటేలికకు
ఇమ్ముల నందుకు ప్రతి ఏమి సేసేని
చిమ్ముచు నాతడు నేమించిన పనిపాటలలో
వుమ్మడి, జేసేటి వట్టి పూడిగాలే కాక (2-484)

ఏలికె నమ్మిన బంటేరికి ప్రియము చెప్ప
కోలి బతి వాకిలిగా చుండిన యట్టు (8-54)

ఏలినవారు వెట్టగా నేపున దొత్తులు బంట్లు
ఆలకించి పరుల బోయడుగ నట్టు (3-390)
బలువుతో నొక రాజుబట్టి కొలిచిన వాడు
నలిగెతో నాకెవ్వరు సిరి యనీని (1-504)

గ్రామీణ మనః ప్రవృత్తి చిత్రణ :

భారతీయ జీవన విధానమును ప్రతిబింబింప జేయునవి గ్రామములు. అట్టిగ్రామప్రజల సాంఘిక జీవనము అన్నమయ్య వాఙ్మయమున కాననగును. అన్నమయ్యకు జానపద జీవితము నందభినివేశము మిక్కుటము. ఇతడు గ్రామీణుల జీవనమును కనులార గాంచి యనుభవించి యుండవచ్చును. తాళ్లపాక గ్రామమునందు జీవితమును గడిపినపుడు గ్రామీణ జీవితము నందలి ప్రతి అంశమును పరిశీలించి యుండవచ్చును. సందర్భము సన్నివేశము వచ్చినపుడంతయు గ్రామీణుల మనస్తత్వమును చక్కగా వ్యక్తము చేసెను.

గ్రామీణుల స్వభావము చాల చిత్రమైనది. సంఘమున జరుగు సంఘటనవల్ల మౌనము వహించక ఒక్కరికి కలుగు నష్టమును అందరు పంచుకొనుటను అన్నమయ్య చక్కగ చిత్రించిన తీరు క్రింది సంకీర్తనమున వ్యక్తమగు చున్నది.

ఇలమీద తమ సొమ్ము లెవ్వరివద్ద నుండినా
తలపిడి కొలుపిడి తగిలినట్టు
చేరి తమ వూరి వారి చెఱ వట్టుకొని పోతే
కోరి కుయి వోయి వారి తెచ్చు కొన్నట్టు
ఒడిదప్పి తిరిగేటి పడుచుల తమవారు
తడయక తెచ్చుక ఆదరించి నట్టు

(2-5)

తెరువు దప్పి యడవి దిరిగేటి వారి దెచ్చి
తెరువున బెట్టుదురు తెలిసినవారలు
దిక్కుమాలినట్టి వారి దెచ్చి దయగలవారు
దిక్కయి కాతురు వారి డిగి దోయరు
అవల భయపడ్డ వారంగడి బడితే దొర
తోవ (వు) ల విచారించి వూరడింతు రంతలోనే.

(8.70)

అమాయకులైన వారి ప్రవృత్తి :

అరుత లింగము గట్టి యది నమ్మజాలక
వరుపత మేగిన బత్తుడ నైతి
సరుస మేకపిల్ల జంక బెట్టుక నూత
నరయు గొల్లని రీతి

ముడుపు కొంగున గట్టి మూల మూలల వెదకే వెడమతి (1-19)

శ్రీ వెంకటేశు తేరు దీసేటి మనుజు లెల్లాను
సేవగా నేమే తీసితి మందురు (3-283)
చింతకాయ కజ్జాయము చేరి యినుమంత వుంటే
అంతటనే నోరూరు వందరికి (3-293)

బావా మరదళ్ల సరాగములు :-

ఓహో అదేమోయి వోబావ యింక
వోవనంటే బోవునటే వోవో మరదలా॥

వొరసే వదేమోయి వోబావ నిన్ను
వొరసీ బో నీకు చాలె వోమరదల
వొరకు సెత్తుకుసరి వోబావ నీవె
వొర తొమ్మిది చా చేవో వో మరదలా॥

వొగరు లాడే వోయి ఓబావ నీకు
వొగరు మోవి చిగురు వోమరదల
వొగరు చిగురె చేగ వోబావ, అదె
వొగి బిసికితే బసురోవో మరదలా॥

వొంటి దగ్గరే వోయి వోబావహకు
నొంటిగాదు నీవుండగ నోమరదల
గొటపై శ్రీవేంకటాద్రి గూడితి బావమన
కొంటి నేల ఆమాటలో వోమరదలా (15-51)

గ్రామీణ మనః ప్రవృత్తులను ప్రతిబింబింప జేయు ఈ బావ మరదళ్ల సరసములలో ఒకవిధమైన మోటుదనము, దీనితో వారొక హాస్యము, చమత్కారములు గోచరించుచుండును.

పొత్తుల మగడు —

అన్నమయ్య ఇరువు రతివల మధ్య నలిగినభర్త. ఆకష్టసుఖము లతనికి తెలిసినంతగా మరెవరికి తెలియదు. కనుక అతని సాహిత్యమున ఇద్దరు భార్యల భర్త పరిస్థితి వెలకొన్నది. అన్నమయ్య కాలమున బహు భార్యాత్వము సహజమై యుండినట్లున్నది. స్వానుభవమునకు లోకానుభవం తోడై పొత్తుల మగడు, పొత్తుల మగువ, పొత్తుల వలపులు చక్కగా చిత్రింపబడినవి.

పొత్తుల మగడవట పొరచి కాపురమట
యిత్తల నాపై భక్తి యింకా నీకు గలదా

(5-106)

దేవగాంధారి

కొత్తలు నీ చేతలు గోవిందరాజ
పొత్తుల మగడవై భోగించే విపుడు॥

పాదము లిద్దరి మీద బంచివేసి చాచుకొని
సోదించి నీవిరుమొన సూదివైతివి
సాదించి యిద్దరు చేతి సన్నుల నిన్ను నొత్తగా
దాదాత వలపు దూచే తాసువలె నైతివి॥

కను సన్నల నిద్దరి కళలు రేచి రేచి
వన్నె సరసముల కావడి వైతివి

అన్నిటా నెలవుల నవ్వా పెకు నీపెకు నిచ్చి
వన్ని రెండు చక్రముల బండివైతివి॥

అండనె శ్రీవెంకటేశ అదె గోవిందరావై
చండి దీర సిరికి భూపతికి నీవు
రెండు చేతుల యిద్దరికి గా గిలిచ్చి యిచ్చి
కొండుక జమళి పెండ్లి కొడుకవు నైతివి
(13-:83)

ఇద్దరతివల భర్త వలపు తూచే తాసువంటి వాడని అన్నమయ్య చమత్కరించుట హృద్యము. ఎందుకన అ తాసు యెటు మొగ్గిననూ ముప్పు తప్పదు. కనుక సమ తూకముండవలెను. ఒకరిపై అనురాగము చూపిన మరొకరికి కోపకారణమగును. అట్లే కావడితో నుపమించుటయు అతని లోకానుభవమును చాటుచున్నది.
ఇట్టివే మరికొన్ని పదములు :

ఆహిరి

నెట్లన ధర్మపుణ్యాలు నీచేతివి
గట్టి పెండ్లి కొడుకవు కానిమ్మనవలెను
సారె సారె నిన్ను నాకె సాకిరులే యడిగీని
చేరి నీవెరిగినంత చెప్పవయ్యా
పోరచి వచ్చినయట్టి పొత్తుల మగవాడవు నీ

నిక్కి నిక్కి యప్పటిని నీ మొగము చూచీని
పక్కన నాపెను వొద బరపవయ్యా

యెక్కుడుగా దొల్లె నీవు యిద్దరాండ్ల మగడవు
వొక్కమటే సంతిసావ వొడబడవలెను

కొత్త కొత్త మొరగుల గొంగువంటి తీసీని
చిత్తగించి సన్నలై నా జేయవయ్యా
సత్తుగా శ్రీవేంకటేశ సరివారి మగడవు
హత్తి కూడితివి నిన్ను వట్టి మెచ్చవలెను

(28-516)

సొలపు మాటల నిట్టే చూపులనే జంకించి
చలము సాధించనే సత్యభామనా
రేపు మాపు గోర దమ్మి రేకులనే లేఖ వ్రాసి
రూపు నీకు జెప్పివంవరుకుమిడినా

(12-43)

ఓలి నిరువురు సతుల నాలింగనము సేయ
లోలు డటుగాన నాలుగు చేతులాయ

(1-105)

పొత్తుల మగువ :

సౌరాష్ట్రం :

పొత్తుల మగువలకు బోవునాయింక
యిత్తల గూడుండుదము యీడకిట్టేరావే॥
మచ్చరము నాకేలే మగడు మొదలనే
మచ్చికచేసి నిన్ను మన్నించునట
మెచ్చు నూర్పు నీకేలే వెరపునింకానేలే॥

వెంగెమాడ నా కేలే విభల వేడుకపడి
సింగారించి నిన్ను రట్టు సేసుదానట
ముంగిటనే కొంకనేలే ముసి ముసి నవ్వులేలే
సంగడి బువానకు చలి వాసిరావే॥
పెనగగ నా కేలే ప్రియుడు లోలోనెవిచ్చి
కనుసన్న సేసి నిన్ను గలపునట (13-249)

పొత్తు అనగా ఉమ్మడి అని యర్థము. ఇట భర్త వలపు ఇద్దరు స్త్రీలు సమముగా అనుభవించుట, మరియు వారిరువురి నడుమ రాజీ కుదురుట అను విషయములు సూచితములు. ఇట్టి ప్రభావమే ప్రధానముగా గల మరియొక పదము:

కాంబోది

ఒక్క మొగ నాండ్లకు వొరటు లెందా కానే
వెక్కసపు బొత్తుగూడి వేడుకతో నుందమే॥

అప్పుడు నేనన్న మాటలన్నియు నోరుచుకోవే
చెప్పిన నా ప్రియములు చేకొనవే
యెప్పుడూ నక్కచెల్లెండ్ల మేటికే మనలోవాదు
కప్పిన పొందుల తోడ కాపురాలు సేతమే॥

మనలో నిక సవతి మచ్చరాలు మానదమే
వొనర బాసలు సేసు కుండుదమే
ననుపు జుట్లాలమై నవ్వుతా జెలగుదమే
మనసు లొక్కటి గాగ మచ్చికలు సేతమే॥

యెగ్గులును దప్పులును యెన్నడు నెంచవలదే
వొగ్గి వరుస వంతుల నొద్ది కౌదమే

సిగ్గు వరుస వంతుల నొద్ది కొదమే
సిగ్గుదేర నిన్నూ నన్నూ శ్రీవేంకటేశుడు గూడె
తగ్గని యానందాన తనివి నొందుదమే

(31-429)

పొత్తుల వలపు :

ముఖారి

పొత్తుల వలపు గద్దా భూమిలోనను
యిత్తల నీచేతలకు నేమందు నిన్నును

బత్తితోడ నాపై నీకు పాదాలొత్తగాను
హత్తి నామొగము చూచే వదేమి నీవు
కొత్తలుగా నాపెనిన్ను గొచ్చి కొచ్చి చూడగాను
చిత్తగించి నాపై నేల చేయి చాచేవు

మచ్చికతో నాపె నీతో మాటలెల్లా నాడగాను
అచ్చలాన నాతో నవ్వేవదేమి నీవు
పచ్చిదేర నాపె నీకు బాగాలందియ్యగాను
ఇచ్చకానకు నాకిచ్చే వింతలోనే నీవు

పెట్టుకొని సేవలాపె నీపై జల్లగా నాకు
అట్టె వచ్చడము గప్పే వదేమి నీవు యిట్టె
శ్రీవెంకటేశుడ యిద్దరి నేతివిదె
గట్టిగా మేలువాడపై కలిగితివి నాకు

(28-441)

నాయికా నాయకుని చెయిదములను ఖండించుటపై వదమున కానవగుచున్నది.

5 : 2 సామాజిక లోకజ్ఞత :

1. అనంత వ్రతము - నోములు

వ్రతము : "నియమో వ్రత మస్త్రీ తచ్చోపవాసాది పుణ్యకమ్
నియమ్యత ఇతి నియమః యము ఉపరమే
శాస్త్రముచేత నియమింప బడునది.
వ్రత్యతే అన్నాదిక మనేనేతి వ్రతం అ. వ్న
వ్రతీ వర్జనే. అన్నాదులు దీనిచేత విడువబడును.
పుణ్యహేతుత్వాత్ పుణ్యకం
పుణ్యహేతువు శాస్త్రవిహితమైన
నియమము వ్రతమునబడును. ఉపవాసాది
రూపమైన యివ్రతము పుణ్యకమనంబడును.

వ్రతము : ఉపవాసాది పుణ్యకర్మము నోము

(శబ్దరత్నాకరము)

పై నిర్వచనముల ననుసరించి వ్రతము - నోము సమానార్థకములని తేలినది. ప్రాచీనకాలము నుండియు స్త్రీలు ఈ వ్రతములను విశేషముగా నాచరించుచుండిరి. ఇవి ఎక్కువగా సంతానము సౌభాగ్యమును కోరిచేయునట్టి కామ్యక వ్రతము లనవచ్చును. అన్నమయ్య సాహిత్యమున స్త్రీలు-గొంతిదామెరనోము గౌరినోము, ముచ్చింతనోము, చిట్టిబొమ్మునోము, మొలకల నోము, మోనదాగెలు నోము - నోచుకొనినట్లుచు. ఆ నోము ఫలము సఫలమైనట్లును (12-127) పేర్కొనబడినది. "నుడుగులు దప్పినాను నోము ఫలము దప్పదు" (15-22) అని అన్నమయ్య చమత్కరించెను.

అన్నమయ్య సాహిత్యమున అనంతవ్రతమును గూర్చియు, ఆ వ్రత ఫలితమును గూర్చియు ఉంకించబడినది.

శుద్ధవసంతం

ఎదుటి విధానము, వెటు చూచిన నీ
వదె వేంకటగిరి యనంతుడా॥

సొగసి భాద్రపద శుద్ధ చతుర్దశి
తగు వేడుక నిందరు గొలువ
పగటు సంపదలు బహుళమొసగునీ
వగు వేంకటగిరి యనంతుడా॥

తొలుత సుశీలకు దుశ్శీల వలన
వెలయ సంపదల విముఖుడవై
వెలెనని కొలిచినవి గాచిన మా
యల వేంకటగిరి యనంతు డా॥

కరుణ గాచితివి కౌండిన్యునిమును
పరగిన వృద్ధ బ్రాహ్మణుడవై
దొరవులు మావులు ధ్రువముగ గాచివ
వారి వేంకటగిరి యనంతు డా॥

(అ 1-344)

అనంతరూపుడైన పద్మనాభస్వామి ఈ వ్రతమున ప్రధాన దైవము. ఎటుచూచిన నీవదె యనుట స్వామి సర్వాంతర్యామిత్వమిట సూచితము.

"అనంత వ్రత మిత్యస్తి సర్వపాప ప్రణాశనం
సర్వసిద్ధి ప్రదం నృణాం, స్త్రీణాం చైవయుధి,
ష్టిరః అనంత కీర్తవం నృణామనంత శ్రీకరంశుభం
అనంత పుత్ర సుఖదా మనన్తా భీష్మదాయకమ్
శుక్లపక్షే చతుర్థశ్యాం మాసి భాద్రపదే శుభే
తస్యానుష్ఠాన మాత్రేణ సర్వపాపైః వ్రిముచ్యతే"?

అని శ్రీకృష్ణుడీ వ్రతమునుగూర్చి యధిష్టిరునకు జెప్పెను.

పైయాధారమును బట్టి ఈ వ్రతమును భాద్రపద మాసమున శుక్లపక్షచతుర్ధశి నాడాచరింపవలయునను కాలనిర్ణయము సూచితము. ఆ వ్రతము నాచరించుటచే సకల సంపదలు సంప్రాప్తమగు నను విషయము మొదటి చరణమున సూచితము.

దీక్షసుమంతుల సంతానిము శీల. ఆమె సుశీల. తల్లి మరణించిన తరువాత తండ్రి ధర్మలోప భయముచే కర్కశ యను కాంతను వివాహ మాడెను ఆమె దుశ్శీల కౌండిన్యుడు అను మహామునితో శీల వివాహ మును జరిపించెను. అప్పుడు తనభార్యయగు కర్కశను పిలిచి అల్లునికి బహుమతిగా నిత్చుట కేమున్నదని యడుగగా ఆమె లోనికేగి తలుపు బిగించి "పోపో" యనెను. అంత నాసుమంతుడు మిగిలిన సత్తుపిండి నిచ్చి వారిని సాగనంపెను. శీల దారిలో ఒక నదీతీరము నందలి పుణ్య కాంతల ప్రోద్భలముచే అనంతవ్రత మాచరించి కొత్తతీరమును గట్టు కొని, ఈ పిండిని ఒక బ్రాహ్మణునకు వాయన మిచ్చి తన యాశ్రమ మునకు బోయెను. ఆయనంతుని ప్రసాదమున ఆ దంపతులకు సకల సంపదలు గలిగెను. ఇట్టి ఐశ్వర్యప్రాప్తికి పరోక్షముగ దుశ్శీల కారణ భూతురాలయిన విషయము రెండవ చరణమున సూచితము. ఒకనాడు

దుష్టబుద్ధియగు కౌండిన్యుడు శీలచేతి యందలి తోరమును త్రెంచి నిప్పులో బడవైచెను. శీల పరుగిడి ఆతోరము నెత్తి పాలలో వేసెను. కౌండిన్యుని దుష్టకర్మ ఫలముచేత వారి సంపద నానాటికి క్షీణించెను. పశ్చాత్తాప మనస్కుడైన కౌండిన్యుడు నిద్రాహారములు మాని అనంతుని దర్శించుటకై పరితపించుచు అడవుల బడి పోవుచుండెను. అప్పుడు అనంత పద్మనాభునికి ఆ కౌండిన్యుని యందు జాలి కలిగి వృద్ధ బ్రాహ్మణ వేషధారియై అతనిని కాపాడిన విషయము మూడవ చరణమున సూచితము.

నోము ప్రసక్తి :

ఏమి నోము నోచినది ఈ యింతి.

(22-520)

ఏమి నోము నోచెనో యింతకు తొల్లి
నీ మనసురా మెలగి నీకు దేవులాయను

(2-269)

చేరి మీదటి జన్మము సిరులకు నోమేగాని

(2-16)

వైవాహికాచారములు :

తిరుమలపై శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవమును తాళ్లపాక వారే తొలుత ప్రారంభించినట్లు (5-71-153) 8 శాసనములను బట్టి తెలియుచున్నది. ఆగమ శాస్త్రమున వివాహోత్సవము చేయుచున్న మాన్యుడే కన్యాదాతగ వర్ధిల్ల నగునని కలదట. కనుకనే శ్రీ పాదరేణు మహాత్మ్యమున నిట్లున్నది.

శ్రీలలరంగ మంగమను శ్రీహరి కెన్నడు దారవోయుచో
దాళుల పాక యన్నమయ దా గడిగెం బదముల్॥ 9

కన్యాదాతగ అల్లుని కాళ్లు కడిగి స్వయముగా జరిపించిన కళ్యాణోత్సవ సందర్భమును పురస్కరించుకొని చేసిన వేడుకలు విపులముగా అన్నమయ్య సాహిత్యమున చోటు చేసికొనినవి.

కన్యాదాత అల్లునికన్న వయసున పెద్దవాడయినను చిన్నవాని పాదములు కడుగుట సామాన్యముగ లోకాచారము కాదు కాని వివాహ సమయమునందు జరుగునట్టి ఈఆచారము నందలి పరమార్థమేమనగా అల్లుడు లక్ష్మీనారాయణ స్వరూపుడుగా పరిగణింపబడుటయే !

అన్నమయ్య ఈ యాచారముల నన్నిటిని అలమేలు మంగా శ్రీనివాసుల పరముగ సమన్వయించి కన్నులకు కట్టినట్లు వర్ణించెను.

పెండ్లికుమార్తెను అలంకరించుట :

పిడికిట తలబాల పెండ్లి కూతురు
బిరుదు పెండెము పెట్టె బెండ్లికూతురు
పెట్టెనె పెద్ద తురుము పెండ్లికూతురు నేడే
పెట్టెడు చీరలు గట్టి పెండ్లికూతురు

(12-183)

పెండ్లి కుమారుని అలంకరణ :

ఫించెపు శిరసుపాగ పెండ్లికొడుకు వల
పించె జక్కని సిరి బెండ్లి కొడుకు

(12-186)

వధూవరుల అలంకరణములకు సంబంధించిన ఈరెండుసంకీర్తనములు ఒకదాని తరువాత మరియొకటి యుండుట గమనింపదగినది.

వాకిళ్లకు తోరణములు గట్టుట దైవికపు బెండ్లి ముహూర్తము, పేరంటాండ్లను దేవతలను మునులను ఆహ్వానించుట చందన తాంబూలము లిచ్చుట అక్షింతలిచ్చుట (8-194) కంకణములు గట్టుట (30-589) మంగళసూత్రము (26-183) కొంగుముళ్ళు వేయుట (శృ. 3-139) పెండ్లిపీట వేయుట - పేరంటాండ్లు పాటలు పాడుట - శోభన ద్రవ్యములు తెచ్చుట, వాయిద్యములు వాయించుట - పురోహితులు హోమములు చేయుట - వధూవరు లిరువురు తలపాలు పోసుకొనుట బూవపు బంతుల భోజనములు - కర్పూర తాంబూలము లిచ్చుట (31-432) హారతులిచ్చుట. విందులారగించుట (25-114) ముప్పది మూడుకోట్ల దేవతలు దంపతులను దీవించుట (30-38) శోభనము (22-577) మొదలగు వివాహపు తంతులన్నియు వివరింపబడినవి. మంగళాష్టకములు (20-365). డా. ఎక్కిరాల కృష్ణమాచార్యగారి కళ్యాణసంస్కృతియందీ యాచారములలో చాలవరకు పేర్కొనబడినవి.

అన్నమాచార్యుడు సూచించిన లౌకిక వైవాహికాచారములు:-

నేడే పెండ్లి నీకు నేడే నాగవల్లి

30-107

నీవు వసంత మాడగా నీపై మారు చల్లరాదా

30-280

నాగవెల్లి కట్నాలింతనో వచ్చెనా
తోడబెండ్లి కూతురనా

13-55

బాసికము కట్టులు —

25-114

బచ్చెనల మెరుగు గుబ్బల అయిరాణిదెచ్చి
కుచ్చు బులకల బూజుకుండలాయను
12-189

కలువల సేసెలు-మొల్లలు సేసలు-తామర సేసలు-
సేమంతి సేసలు - సంపెంగ సేసలు
(30-129)

అయిరాణి - ఇది తెలుగువారి ప్రత్యేక సాంప్రదాయము. అన్నమయ్య ఇట్టి ఆచారములను తన లోకానుభవముతో వెల్లడించెను.

పాలవెల్ల బుట్టీ నాకె పాలనెల్లి యిల్లు నీకు
మేలు మేలు యిద్దరికి (26-20) అని మేనరికపు

వివాహములను గూడ అన్నమయ్య సూచించెను.

గ్రామదేవతోత్సవము :

గ్రామదేవతోత్సవ దినమును పామర జనుల పండుగ దినమని చెప్పవచ్చును. ఈజాతర గ్రామములలో విశేషముగా జరుగుచుండును దీనినే గంగజాతర యనియు నందురు. ఇది గ్రామదేవతా రాధనము ప్రధానముగ సాగు సంబరము. పిల్లలకు పెద్దలకు అమ్మవారు వోసినపుడు గంగమ్మకు మ్రొక్కులు గూడ మ్రొక్కుకొనుచుందురు. గ్రామములలో కలరామొదలగు వ్యాధులు, మహమ్మారి వచ్చినపుడు గ్రామీణులు భీతావహులై గ్రామ గంగకు జాతర చేయుదుమని మ్రొక్కుకొనుట లోకాచారము. పాల పొంగళ్ల నైవేద్యము, కోళ్ళు, పొట్టేళ్ళు, మేకపోతుల బలి, గ్రామీణులు బాగుగా కల్లు త్రాగి చిందు లాడుటయు జాతర దినమున సాగునట్టి తంతు. మరియు భక్తులు వేపాకు దండలు

వేసుకొని నెత్తిన పెట్టుకున్న వెయ్యికళ్ల దుత్తలో దీప ముంచి గ్రామ గంగకు ప్రదక్షిణములు చేయుటయు గలదు. ఇది సంవత్సరమున కొక పరి జరుగు ఆచారము.

అన్నమాచార్యుడు సంచార భక్తుడు. అసలు అన్నమయ్యను సంచార భక్తుడనుటకన్నను తిరుపతి భక్తుడనుటయే సమంజసము. చిన్ననాడు ఇల్లు ఎదలి తిరుపతికి వచ్చినపుడు అతడు మొట్టమొదట వేంకటగిరి యొద్ద నున్నట్టి —

వల్లెలో కొల్లల పాలింటి శక్తి
యల్లారునిని మునుల నిశంబు బొగడ
గనువట్టునట్టి యాగ్రామంపు శక్తి
గనుగొని బహునమస్కారముల్ జేసి 10

తాళ్లపాక గంగమ్మకు ను దర్శించి నమస్కరించెను. తొలుత నా దేవతను తాళ్లపాక అన్నమయ్య యర్చించుట చేతనేమో యామెకు తాళ్లపాక గంగమ్మయని పేరయ్యెను తిరుపతిలో నేటిటజరుగు గంగమ్మ జాతర యీ గంగానమ్మలకై యేర్పడినదే 11 యని వేటూరి ప్రభాకర శాస్త్రిగారి యభిప్రాయము.

అన్నమయ్య తిరుపతిలో ఏడురోజుల జాతర జరుగుచున్నది. ఇక అన్నమయ్య కాలమున ఈ జాతర సంబరమెంత విరివిగా సాగు చుండెనోగదా! జాతర దైవములు అసురీత్వము గలవని అన్నమయ్య అభిప్రాయము.

"జాతర దైవాల నిన్ను సరిగా బూజింతురు."

(అ. 8-52)

**వికల్పవాదులను** గూర్చి చెప్పినపుడు "జాతరదైవాల" ప్రసక్తి **అతని పదములలో చోటు చేసుకొన్నది.**

జాతరలో జరుగు తంతును సమగ్రముగా **వివరించు** మరియొక్క సంకీర్తన —

మారుచేతులీయవద్దు మారుగాళ్ళియవద్దు
బీర (రా) న గుండెలు గోసి పెట్టవద్దు
గోరపడి చిచ్చులోన కొండాలు చొరవద్దు
సిడి దల లియ్యవద్దు జీవాల జంపవద్దు
బడి బడి పగ్గాల బారవద్దు.

(11.2.62)

**రజస్వలను తాకరాదు :**

చెఱగు మాసి నేను సిగ్గుతో నుండగాను
అఱలేక నన్నితడేలంట వచ్చెనే

(31-126)

ధర జెఱగు మాసిన దాని జేరరాకువయ్య
సొరది నల్లంత నుండి చూతువు గాని

(22-241)

గోడ నిక్కి చూచేవు గొబ్బున దగ్గరి రావు
అడనుండె యెడమాట లాడించేవు
వీడెపు నీమోవి చూపి వికవిక నవ్వేవు
కూడి ముట్టు వారి ముట్టుకున్న వానివలెను

చెఱగు మాసిన సుద్ది చెప్ప జాలకుండేవు
అరయంగ నంటుముట్టు లవి దీరె గదవే

(15-57)

దంటసై నే జలవట్టి దగ్గరకుండాననా

(15-125)

అంటుముట్టు గలదాన నాడనుండినేను

(13-28)

చెఱగు మాసిన నిదా జేరరాకు
కంతుని ముట్టంటు గలనె—

(10-137)

ఇదె దైవమిదెగురు డెట్టని యెరిగే మయ్యా
మొదల నానాయోని ముట్టంటు వారము

(10-253)

చెక్కిటి చేతితోడ చెఱంగు మాసి యుండగా
మొక్కలానం బైకొని ముట్టంజూచేవు —

(3-559)

గరిమ ముట్టంటు లేని ఘనమంత్రము

(2-153)

కాంచనము అంటు వడిన గలదా అందు నింద్యము
పెంచు ముట్టంటు వడిన బెక్కువ దూష్యము గాక

(2-445)

మట్టికుండను అంటు అయిన వారు తాకిన ఆ మట్టి

పాత్రి వాడకమున కనర్హమగుట అన్నమయ్య లోకజ్ఞతను సూక్ష్మముగా సూచించుచున్నది. మరియు చిన్న బిడ్డలను ముట్టయిన వారు తాకిన దోషమనియు దానికి తగిన రక్షలుకూడ అన్నమయ్య చేసెను.

తొలగు దోసేటి ముట్టుదోషపు రక్ష —

(10-54)

ఇప్పటికిని పెద్ద వారలుండు యింటి యందు అంటయిన వారిని బిడ్డలను తాకనివ్వరు. ఇది లోక సహజము.

ఎఱుక :

ఎఱుక అనగా జోస్యము లేక సోది చెప్పుట సహజముగా స్త్రీలే ఈ ఎఱుక చెప్పుచుందురు. వీరిని ఎఱుకతలందురు. వీరు కంచికామాక్షి మధురమీనాక్షి, కాశివిశాలాక్షి, బెజవాడ దుర్గమ్మలను తలచుకొని సోది ప్రారంభింతురు. తరువాత ఎదుటివారి మనస్తత్వము నెఱిగి భూత భవిష్యద్వర్తమానములు చెప్పుచుందురు. అన్నమయ్య వేంకటేశ్వర భక్తుడు తన నాయకుని పరిణయగాధ యందు అతడే ఎఱుకతగా మారి ఆకాశరాజు తనయకు ఎఱుక చెప్పిన విషయము మనసున మెదలియుండును. కనుక ఇతని సాహిత్యమున ఎఱుకతపాత్ర ప్రవేశము - ఇటు లోకజ్ఞతకు అటు అంతరంగమున కానందము చేకూర్చినది.

"ఎఱుక చెప్పేమయ్య యిదిగో నీకు నేడు

(19-71)

ఎరుక చెప్పే నీయిచ్చు యెల్లా నెరుగుదు
మెరుగైన సొమ్ములిచ్చి మెచ్చవయ్య నన్ను
చేతికి కల పలము చేప్పే రావయ్య నీకు
ఘాతల బరాంగనల గౌగలింతువు
మోవి లక్షణాలు నీకు మోపజెప్పే రావయ్య
చావనొక్క రాకాసి చన్ను దాగితి
వావిరి నీపాదముల వ్రాతల జయము చెప్పే
బావి మడుగున నొక్క పాము దొక్కితివి ॥

ఇంగితాకారపు భాగ్యమిటు చేప్పే నీవురాన
నంగన మోహించి పాయక యున్నది.

(13-312)

పై సంకీర్తనమున ఎఱుకత లోక స్వభావోచితముగ ప్రవర్తించిన తీరు గమనార్హము. మొదట దేవీస్తుతి చేసి మరల నీ మనసులోని మాట చెబుతా నాకు అంతే అన్నము బెట్టు పాతచీరయివ్వు డబ్బయివ్వు అని గోజారే ఎఱుకత పల్లవిలో దర్శన మిచ్చు చున్నది. చెయ్యి చూచి ఫలము చెప్పుట, పాదములలోని రేఖలనుచూచి ఫలము చెప్పుట ఒకటి, రెండు చరణములలో కాననగును. ఎదుటనున్న వారిని చూసి లౌకిక జ్ఞానముతో విషయమును సూచించుట మూడవ చరణమున సూచితము ఎఱుకతను గూర్చియు ఆమె చెప్పు సోదిని గూర్చియు ఇంత సమగ్ర ముగా వివరించుట అన్నమయ్య లోకజ్ఞతకు నిదర్శన మనవచ్చును.

పక్షి జోస్యము :

మానవుడు ఆశాజీవి తన భవిష్యత్తు తెలిసికొనుటకు తపనపడుట మానవ నైజము. తమ భవిష్యత్తునరయుటకై ప్రయత్నించు వివిధ

మార్గములలో జోస్యమొకటి. తెలుగు వారికి జోస్యములె ఎక్కువ మక్కువ. పామరులకైనచో ఈజోస్యములపై నమ్మకము బలీయమై యుండును. వివిధములైన జోస్యములలో పక్షి జోస్యమొకటి. ఈ పక్షి జోస్యములు శకుని పక్షిజోస్యము చిలుకజోస్యముననిరెండువిధములు.

ప్రాతఃకాలమున శకునపక్షి అరచుచుపోవుదిక్కుననుసరించియు చేతి యందలి వాద్యధ్వని ననుసరించియు దారినిబోవుచు ఇంటింటికడ కొద్దిసేపు నిలిచి భవిష్యత్తు చెప్పుచుండును. దీనికి శకుని పక్షి జోస్య మని చెప్పుట గలదు.

చిలుక చేత చెప్పబడు జోస్యము చిలుక జోస్యము. జోస్యగాడు అట్టలపై శ్రీరాముడు, సీత, ఆంజనేయుడు మొదలగుదేవతల బొమ్మల నతికించి వాటికి తగు ఫలితములువ్రాసి ఒక వరుసలోనుంచును. జోస్య గాడు చిలుకను పంజరము వంటి పెట్టెలో నుండి వెలుపలికి వదలి అయ్యగారి అదృష్టముతీయవే బంగారుచిలుకా అని దానిని పొగడును. ఆ చిలుక ఇటు అటు తిరిగి ఒక అట్టముక్కను తీయును అప్పుడా చిలు. ఎత్తి అట్టలోని ఫలితముల ననుసరించి ప్రశ్నించు వాని అదృష్టము చెప్పబడును. ఇదియే చిలక జోస్యము.

అన్నమయ్య సాహిత్యమున ఒకచోట (ఇప్పటికి) చిలుక జోసక ప్రశక్తి గలదు.

పులుగు నర్చించొకడు పూచె నాగత మెరిగి
వెలసి ఘనుడు నంటా విఱ్ఱవీగిని

జలజాక్షు పాదములు సారె నర్చించేటివారు
యిలలోన బరమార్థ మెరుగుట యరుదా

(10-124)

పులుగు అనగా పక్షి. దానినారాధించి దానివలన భవిష్యత్తు నెరింగి ఒకడు ఘనుడనని విఱ్ఱవీగెనని భావము.

యక్షిణీ విద్య :-

"గతించిన వృత్తాంతములను దెలిపెడు ఒక విద్య"

శబ్ద రత్నాకరము.

లోకమున దీనిని క్షుద్ర విద్యలలో నొక దానిగ పేర్కొందురు.

తెమ్మని యట్ల దెచ్చు దిృష్టము యక్షిణీవిద్య

(10-127)

ఇట్టె యక్షిణీ, బంపు సేయించుకొనే యనలను
వొట్టి జీవహింసలకు నొడ బడును

(2-213)

అన్నమయ్య ఈ క్షుద్రవిద్యను తన సాహిత్యమున రెండు పర్యాయములు సూచించెను. దీని సిద్ధికి తాంత్రిక పూజలలో జీవములను (కోడి, మేక, పొట్టేలు మొదలగునవి) బలి యివ్వవలసి యుండును. అట్లు చేసినచో యక్షిణీ భూతము వశమై తాను కోరినట్లు చేయును.

వ్యాపారము :-

అన్నమయ్య రచనలో ఓడలు - ఓడపై సరుకులను వేసికొని మరకాడు తీరము చేరుట - తుఫానుగాలులు వీచినపుడు తెరచాపలెత్తి

జాగ్రత్తగా ఓడ నడుపుట - రేవు పట్టణములు (అ9-99) బేరమాడుట - తెడ్లతో నావ నడుపుట - రేవులో సుంకములు మొదలగు విదేశీవ్యాపారమునకు సంబంధించిన విషయములు కన్పించుచున్నది.

చీరలమ్ము నేత బేహరులు—

వాడల వాడల వెంట వాడవో వాడెవో
నీడ నుండి చీరలమ్మే నేత బేహారి ॥

పంచ భూతములనెడి పలువన్నె నూలు
చంచలపు గంజి వోసి చరిచేసి
కొంచెపు కండెల నూలి గుణముల నేసి
మంచి మంచి చీరలమ్మే మారు బేహారి ॥

ముటు మాయముల దనముగువ పసిడి నీరు
చిటిపొటియలుకల జిలికించగా
కుటిలంపు జేతలు కుచ్చులుగా గట్టి
పటవాళి చీరలమ్మే బలు బేహారి ॥

(అ 1-275)

పై సంకీర్తనమున పలువన్నెల నూలు, దానికి గంజీ పెట్టి కండెలుగా వేయుట - నీళ్లు చిలకరించుట మొదలగు విషయములన్నియు నేతనేయు నేర్పులకు తెలిసినవి. ఇట అన్నమయ్య లోకానుభవము సూచితము. సాలెవారు తాళ్లపాకవారి శిష్యులు గనుక వారితో అన్నమయ్యకు గల సన్నిహిత సంబంధము నేత విషయము వ్యక్తము చేయుచున్నది. ఇంటింటికి వెళ్లి చీరలమ్మే వ్యాపారస్తులను ఇంటి బేహారి అని యనుటయు గలదు.

వ్యవసాయము :-

అన్నమయ్య జీవితచరిత్రను బట్టి బ్రాహ్మణ వ్యవసాయము 12 సాగుచున్నట్లు తెలియుచున్నది.

కాపులము నేము కర్తవు నీవు
దాపు దండై మమ్ము నిట్టే దయ జూడవయ్య
(9-198)

మరియు అన్నమయ్య సంకీర్తనములలో వ్యక్తీకరింపబడిన విషయము నూహింపవచ్చును. వ్యవసాయపువనులు ఆధ్యాత్మదృష్టితో సూచించినను విపులముగా వివరింపబడినవి. తూర్పారబట్టుట-కుప్పలు బోయుట (8-230) వ్యవసాయులు - బోడు నఱకుట - చేను దున్నుట - వానపదను విత్తనములు విత్తుట - కలుపు దీయు - ఎరువులు వేయుట చేని పంటలను అనుభవించుట (9-70) కాపులము - పైరునాటుట - పంటలను గాదెలలో బోయుట (11-2-10) మొదలగు విషయములు అన్నమయ్య వ్యవసాయ సంబంధమైన అనుభవమును వ్యంజింపచేయుచున్నవి.

అన్నమయ్య పదములలో వ్యవసాయమునకు సంబంధించిన సందర్భములు :-

బూతాల బొంగలికే పొడమిన పంటలెల్లా
కోత వేత చూచుకొని కోరుకొంటారు
(9-175)

పైపైనె దేహంపు బల్లలాసగిన్ నరక
కూపముల మడియన్నుకొని బ్రిదుకవలనె
(11-2-27)

వన్ని తాము సేసే పైరు వంట కెదురు చూడరా
యెన్ని సేసిన నాయెడ కేమాయ నీకు

(26-303)

నిండినట్టి మడుగుల నీరువంక పొంము

(10-52)

నిమ్మవంట వేసినాడు

(26-264)

పొలమెల్ల దిరిగిన బోడెద్దు

(11-2-74)

**వి శ్వా స ము లు :-**

విశ్వాసమనగా నమ్మకము. మనుష్యులు ఏదైన పొరబాటు చేసినపుడు దానిని ఒప్పుకొనుటకు సంకోచింతురు. ఆ సమయమున ఎవరైన పెద్దలు కొన్ని ప్రమాణముల ద్వారమున నిజము నిరూపింప ప్రయత్నింతురు. అట్టి వారిలో నాలికతో ముక్కంటుకొనుట తప్పక ముఖము చూచి నవ్వకుండుట, ఉమ్మిమింగక ఏడడుగులు నడచుట (3-142) మొదలగు చేష్టలు చేయుచుండుటను అన్నమయ్య గుర్తించెను.

భూతములు పట్టినవారికి నారాయణ నామ మంత్రముతో నయము చేయుటయు కనిపించుచున్నది.

(9-205)

ఆ కాలపు స్త్రీలు చేయు వశీకరణ మంత్ర తంత్రములు కూడ అన్నమయ్య లౌకిక దృష్టికి అనినట్లు క్రింది విషయములు నిరూపించుచున్నది.

ఎందును నీకతండు నోరెత్తకుండ మంత్రాలు
మందులు సేరుతువుగా మాయమ్మా—

(3-425)

అరుదు సుఖాన నుండే యంత్రమేదొకో

(9-67)

మంకో మరులో

(12-129)

మంతనపు మంత్రాలు మంకు గోరియంత్రాలు
యింతగా సైరుచు కొంటి విపుడు నీవు

(14-275)

చొక్కు చల్లి మచ్చిక సేయించుకొని

(25-76)

చొక్కు మందుల నూరె మగువ యిందాకను

(29-518)

మందులు మాకులు మఱియేలా

(30-66)

మందులో మంత్రాలలో నీకు మరి పంపువేసుకొనె

(31-34)

వడి నెవ్వతో నిన్ను నాకట్టు గట్టుకయింత
ముడి పెట్టి విడిచి తామొవ్వ జేసెగాక

(17-563)

బాలరక్షకు సంబంధించిన విశ్వాసము :-

సారెకు నంటకురే జడనందురు
బాయిట బెట్టకురే పక్షులు పారెడు పొద్దు
వోయమ్మ బాలులకు నొవ్వ దందురు
వంచల దిప్పకురే పాములు వెళ్ళేటి పొద్దు
కొంచెపు బాలుల బై కొను నందురు
అలమి పట్టకురే అంట గాకుండెడివారు
తొలరమ్మ బాలులకు దోసమందురు

(12-247)

పొ ం త న ము లు :.

వివాహమునకు ముందు వధూవరులకు వారి జాతకములను బట్టి పొంతనములు చూచుట లోకసహజము. ఆ విధముగ జన్మనక్షత్రముల ననుసరించిన జాతకములు లేనిచో నామాద్యక్షరముల ననుసరించి నక్షత్ర పరిగణనము చేయుదురు. దీనినే పేరు బలము అనియు అందురు. ఈ విధముగ వధూవరుల నక్షత్రముల ననుసరించి వారికి రాశి గణ పొంతనములుచూచి ఆ పొంతనములు అనుకూలముగా నుండినచో దీర్ఘకాల దాపత్య సౌఖ్యము లభ్యమని తలచుట తెలుగు వారి సాంప్రదాయము. అటులనే అన్నమయ్య కూడ తన నాయికా నాయకులకు పొంతనములు చూచుట కన్పించుచున్నది.

చందమామ తోబుట్టగు సరి నందగోపుని
నందనునికిని బొంతనాలు చూచిరి.

(18-61)

ఇట వధూవరులనుచూచుట సూచితము. మరియొకచోట పొంతనములు లేనివారు ఎట్లుండునను విషయమును వ్యక్తము చేయును.

పొనుగ కిద్దరికి పొంతనాలు గూడునే

(31-64)

పొంతనాలు లేనివారు పొంచె యెంతవద్దనున్నా
వింతలో నెరవేరవే విడుమనవే

(22-415)

పేరు బలములు చూచుట :-

వ రా శి

నెల మూడు శోభనాలు నీకు నతనికి దగు
కల కాలమును నిచ్చ కళ్యాణ మమ్మా
రామ నామ మతనిది రామవు నీవై తేను
చామన వర్ణమతడు చమవు నీవు
వామను డందురతని వామనయనవు నీవు
ప్రేమపు (ం) (మీ) యిద్దరికి పేరుబలమొకటి

హరి పేరాతనికి హరిణేక్షణవు నీవు
కరి గాచె దాను నీవు కరియానవు
సరి దాజలధిశాయి జలధికన్యవు నీవు
బెరసి మీయిద్దరికి బేరుబలమొకటే

జలజ నాభు డతడు జలజముఖికి నీవు
అలమేలు మంగవు నిన్నలమె దాను
ఇలలో శ్రీవేంకటేశు డిటు నిన్ను రానమోచె
పిలిచి పేరు చెప్పె బేరుబలమొకటే

(13-280)

నాయకుడు వారి. నాయక హరిణేక్షణ అని యుండుటచే హరి శబ్దము నకు దేవ గణ పొంతనములు సమకూడినవి. ఇట్లే జలజనాభుడు జలధిశాయి వామనుడు - హమనయిన మొదలగు నామములలోగల నామ సామ్యము ఊహింపదగును. పేరుబల మొకటియైనందున కలకాలము నిచ్చకళ్యాణ మగునని సూచితము. ఇట పల్లవిలో సూచింపబడిన భావము చరణములలో విస్తరింప బడినవి. లోకమున సామాన్యులందరికి జాతకములు వ్రాయించుకొను అలవాటు తక్కువ. వివాహ సమయమున పేరుబలములు చూచుకొనుటయె ఎక్కువగా కన్పించును అన్నమయ్య లోకజ్ఞత కిదియొక మచ్చుతునక.

నుదుటి వ్రాత :-

కమలాసన పాటీనా లలాటే లిఖితా మక్షరవజ్జ్మమస్య జంతోః 13

పరిమార్ష్టయ మాతరంఘ్రిణా తేధనికద్వార నివాస దుఃఖదోగ్ధ్రమ్ 13

లలాటమున వ్రాయబడు వ్రాతలు బ్రహ్మదేవుని చేతలని జగద్గురువు శంకరాచార్యుని వాక్కు. భారతదేశము కర్మభూమి. కర్మ సిద్ధాంతము ననుసరించి మానవుని మనుగడ సాగునని భారతీయుల విశ్వాసము. అచంచల భక్తుడు తత్త్వవేత్త అయిన అన్నమాచార్యుని సాహిత్యమున అచ్చటచ్చట నుదుటివ్రాత ప్రశక్తి కానవచ్చుచున్నది.

నుదుట వ్రాసిన వ్రాలు సూరేండ్ల పత్రము

(అ.1-469)

తుడువడా దైత్యుల నొసలి వ్రాలు

(అ. 1-126)

దక్కినది ధర్మము తప్పనిది భాగ్యము
లెక్కించ నుదుటి వ్రాలె లిఖితములు

(అ 2-493)

వారివారి భాగ్యములు వ్రాసి వున్నవి నొసళ్ల

(అ 2-270)

తలచి నట్లనౌ దైవము వ్రాసిన వ్రాత

(అ 10-127)

మొగి సురలకు మేలు మించి దైత్యులకు గీడు
తగిలి నొసలి వ్రాత తప్పదిది తొల్లి

(అ 10-5)

నొసల వ్రాసిన వ్రాలు నుసిగితే మానీనా—

(అ 3-7)

కడుపులో నుండగానే కలవి నుదుట వ్రాసె
తడవి దైవము చేత దాట వసమా —

(అ 1-389)

"గర్భస్థ శిశువుగా నున్నప్పుడే నుదుట వ్రాసిన దైవము చేతను దాటుట అసాధ్యము. ఆ నుదుటి వ్రాత ప్రకారము మానవులకు మంచి చెడ్డలు జరుగును. మనమనుకొన్నట్లు ఏదియు జరుగదు. మన నుదుటి వ్రాత నూరేండ్ల వ్రతము" అని అన్నమయ్య చెప్పుట అతని లోకజ్ఞ తను చాటుచున్నది. లోకమునకు లోక సహజములైన మాటలనుచెప్పు టయే గాక తన తలరాతను గూర్చి గూడ విచారించుట "ఎవ్వరికైనను

యీ వ్రాతనను నవ్వులు సేసెబో నావ్రాత" (1-233) ఈ సంకీర్తన మున కానవచ్చుచున్నది.

క్రీడలు :—

క్రీడలు అనగా ఆటలు. సంఘము నందలి బాలబాలికవము వినోదము కొరకు పలు విధములైన ఆటలు ఆడుచుందురు. వీరి యాటలు అన్నమయ్య నిశిత దృష్టికంది అతని సాహిత్యమున చోటు చేసుకొని అతని లౌకికదృష్టి నైపుణ్యమును వ్యక్తము చేసినవి.

బాలుర ఆటలు :

బాలురు యిసుక గుళ్ళు వస గట్టు కాడినట్లు
(2-37)

బండి విరిచి పన్న పావలతో నాడి
దుండగీడు వచ్చె దోబూచి
(12-227)

బిల్ల గోట్లాట, పుట్ట చెండ్లాట, సముద్ర బిల్లాలాట
సిరిసింగవత్తి, ఉడ్డ గచ్చకాయలాట
(10-172)

దాగిలి ముచిము లాడే దాయగాడవైన నిమ్న
(13-10)

తగు విభాండకునితో దాగిలి ముచ్చలాటితి (వి)
(8-179)

గుంతపొంకలు - బొమ్మరాలు - చక్రపుబిల్ల
కంబాలాట - అప్పలప్పలాట - అలింగనాటలు
(3-114)

బాలికల ఆటలు :

పెంచి యిద్దరము బొమ్మ పెండ్లిండ్లు సేతమంటి
(18-243)

పిన్నదానవై బొమ్మ పెండ్లినే జేయగాను

పడుచులు నేను చెట్టాపట్టాలు పట్టుకొడగా
పొలసి గుజ్జన గూళ్ళు బువ్వాలాడే—
(26-45)

బొమ్మరిండ్లయాట
(1-445)

బాలబాలికలు ఆటలు :

చతురత నాడీగాని చదరంగమైనను
తప్పి వానగుంతలైనా తానాడీగాని పగడసాలైనను
(29-438)

చావులు బుట్టుగుళ్లాడెడి సరి దాగిలి ముచ్చియులు
భావపు టారంభంబూలు బాలలీలగతులు
(1-445)

విధి దైవము :

పూర్వ జన్మార్జితమైన శుభాశుభ కర్మలలో విధియొకటి
విధేయతే అనేనేతి విధిః- దీనిచేత విధింపబడును.
విధిర్విధానే దైవేపి. విధి శబ్దము చేయుటకును దైవమునకును
అపి శబ్దము వలన బ్రహ్మదేవునికిని ప్రకారమునకును,
విధాయక వాక్యమునకును పేరు విధానం, విదధాతీతిచ విధిః
చేయుటయును, చేయువాడును విధి
(అమరకోశము)

విధి విధానమును తప్పించుకొనుటకు ఎటువంటి వారలకైనను అసాధ్యము అని మన ఇతిహాసములు పురాణములు నొక్కి వక్కాణించు చున్నవి. లోకమునకూడ మనమనుకొన్న కార్యము జరుగకపోయినచో విధిపై ఆనెపమును నెట్టి తృప్తిపడుచుందుము. ఇది లోకసహజము.

ముఖారి

ఎంత సేయగ లేదు యిటువంటి విధి యభవు
నంత వానిని భిక్ష మడుగు కొన జేసె
కోరి చంద్రునిని బట్టి గురు తల్పగుని జేసె
ఘోరకుడు పగ్రది శంకుని పంత్యజుని జేసె
పేరు డగు నలుబట్టి విద్రూపు జేసె॥

అతివ నొడ్డగ జూదమాడ ధర్మజుని జేసె
పతి నమ్మికొన హరిశ్చంద్రు జేసె
కుతిలపడ శూద్రుకుని గొఱ్ఱెముచ్చుగ జేసె
మతిమాలి కురురాజు మడుగు చొరజేసె

పడని పాట్ల బరచి బ్రహ్మతల వోజేసె
తొడరి కాలుని కాలు దునియ జేసె
అడర నీవిధికి విధియగు వేంకటేశు కృప
పడయ కుండగ భంగపడక పోదాగు

(అ. 1-134)

శ్రీరాగం

సకల శాస్త్రజ్ఞాన సంపన్నుడట చిత్త,
మెుకటికిని జొరదు విధి యోగమౌగాదో

అన్నమయ్య – బ్రహ్మ, రుద్ర, ఇంద్రాది దేవతలైనను, హరిశ్చంద్రుడు, నలుడు, ధర్మజుడు మొదలగు మహారాజులైనను, రారాజులైనను విధి విధానమును దాటలేరని సూచించెను. మరియు సకల శాస్త్ర జ్ఞాన సంపన్నుడైనను విధి యోగము లేనియెడల ఏమియును జేయజాలడనెను. ఈ విధి విధానమును తప్పించుకొనుటకు అవిధికైనను సాధ్యము గాదని తన లోకజ్ఞతను స్పష్టము జేసెను.

దైవము :

> "దేవః పరమేశ్వరః తత్ర భవం దైవం
> దేవుడనగా బరమేశ్వరుడు అతని యందు బుట్టినది.
> దైవము కూడ పూర్వజన్మార్జితములైన
> శుభా శుభ కర్మలలో నొకటి (అమరకోశము)

మహాత్ములైన దేవతలను రాజులను వారి అదృష్టహీనత వలన విధి వక్రించి వారిని కష్టముల పాలు చేసినది. అని సూచించిన అన్నమయ్యే వ్యతిరేకమయిన ఉపమలతో దైవయోగమును ప్రశంసించెను.

కన్నడగౌళ

ఇంత సేసెబో దైవ మింతలోననే అయ్యో
సంత పాక లంజ దెచ్చి సన్యాసి జేసె ॥

పరిగె లేరేటివాని బట్టపు రాజుగా
నిరత భోగము లిచ్చి నిలిపినట్లు
ధరలోన నతిపాతకుని నన్ను నిట్లు
అరయ నిత్తడి దెచ్చి యపరంజి జేసె ॥

కుక్కల వండుక తినే కలహేనుని దెచ్చి
వెక్కసపు బావని గావించిన యట్లు
దిక్కు లెఱగ గ గష్టదేహిని నన్ను దెచ్చి
గక్కన దెలుకఫింది కస్తూరి పేసె ॥

చెడుగైన దోమ దెచ్చి సింహపు గొదమ గా
బెడిదంపు ప్రేమతోడ బెంచినయట్లూ
కడు నధముని వేంకటపతి నను నిటు
చిడిపి రాయి దెచ్చి చింతామణి సేసె ॥

(అ 1-282)

ఇట అన్నమయ్య విధి విధానమునకును గల భేదమును విశదీకరించెను అదృష్ట మున్నచో రాయి అయినను చింతామణి యగును. విధిని దాటుటకా విధికైనను వశము కాదు. అని తన లోకజ్ఞతను చాటెను.

తోలు బొమ్మలాట :

రంగస్థలమున మనుజుల అవశ్యకత లేకుండ తెరపైన తోలు బొమ్మల ద్వారా నాటక ప్రదర్శనను నిర్వహించు ప్రక్రియను తోలు బొమ్మలాట అని యందురు. ఇవి మన దేశమున అతి ప్రాచీనకాలము నుండియు ప్రసిద్ధమైన జానపద కళావినోదముగ విలసిల్లు చున్నది. నాటక కళాభివృద్ధికిది మూలమనియు చెప్పవచ్చును.

పాల్కురికి సోమనాధుని కాలమునుండి చాలమంది కవులు మన వాఙ్మయమున బొమ్మలాటను పేర్కొనిరి. బొమ్మలాట యనగా తోలు బొమ్మలాట పాల్కురికి సోమ —

భారతాది కథల జీరమఱగుల
నారంగ బొమ్మల నాడించువారు

గడునద్భుతంబుగ గంబసూత్రంబు
అడరంగ బొమ్మల నాడించు వారు 14

అని చెప్పెను. ఆరుబయట చేరనుణగున ఈ మాట ప్రదర్శించబడుచున్నట్లు తెలియుచున్నది. అన్నమయ్య వాఙ్మయమున పామరరంజన వినోదమైన తోలు బొమ్మలాట విపులముగా వర్ణించబడినది.

ఆట వారి గూడి తౌరా
ఆట వారి గూడి యిన్ని చోట్ల బొమ్మ
లాట లాడించ నధికుండ వైతివి ॥

గురుతరమగు పెద్ద కొట్టాలము లోపల
తిరమైన పెరు మాయ దెర గట్టి
అరయ సుజ్ఞానములవి యద్దము జేసి
వరగ సుజ్ఞాన దీపములు ముట్టించి

తోలు బొమ్మల దొరకని గడియించి
గాలి చేత వాని గదలించి
తూలేటి రసములు తొమ్మిది గడియించి
నాలుగు ముఖముల నలువున నాడించ

(1-163)

ఈ పదమున తోలుబొమ్మలాడు విధానము వివరింపబడినది. ఆ కాలమున గ్రామసీమల యందలి ప్రజలకు రంగశాలలుండుట అరుదు. కనుక ఈ తోలు బొమ్మల ప్రదర్శనమునకు గ్రామమున ఒక పెద్ద కొట్టము ఎన్నుకొందురు. సన్నని వస్త్రమును తెరగా కట్టి ఆ తెరమీద బొమ్మలు పెట్టి దానివెనుక అఖండ దీపములు వెలిగింతురు.

అప్పుడు తెరమీది తోలుబొమ్మలు సజీవములై తేజరిల్లును. ప్రేక్షకుల రసజ్ఞతను బట్టి ఈ ప్రదర్శన కొనసాగును. అన్నమయ్య పదమున పెనుమాయ తెర, సుజ్ఞాన దీపములు ముట్టించుట మొదలగు విషయముల - తోలుబొమ్మలాట విధానము వ్యంజితము.

మరియొక పదమున —

> అవటించి కీలుబొమ్మ అచేతనమై యుండినా
> ఆవేళ సూత్రధారు డాడించు గదవయ్యా
>
> (అ 2-507)

సూత్రధారుని ప్రస్తావన గలదు. బొమ్మల నాడించు వాడగుటచే నితడు సూత్రధారుడు. సూత్రమును బట్టుకొని ఈ తోలుబొమ్మలాటకు సూత్రధారి బ్రహ్మతో సమానుడు. నాటకములలో సూత్రధారుల కన్నను తోలుబొమ్మలాటలోని సూత్రధారికి ఆపదము సార్థక మన వచ్చును. నాటకము నందలి సూత్రధారుడు నాంది. ప్రస్తావనల యనంతరము మరల కనబడడు. తోలుబొమ్మలాటయందు మాత్రమే ప్రధానము. ఆ సూత్రము పట్టుకొని ఆడించినచో బొమ్మ నాడును. లేనిచో ఆటే ఉండదు. కనుక ఈ సూత్రధారుడు తెరమరుగున నుండి అద్యంతములు ఆ యాట నాడించును. నాటకము నందలి సూత్రధారుడు మొదట ప్రత్యక్షమగును. తోలుబొమ్మలాటలోని సూత్రధారి మొదటి నుండి చిట్టచివరి వరకు పరోక్షముగా నుండును. ఇదియే వీరిరువురికి గల భేదము.

అన్నమయ్య తోలుబొమ్మలాటను వేదాంతముతో సమన్వయించి చెప్పెను. ఈతని దృష్టిలో మానవులను తోలుబొమ్మల నాడించు సూత్రధారి ఆ సర్వేశ్వరుడే!.

తోలుబొమ్మలాట వారు ఒకచోట స్థిరముగా నుండరు. వారు దేశ సంచారులని అన్నమయ్య—

పోరాపోరా యమ్మలాల బొమ్మలాట వారము
ఈ రసాన మమ్ము నిట్టె యేమి సేసేరు
ఊరులేని పొలిమేర పొలిమేర వాడలు మోచుకొని నేము
తెరదేహ మెక్కుకొని తిరిగేము
వారు వీరనుచు వట్టివావులు సేసుక లేని
పేరు పెట్టుకొని లోలో బిరువేకులయ్యేము

11-3-7

"నిన్నే మెత్తురు గాని నీకేమి నీలేరు
మన్నించు దాతలు మరిలేరు"

1-163

అని తోలుబొమ్మలాటను జూచి యానందించువారే గాని, వారికి ధనమిచ్చి వారి విద్యను పోషించు దాతలు లేరని అన్నమయ్య వాపోయెను.

పదములలో బొమ్మలాట ప్రస్తావన :—

| | |
|---|---|
| బొమ్మలాట నిజమంటా ఖూచి మెచ్చినట్టు | 2-37 |
| తోడు నీడ సతులెల్లా తోలుబొమ్మలె | 14-212 |
| ఆడే బొమ్మలు వారు ఆడించే సూత్రము నీవు | 26-392 |
| తోలు బొమ్మలము నీవే తొడరి యాడింతుగాక | 3!-253 |

అలంకరణము :

అన్నమయ్యకు అలంకరణ విషయములోగల లోకజ్ఞతను నాలుగు

విధములుగా వర్గీకరింప వచ్చును. 1 ఆభరణములు 2 కేశాలంకరణము 3 వస్త్రములు 4 సుగంధద్రవ్యములు.

ఆభరణములు :

అన్నమాచార్యుని సాహిత్యమున స్త్రీ పురుషుల ఆభరణములు, చిన్నబిడ్డల ఆభరణములు సూచింపబడినవి. స్త్రీలు మాత్రము లెక్క లేనన్ని విలువైన ఆభరణములు ధరించినట్లున్నది.

పురుషులకు ఉంగరములు (26-145) చిన్నబిడ్డలకు ఉంగరములు, బొద్దులు మొదలగు నానావిధములైన నగలు వివరింపబడినవి. (4-1) స్త్రీలు తమ అందమునకు మెరుగులు దిద్దుకొనుటకు అలంకరించుకొనుట లోకసహజము. ఈవిషయమును అన్నమయ్య ఇంతవివరముగా వర్ణించుటకు కారణము. అన్నమయ్య కొంతకాలము రాజాశ్రయమున జీవించుటయే యని చెప్పవచ్చును.

మట్టెల పాదములిపె మగిడె నాతనిమీద 26-309

కనకపు మెట్టెలు కణంగని వాగదాను 13-495

వచ్చలు దాచిన యట్టి పాదుకలు మెట్టినది 15-79

పాదపు టందెలు మోయ పడతి నిను గంటానే
31-377

కంకణాల గాజులచేయి ఘనుని సందిటజెక్కె
26-309

పాలుపైన మాణికపు బుజకీర్తులు మెలయు
ముంజేతుల పగడాల చేకట్టు 24-455

ఉంగరాల వేళ్లతో — 12-4

బిగించు కొనవే వొడ్డాణము 29-46

పెట్టుకొను పదకము — 13-432
పోకలంతేసి ముత్యముల కంఠసరులివి 13-303
వనిత చెక్కు చేతితో పచ్చలకమ్మ 13-417
చంద్రవంక 26-268
కుందనపు ముత్యాల కుచ్చులు 12-73
ఉప్పతిల్లు సొమ్ములతో వొరపు మించినది 30-149

ఇవియే కాక కింటము (5-75) కౌస్తుభమణి (30-148) గజ్జలు (12-302) నీలమణిహారము (12-258) మొదలగు ఆభరణములు స్త్రీ పురుషులు ఉపయోగించుకొనునవెన్నియో వివరింపబడియున్నవి.

కేశాలంకరణము :

ప్రాచీన కవులు స్త్రీ శిరోజాలంకరణమునకు ఎన్నియో విధములుగా వర్ణించిరి. అందమైన కేశ సంపదను ఇంద్ర నీలమణులుగను తుమ్మెదల గుంపుగను వర్ణించగా అన్నమయ్య ఆదిలక్ష్మి కేశసంపదను చాల చక్కగ వర్ణించెను. స్త్రీ శిరోజ వర్ణనకు ఎక్కువగా కొప్పునే వాడెదరు. ఏ ఒకటి రెండు స్థలములలో జడలు వర్ణింపబడినవి. వెంట్రుకలు తక్కువగా నున్న కాంతలు సవరములు ధరించుట అన్నమయ్య లౌకిక దృష్టికందినది. ఈ కేశాలంకరణము అజంతా శిల్పములలో సైతము వివిధ భంగిమలలో కానవచ్చుట జగద్విదితము.

ముడిచిన సవరము మురిపెపు గిందాపెది
(13-432)

సవరమేటికి నేజడియు నీనెరులకు
సవరము నీకొప్పు సరివచ్చీ నా
మరుని ఆయుధశాల మగువకొప్పు 29-196

తొడవుగా గమ్మని కస్తురి బట్టుగా బెట్టి
జెడలల్లి జవ్వాది శిరసుపై నంటి
(4-28)

కొప్పులలో పువ్వులేకాక ముత్యములు, మాణిక్యములు కూడ గుచ్చి కొనుటయు అన్నమయ్య దృష్టికందినది.

మెరుగుబోడి గొనకొప్పు ఘనమాయ
విరులు ముడిచె యిదె విధమె గాని 30-170

కొప్పులోని మొగిలి రేకుల తావి దొలకగాను
31-52

ముడిత కురులనెల్లా ముత్యములు మాణికాలు
గుదిగుచ్చి కీలుగంటు గొన్నది 15-79

మూరెడు గొప్పుతోడి ముద్దరాలికి 28-404

ముంగురుల గుచ్చిన ముత్యాలు గదల గా
28-212

పెను గొప్పుపై వజ్రాల బిల్లలు మెరవగాను
28-212

సుగంధద్రవ్యములు :

అనాటి స్త్రీలు పన్నీట స్నానముచేయుట కస్తూరి, జవ్వాది శరీరమునకు రాచుకొనుట, వట్టివేళ విసనకఱ్ఱతో విసరుకొనుట మొదలగు విషయములన్నిటినీ తన లోకానుభవ నైపుణ్యముతో వివరించెను.

కన్నుల కాటుక తొడ కసరకువే 26-89
కలికి కస్తూరి బొట్టు కరెతుని నొసలనంటె 26-309
గంధపు కస్తూరి పూత 26-7
పన్నీటి తొడి చిత్తడి ఏల 26-213

చేముట్టి నాకప్పటి నీచెలి జవ్వాది పూసేవు

(26-465)

గుబ్బలపై మృగమదము కొప్పున తట్టుపుణుంగు

(3-663)

మెలుపు తోడ నొసలి మీదికస్తూరి బొట్టు
కొలదికి దిద్దీ తనకొనగోరను

(24-455)

వట్టి వేళ్లగట్టి యాలవట్టా లెన్ని విసరినా

(30-437)

కప్పుర పీడె మిదె గంధవొడి బరణిదె

(26-78)

కామినుల మకరికా పత్రిమ్ముల

(12-31)

వస్త్రములు :

మానవులకు ఆభరణములు లేక పోయినను విలువైన వస్త్ర ధారణ మవసరము. కట్టు కున్న బట్టలను బట్టియే మనుష్యులకు విలువ. ఇది లోక సహజము. అన్నమయ్యకీ ఇంగిత జ్ఞానము కలదని అతడు పేర్కొనిన వస్త్రముతో నిరూపించు చున్నవి. ఇక్కడను పురుష వస్త్రముల కన్నను స్త్రీల వస్త్రములే లెక్కకు మిక్కిలిగా వివరింప బడినవి.

పురుష వస్త్రములలో పచ్చడము ప్రధానముగా కన్పించుచున్నది:
పచ్చని చీర గట్టిన బలుదొర (14-194)

వచ్చడము గప్పేవు (25_299)
రలుకుచు సతి నీవచ్చడము కొంగంటి (27_156)
పీతాంబరము నీ కుండగ చెంగటికోకలు చేకొన్నట్లు (25-49)
ఘనుండవు నీవు చంద్రికావి గట్టుకుండగాను (3_221)
చెలగి కూడిన దాని చీర నీవు గట్టుకొని
యెలమి బచ్చడమాపె కిచ్చితి వట (25_150)
కడితాను చీర నీవు కాసెవోశి
వడిగా నేగెదవు యవ్వతి కియ్యవలో
వన్నెల నీవచుడాన వ్రాసిన కోలాటపు
అన్నువ పతిమలను — (15_74)

స్త్రీల వస్త్ర ధారణ :

స్త్రీలకు చేరలే ఎక్కువ వాడబడినవి. అందు పట్టుచేరల వాడక మధికము.

కట్టుకొన వశమా కానరాని పట్టుచీర

(30_169)

పక్కన అలమేల్మంగ పట్టుచీర కట్టు కోగా

(28_68)

బంగారు పువ్వుల చీర పయ్యెద జార

(28_212)

బంగారు పువ్వుల చీరలను పూర్వకాలమున బెనారస్ జరీ బుట్టాల చీరలు అని యందురు.

కట్టినది చంద్రికావి

(29_140)

చెంగావి చీర - (12-284) (30-590) (3-652)
కావి రంగు చీర అనురాగమునకు సంకేతము.
వసుపువన్నె చీర బలుకాశగా గట్టి

(3-174)

జినుగు నీల చీరయై

(20-121)

తళుకు బంగారంచుల దట్టి చీరకొండు

(12-278)

బంగారు చెరగు చీర

(12-154)

మణుగు చీర గట్టుకొన గాను

(31-126)

ఈ మణుగు చీరను తూకము చీర అని యందురు. వైశులెక్కువగా ఈ చీరలను వాడుచుందురు. అన్నమయ్య ఒకచోట "కోమటిండ్ల కూడుగాయబదుకు" (15-73)

అని పేర్కొని యుండుటచే ఈ చీరల వాడకము అతనికి తెలిసి యుండును. ఒక నూలు పోగు ఒక జరీ పోగుతో కలిపి వీనిని నేయుదురు. ఆధునిక కాలమున వీనిని టిష్యూ చీరలని యనుట కనబడుచున్నది.

నారవట్టుచీర – (26-230) ఈ చీరను ఇప్పటి కాలమున చిన్నాళం పట్టు చీర యని అందురు. ఈ చీర మడికి ఎక్కువ ఉపయోగము. బ్రాహ్మణ కుటుంబములలో దీని వాడకమెక్కువ. సామాన్యులు పూజలకు నోములకు వీనిని ధరించుటయు, ధనవంతులైనచో పట్టుచీరలు, జరీ చీరలు ధరించుటయు అన్నమయ్య దృష్టికి అందినట్లున్నది.

చిన్న నెమ్మళ్ళ వ్రాసిన చీర గట్టరే

(30-545)

అన్నమయ్య కాలమున చీరలమీద నెమలి బొమ్మలు వ్రాయుట యున్నట్లున్నది.

ఋణాను బంధము :

"ఋణాను బంధరూపేణ పశు పత్నీ సుతాలయా" అను సంస్కృత లోకోక్తి ననుసరించి ఋణాను బంధమను మాట వచ్చినది. ఋణము అనగా అప్పు. ఇది ధన సంబంధము, జన్మ సంబంధము నని ద్వివిధము. పశువు - పత్ని - సుతుడు - గృహము అనునవి ఋణానుబంధరూపములని ఆర్యోక్తి. అన్నమయ్య సంకీర్తనములలో ఈ ఋణానుబంధ ప్రసక్తి గలదు.

పనిగొని రుణాను బంధము కొలదే
పసులును పడతులు బహుమతులు
పసము గాపు తమ పంతులు దీరిన
పసగా నవియే పదుక నీపయా

(2-422)

పమ్మిలోకపు రుణాను బంధపు జీవికి

(11-105)

అన్నమయ్య పేర్కొన్న ఋణాను బంధములలో పసులు, పడతులు (భార్యలు) సుతులు గలరు. గాని ఆలయము విడపబడినది.

ఋణ ప్రసక్తి గల సందర్భములు :-

అన్నలంటా దమ్ములంటా అండ్లంటా బిడ్డలంటా
పన్నెల నప్పులు గొన్న వారువో వీరు

తెగనీక అవ్వాలెల్లా దీసి దీసి వారు
తగిలిన బెట్టలేక దాగి దాగి
వెగటున బారిపోగా వెంటవెంట పెక్కు
వగల నవ్వులు గొన్న వారువో వీరు

(1-224)

ఋణమును బోలె తీరియు దీరనిది కర్మ

(1-397)

ముందటి జన్మము లెల్లా ముంచె బారుబడివడ్డి
ఎందు చొచ్చినాను బోనియ్య దీరుణము

(1-469)

ఏమి సేసినా నీరుణమెట్లు వాసును

(1-475)

నేనేమి బాతి నీకు నీరుణము పావలేను

(అ3-381)

దేవఋషి ఋణములు తీరిచి బోరో

(10-229)

హరి నీకే నేరుణమత్తు గాక
వారిమ నొకరియ్య నొకరికి ఊడ్లుటా
మొలచు జనన లోకమునకు నుదుట వ్రాసే
బలుడ నీచే నే బత్రిసాల మందుకొంటి
వెలుచు దేవతలకు పితరులకు రుణము
యిల నత్తునట యివి యేనాటి రుణము
యేమొడ నేమిసేసి యేలోక మందునా
పాయని నీవే నాకు ప్రాణబంధుడవైతి

కాయపు జుట్టరికాలు ఘన (కః) రుణానుబంధ
మీ యెడ గలిగెనట యేనాటి రుణము
యేవూరి కేవూరు యేనాటి రుణము

(11-1-126)

ద్రాయని పత్రాల కాగె వారువోవీరు

(11-3-95)

గ డి యా ర ము :

అన్నమయ్య తన సాహిత్యమున గడియారమును సూచించెను. ఆ కాలమున గడియారమును జూచి గంటలు కొట్టి కాలమును తెలుపు చుండినట్లున్నది.

"పానివట్టి నెత్తమాడే వరాకై వున్నవాడు
పూని గడేరము వారు పొంచియెచ్చరించరే"

(30-136)

ఇట నాయకుడు శ్రద్ధగా పాచికలాడు చుండ అతనిని గడేరము వారు హెచ్చరించుట సూచితము. వాల సూచనమునకు గడియారము చూచుట లోకసహజము.

60 గడియల దినమును, వగలు ముప్పది రాత్రి ముప్పది గడియలుగా విభజించి గంటలు కొట్టూ ఆచారముండి యున్నట్లున్నది.

చెం చె త

కడప, కర్నూలు మండలములోని ఎర్రమల నల్లమలలలోని చెంచులను అన్నమయ్య వర్ణించిన తీరు.

కొంచెము మాకులము గుణము చంచలము
చెంచెతతో నీకు నేల చెప్పవయ్యా చలము
గదరు గస్తూరి మన్ను కమ్మని పైపూత
చెదరిన పట్టువార చీరపాత
వదిలమైన పండు ఫలము మామేత
ఇదివో నేమెవ్వరికి నేలయ్యా రోత ॥

గుబ్బలపై వెడజారు గురుగింజ పేరు
సిబ్బెపు జేర్కుల నవ్వు చిక్కు జీరు
మబ్బు మబ్బు నెరుల దిమ్మరి కొప్పుతీరు
గబ్బి చూపు కన్నుల మాకడనేల నోరు
అడవి లేత చిగురదివో మావరపు
వెడ వెడ నగవే మావింత వొరవు

(12-150)

పాఁటాకుల గట్టి పారనోపేవా
యేరు తెల్లదాటి కొండ లెక్క నోపేవా
యీరీతి పెదురు బియ్యమేర నోపేవా
పేరిన తేనెలు తెచ్చి పెట్ట నోపేవా
యెడమ గుడిని వింటనేయ నోపేవా
అడవి మోకాల వేటలాడ నోపేవా
కడగి చెంచెత నాతో గలశండేవా

(12-225)

బొత్తపినాడు గ్రామము కడప జిల్లాలోని రాజంపేజ తాలూకా లోనిది. అన్నమయ్య కాలమున కాప్రాంతమున చెంచులుండిరి. వారు కటి సీమల పారుటాకులు కట్టిరి. అవే వారి వస్త్రములు. చెంచు స్త్రీలకు

కురువిందదండలే ప్రీతి పాత్రములైన ఆభరణములు. కస్తూరిమైపూత దట్టమైన వెంట్రుకల కొప్పు. తీచిరులపానుపు - అడవిలో పండ్లు, గడ్డలు - వెదురు బియ్యము - తేనె మొదలగునవి వారి ఆహారము. చెంచులకు విల్లంబులు ప్రధానమైన ఆయుధములు, కుడి, ఎడమ చేతులతో బాణమేయగల నేర్పరులు, అడవి జంతువులను వేటాడెడి వారు మొదలగు విషయము లన్నియు కన్నులకు కట్టినట్లు పై సంకీర్తనములలో వర్ణితము.

దృష్టి దోషము :

దృష్టి అనగా చూపు (కంటిచూపు) అని అర్థము. దృష్టి దోషము అనగా కంటి చూపు వలన కలిగిన దుష్ట ఫలితము అని ఊహింపవచ్చును. "రాజదృష్టికి రాళ్లైనను పగులుతవి" అని లోకోక్తి. సౌందర్య వంతులకు, చక్కగా అలంకరించుకొన్న వారికి చిన్న బిడ్డలకు అపూర్వమైన నిర్మాణాధికములకు పైర్లకు మొదలగు వానికి దృష్టి దోషము కలుగుట లోకసహజము. నిర్మాణములకు పైర్లకు మొదలగు వానికి దిష్టి బొమ్మలు పెట్టుట. మనుష్యులకైనచో దిష్టితీయుట, దిష్టి చుక్కలు పెట్టుట. దిష్టి మంత్రము వేయించుట తెలుగువారి సంప్రదాయము. వివాహ సమయమున వధూవరులకు చెక్కిట దిష్టి చుక్క పెట్టుట సర్వజన విదితమే. అన్నమయ్య సంకీర్తనములలో దిష్టి సంబంధించిన విషయము గలదు.

కడు దిష్టి దాకకుండా కప్పేవు పచ్చడము

(30-291)

ఇట నాయికకు దిష్టి తగులకుండ నాయకుడు వచ్చుదము
కవ్వుట సూచితము.

డిందువడి సొబగులకు దిృష్టి దాకిన యట్లు

(30-26)

ఇట నాయిక సౌందర్యమునకు దిష్టి తాకినట్లు సూచితము.

దిృష్టి మంత్రపు రక్ష

(10-54)

దృష్టి దోషము తొలగించుకొనుటకు ఇట మంత్రము రక్షగా సూచితము. ఇంత సూక్ష్మమైన లౌకిక విషయమునకు కూడ తన సాహిత్యమున చోటు కల్పించి అన్నమయ్య తన లోకజ్ఞతను చాటెను.

నెలతల కనుదిష్టి నెమలి చుంగులై యుండె

(15-97)

వంటకములు :

అన్నమయ్య సాహిత్యమున పలు రకములైన వంటకముల ప్రసక్తి గలదు. వీనిలో చాల వరకు భగవంతుని నైవేద్యమునకు సంబంధించినవి. వైదికుడయిన అన్నమయ్యకు స్వామి యారగింపునకు కావలసినపదార్థములు తెలిసియుండుటలో ఆశ్చర్యమేమియును లేదు. కాని గ్రామీణుల భోజన విశేషమైన అంబలి ప్రసక్తి యుండుట విశేషము.

భగవంతుని ఆరాధనమునకు సంబంధించిన పదార్థములు :

కాంభోజి

ఆరగింపవో మాయప్ప యివే
పేరిన నేతులు పెరుగులును

చరణములు

తేనెలు జున్నులు తెంకాయ పాలును
అనవాలు వెన్న ట్లును
నూనె బూరెలును నురుగులు వడలును
పానకములు బహుఫలములును
పరమాన్నంబులు వంచదారలును
అరిసెలు గారెలు నవుగులును
కరజి కాయలును ఖండమండెగలు
పరి పరి విధముల భక్ష్యములు
కడు మధురంబగు కమ్మ బూరణపు
గుడుములు నిడ్డెన కుడుములును
సుడిగొామ నప్పాలు సుకి నప్పాలును
పొడి బెల్లముతో బొరటుచును
కాయపు రుచులకు గనియని మిరియపు
గాయలు, నేలకి కాయలును
పాయరాని యంబాళపు గాయలు
నాయతమగు దధ్యన్నములు
ఒడికపు గూరలు నొలుపు బప్పులును
అడియాలపు రాజాన్నములు
బడిబడి గనకపు బళ్లెరములతో
గడు వేడుక వేంకట రమణా

(శృ. 4-4)

వీనిలో వైష్ణవులకు ప్రీతి పాత్రమైన దధ్యన్నము గలదు

అంబలి

పొంకపు జూపు లంబళ్లు వారినవ్వుల వచ్చళ్లు
అంకెలాయ నేడిట్టె ఆరగించవయ్యా

(14-166)

ఈ అంబలి గ్రామీణుల భోజన విశేషము. బియ్యము ఉడుకునపుడు అందు రాగిపిండి గాని, సద్దపిండి గాని, జొన్నపిండిగాని వేసి ఉడక నిత్తురు. బాగుగా ఉడికిన తరువాత దానిని దింపి చల్లార నిత్తురు. అప్పుడు దానిని మజ్జిగతోను నీటితోను కలిపి త్రాగుచు వచ్చడి నంచు కొందురు. ఇది గ్రామసీమలందు ప్రతిదినం కనబడుచుండును. అన్నమయ్య లౌకికదృష్టి ఎంత సూక్ష్మముగా గ్రామీణుల భోజన విషయాదికములందు చొచ్చుకొని పోయినదో ఈ అంబలి నిరూపించు చున్నది.

అన్నమయ్య పదములలోని భోజనవిశేషములు :-

అక్కాళపాశాలు నప్పాలు వడలు
పెక్కైన సయిదంపు పేణులును

(30-169)

చక్కిలాలు నడుముకు సనిగెప్పలును
చెక్కిన మైత్తకూరు చెరకులును (5-159)
అడుకులు చక్కిలాలు అనవాలు నురుగులు
వడపప్పు మొదలుగా వాముల కొలదులు

(6-27)

అట్లు బండ్లు నట్టి చిక్కిలాలు

(14-51)

కొండల పొడవు కోరి దివ్యాన్నాలు

(5-22)

అరని రాజాన్నాలు అందుపై వడ్డించగాను
బోరన చుక్కలు రాసి పోసినట్లుండెను

(9-10)

మేరు మందరాలు వలెమెరయు నిడ్డెనలు

(9-10)

కడు మధురమైన మీగడ పెరుగులును మంచి
అడియాల పూరుగాయల రుచులతో

(5-80)

కన్నచోటనే కంది కుడుము

(20-325)

తిన్నసైన తరతీపు విందుల కజ్జాయముతో

(30-145)

చద్ది వేడికి సొంపు జంకెనలు మేలు (30-83)
చొరపప్పు వుట్టి జూగొట్టే (27-137)
కలవంటకములు పులగములు దుద్ధాన్నములు

(5-90)

పేరిన నేతులు నాన బియ్యాలు నుట్లనే

(5-159)

దప్పిదేరంగ సైదపు గుడుములును వడలు
బప్పాలును బన్నీటి పానకములు

(12-14)

పానకము (24-109) పాలకూళ్ల (24.217)
పాలపొంగళి (28-320) పులగము (5-80)
బూరెలు (17-132) రొట్టె (30-132) వడపప్పు (10-27)

బొమ్మ పెట్టుట :

శత్రు సంహారమొనర్చి జయ సూచకముగా వారి యాకారము కల బొమ్మలను కాలియందెలపై చెక్కించుటను బొమ్మ పెట్టుట అని యందురు. ఈ బొమ్మ పెట్టు సంప్రదాయమును సాహిత్యమున ప్రయోగించిన మొదటి కవి నాచన సోముడు.

వంతముతో దొహారమున బట్టుదు పాసిక బొమ్మకట్టుదున్ 15

బొమ్మకట్టు ఆచారము రెడ్డి వెలమరాజులకాలమున విధియైపోయినట్లు కానవచ్చును. నేటికిని ఈ యాచారము తెనుగు వారిలో నిలిచి యున్నది. 16

శ్రీనాధుడు —

డాకాలి గండపెండారంబు దాపున బొమ్మలై వైరిభూభుజులు వ్రేల
నిండు కొఫ్ఫండె కన్నుల పండువగుచు
విభవు దల్లాడ భూపతి స్థిర విభుడు 17

అన్నమయ్య సాహిత్యమందును ఈబొమ్మ పెట్టుట ఒకచోటగలదు.

మహి నాపుట్టుగుల కే బొమ్మ బెట్టి నాడ
విహిత మిందుకు నేది విధి చెప్పవయ్యా
9-2

ఇట వేటూరి ఆనందమూర్తి గారు బొమ్మపెట్టుట అను పదమునకు గౌణార్థమున 'తిరస్కరించుట" 18 అను అర్థము నొసగిరి. అన్నమయ్య పుటుకను తిరస్కరించి స్వామిని శరణు గోరుట సూచితము.

భృగుపతనము :

భృగువు అనగా కొండ చఱియ. పతనము అనగా పడుట

భృగు పతనమనగా కొండచఱియ నుండి పడుట అని యర్థము. దీననే "కనుమారి" అని యనుటకూడ కలదని తెలియుచున్నది. ఆంధ్ర సాహిత్యమున పాల్కురికిసోమన, తిక్కన, నాచనసోమనలు "కనుమారి" యను పదమును ప్రయోగించిరి.

పాల్కురికి సోమన —

కరమర్థి జేసి యాకార్మారి నురుకు
ననఘుల భవ పరిత్యక్త మానసుల
అరిమురి నవలి కర్మారీశ్వరమున
నురుకు పుణ్యుల జూచి
పడియెడు దేహంబు పడిన దేహంబు
నడిమి దేహంబు లెన్నంగ బెక్కాడు 19

శ్రీశైలముపై కర్మారీశ్వరము అను ఒక పుణ్యస్థలము గలదు. అది కొండ కొమ్ము. అక్కడ నుండి భక్తులు మోక్షము కొరకై నేలకురికి ప్రాణ త్యాగము చేయుదురు. శివరాత్రిరోజు అక్కడ భక్తులు ఉరుకు చుండుటపై ద్విపద యందు వర్ణితము.

తిక్కన :

"కల్లు ద్రావిన పాతకంబది యగ్ని వ
ర్ణము గాగ గాచి పానంబు సేయ
గనుమారి యురుకంగ వనలంబు బొరమహా
ప్రస్థాన మాచరించంగ బాయు 20

శకంతి పర్వమూలమున "మరుప్రపాతం ప్రపతన్" అని కలదు అనగా "నిర్జల ప్రదేశ పర్వతాగ్రాత్ పతనల" అని వాఖ్య 21

నాచన సోమన :

పాదయగు మిమ్ము కనుమారి బడబొసంగు
విషయ ద్రావుట యోగ్యంబు వెల్లిళోన
మునుగుటుచితము మీరెల్ల కనుగొనంగ
ఆత్మ విడుచుట చను నాను ననుచు సడలి 22

అన్నమయ్య :

పాతకుని పాపాలు పరిహరింపించరో
భూతంబులాల తోబుట్టులాల
యేతరులకు హరి దలచి యిటువంటి యాఘన
భూతు జేతలనె వొరపులు నెరపినాడ
పాప కర్మునికి భృగు పతనంబు చూపరో
తాపత్రయము లాల తమ్ములాల

(అ 11-2-53)

కర్మారియందు దేహత్యాగము చేయుట శివైక్య మందుటయే ఫలమని సోమన సూచించెను. అన్నమయ్య భృగు పతనము చూపుమనుట మోక్షార్థము కాదని తెలియుచున్నది.

తిక్కన సోమను (నాచన) లు సూచించిన కనుమారి యందు, దేహత్యాగము చేయుట పాపపరిహారము కొరకు అని తెలియుచున్నది. అన్నమయ్య తన పాప పరిహారార్థము, మరియు మోక్షార్థము దేహత్యాగము చేయుటకై కొండచరియను చూపుమనికోరుట అతనిలోకజ్ఞత కొక మచ్చుతునక.

లోకోక్తి వైచిత్ర :

“ఒక సంగతిని దృష్టాంతముగా లోకులు వాడుకగా చెప్పేమాట లోకోక్తి అని ప్రౌఢ్య నిఘంటువున గలదు. “లోకప్రవాదానుకృతిర్లోకోక్తి

రతి కథతే విశేష లోకానుభవముగ పెద్దల మాటయే లోకోక్తి. ఈ లోకోక్తిని సంస్కృతమున "న్యాయము" అనియు "సుభాషితము అనియు సూక్తి అనియు వ్యవహరింతురు. దీనికి పర్యాయమైన అచ్చ తెనుగు పదము సామెత అనునది సామెతకు పర్యాయపదములు నానుడి, శాస్త్రము, జనశ్రుతి" అనునవి సామెత అనునది సౌమ్యము నుండి ఏర్పడియుండును. "అనుభవ యుక్తము నీతి బోధాత్మకము, ఉపదేశాత్మకము సూత్రబద్ధముగానుండి సంక్షిప్త వాక్యరూపమున నుండెడి లోకుల చమత్కారోక్తియే సామెత" అని డాక్టర్ జి. యస్. మోహన్ గారి నిర్వచనము.

ఒకే సామెతలో ఈ నియమములన్నియు ఉండి తీరవలసిన అవసరములేదు. సంక్షిప్త వాక్యరూపమున నుండుట, అనుభవ రూపమున నుండుట తీక్షత వివేకవంతమైన అంశమును కలిగి యుండుట, సార్వజనీనత, ఉపదేశాత్మకత, వాక్యార్థమునకంటె వ్యంగార్థమునకే ప్రాధాన్యమిచ్చుట—అనునవి సామిత లక్షణములలో ముఖ్యమైనవి. లోకోక్తులు ఏ సందర్భమున ఎవరు ఎట్లు రూపొందించినారో చెప్పుట చాలా కష్టము. సూక్తులుగానో, దృష్టాంతర వ్యాసములుగానో, వేరొక విధముగానో ఈలోకోక్తులు ప్రచురణ ప్రచారములోనికి వచ్చి ఉండవచ్చును.

లోకోక్తుల ప్రయోగము సుకవిత్వమునకు ఒకసూచన అనియు శోభాకర హేతువనియు, విమర్శకులు అంగీకరించిన సత్యమే. లోకోక్తులు జాతికి మతమునకు సంప్రదాయమునకును, సంస్కృతికి, భావనా సంపదకు, మాటల శక్తికి నుడికారపు సొంపులకు దర్పణము వంటివి. 23 "జన సామాన్యమున ప్రచారములో నున్న లోకోక్తులు

శక్తిమంతములు వానికి ప్రసిద్ధమైనరూపు నిర్దిష్టమైనరూపు జీవనము కలదు. అట్టి వానిని ఉచితజ్ఞతతో కవి ప్రయోగించినపుడు రచన అర్థ గౌరవము గలిగి రసవంతముగా నుండును. అని డాక్టర్ నేతి అనంతరామశాస్త్రిగారు వ్రాసినారు. 24

అన్నమయ్య తన సాహిత్యమునందు మనోహరములును, సాంప్రదాయకములునునగు పెక్కులోకోక్తులను సమయోచితముగా వాడి యున్నాడు. వానిలో కొన్నింటిని వివరింతును.

చొచ్చితి స్వర్గము దొల్లి సుకృతము లెల్లాజేసి
గచ్చుల పుణ్యము దీర గమ్మటి జన్మములకే వచ్చితి
(8-172)

క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి అను సంస్కృతలోకోక్తి దీనికిమూలము చేసిన పుణ్యమెంతకాలముండునో అంతవరకెస్వర్గప్రాప్తి అని వివరణ.

నారికడపు గాయకు నీరు వచ్చినయట్టు
(2-140)

ఏనుగు దిన్న వెలగ వంటి బేసము
(2-140)

రాగల మేలు కొబ్బరికాయ లోనికి నీరువచ్చినట్లు తనంత తానుగావచ్చి చేరును. పోగలవి ఏనుగుతిన్న వెలగవండులోని గుజ్జుమాయమగు నట్లు పోవును. ఈ లోకోక్తులు.

"సిరిదావచ్చిన వచ్చును సలలితమగునారికేళ
సలిలము భంగిన్ సిరిదాపోయిన పోవును
కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ 25

అను పద్యమును తోపింప చేయుచున్నది.

"అడవి కాసిన వెన్నెలలు"

(2-235)

అడవికాసిన వెన్నెల నిష్ప్రయోజనమైనట్లే హరిని సేవించని కొలువులు వ్యర్థములని భావము.

మరియొక సందర్భమున :

"అడవి గాసిన రిత్తవెన్నెల"

(8-169)

అవలనెవ్వరు లేని అడవిలోని వెన్నెల
కావిరి గానెనేమి కాయకున్న నేమిరే
జడలు మెచ్చాలేరు చాలునన్నవారు లేరు
వేడుక నడవిగానే వెన్నెలాయ బ్రదుకు

(2-6)

పై విధముగా అడవి గాసిన వెన్నెలలోని ఆనందము మావునకు అందరానిదని వాపోవుటయు అన్నమయ్యలో కాననగును.

"గజ స్నానములు" (2-235)

ఏనుగు నీటిలో నెంతమునిగినను పైకి వచ్చినంతనే తనపై తానే దుమ్ము చల్లుకొనును. కాబట్టి అది ఎంతసేపు స్నానము చేసినను దానివలన స్నానము చేసిన ఫలము లభింపదు. వ్యర్థము, నిష్ఫలము అను నర్థములలో నిది ప్రయోగింపబడను.

అచ్యుతు విననని కథలు భువి గజ స్నానములు

(2-235)

ఎన్ని కథలు విన్నను, ఎవ్వరి కథలు విన్నను
గజస్నానము వలె వ్యర్థము వారి కథ వినుట
యే సకల పుణ్య ప్రదమని అన్నమయ్య లోకోక్తిద్వారా చాటు
చున్నాడు.

శ్రీరంగనాధుని భక్తుడు పన్నిద్దరాళ్వారులలో నొకడు, శ్రీరంగనాధాలయ నిర్మాతయగు కులశేఖరాళ్వారుకూడ తన ముకుందమాలలో గజస్నానమును గూర్చి పేర్కొని యున్నాడు.

అమ్నాయాభ్యసనాన్యరణ్య రుదితం వేదవ్రతాన్యన్వహం
మేదశ్ఛేద ఫలాని పూర్తి విధయః సర్వేహుతం భస్మని
తీర్థానామవగాహనానిచ గజస్నానం వినాయత్పద
ద్వంద్వాంభోరుహ సంవస్మృతీ ర్విజయతే దేవస్స నారాయణ ॥

తెలుగుకవులలో పాల్కురికి సోమన కూడ ఈ ప్రయోగమును ప్రయోగించి యున్నాడు.

పలుతీర్థములును
మునుగు జలస్నానములును పేనవేలు
మొనయు భూతి స్నానమున కెనగామి
పూని భూతిస్నాన హీనుండు సేయు
స్నానంబు లవి గజస్నానంబు లగుట 25

అన్నమయ్య సంకీర్తనములలోని కొన్ని లోకోక్తులు :-

1. కోటి విద్యలు కూటి కొరకె (11-1-144)
2. గోరబొయ్యే పనికి గొడ్డలేటికి (25-225)
3. గోరు చుట్టు మీద రోకటి పోటాయె (3-303)

4. దేవుడిచ్చినా పూజారి వరమీడు (8-220)
5. వెన్న చేత బట్టి నేయి వెదకినట్లు (10-118)
6. శిరసుండ మోకాల సయిటికి (25-427)
7. ఇంట గెలిచి రచ్చ గెలుచు (14-4)
8. కుక్కకాటుకు చెప్పుదెబ్బ (11-3-77)
9. కొండ దవ్వి ఎలుక బట్టు (11-49)
10. కొంగు భత్యము (12-205)
11. గతజల సేతు బంధం (15-154)
12. తల్లికి లేని ముద్దు దాదికి గలదా (8-167)
13. తంగేటి జున్ను (12-75)
14. తాటిమాని నీడ (2-268)
15. దిక్కులేని వారికి దేవుడే దిక్కు (9-2)

వ న భో జ న ము :

అనేక విధములగు వృక్షములతో కూడిన వనమునందు ఉసిరిక చెట్టునీడను సాలగ్రామములోనున్న విష్ణువునుపూజించి బ్రాహ్మణులతో కలసి భోజనము చేయుటను వనభోజనమందురు. ఇది కార్తీక మాస మున చేయు వన భోజన పద్ధతి. మరియొకటి వనములో భోజనము చేయు అనగా ఇష్టులైన వారందరూ తోటలో కలుసుకొని ఇష్టాగోష్టులతో కాలము గడిపి భోజనము చేయుట.

అన్నమయ్య బ్రాహ్మణుడు. కార్తీకపురాణమున - జప, హోమ దేవతార్చన, భోజన, పితృ తతర్పణములు చేయు సమయమున చండాలురు, భ్రష్టులు, శూద్రులు, సూతకము గలవారల మాటలువినుట వలన కలుగు సకల దోషములు కార్తీక వన భోజనము చేయుటచే తొలగునని 27 చూచించబడుటచే సింగారపుతోటలో వనభోజన ప్రసక్తిని

"సింగారపు దోట నీకు - వనభోజనాలు (20-408)

సూచించి తన లోకజ్ఞతను చాటెను.

సంతలు :

గ్రామములలో ప్రజలకు నిత్యావసర వస్తువులు లభించుట అరుదు. కనుక వారమునకు ఒకరోజు ఈ సంతలు జరుగుట ఆంధ్ర దేశమున యిప్పటికిని జరుగుచున్న సంప్రదాయము. ఆ సంతలలో వస్త్రములు, కాయగూరలు, మొదలగు నిత్యావసర సరుకులు అమ్ముదురు. ఈ సంతలు సాధారణముగా ఊరి బయట జరుగుచుండును. అక్కడున్న చెట్ల నీడలలో తాత్కాలికమైన అంగళ్లు వెలయును.

కొనేవారు దినేవారు కూడికూడి మూకలై
దినసంత లెక్కనిదే దేహులాలరారో
(అ8-170)

మచ్చిక కర్మమనేటి మైలసంతలలోన
(అ1-177)

అన్నమయ్య లోక సాధారణమైన విషయములను కూడ వర్ణించుట కాననగుచున్నది.

అన్నమయ్య సాహిత్యమున సంతల ప్రసక్తి —

సంత కూటముల యలజడికి లోనైతి (1-179)
సంత పాక లంజ దెచ్చి సన్యాసి జేసె (1-282)
సంత కూటములే చవులయిన బ్రితుకు (1.348)
సంత కూటమి — (2-17)
సంతతే చొచ్చితి, గాని సరకు గానసైతి (2-27)

సంతల చుట్టరికాల జడిసితి (2-66)

సంతపాక లంజవలె చట్లుజూపు లేటికి (4-30)

సంతవారలూరకే వాసన గొందురు (11-1-185)

పొరిది సంతలలోని సుద్దులెల్ల వినివిని (11-2-57)

సంతకూటము లే చవులయిన బ్రతుకు (11-3-136)

చందమైన నీపాదము సంతముద్రికోలాయ (13-185)

సంతలోని బాణపు జాజర లో వాడవు (13-209)

సంతకూటములను వేసాలు సేసేనా (18-322)

సంతకెక్కి నిరిసాలు సరసాలు చాలురా (18-3)

సంతలోని పనివలె సమ్మతించే వారమింతే (14-134)

సంత వలపు బేరాల జట్టి కాడ రారా (12-145)

స్త్రీ ధనము :

"ఉత్తమం స్వార్జితం
మధ్యమం పితృవిత్తం
అధమం భాతృవిత్తం
అధమాధమం స్త్రీవిత్తం"

అని ఆర్యోక్తి. లోకమున స్వార్జితమైనధనము ఉత్తమమైనదనియు పితృవిత్తము మధ్యమ మనియు, అన్నదమ్ముల సంపద అధమ మనయు, స్త్రీ విత్తము అధమాధమమన తలచుట సహజము. అన్న మయ్యకి లోకవిషయము తెలిసియుండుటచే -

"అలరి పతుల సొమ్ము కాసపడ జూతురా"

(26-88)

అని సూచించెను.

లోకమున ఆస్తిక్య బుద్ధిని పోషించునవి పురాణములు. కల్పనా మధురములైన విచిత్ర కథలు, గాథలు, చరిత్రలు, ఉపాఖ్యానము లను పురాణములు వర్ణించిచెప్పుచున్నవి. పురాణ ప్రవచనము, శ్రవణ మననములు భారతీయ సంస్కృతిలో ఒక భాగమై పోయినవి. భజన మందిరమున్ను ప్రతి గ్రామములో పర్వదినములయందు పురాణ పఠన శ్రవన మొక పుణ్యకార్యముగా నేటికిని భావింపబడు చున్నది. తెలుగుదేశమునందు వేదప్రవచనములు, పురాణప్రవచనము వృత్తిగా గ్రహించిన కుటుంబములు కలవు. వారి వృత్తులు గృహనామములతో నిలిచి పోయినవి. వేదమువారు, పురాణమువారు మొదలగు గృహ నామములతో విలసిల్లిన పండిత కుటుంబములు నేటికిని కానవచ్చు చున్నవి. పురాణము భారతదేశమున ప్రజా వాఙ్మయముగా వెలసిన దనుటకివియన్నియు భౌతిక నిదర్శనములు.

లోకముననే గాక తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి సన్నిధిని పురాణములు పఠించెడి "పురాణ భట్టరులు" ఉండెడి వారనుటకు క్రీ. శ. 1464 జనవరి 18వ తేది నాటి శాసనాధారము కలదు. 28

ప్ : 3 పురాణ కథలు :

పురాణ శబ్దము ప్రాచీనమైనది లేక పూర్వకథ అను నర్థమున మొదట అథర్వ వేదమునను శతపథ బ్రాహ్మణమునను గలదు. 29

"పురా పి నవమ్ పురాణమ్" – పూర్వ చరిత్రలను తెలుపునదై నను నూతనముగా నుండు నట్టిదని పురాణ శబ్ద నిర్వచనము.

వేద శాస్త్రార్థములను విపులీకరించుటకై అవతరించిన పురాణ ముల సంఖ్య పదునెనిమిది. వీటి కర్త వ్యాస భగవానుడు. గుణత్రయ

విభాగము ననుసరించి అష్టాదశ పురాణములు త్రిమూర్తుల సహజత్వ మున కనుకూలముగ విభజింపబడినవి.

సాత్వికములు :

విష్ణు పురాణము, భాగవత పురాణము, నారద, గరుడ, పద్మ వరాహ పురాణములు.

రాజసములు :

బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, మార్కండేయ, భవిష్యత్, వామన పురాణములు.

తామసములు :

లింగ, స్కంద, అగ్ని, మత్స్య, కూర్మ, వాయు పురాణములు.

సర్గము - ప్రతి సర్గము - వంశము - మన్వంతరములు - వంశాను చరితము అను పంచ లక్షణములు కలది పురాణము.

వేద శాస్త్రములు ప్రభుతుల్యములు. పురాణములు మిత్ర సదృశములు. వేదధర్మములు విధినిషేధములై యుండును. పురాణధర్మములు ధర్మాధర్మ చరణము వలన ఆయా వ్యక్తులు పొందిన శుభాశుభములను కథా రూపమున సూచించును.

అన్నమయ్య సాహిత్యము నందలి పురాణ కథల పరిశీలన ప్రస్తుత విషయము.

"శ్రుతులై శాస్త్రములై పురాణ కథలై ........"

సంకీర్తన లక్షణము - 12

"వేదంబులు పౌరాణిక వాదంబులు........"

సంకీర్తన లక్షణము-6

అన్నమయ్య పదములలో శ్రుతిత్వము - శాస్త్రత్వమే గాక పురాణ కథలు గూడ కలవని చిన తిరుమలయ్య చెప్పెను.

"కలిదోషము వావ ఘన పురాణములెల్ల
వలుకుల నించి నించి పాడినాడు హరిని"

(8-183)

ఈ సంకీర్తనము అన్నమాచార్య సంకీర్తనములలో నున్నను "పాడినాడు హరిని" అను దానితో ఇది పెద తిరుమలాచార్యులదో చిన తిరుమరాచార్యులదో కావలయును. ఘన పురాణములన అష్టాదశ పురాణములనియే చెప్పవలెను.

అన్నమయ్య పురాణ కథల వరిచయమును రెండు విధములుగా వర్గీకరింప వచ్చును.

1. అన్నమయ్య సూచించిన పురాణములు
2. అన్నమయ్య అనుసరించిన పురాణములు

అన్నమయ్య సూచించిన పురాణములు :

శ్రీ వేంకటేశుడు శ్రీపతియు నితడే
పావనపు వైకుంఠపతియును నితడే

భాగవతములో జెప్పె బలరాము తీర్థయాత్ర
నాగమోక్తమైన దైవ మాత డీతడే
బాగుగా బ్రహ్మాండ పురాణ వద్ధతి యాతడితడే
యోగమై వామన పురాణోక్త దైవమీతడే.

(1-455)

ఈ సంకీర్తనమున భాగవత పురాణము, బ్రహ్మాండ పురాణము, వామన పురాణములు సూచితములు.

భాగవత పురాణము :

శుక మహర్షి పరీక్షితునకుపదేశించెను. ఇందు పద్దెనిమిదివేల శ్లోకములు గలవు. భాగవతము భక్తి వైరాగ్య జ్ఞానములను కలిగించును. వేదసారము ఇందలి ప్రతి పాద్య తత్వము శ్రీకృష్ణ పరబ్రహ్మపురాణ శ్రేష్ఠము, ప్రస్థాన చతుష్టయ గ్రంథములలో నొకటి.

బ్రహ్మాండ పురాణము :

బ్రహ్మ విషయకము 1,22,000 శ్లోకములు గలవు. ఇందు కృత, త్రేతా, ద్వాపర, కలియుగ ధర్మములు, విశ్వేదేవతల పుట్టుక, అశ్వనీ దేవతల జననము, వైవశ్వత మనువు వంశము, కాశీపుర నిర్మాణము, విష్ణువునకు భృగు శాపము కలిగిన విధము మొదలగు విషయములు వర్ణితములు,

వామన పురాణము :

ఇందు వామనావతారమును గూర్చియు, హరిహరారాధానము దీపే మాహాత్మ్యము, స్కంద జననము, దేవాసుర యుద్ధములు, కురుక్షేత్రము, అందలి తీర్థములు, వ్రతములు, నరనారాయణులతో ప్రహ్లాదుని యుద్ధము మొదలగు విషయములు వర్ణితములు. ఇందు 14 వేల శ్లోకములు గలవు.

అన్నమాచార్యుడు ప్రత్యక్షముగా పై మూడు పురాణములను పేర్కొనినను అతని పరిచయము మాత్రమే సకల పురాణములలో గలదని క్రింది ఉదాహరణములు నిరూపించుచున్నవి.

సకల సంగ్రహము సకల సంచయము
అకృత సుకృత మిది హరి నామం
సకల పురాణ రసముల మధుర మిది
అకుటిల పావనం హరినామం

(1-349)

కందువ వరము లిచ్చు కడ సెన్నడు జెడవు
కందువ పురాణాలలో కథలే సాక్షి

(3-271)

నింగికి భూమికి నిజపురాణములు
సంగతి గల నీ సంకీర్తనలు

(3-247)

వైకుంఠపతి వనుచు పడి బురాణములెల్ల
యేక మొకటే వశియించగాను

(11-103)

సకల పురాణాలు శాస్త్రాలు విని విని
వొక వేళ సుజ్ఞాన మొదవును

(11-67)

ఎందు జూచిన పురాణేతి హాసములు
చందమే యధికమని చాటగాను

(11-2-16)

నానా వేదశాస్త్రములు నవ పురాణేతిహాసములు

(2-425)

చదివే నే బురాణాలు సారెకు వినేటివేళ
అదివో విరతి ఘనన్నె వుండును (3-398)

ఎన్ని పురాణము లెటువలె విన్నా
మన్న మనువు దిమ్మరి తనమే

(1-82)

ఏ పురాణముల నెంత వెదకినా
శ్రీపతి దాసులు చెడరెన్నడును

(2-88)

విను బురాణకథలు వివరించి యొక వేళ
పెనచి సందేహములె పెంచు నొకవేళ

2-97

మెఱయ పురాణములే వినుమీ

11-92

పాని కర్మానుభవాలు బాధి తాను వృత్తనేరు
వీనుల సర్వ పురాణాల వింటిమా యీమాట

10-269

అష్టాదశ పురాణము లన్నింటిలో భాగవతమునకు తాత్త్వికుల గ్రతాంబూల మిచ్చి గౌరవించెదరు. వ్యాస మహర్షికి ఎన్ని పురాణములు రచించినను చిత్తశాంతి చిక్కలేదు. భక్తిరస ప్రధానమైన విష్ణుకథ లేర్పడచెప్పినచో చిత్తశాంతి లభింపగలదని నారదుడు ప్రబోధించ నాడట. వ్యాసు డాతని సూచనను గ్రహించి మహాభాగవతమును రచించెనని ఆర్యులందురు. భాగవతమునందు జ్ఞానము, భక్తి రసార్ద్రమైన వ్యాసహృదయము నిబిడమై యుండుటచే భాగవతము పురాణ శ్రేష్ఠమై ప్రశస్తి కెక్కినది. అన్నమయ్య సకల పురాణ కర్తయైన వ్యాసుని "పురాణ వ్యాసుడని " ప్రస్తుతించి వేదవ్యాసులు నుడిగిన విష్ణు

కథను పేర్కొని అనేక సందర్భములందు వ్యాసుని స్మరించి తన భాగవత భక్తిని ప్రదర్శించెను.

వాలిన పురాణాల వ్యాసుడెవ్వని దాసుడు

(2-404)

వినరో భాగ్యము విష్ణుకథ
వెను బలమిదివో విష్ణుకథ
వదలక వేదవ్యాసులు నుడిగిన
విదిత పావనము విష్ణుకథ

(3-555)

చెప్పగా నెఱగరా చేరి వేదవ్యాసులు
తప్పక చేతులెత్తి దైవమితడన్నది

(3-351)

వేసులు మాకు జెప్పె

(2-162)

వందిన వ్యాసాదులు ప్రపంచము కల్లనరు
కొండలుగా బురాణాల గొని యాడేరు

(3-40)

వేద వ్యాసులు దెలిసే వెదకి విష్ణుని జెప్పె

(10-239)

వేద వ్యాసులు చదివిన చదువు

(10-33)

కడమ వ్యాస సూత్రాలు కల్లలాయేమి

(01-269)

అన్నమయ్య అనుసరించిన పురాణములు :

అన్నమయ్య భాగవతపురాణము, వరాహ, బ్రహ్మాండ, మార్కండేయ, స్కాందపురాణముల ననుసరించినట్లు అతని పురాణకథలు సూచించుచున్నవి.

భా గ వ త ము :

"విద్యావతాం భాగవతే పరీక్షా" అను ఆర్యోక్తి ననుసరించి విద్యావంతుల పై దుష్యమునకు భాగవతమే గీటురాయి. అన్నమయ్య అట్టి భాగవత భక్తి పరిపక్వ మానసిక స్థాయికి సంతరించిన సహజకవి. అన్నమాచార్యుడీ భాగవత పురాణము నుండి ధ్రువోపాఖ్యానము - అజామీళుని వృత్తాంతము - నృసింహావతారగాథ - వామనావతార కథ - గజేంద్ర మోక్షము - అమృత మథనము - అంబరీషుని వృత్తాంతము - కృష్ణకథలను గ్రహించెను.

ధ్రువోపాఖ్యానము :

ఈ ఉపాఖ్యానము భాగవతము చతుర్థ స్కంధమున గలదు. విష్ణు - మత్స్యపురాణము లందును హరివంశమునందును పునరుక్తము.

ఇప్పుడే వింటి ధ్రువుడు యిటు నిన్ను నుతించే
ఉప్పతిల్లి పట్టమేలు చున్నా డనుచును

(2-325)

రంగగు "వాసుదేవ మంత్రము" ధ్రువుండు జపించె

(11-143)

కొనరో కొనరో మీరు కూరిమి మందు
వునికి మనికి కెల్ల నొక్కటే మందు

ధ్రువుడు గొనిన మందు

(1-237)

అంబరాన నున్న ధ్రువు నజ్ఞాన మెల్ల బాపె

(9-145)

ఇందుకు ధ్రువాదులిటు సాక్షి
చెంది నమ్మహో జీవుడ నీవు

(11-115)

ధ్రువుడు శ్రీ మహావిష్ణుపును స్తుతించి మహోన్నతుడై శాశ్వతమైన పట్టమును పరిపాలించు చున్నాడు. ధ్రువుని మహోన్నత స్థితికి శ్రీహరి అనుగ్రహమే హేతువయ్యెను సురుచిచే ధ్రువుడు ఉత్తానపాదుని కుమారుడు. సవతి తల్లి అవమానింపబడి మారీచ్యాది మహర్షులచే ప్రబోధితుడై భగవంతుని గూర్చి తపమొనర్చెను. అప్పుడా ధ్రువునకు భగవంతుడు ప్రత్యక్షమై యిట్లు వరమొసంగెను.

"ధ్రువా నీవు నా యనుగ్రహముచే త్రిలోకముల కంటె నున్నతమైన స్థానమున సమస్త తారాగ్రహముల కాశ్రయముగా నుండగలవు. ఇందు సందియము లేదు. సూర్య చంద్రాదుల కంటెను సమస్త నక్షత్రముల కంటెను సప్తర్షుల కంటెను. వైమానికులైన దేవతల కంటెను ఉన్నతమైన స్థానమే నేను నీకిచ్చితిని."

త్రైలోక్యాదధికే స్థానే సర్వతారా గ్రహాశ్రయః
భవిష్యతి న సన్దేహో మత్ప్రసాదాద్భవాన్ ధ్రువ॥
సూర్యాత్ సోమాత్ తథా భౌమాత్ సోమపుత్రాత్ బృహస్పతేః
సితార్క తనయాదీనాం సర్వర్క్షాణాం తథా ధ్రువ॥
సప్తర్షీణా మశేషాణాం యేచ వైమానికాః సురాః
సర్వేషా ముపరి స్థానం తవదత్తం మయాధ్రువః 30

ఈ వృత్తాంతమిట "ఉప్పతిల్లి పట్టమేలు చున్నాడ"ని సూచితము.

**జడ భరతుని కథ :**

ఈ కథ భాగవతము పంచమ స్కంధమున గలదు.

అలరిన సంసారభము విడిచి
యడవి లోన జడ భరతుడు
తలపుచు నొక యిట్టి బెంచినంతనే
తనకును నారూపు దగిలె

(2-22)

తొల్లి భరతుడను రాజర్షి భగవద్భక్తి తత్పరుడై చాల కాలము రాజ్యపాలనము గావించెను. తునకు తురీయ పురుషార్థ సాధన నిమిత్తము వైరాగ్యముతో పుత్రులపై రాజ్యభారమును మోపి వనవాసమేగెను. అయరణ్యమున ఆశ్రమమును నిర్మించుకొని యోగమార్గమున పరమాత్ముని భజించు చుండెను. ఒకనాడతడు నదిలోస్నానము గావించి ప్రణవము నుచ్చరించుచుండె. అప్పుడు పూర్ణగర్భిణియైన జింక యొకటి చేరువలో నీరు ద్రావు చుండె. హఠాత్తుగ నొక సింహ గర్జనము విని యదిరిపడి ఆ జింక దుముక బోయెను. దాని గర్భస్త శిశువు నీటిలో బడెను. హరిణియు భయాతిరేకమున ఆ నదీతీరమున బడి మృతి నొందెను.

భరతుడది చూచి దయతో నా జింక పిల్లను ఆశ్రమమునకు గొని పోయి పోషించుచుండెను. దానిపై మమకారమును బెంచుకొని ఎల్లప్పుడు దానితో కాలము గడుపుచు జపతపాదులను మరచి యోగచ్యుతుడయ్యెను. అంత్యకాలమున గూడ ఆ జింకనే స్మరించుచు శరీరము విడచెను. జడ భరతుడంతటి వాడు అజ్ఞానవశమున హరిణము నందు

మమకారమును పెంచుకొన్నందున మరుజన్మమున నతడు హరిణమై జన్మించేను.

అజామీళుని కథ :

ఈ గాథ భాగవతమున షష్ఠ స్కంధమున గలదు. స్కాంద పురాణము నందును పునరుక్తము.

నార పేరిడి తండ్రి నందనుని బిలువ గరు
ణారసము నించితిని నాడూను

(11-2-64)

నారపేర బిలిచితే నారాయణ యనెనంటా
చేరి కాచినటువంటి శ్రీపతివిగా

(9-162)

నారపేరు నుడిగితే నాపేరంటాదగిలేవు
వీరాన జుట్టమువై వెట్టివా నీవు

(2-32)

అజామిళాదుల కది యేజాతి

(2-383)

ఈ అజామీళుడు జన్మతః బ్రాహ్మణుడు. కర్మతః చండాలుడు. కులాచారమును వదలి దురాచారములపాలై రోగగ్రస్థుడయ్యెను. మహా పాపాత్ముడై భగవంతు నేమాత్రము తలచకుండెను. ప్రాణావసాన సమయమున తన నందనుడైన నారాయణ నాముని నామమును సక్రమముగా నుచ్చరింపజాలక "నార" యనెనట. అంతమాత్రముననే విష్ణు దూతలు వచ్చి అజామీళుని వైకుంఠమునకు గొంపోయిరి.

నృసింహావతార గాథ :

ఈ గాథ భాగవతము సప్తమ స్కంధము నందలిది. ఇది విష్ణు-బ్రహ్మ - పద్మ పురాణములందు పునరుక్తము. అధ్యాత్మ సంకీర్తనముల ననుసరించి ఈ నృసింహ గాథ సుమారు అరువది నాలుగు సంకీర్తనములలో వర్ణితము.

నరులాల నేడువో నారసింహ జయంతి
సురలకు నానందమై శుభము లొసగెను

(11-14)

వినరయ్య నరసింహ విజయము జనులాల
అనిశము సంపదలు నాదము నొసగును

(11-218)

అహరహమును బ్రహ్లాదుడు దొరకొని
బహు విధముల హరి మహిమలు వొగడగ
కహకహ హిరణ్యకశిపుడు నగి హరి
సహజ మేది యని చఱచె గంభము

(3-239)

జగతి వైశాఖ శుద్ధ చతుర్దశి మందవార
మగణితముగ గూడె నదె స్వాతియోగము
పక్కన నుక్కు గంభము పగిలించుక వెడలి
తొక్కి హిరణ్య కసిపి దొడికి పట్టి
చక్కగా గడపమీద సంధ్యాకాలమున

పక్కలు సేసె సురవడి నరసింహుడు
పిప్పిగా జప్పరించి పేగులు జటీలు వేసి
తొవ్వ దోగుచు నెత్తురు దోసిట జల్లె
రొవ్వుచు గోవముతో గేరుచు బకపక నవ్వి
తప్పక చూచె వాని నుద్రగ నరసింహుడు
యెదుట బ్రహ్లాదు జూచి యిందిర దొడపై నుంచె
అదీన నందరికి నభయ మిచ్చె

(10-285)

నవ నారసింహా నమో నమో
భవనాశి తీర యహోబల నారసింహ

(1-453)

నవ మూర్తులైనట్టి నరసింహము వీడె
నవమైన శ్రీ కదిరి నరసింహము

(10-182)

సేవించరో జనులాల చిత్తజ గురుడితడు
కేవల దయాబ్ధి సుగ్రీవ నారసింహుడు

(10-157)

ఆనంద నిలయ ప్రహ్లాద వరదా
భాను శశినేత్ర జయ ప్రహ్లాద వరదా

(3-502)

సేవించరో జనులాల చేతులెత్తి మొక్కరో
వావిరి బ్రహ్లాదునికి వరదుడు వీడే

(11-305)

నారసింహ జయంతి సురలకానందము. నరులకు సంపదలు అయువులు నొసగును. ప్రహ్లాదుని భక్తి, శ్రీ నరసింహుని ప్రాదుర్భావము, హిరణ్యకశిపు సంహారము అను విషయములు పై సంకీర్తనము లందు సూచితములు. ఎఱ్ఱన నృసింహపురాణముగూడ అన్నమయ్యకు ఆధారము కావచ్చును.

అన్నమయ్య అహోబలమున వేదాంత విద్య నభ్యసించెను. అన్నమయ్య నృసింహుని గూర్చిన సంకీర్తనలలో ప్రధానమైన నారసింహుడు అహోబలేశుడే. అన్నమయ్యకు అహోబల నారసింహుడే స్వయముగా గురువై త్రిదండము, నారసింహ చక్రాది మంత్రము లనుగ్రహించినట్లు అతని చరిత్ర చెప్పుచున్నది. కనుక అన్ని క్షేత్రములలోని నారసింహుని కన్నను అన్నమయ్యకు అహోబలేశునిపై మక్కువ ఎక్కువ.

అహోబల పరిసరములలోని నవ నారసింహులను - "జ్వాలా నారసింహుడు, వీరసింహుడు, యోగానంద నారసింహుడు, కానుగు మాని నారసింహుడు, మట్టెమళ్ళ నరసింహుడు, భార్గోటి నారసింహుడు ప్రహ్లాద నారసింహుడు, లక్ష్మీ నారసింహుడు, వరాహ నారసింహుడు" ఒక్క సంకీర్తనముననే పేర్కొనెను.

(1-453)

అల్లదిగో వోగునూతు లాభలేశు

(11-80)

కదిరి నృసింహుడు కంభమున వెడలె

(10-32)

అన్నమయ్య ఓగునూతల కోనలోని నరసింహుని, కదిరి నరసింహుని కీర్తించెను.

నారసింహుడు జనించిన మాస, తిథి, వార, నక్షత్రములను [వైశాఖ మాస, శుద్ధ చతుర్దశి, శనివారము, నక్షత్రము] సూచించుటయు గలదు.

10-285

అద్వైత సంప్రదాయమున నరసింహుడు హరి హరావతార మగుటచే అన్నమయ్య నారసింహుని నమక చమక మంత్రములతో నారాధించెను.

1-259

వామనావతార గాథ :

వామనావతార వృత్తాంతము భాగవతము అష్టమ స్కంధమున గలదు. వామన, బ్రహ్మ, పద్మ పురాణములందీ గాథ పునరుక్తము

అపహరిష్యామి బలి మహామితి వ్యాజేన
కపట వామన రూప కలనం పురా
నిపుణ ఏవం నఖలు నియతి స్సతీషుతే
కపటా చరణం ఘటయితుం తత్ర

12-374

అరుదుగ బలిమద మడపగ నాకసమంటిన రూపము
సరుగున భూమింతయు నొక చరణంబున గొలచి
పరగిన పాదాంగుటమున బ్రహ్మాండము నగిలించిన
పరమాత్ముడీతడే పో పతి వేంకట విభుడు

(1-80)

ఆకసమొక పాదము అట్టె భూమొక పాదము
పైకొని యొక పాదము పాతాళము
యేకమై నాడేడ నున్నా యిందులో వారే జీవులు
(8-264)

మిగులా బొట్టివాడు మింటికిని బొడవు
(1-74)

తెలిసి భూనభోంతరమున వెదకిని త్రివిక్రమాకృతి నిలిచినది
(3-370)

తొక్కెను బలీంద్రుని దొల్లి పాతాళానగుంగ
(3-535)

దేవహితార్థము సేసె ద్రివిక్రముడు
(10-145)

గజేంద్రమోక్షణ కథ :

గజేంద్రమోక్షణ కథ భాగవతము అష్టమ స్కంథమున గలదు. ఈ కథ వామన పురాణముననుపునరుక్తము. ఈ కథా ప్రసక్తి గల సందర్భములు —

కలిగి యా కరిరాజు కరుణ గాచిన నీవు
(2-31)

కరిరాజు గాంచిన కరుణానిధివి
(1-140)

చలపట్టి కరిరాజు శరణంటే విచ్చేసి
కలుషము బెడబాపి కాచినట్లు
(2-85)

తలచిన కరికిని తగుదిక్కు

(11-2)

కరిరాజ వరదునకు కడగి శరణంటిని

(11-52)

కరిరాజు శరణంటే గాచిన నీవు

(11-55)

కరిరాజ వరద నీకడ నున్న వారికి
కరిరాజ భయము లెక్కడా బొందవు

(11-84)

అల గజేంద్రుడు మూలమని మొరపెట్టినాడు
తెలియ నే దేవుడు విచ్చేసి కాచెను

(11-92)

కదిసి నీ శరణంటే కరిరాజు నెదుటను
అదివో తొల్లియు బ్రత్యక్షమైతివి

(11-132)

అమృత మథనగాథ :

ఈ వృత్తాంతము భాగవతము అష్టమ స్కంధమున గలదు. ఈ గాథ పద్మ పురాణమునందును పునరుక్తము. శ్రీమహావిష్ణువు మోహినీ రూపధారియై దేవతల కమృత మిచ్చిన కథ -

పాల సముద్రము బలిమి దచ్చికొని
రాలరి దేవత లమృతమును

(2-10)

అమృతము చేత దచ్చి అందరి కిచ్చిన వాడు

(3-316)

అమృతము దచ్చువాడు అంబుధిలో మంధరము
తెమల దేలించు తెప్ప తిరుణాళ్లు

(2-143)

—అమృతము వంప

తరుణిపై వుండ నిటు దైన్యమేలా

(1-140)

అమృతము వంచిపెట్టి యాదిలక్ష్మి గైకొనె
అమృత మధనమే అన్నిటికి సాక్షి

(3-271)

అటు దేవతల కెల్ల నమృతమిచ్చిన నీవు

(2-31)

అంబరీష చరిత్ర :

అంబరీషుని కథ భాగవతము నవమ స్కంధమున గలదు. స్కాంద పురాణాంతర్గత కార్తిక మహాత్మ్యమందును పునరుక్తము.

అంబరీషుడు పట్టిన వ్రతాన గెల్చె
దిక్కులెల్లా దుర్వాసు తిరిగి బడలెను

(2-94)

అంబరీషు బైకొన్న అపదలన్నియు బాపి
బెంబడి గాచె నీచే పెను చక్రము

(9-145)

అంబరీషు గావ జక్రమంపిన వారి జేరరో.

(10-238)

అంబరీషుడు గొప్ప విష్ణు భక్తుడు. మనస్సును సదా శ్రీమన్నా రాయణుని యందు లగ్నము చేసి శ్రీహరి కథాశ్రవణ పరాయణుడై

జీవితమును గడుపుచుండెను. నిత్య సత్యవ్రత పరాయణుడైన ఆ రాజు ఒక యేడు శ్రీహరి ప్రీతికై ద్వాదశీవ్రతముచేయ సంకల్పించి కార్తీక ద్వాదశి వ్రతమాచరించెను. వ్రతమునకు వచ్చిన వారందరికి షడ్రసో పేతమైన భోజనము పెట్టి తృప్తి పఱచి మిగులు ద్వాదశినాడు పారాయణము చేయ సన్నద్ధుడగు చుండగా దుర్వాసు డరుదెంచెను. అపుడు అంబరీషుడు దుర్వాసుని భోజనమున కాహ్వానించెను. స్నానార్థమేగిన దుర్వాసుని రాక ఆలస్యమగుచున్నది. అనాడుపారణోచితమైన ద్వాదశి ఘడియలు తక్కువగా నున్నవి. వ్రత ఫలము నిష్ఫలమగునట్లున్నది వండితుల నడిగి మంచి నీటిని తీసుకొని పారణచేసెను. అప్పుడేవచ్చిన దుర్వాసు డీవిషయమెఱిగి కోపించి ఒకరాక్షసిని సృష్టించి అంబరీషునిపై వదలెను. మహాభక్తుడైన అంబరీషుడు నిశ్చలముగా హరిని ధ్యానించు చుండెను. అపుడు సుదర్శనము వచ్చి ఆ రాక్షసిని హతమార్చి దుర్వాసుని వెంటబడినది. దుర్వాసుడు తిరిగితిరిగి శ్రీహరి ప్రబోధితుడై అంబరీషుని శరణుగోరిన విషయ మిట సూచితము.

గాడిద కూసినట్లు సూచించెను. గాడిద కూత శుభ శకునముగా భావించుట హిందూ సాంప్రదాయమై యున్నది. ఇది దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొక సంకేతమున వచ్చును.

నామకరణ సమయమున —

కాయకపు గాడిదెకు కవణము పెట్టి

అని గలదు. (3-461)

బాణాసురుని కథ :

ఈ కథ భాగవతము నందును హరివంశము నందును గలదు.

వీర ఘోర తపముల వెలయు బాణాసురుడు

కోరి చేకొన్న వరాలు కోటాన గోటి

పూరకే కృష్ణుని యిసుమంత లోనే
తోరమైన వరములు తుత్తునియ లాయ

(3-364)

బాణాసురుడు బలి పుత్రుడు. ఇతడొకప్పుడు నటరాజు యొక్క నటనమును చూచి సంతుష్టుడై తన రెండు హస్తములచేత ఆ నటనమున కనురూపముగ మృదంగము వాయించెను. అందులకు సంతసించి పరమేశ్వరుడు బాణునకు బాహుసహస్రము ననుగ్రహించెను. మరియు అగ్నిజ్వాలా పరివృతమైన ప్రాకారముతో నొక నగరమును అంతులేని ఐశ్వర్యమునిచ్చి తానును తన పరివారముతోగూడ ప్రాకార ద్వార రక్షకుడుగ నుండెను. బాణాసురుని కుమార్తె ఉష ఒకనాటిరాత్రి మన్మథ సమానాకార సౌందర్య వంతుడైన పురుషుని స్వప్నమున గాంచెను. ఆమె సఖి చిత్రలేఖ అతడు ప్రద్యుమ్న కుమారుడు అనిరుద్ధుడని యెరింగి తన యోగవిద్యాప్రభావముచే అనిరుద్ధుని గొని వచ్చి ఉషతోజేర్చెను. ఈవిషయమెరిగిన బాణుడు అనిరుద్ధుని నాగాస్త్రముతో బంధించెను. నారదుని వలన అనిరుద్ధుని జాడ నెరిగిన కృష్ణుడు శోణిత పురమునకు వచ్చి అనిరుద్ధుని విడిపింపుమని కోరెను. బాణుడు తిరస్కరించి కృష్ణునితో యుద్ధము చేసెను. శ్రీకృష్ణుడతని బాహువుల దునిమి, సంహరింపబోవ శివుడు వచ్చి అతనిని ప్రార్థించి బాణుని విడిపించెను.

హంసడిభకుల కథ :

ఈ కథ ఉత్తర హరివంశ పురాణాంతర్గతము పోతన భాగవతమున కానరాదు.

మీఱి హంస డిభకుల మీద దోలినట్టి తేరు

(10-35)

హంస డిభకులు సాళ్వ దేశాధిపతియైన బ్రహ్మదత్తుని కుమారులు జరాసంధునిమిత్రులు. శ్రీకృష్ణునకు శత్రువులు. మధురపై జరాసంధు నితో గలిసి దండయాత్రచేసిన వారలు. వీరు శివుని ప్రార్థించి ఇంద్రా దులచే సైనను ఓడకుండునట్లు వరమును పొందిరి. ఒకప్పుడు వీరు దుర్వాస మహర్షి నవమానించిరి. దుర్వాస ప్రేరితుడైన శ్రీకృష్ణుడు మిక్కిలి బలాఢ్యులు. పర గర్వితులైన వీరిని సంహరించుటకై తగిన సమయము కొరకు వేచియుండి శ్రీకృష్ణుడు భేదోపాయముచే హంస డిభకుల లోకకంటకత్వమును పరిహరించెను. ఈ వృత్తాంతమిట అను సంధింప బడినది.

ఘంటాకర్ణుని కథ :

ఈ కథ ఉత్తర హరివంశ పురాణాంతర్గతము.

శ్రీకృష్ణ కథ :

శ్రీకృష్ణ చరితము భాగవతము దశమ స్కంధమున గలదు. ఈ కథ విష్ణు-బ్రహ్మ-బ్రహ్మవైవర్త-పద్మ-హరివంశ పురాణములందు పున రుక్తము. అన్నమాచార్య కృష్ణలీలా వర్ణనములను సుమారు యాభై తొమ్మిది సంకీర్తనములలో వర్ణించెను, ఈ సంఖ్య అధ్యాత్మ సంకీర్తన ములకు మాత్రము పరిమితము.

భాగవతములోని కృష్ణ చరితమువలె అన్నమయ్య వాఙ్మయము నందును కృష్ణ చరితము సమగ్రముగా గలదు.

దేవకీ గర్భస్థుడైన పరమ పురుషుని "హర విరించులు పరమ పురుషుడీ బాలుడని మొక్కుచుందురు. (2-509) రోహిణీ నక్షత్రము శ్రావణ బహుళాష్టమి (3-253) నడురేయి దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణ

డవతరించెను. ఆనాటిరేయి శేషుని పడగనీడను వసుదేవుడు యమునను దాటి బాలుని యశోద ప్రక్కనబెట్టి మధురకు ఆడుబిడ్డను తెచ్చుకొనెను (3-508, 402) దేవకీ నందనుని జననము సురల కానందము. -అసురులకు గుండె గుబులు (2-109) అన్నమయ్యకు కన్నుల పండుగ. లోకమున కంతటికినిపండుగ (10-179) సంతసముతో ఆడరమ్మ పాడరమ్మ అందరు మీరని (3-112) తన యానందమును వ్యక్తము చేసెను. కృష్ణావతార గాథ నంతటిని తన సంకీర్తనము లందు పొందుపరచెను మరియు తాను సందర్శించిన క్షేత్రముల యందని కృష్ణుని గూర్చిన ప్రసక్తియు గలదు.

ఉవిదాల చూడరే వుద్దగిరి కృష్ణుడు

(3-235)

కృష్ణ జనన సమయమున -

"గతిసేసె అటు గాడిద గూసె"

(12-361)

వరమడుగ బోయి వడి ఘంటా కర్ణునికి
యిరవుగ మోక్ష మిచ్చిన యట్టు

(9-25)

ఎల్లాగ గైలాస యాత్ర కేగి కమ్మర మరలి
వెల్లవిరి ద్వారకకు విచ్చేసినట్లు

(9-144)

ఘంటా కర్ణుడు కుబేరుని బంటు. పిశాచనాథుడు. బ్రాహ్మణ భక్షణము, మలిన శరీరము. ఒకప్పుడు శ్రీకృష్ణుడు పుత్రార్థియై కైలాసమునకు బోవుచుండగ నితడు బదరికావనమున కనబడి కృష్ణుని నీ వెవ్వరవని ప్రశ్నించెను. తాను యదువంశస్థుడ ననియు కైలాస

మున కేగుచుంటిననియు దెల్పెను. ఒంటరిగా వయనించు కృష్ణునకు సహాయముగ ఘంటాకర్ణుడు వెళ్ళదలచి తవ వరివారమును బొమ్మని తాను కృష్ణుననుసరించెను. శ్రీకృష్ణనామ సంకీర్తనము జేయుచు తన నీచ జన్మమునకై చింతించుచుండెను. ఇతని భక్తికిమెచ్చిన శ్రీకృష్ణుడు తన నిజస్వరూవము అతనికి జూపెను. అప్పుడా ఘంటా కర్ణునికి పిశాచ రూపము మాయమై దివ్యరూవము లభించెను. కృష్ణు డాతనికి దేవ లోకప్రాప్తి, ఇంద్రదవదవి లభించునని వరముల నొసగెను. ఈవిషయ మిట అనుసంధింవబడినది.

వరాహ పురాణము :

ఇందు నారదచరిత్రము, విష్ణుద్వాదశీమహాత్మ్యము, నారసింహ వ్రత విధానము, గౌరీ కళ్యాణము, బ్రహ్మ కపాలము, మొదలగు విషయములు వివరింపబడినవి. అన్నమయ్య సూచించిన సత్యతపుని వృత్తాంతము వరాహ పురాణాంతర్గతము.

జాతిబోయ పాతకుడు సత్యతపుడట తొల్లి
నీతి నరణి యనేటి నీదాసు జేరి
ఆతల బ్రహ్మ ఋషాయ నష్టాక్షర మంత్రాన
చేతల నీదాసుల సేవా ఫలమెట్టిదో

(3-479)

సత్యతపుని కథ :

సత్యతపుడు భృగు వంశజుండైన బ్రాహ్మణుడు. యౌవనమున దుర్వ్యసనముల పాలై కులాచారంబుల నుజ్జగించి బోయవాని వలె మారెను. మార్గస్థులను హింసించి వారి ధనమవహరించి జీవించు చుండెను. ఒకనాడు అరుణి యను మునిని హింసింపబోయెను. అముని వీనిని జూచియు భయపడక నిశ్చలుడై జవము చేసికొను చుండెను.

అరుణి ముని తత్వము బోయనికి వింత గొలిపెను. అతని మనసుకూడ మారెను. ఆ మహర్షికి నమస్కరించి తనకు మోక్షసాధన మార్గమును జూపుమని ప్రార్థించెను. వీని మాటలు లెక్కసేయక, వీనికి ప్రత్యుత్తర మీయక అరుణి వెడలిపోవుచుండెను. సత్యతపుడు అతనిని శిష్యుని వలె అనుసరించెను. మార్గమునందు ఒక పులి అరుణిపై బడబోయెను. అపు డితడా పులినిజంపి అరుణిని గాపాడెను. తన ప్రాణము గాపాడినందుకు అరుణి మోక్షసాధనము నుపదేశించెను. దుర్వాసు డితని సత్యనిష్టకు అచ్చెరువంది నీవు సత్యతపుడవేయని ప్రశంసించెను.

ఇత డొకనాడువనములో సమిధలు కోయుచుండగ వేళ్లు తెగి క్రిందబడెను. కాని వెంటనే వేళ్లు యథాస్థానము నంటుకొనెను. అక్క డొక చెట్టుపై నున్న కిన్నరు లీవింతను ఇంద్రున కెరిగించిరి. యితని సత్యనిష్టను చూచుటకై ఇంద్రుడు కిటిరూపమును, విష్ణువు ఎరుక రూప మును ధరించి సత్యతపుని ఆశ్రమమునకు వచ్చిరి. ఆ పంది యితని ఆశ్రమమున దాగెను. ఎరుకలవాడు ఆకిటి ఏమైనదని అడిగెను. తనకు తెలిసినది చెప్పనిచో సత్యదోషము, చెప్పినచో పంది ప్రాణములు పోవు టకు కారకుడ నగుదునని తర్కించి అయ్యా కన్ను పందిని జూచినది. కాని అది మాటాడదు. నీకు చెప్పగలిగినది నోరు అది చూడలేదు కనుక ఎట్లు చెప్పగలననెను. వాని సత్యదీక్షను వారిరువురు మెచ్చుకొని అతనికి వరములిచ్చి వెడలిరి.

రుక్మాంగదుని కథ :

ఈ కథ బ్రహ్మాండపురాణమున గలదు.

ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుక శౌనక భీష్మ దాల్భ్యాన్

రుక్మాంగదార్జున వసిష్ఠ విభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమ భాగవతాన్ స్మరామి. 31

పై శ్లోకమునుబట్టి పరమ భాగవతోత్తములైన ప్రహ్లాద నారద పరాశరాదులలో రుక్మాంగదు డొకడని స్పష్టమగుచున్నది.

వైష్ణవ భక్తాగ్రేసరుండైన రుక్మాంగదునికథను వైష్ణవ వాఙ్మయమున బిరుదురాజు రామరాజుగారు వ్రాకుచ్చిరి.

సిరుల రుక్మాంగదు చేతి కత్తిధార తొల్లి
వరుస ధర్మాంగదుపై వనమాలాయ

(2-85)

ఈ కథ ఏకాదశి వ్రతమహాత్మ్యమును సూచించును. రుక్మాంగద మహారాజు విదిశాపుర పాలకుడు. సూర్యవంశీయుడు. పట్టపుదేవి సంధ్యావళి రుక్మాంగదుడు దయ, దాన, సత్య, ధర్మములు కలిగియుండి ఏకాదశి వ్రతమును తానాచరించుటయే గాక తన ప్రజలందరిచేతను ఆ వ్రతము చేయించుచుండెను. ఆవ్రత ప్రభావముచేత ప్రజలందరు వైకుంఠమున కేగుచుండిరి. యమలోకము శూన్యమయ్యెను. అపుడు యముడు బ్రహ్మతో మొరపెట్టుకొనును. రుక్మాంగదుని వ్రత భంగము గావించటకై బ్రహ్మ మోహినిని సృష్టించెను. ఈరాజొకనాడు వాసుదేవ ఋషి ఆశ్రమమున కేగి మరలి వచ్చుచుండునపుడు మోహినిని గాంచి ఆమె షరతున కంగీకరించి గాంధర్వవిధిని పరిణయమాడెను. మోహిని వలలో జిక్కుకొన్నను ఏకాదశి వ్రతమును మానడయ్యె. వ్రతమాచరింప నుద్యుక్తుడగు రుక్మాంగదుని తనను బాసి పోజనదని మోహిని పట్టుబట్టెను. రుక్మాంగదుడు ఏకాదశి వ్రతము చేయరాదు, లేక పర పుత్ర శిరమును అతని భార్య చూచుచుండగ నరికియైనను యిమ్మని కోరెను. ఈమాటవిన్నరాజు మూర్ఛితుడగును. భార్యయైన సంధ్యావళి

క్రోధ్భలముచే పుత్ర సంహారమునకు పాల్పడును. భూపాలక నీకు పుత్ర ప్రేమ లేదా? కుమారుని జంపిన కులమంతరించును. వంశనాశన మైన వ్రతమేలయని మోహిని వ్రతము చెరిపింపజూచెను. కాని పరమ భాగవతోత్తముడైన రుక్మాంగదుడు వ్రతము విడువ నిష్టపడక ఖడ్గ మెత్తి కొడుకు తల నరుక నొకవ్రేటు వేసెను. కాని యాకత్తి వేటు శ్రీమహావిష్ణు ప్రభావమున ధర్మాంగదుని మెడలో పూలమాలయయ్యెను దేవతలు ప్రత్యక్షమై అతనికి వైకుంఠ మిచ్చిరి. ఈ కథాంశమిట సూచితము.

హరిశ్చంద్ర కథ :

భాగవతము నవమ స్కంధమునందు ఒక హరిశ్చంద్ర కథ గలదు. మరియు ఈకథ మార్కండేయ పురాణము స్కాంద పురాణము లందును కలదు.

పతి నమ్ముకొని హరిశ్చంద్రుడు జేసె

(1-134)

మునుప హరిశ్చంద్రుడు మొనకత్తి ధారదొల్లి
పొనిగి చంద్రమతికి బూవు దండాయ

(2-85)

భాగవతమునందలి హరిశ్చంద్రుడు సతినమ్ముకొనడు. మరియు చంద్రమతిని చంప నుద్యుక్తుడగు కథాంశములు భాగవతము నందు కానరావు. అన్నమయ్య సూచించిన హరిశ్చంద్ర వృత్తాంతము మార్కండేయ పురాణము ననుసరించి యున్నది. స్కాంద మార్కం డేయ పురాణము లందలి హరిశ్చంద్రగాథ ఇంచుమించు సమానముగా నున్నవి. సత్యవ్రతుడయిన హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని అవ్వా

దీర్చుటకై కాశీ నగరమున తన భార్యయైన చంద్రమతిని కౌశికుడను బ్రాహ్మణునకమ్మును. అమ్మినను విశ్వామిత్రుని అప్పు దీరలేదు. అప్పుడు తనను కూడ వీరబాహుడను కాటికాపరికి నక్షత్రకునిచే నమ్మించెను. ఒకనాటి రాత్రి చంద్రమతి తనయుని శవ దహనమునకై హరిశ్చంద్రుడు కావలిగాయు స్మశానమునకు వచ్చును. ఆ సమయమున రాకుమారుని హత్యానేర మీమెపై బడును. ఆ నేరమునకు శిక్ష శిరచ్ఛేదనము. ఆ శిక్ష నెరవేర్చవలసినది కాటికాపరియైన హరిశ్చంద్రుడే! అప్పుడు రాజభటులు చంద్రమతిని హరిశ్చంద్రుని యొద్దకు దీసికొనివచ్చిరి. హరిశ్చంద్రుడు కత్తి నామెమెడపై బెట్టెను. కాని యయ్యది పుష్పమాలయయ్యె. ఈ వృత్తాంతమిట సూచితము.

అన్నమయ్య :

> నానాదేశ వార్తలు నడుమ జింతా మూలము
> పూనిన పురాణగోష్ఠి పుణ్య మూలము
>
> (2-185)

అని తలపోసినను వెంటనే,

> విందురు పురాణాలు విందురుపదేశాలు
> విందురు తొల్లిటి వారి వివాదాలు
> విందురు స్వర్గ నరక విభవము లన్నియును
> మందలించి విని విని మాయకు లోనౌదురు
>
> (3-214)

అని పురాణవైరాగ్యము మానవులకు తాత్కాలికమనియు సూచించెను.

పుండరీకుని కథ :

ఈ కథ భవిష్యత్పురాణమున గలదు.

"గట్టిగా బుండరీకుడు కడు వేడుక బెట్టిన
యిట్టిక పీటపై నున్నాడీ విట్టలుడు
అట్టి తానే శ్రీ వేంకటాద్రి బాండు రంగమున
యెట్టు గొల్చినా వరము లిచ్చీ విట్టలుడు"

(2-217)

పుండరీకుడు బ్రాహ్మణుడు. ఇతడు కుల ధర్మము వీడి వేశ్యా లంపటియై విలాసవంతమైన జీవితమును గడుపుచుండెను. తల్లిదండ్రులనిన అనాదరము. వారు కాలినడకన కాశికి పయనించు చుండిరి. ఇతడు భార్యా సహితుడై అశ్వముపై కాశికి వెళ్లుచు తల్లి దండ్రులను దాటి కుక్కుటముని ఆశ్రమమును జేరెను. గంగయెంత దూరమున నున్నదని ఆ మహర్షి నితడడిగెను. తాను గంగలో స్నానము చేయ లేదనియు కాశియు గంగయు తనకు తెలియవని చెప్పగా విని పుండరీకుడతనిని పరిహసించెను. ఇంతలో వికృత రూపము గల ముప్వురు స్త్రీలు వచ్చి కుక్కుట మహర్షి ఆశ్రమమును శుభ్రపరచి సుందరాకారములతో వెడలు చుండిరి. అప్పుడు వారలను జూచిన పుండరీకు డచ్చెరువంది - మీరెవ్వరు? మీ రూపము లిటులేల మారినవని యడిగెను. మేము గంగ, యమున, సరస్వతులను వారలము. మాయందు మునిగిన వారి పాతకములు మా శరీరమున కంటుకొనుటచే మేము కురూపులమైతిమి. ఈ మున్యాశ్రమ సేవా భాగ్యముచే మా మాలిన్యమును పోగొట్టు కొంటిమని చెప్పిరి. మాతాపిత సేవా భాగ్యముచే కుక్కుట ముని కింతటి మహత్తు కలిగినదని తెలిసికొనిన పుండరీకుడు తల్లిదండ్రుల సేవించు చుండెను. అతని సేవకు మెచ్చి విష్ణువు అరుదెంచెను. అప్పుడు పుండరీకుడు తన సేవ పూర్తి యగువరకు వెన్నును ఇటుకపై నిలుచుండు మని దగ్గఱ నున్న ఇటుకరాతిని స్వామి చెంతకు

విసరెను. మాతాపిత సేవ పూర్తియయిన తదుపరి పుండరీకుడు విష్ణు సన్నిధి కరిగెను. విష్ణువు సంప్రీతుడై వరము లిచ్చెను. ఆ పుండరీక వరదుని యనుగ్రహముచే నా స్థలము పాండురంగ క్షేత్రమై యొప్పు చున్నది.

"శ్రీనాథుడు రాధామాధవ సంప్రదాయాన్ని మొదట లిఖితం చేసినవాడు తాళ్లపాక అన్నమయ్య" 33 అని ఆచార్య సర్వోత్తమ రావుగారి అభిప్రాయము.

సుశీల కథ :

ఈ కథ భవిష్యోత్తర పురాణము నందలిది.

తొలుత సుశీలకు దుశ్శీల వలన
వెలయ సంపదల విముఖుడవై
వలెనని కొలిచిన వడిగాచిన —

(1-344)

ఈ సుశీల కథ అనంతవ్రత సందర్భమున సూచితము.

రామ కథ :

— వాల్మీకి చెప్పె రామాయణము గాను
నంతగా తాటకాదుల జంపిన దెల్లా

(2-162)

వాల్మీకి మహర్షి రచితమైన రామాయణము ప్రసిద్ధమైన ఇతి హాసము. ఇతి - హ - ఆస : ఇట్లు జరిగియుండెనట అను వ్యుత్పత్తిచే ప్రాచీనకాలమున జరిగిన వృత్తాంతములను బోధించినవి. పురాణ

ములు సృష్టి ధర్మమును ప్రతిపాదించును. ఇతిహాసములు మానవ స్వభావమును విశదీకరించువవి. ఇవి ఏదో యొక కథా రూపమున నుండును. ప్రాసంగికముగ ఐహికాముష్మిక ధర్మములను అందించును. అన్నమయ్య వాఙ్మయమున రామకథా సంబంధమైన సంకీర్తనము లెన్నియో గలవు. కానీ ఒకే సంకీర్తనమున గూడ రామ కథను పూర్తిగా చొప్పించిన ఘట్టము గలదనుటకు నిదర్శనము —

ఇతడే పరబ్రహ్మ మిదియె రామకథ
శతకోటి విస్తరము సర్వ పుణ్యఫలము
ధరలో రాముడు పుట్టె ధరణిజ బెండ్లాడె
అరణ్య వాసుల కెల్లా నభయ మిచ్చె
పొరిది ముక్కు జెవులు చుప్పనాతిని గోసె
ఖర దూషణులను ఖండించి వేసె
కినిసి వాలిజంపి కిష్కింధ సుగ్రీవు కిచ్చె
వనధి బంధించి దాటె వానరులతో
కనలి రావణ కుంభ కర్ణాదులను జంపి
వనిత జేకొని మళ్లివచ్చె నయోధ్యకును
సౌమిత్రియు భరతుడు శత్రుఘ్నుడు గొలువగ
భూమియేలె కుశలవ పుత్రుల గాంచె
శ్రీమంతుడై నిలిచె శ్రీవేంకటాద్రి మీద
కామించి విభీషణు లంకకు బట్టము గట్టె

(11-224)

పై సంకీర్తనమున బాలకాండ మొదలు ఉత్తర కాండ వరకు గల కథయంతయు గలదు. శ్రీరామ జననము, భూజాతతో వరిణయము, వనవాస సమయమున శూర్పణఖ ముక్కు చెవులు ఖండించుట,

ఖరదూషణాదుల సంహారము, వాలిని చంపి సుగ్రీవుని కిష్కింధకు రాజుగా చేయుట, వానర సాయముతో వారధికట్టి సముద్రమును దాటుట, రావణ కుంభకర్ణాదులను చంపి సీతా సమేతుడై అయోధ్యకు వచ్చుట వరకు గల కథాంశము లన్నియు మొదటి రెండు చరణములలో నిమిడ్చెను. మూడవ చరణమున ఉత్తరకాండ కథాంశములైన లక్ష్మణ భరత శత్రుఘ్నుల సేవలందుకొనుచు రాజ్యపాలన గావించుట, కుశలవులకు పుత్రులుగా బడయుటను చిత్రించెను. రామ కథ అయినను, కృష్ణకథ అయినను అన్నమయ్యకు కావలసినది సర్వ పుణ్య ఫలము.

ఈ రామ కథ పద్మపురాణము నందును గలదు.

"రంజనములు దుర్గుణ గణ
భంజనములు విమల కమల భవ జనక గుణా
సంజనములు సుజ్ఞాన ధ
నాంజనములు తాళ్లపాక యన్నయ పదముల్"

## సంఖ్యా సూచిక

| | | పుట |
|---|---|---|
| 1 | సంగీత రత్నాకరము శ్లో॥ - 4 | 150 |
| 2 | పెరియాళ్వార్ తిరుమొళి | 136 (2-8) |
| 3 | హరివంశము పూ. భాగము | (5-233) |
| 4 | భాగవతము దశమ పూ. భాగము | 331 - 333 |
| 5 | తాళ్లపాకవారి పద కవితలు జ ద్వి. | 126 |
| 6 | ఆంధ్ర సాహిత్య దర్పణము | 69 |
| 7 | వ్రత రత్నాకరము | 88 |
| 8 | తాళ్లపాకవారి పద కవితలు ద్వి. భా. | 527 |
| 9 | అన్నమాచార్య చరిత్ర పీఠిక | 116 |
| 10 | అన్నమాచార్య చరిత్ర | 14 |
| 11 | అన్నమాచార్య చరిత్ర పీఠిక | 7 |
| 12 | అన్నమాచార్య చరిత్ర | 12 |
| 13 | స్తోత్ర కదంబము | 272 |
| 14 | పండితారాధ్య చరిత్రము పర్వత ప్రకరణము | |
| 15 | ఉత్తర హరి వంశము | (3-117) |
| 16 | ఆంధ్రుల సాంఘిక చరిత్ర | 317 |
| 17 | కాశీ ఖండము పీఠిక | 45 |
| 18 | తాళ్లపాక వారి పద కవితలు ద్వి. భా. | 464 |
| 19 | పండితారాధ్య చరిత్ర | 472 |
| 20 | భారతము - శాంతిపర్వము | 1-307 |

| | | పుట |
|---|---|---|
| 21 | ఆంధ్రుల సాంఘిక చరిత్ర | 84 |
| 22 | ఉత్తర హరివంశము | 4-56 |
| 23 | ఎఱ్ఱన శ్రీనాథుల సూక్తి వైచిత్రి | 41, 42 |
| 24 | శ్రీనాథ భాషా పరిశీలన | 356 |
| 25 | సుమతి శతకము | 107వ పద్యము |
| 26 | పండితారాధ్య చరిత్ర దీక్షా - ప్ర. | 164 |
| 27 | కార్త్తిక పురాణము | 25 |
| 28 | ఉదా. తరిగొండ వెంగమాంబ కృతులు | 257 |
| 29 | శ్రీ వామన పురాణము | 6 |
| 30 | అన్నమాచార్య సంకీర్తనామృతము ప్రథమభాగము | 188 |
| 31 | అన్నమాచార్య సంకీర్తనామృతము ప్రథమభాగము | 58 |
| 32 | జానపద గేయ వాఙ్మయము బిరుదురాజు రామరాజు | 345 |
| 33 | రామదాసు - త్యాగయ్య | 54 |

# ఉపసంహారము

ఆంధ్ర వాగ్గేయకారులలో మొదటి వాడు కృష్ణమాచార్యులు. అతడు చతుర్లక్ష సంకీర్తనములు పాడిన వాడైనను లభ్యమైనవి రెండు పదులు మాత్రమే. కనుకనే అన్నమయ్య పద కవితా పితామహుడు కాగలిగెను. రాశిలోను వాసిలోను ఇతర వాగ్గేయకారుల రచనల కంటె అన్నమయ్య సంకీర్తనములు భిన్నములు. మరియు ఇతర వాగ్గేయకారుల కంటె మించిన వైదుష్యము, లోకజ్ఞత, అన్నమయ్యకే యుండుట గమనింపదగిన అంశము. పైగా కన్నడ హరిదాస సాహిత్య పరిచయము అన్నమయ్య సంకీర్తన రాశికి మెరుగులు పెట్టినది.

అన్నమయ్య వైదుష్యమునకు అతని పండిత వంశ జననము, అహోబలమఠము ఆదివణ్ శఠగోపయతీంద్రుల ప్రాపకము. దోహద పడినట్లు స్పష్టము. వేద వాక్యములను యథాతథముగ నుదాహరించుట యందును, వేద వాక్యార్థములను సంకీర్తనములలో తెలుగు చేయుటయందును అతనికి గల వేద వైదుష్యమును ఋజువు చేయుచున్నవి.

వైష్ణవులకు ఉభయ వేదాంతమన్న గౌరవము. ప్రాచీనమగు వైష్ణవ సిద్ధాంతముల ఆకళింపు మాత్రముగాక ఆళ్వారులు అనుభూతితో పాడి సమకూర్చిన నాలాయిర దివ్యప్రబంధసారము వైష్ణవులకువిధేయ మని అభిప్రాయము. అన్నమయ్య ద్రావిడ ఆగమ సార్వభాముడు తమిళములోని నాలాయిరదివ్యప్రబంధమును క్షుణ్ణముగా నాలోకనము చేసినవాడు. మీదుమిక్కిలి నమ్మాళ్వార్వగా కీర్తింపబడిన నమ్మాళ్వారు పట్ల విశేష భక్తి ప్రపత్తులు గలవాడు. అతనికి వైష్ణవముపై గల అను రక్తికి ఉడయవర్ల స్తోత్రము, వైష్ణవ లక్షణ సంకీర్తనములు సాక్ష్య ములు.

తర్కము శాస్త్రీయమైనవాదపద్ధతి. అన్నమయ్యకు విశిష్టాద్వైత మత ప్రచారమే ప్రధాన ధర్మము, అన్నమయ్య ఆచార్యుడైన తదు వరి విమతస్థులతో వాదించునపుడు అతని తర్కశాస్త్ర పాండితి ఆవిష్క రింపబడినది. వీరి ప్రతిస్పర్థులు ప్రధానముగ అద్వైతులు వారి మత ములను ఖండించి స్వమత స్థాపనకై వలసిన తార్కిక శక్తి యుక్తులు అన్నమయ్యలో గలవని అతని సంకీర్తనములు నిరూపించుచున్నవి.

అన్నమయ్య సంకీర్తనములు ధర్మ సూక్ష్మ గోచరములు వివిధ ములైన ధర్మములను నీతులుగా పొందుపరచిన విధము వివరింప బడినది.

అన్నమయ్య బాలుడుగా నున్నపుడే "యోగీంద్రు చందమున" నుండుటచే అతని సంకీర్తనములలో యోగి లక్షణములు కనిపించు చున్నవి. యోగమునందు హంసమంత్ర ప్రభావము, నాథ సంప్ర దాయ ప్రభావము స్పష్టముగా కనిపించుచున్నవి.

అన్నమయ్య తనకు గల జ్యోతిశాస్త్ర జ్ఞానమును రాశుల కూటమి లగ్నకూటములను కవితామయముగ తీర్చుట విశేషము. చతుషష్ఠి

కళలలో లలిత కళలైన సంగీతము, నాట్యము, కవిత్వము, చిత్ర లేఖనము, శిల్పము, వాస్తుకళలయందు అన్నమయ్యకు ప్రత్యేకాభి నివేశము కలదు. ఇతర కవులలో లేదు. అన్నమయ్య లోకజ్ఞత. ఇందు మానవ మనః ప్రవృత్తులు మాతృ శిశు ప్రవృత్తులు నాయికా నాయకుల ప్రవృత్తులు గ్రామీణుల మనః ప్రవృత్తి విశదముగా కనిపించును. మరే ఇతర కవులలో ఈ విధమైన ప్రవృత్తి లేదు.

అన్నమయ్య ప్రధానముగా శ్రీనివాస సేవకుడు భక్తుడు. అతడు విఠలుని, చెన్న కేశవుని, రంగనాథుని, శ్రీరామచంద్రుని, హను మంతుని విరివిగా కీర్తించెను. ఆళ్వారులు 108 దివ్య తిరుపతులకే ప్రాధాన్య మొసగగా అన్నమయ్య ఆంధ్రదేశమున గల వైష్ణవ క్షేత్రముల పెక్కింటిని దర్శించి దివ్య తిరుపతుల సంఖ్యను పెంచెను. దీనివలన వైష్ణవము తమిళమతముకాదని, తమదను అభిప్రాయము కలుగుటకు వీలయినది. అట్లే శతాబ్దములలో అంతగా ఆదరము పొం దని విఠల సంప్రదాయము, రాధామాధవ సంప్రదాయము, గోరక్ సంప్రదాయములను కూడ సమన్వయించి విస్తృత వైష్ణవమునకు నవకాశ మిచ్చెను. అట్లే వేంకటేశ్వర, వేంకటరమణ పదజాలమును విరివిగా వాడి తనకు ఈశ్వర శబ్దముపై గల విశిష్టార్థమును స్పష్టము చేసెను.

ఇతర వాగ్గేయకారుల కంటె కూడ అన్నమయ్యకు దేవాలయ ముతో అనుబంధమెక్కువ. ఇట్టి అనుబంధము అన్నమయ్య తరువాత రామదాసులో కనిపించును. శ్రీనివాసుని ఆలయములో జరిగెడి పూజా కార్యక్రమమును, అనేక ఉత్సవములను ప్రత్యేకించి పుష్పయాగము కళ్యాణోత్సవము, కోడె తిరునాళ్ మొదలయిన వానిని వివరించెను.

త్యాగరాజాదులు ఉంఛవృత్తిని ఆశ్రయించిన వారయినను ఆ స్వామి కీర్తనలు పండితులకుమాత్రము పరిమితములు. క్షేత్రయ్య కీర్తనములు బహుళజన ప్రచారము పొందినవయినను శృంగార్థ భరితములు. కాని అన్నమయ్య కీర్తనలు పండిత పామర రంజక ములు. శృంగార సంకీర్తనము లయినను వానిలో వియోగమున్నను చరణాంతమున సంయోగము చెప్పుట అతని విశిష్ట లక్షణము.

సారంగపాణి మొదలయిన వారు పామర భాషలో ప్రత్యేకించి గ్రామ్య భాషలో కీర్తనలు వ్రాసిన వారిలో ప్రసిద్ధులు. త్యాగ రాజాదులభాష శిష్ట వ్యవహారికము. కాని అన్నమయ్య భాష కొన్ని చోట్ల ప్రౌఢము, మరికొన్ని చోట్ల సరళ గ్రాంధికము. వేరొకచో పామర మాండలిక భరితము. ఇంతటి వైచిత్రి ఇతరులందు కాన రావు.

ప్రౌఢ కావ్యములందు వర్ణనలకు అలంకారములకు అస్కార మెక్కువ. పదకవులకు "అస్కారము" తక్కువ కాని అన్నమయ్య అలంకారశాస్త్రములను క్షుణ్ణముగా అధ్యయనము చేసినవాడు కనుక అతని పదములందు శిష్ట కవులందును కనిపించని భావుకత అలంకార శాస్త్ర ప్రౌఢిమ కనిపించును. అంతియగాక అన్నమయ్య ప్రసిద్ధ కవి సమయములతో బాటు గ్రామీణ వృత్తికి సంబంధించిన వానిని కూడ కవి సమయములుగా తీర్చ గలిగెను. ప్రౌఢత్వానికి సారళ్యమునకు, పండితులకు పామరులకు, ఆధ్యాత్మ శృంగార సంకీర్తనములకు, మత సమన్వయ సిద్ధాంత స్థాపనకు అన్నమయ్య కీర్తనలు 'వారిధి" వంటివి.

వాగ్గేయకారులలో అన్నమయ్యకున్నంతటి వైదుష్యము తదిత రులకు లేదనుట స్వభావోక్తి.

## ఉపకరించిన రచనలు

అనంత కృష్ణశర్మ రాళ్లపల్లి
పరిష్కర్త

తాళ్లపాక పాటలు సంపుటము-1
తిరుమల తిరుపతి దేవస్థాన
ప్రచురణ తిరుపతి - 1952

అధ్యాత్మ సంకీర్తనములు
సంపుటము 10
తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1952

అధ్యాత్మ సంకీర్తనములు
సంపుటము 11
తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1955

శృంగార సంకీర్తనలు
సంపుటము 13
తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1960

శృంగార సంకీర్తనములు
తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1961

అనంతకృష్ణ శర్మ రాళ్లపల్లి
రామసుబ్బ శర్మ గౌరిపెద్ది
(పరిష్కర్తలు)

శృంగార సంకీర్తనలు
సంపుటము 19
తి.తి.దే. ప్రచురణ,
తిరుపతి-1965

శృంగార సంకీర్తనలు
సంపుటము 20
తి.తి.దే. ప్రచురణ,
తిరుపతి-1965

| | |
|---|---|
| | శృంగార కీర్తనలు<br>సంపుటము 22<br>తి.తి.దే. ప్రచురణ,<br>తిరుపతి_1975 |
| అనంత రామయ్య ఏలూరుపాటి | శ్రీ వామన పురాణము,<br>తి.తి.దే. ప్రచురణ,<br>తిరుపతి_1984 |
| అయ్యలాఖ్య భాస్కరాఖ్య<br>కవిద్వయ ప్రణీతము ఆచార్యశ్రీ | రెట్టమత శాస్త్రము, వావిళ్ల<br>మద్రాసు_1925 శ్రీశివకవచమ్,<br>కాళహస్తి ప్రచురణాలయము,<br>శ్రీ కాళహస్తి - 1982 |
| ఆనందమూర్తి వేటూరి | తాళ్లపాక కవుల కృతులు - వివిధ<br>సాహిత్య ప్రక్రియలు, ప్రభాకర<br>ప్రచురణలు, హైదరాబాదు_1974<br>తాళ్లపాక కవుల పదకవితలు -<br>భాషాప్రయోగ విశేషాలు,<br>ప్రభాకర ప్రచురణలు,<br>హైదరాబాదు_1976<br>శ్రీ వైష్ణవాంధ్ర వాఙ్మయము<br>1986 |
| ఆనందవర్ధనుడు | ధన్యాలోకము, కర్నాటక<br>యూనివర్సిటి, ధార్వార్_1974 |

| | |
|---|---|
| ఆరుద్ర | సమగ్రాంధ్ర సాహిత్యము,<br>సంపుటము 6<br>ఆంధ్రప్రదేశ్ బుక్‌డిస్ట్రిబ్యూటర్స్<br>సికింద్రాబాదు - 1965 |
| ఉమాదేవి జి | అన్నమయ్య కవిసమయములు,<br>శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ<br>మునకు పి.హెచ్.డి. పట్టము<br>కొరకు సమర్పించిన సిద్ధాంత<br>వ్యాసము (అముద్రితము) |
| ఎఱ్ఱన | అరణ్య పర్వము,<br>వావిళ్ళ - మద్రాసు<br>హరివంశము పూర్వభాగము,<br>ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ<br>కళాభవన్ - సైఫాబాదు<br>హైదరాబాదు. |
| కృష్ణమూర్తి కె.జె. | తరిగొండ వెంగమాంబకృతులు -<br>సవిమర్శక పరిశీలనము,<br>ముత్యాల హారతి ప్రచురణలు<br>తిరుపతి - 1984 |
| కృష్ణస్వామి మోపిదేవి | భారతం - ధర్మాద్వైతం,<br>ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ ప్రచురణ,<br>అమలాపురంశాఖ - 1984 |

| | |
|---|---|
| గంగప్ప. ఎస్. | క్షేత్రయ్య పద సాహిత్యము,<br>శశీ ప్రచురణలు<br>గుంటూరు - 1974<br>తెలుగులో పద కవిత,<br>శశీ ప్రచురణలు గుంటూరు-1983<br>తెలుగు వాగ్గేయకారులు<br>యువ భారతి, కింగ్స్‌వే,<br>సికిందరాబాదు - 1983 |
| గోవిందరాజు చిట్రాజు | తాళ్లపాక అన్నమయ్య<br>సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు<br>శ్రీనివాస ప్రచురణలు,<br>రామ సముద్రము - 1987 |
| జగన్నాథరావు పి. టి.<br>(పరిష్కర్త) | శృంగార సంకీర్తనలు<br>సంపుటము 18<br>తి.తి.దే. ప్రచురణ,<br>తిరుపతి - 1964 |
| జగన్నాథరావు మంచాళి | ఆధ్యాత్మ శృంగార సంకీర్తన<br>ములు, సంపుటము 3<br>తి.తి.దే. ప్రచురణ,<br>తిరుపతి - 1980 |
| జయకృష్ణ బాపూజీ | శ్రీనాథుని సాహిత్య ప్రస్థానము<br>కల్యాణ భారతి, రవీంద్రనగర్<br>గుంటూరు - 1977 |

| | |
|---|---|
| దొరసామయ్య ఓ.వై.శ్రీ (ఆంధ్రీకరణము) | పాతంజల యోగశాస్త్రము సి.వి. కృష్ణాబుక్‌డిపో, మద్రాసు - 1961 |
| వాగయ్య జి. | ఎఱ్ఱన శ్రీనాథుల సూక్తి వైచిత్రి నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి - 1984 |
| నారాయణాచార్యులు పుట్టపర్తి | వాగ్గేయకారులు పదకృతి సాహిత్యం ఆంధ్రప్రదేశ్ సంగీతనాటకఅకాడమీ ప్రచురణ కళాభవన్, హైదరాబాదు. |
| నారాయణ రెడ్డి సి. | ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు - ప్రయోగములు, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ సికిందరాబాదు - 1867 |
| పోతన బమ్మెర | శ్రీమదాంధ్ర భాగవతము రాయల్ అండ్ కో, కడప-1954 |
| ప్రతాప రెడ్డి సురవరము | ఆంధ్రుల సాంఘిక చరిత్ర సాహిత్య వైజయంతి ప్రచురణ హైదరాబాదు - 1982 |
| ప్రభాకరశాస్త్రి వేటూరి పరిష్కర్త | శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు సంపుటము 4 తి.తి.దే. ప్రచురణ తిరుపతి - 1947 |

| | |
|---|---|
| బాలసుబ్రహ్మణ్యం జూలకంటి | అన్నమయ్య పదకవితల్లో రామకథ టి. నగర్, తిరుపతి. |
| మునిరత్నం కె. | అన్నమయ్య - ఆల్వారులు తుల నాత్మక పరిశీలన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ మునకు సమర్పింపబడిన పిహెచ్.డి. పరిశోధన సిద్ధాంత వ్యాసము (అముద్రితము) |
| మోహన్ జి.యస్. | తెలుగుజానపద విజ్ఞాన వ్యాసావళి శ్రీనివాస పబ్లికేషన్స్, మలయనూరు - 1981 |
| మైథిలి జి. | త్యాగయ్య అలంకారములు వేంకటేశ్వర విశ్వవిద్యాలయము నకు సమర్పించిన పిహెచ్.డి. పరిశోధన సిద్ధాంత వ్యాసము (అముద్రితము) |
| రంగాచార్యులు చలమచర్ల | ఆంధ్రప్రతాపరుద్ర యశో భూషణము, శ్రీనివాసవిలాసము, హైదరాబాదు 1962 |
| రఘునాథాచార్యులు ఎస్.బి. | అర్ష విజ్ఞాన సర్వస్వము ప్రథమ ద్వితీయభాగములు తిరుపతి - 1985 |

| | |
|---|---|
| రజనీ కాంత రావు బాలాంత్రపు | ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము<br>విశాలాంధ్ర ప్రచురణాలయము,<br>విజయవాడ - 1958 |
| రంగనాథాచార్యులు కె.కె. | తెలుగులో తొలి సమాజ కవులు<br>ఆంధ్ర సారస్వత పరిషత్తు<br>తిలక్ రోడ్డు, హైదరాబాదు |
| రాజేశ్వర శర్మ తెలికి చెర్ల | రుద్రాభిషేక మహాత్యము<br>తెలుగు సారస్వత సంఘము<br>శ్రీహరికోట - 1982 |
| రామకృష్ణ నటరాజ | భరత శాస్త్రం ప్రశ్నలు - సమా<br>ధానాలు పేరిణి ఇంటర్ నేషనల్<br>హైదరాబాదు. |
| రామకృష్ణ శాస్త్రి శీలప్ప | ఆర్ష విజ్ఞాన సర్వస్వము, ప్రథమ<br>భాగము, అదిలాబాద్ - 1965 |
| రామలక్ష్మి ఆరుద్ర కె. | తాళ్లపాక వారి పలుకుబళ్లు<br>ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ<br>హైదరాబాదు - 1971 |
| రామసుబ్బయ్య మల్లుబోయిన | బ్రహ్మ జిజ్ఞాస, తృతీయభాగము<br>కోటవిధి కర్నూలు - 1976 |
| రామసుబ్బశర్మ గౌరపెద్ది<br>పరిష్కర్త | ఆధ్యాత్మ సంకీర్తనములు,<br>సంపుటము 1-1980<br>సంపుటము 2-1981, |

| | |
|---|---|
| | సంపుటము 3-1986,<br>శృంగార సంకీర్తనములు,<br>సంపుటము 12 - 1976<br>24,25-1977, 26,27-1979,<br>28,29-1980, 30-1983, 31-1984<br>తి.తి.దే. ప్రచురణ, తిరుపతి |
| రామానుజాచార్య స్వామి<br>పండిత మొదలగు | శ్రీవైష్ణవ ఆహ్నికము, ప్రథమ<br>భాగము<br>శ్రీ వైష్ణవ గ్రంథ విక్రయశాల<br>వాసుదాసాశ్రమము,<br>నడిగడ్డ పాలెం - |
| లక్ష్మణయ్య సముద్రాల | అన్నమాచార్య సంకీర్తనామృ<br>తము, 1, 2 సంపుటములు<br>కపిలతీర్థం రోడ్డు, తిరుపతి |
| లింగమూర్తి గురుమూర్తి<br>పరశురామ పంతుల | సీతారామాంజనేయ సంవాదము<br>కాళహస్తి తమ్మారావుఅండ్ సన్సు<br>రాజమండ్రి - 1974 |
| లీలావతమ్మ పొన్నా | అన్నమయ్య పదకవితల్లో జాన<br>పద గేయ ఫణితులు |
| వరదాచార్యులు ధనకుధరం | శ్రీరామానుజ కీర్తికౌముది |
| వాణీ కేసర్ల | అన్నమయ్య పదకవితలలోని<br>పరిశీలన, శ్రీవేంకటేశ్వర విశ్వ<br>విద్యాలయమునకు పిహెచ్.డి. |

| | |
|---|---|
| | పట్టము కొరకు సమర్పించిన<br>సిద్ధాంత వ్యాసము<br>(అముద్రితము) |
| విజయరాఘవాచార్యులు వి. | శృంగార సంకీర్తనలు,<br>సంపుటము 3,<br>తి. తి. దేవస్థానము, ప్రచురణలు<br>మద్రాసు - 1937 |
| విద్యావతి ఎ. | తాళ్లపాక కవుల సాహిత్యసేవ,<br>ఎ. లక్ష్మణస్వామి, ఈడేపల్లి.<br>మచిలీపట్నం - 1979. |
| విజయ రాఘవులు వి. | తాళ్లపాకవారి లఘుకృతులు<br>సంపుటము - 1 |
| ఆదినారాయణ నాయుడు జి.<br>(పరిష్కర్తలు) | తి.తి.దే. ప్రచురణ,<br>మద్రాసు - 1935 |
| వేంకటనారాయణాచార్యులు<br>తిరుమల నల్లాన్ చక్రవర్తి | గాంధర్వ వేదామృతము<br>అరండల్‌పేట, గుంటూరు - 1957<br>అన్నమాచార్యుల సంకీర్తనలు<br>స్వరకుసుమాంజలి<br>సంగీత వ్యాఖ్యాత,<br>గుంటూరు - 1960 |
| వేంకట రామకోటిశాస్త్రి కేతవరపు | తిక్కన హరిహరనాథతత్త్వము<br>గంగాధర పబ్లికేషన్సు<br>విజయవాడ - 1976 |

| | |
|---|---|
| వేదవ్యాస ఇ, | పురుష సూక్త రహస్యము<br>యుస్కెఫీ ప్రచురణలు,<br>హైదరాబాదు - 1978 |
| శేషగిరిరావు దేవరకొండ | భారత కథలు అంతరార్థముః<br>రచయిత<br>పి.ఆర్. గవర్నమెంటు కాలేజి<br>కాకినాడ - 1982 |
| శేషాచార్యులు వి.టి. | దేవాలయములు తత్త్వవేత్తలు<br>తి.తి.దే. ప్రచురణ,<br>తిరుపతి - 1985 |
| సంగమేశం ముట్నూరి | అన్నమాచార్య సాహితీకౌముది<br>తి.తి.దే. ప్రచురణ;<br>తిరుపతి - 1981<br>అన్నమయ్య యువభారతి<br>ప్రచురణ<br>ఆంధ్ర సారస్వత పరిషత్<br>భవనములు, తిలక్‌రోడ్డు<br>హైదరాబాదు |
| సత్యనారాయణ శోభిరాల | శ్రీమదాంధ్ర మహాభారత శిల్ప<br>కళాదర్శనము, ప్రథమభాగము<br>శ్రీ విశ్వకర్మా విజ్ఞాన కేంద్ర<br>శ్రీకాకుళం - 1987 |

| | |
|---|---|
| సర్వోత్తమరావు కె. | అన్నమయ్య - త్యాగయ్య<br>పారిజాత ప్రచురణలు<br>శ్రీపురంకాలనీ, తిరుపతి |
| సాంబశివరావు గుమ్మా | అన్నమాచార్య సంకీర్తనముల<br>లోని వర్ణనలు<br>కళాసుషమా ప్రచురణలు,<br>భారతీ నగర్,<br>విజయవాడ - 1990 |
| సీతారామమ్మ ఓరుగంటి | తాళ్లపాకవారి సాహిత్యము<br>సమకాలీన సాంఘిక జీవనము<br>శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ<br>మునకు సమర్పించిన సిద్ధాంత<br>వ్యాసము (అముద్రితము) |
| సుగుణ ఎన్. | అన్నమయ్య పద సాహిత్య<br>ములో స్త్రీ<br>ఉస్మానియా విశ్వవిద్యాలయ<br>మునకు సమర్పించిన సిద్ధాంత<br>వ్యాసము (అముద్రితము) |
| హరి సోదరులు | భారతీ నిరుక్తి, వేదస్వరూప<br>దర్శనము<br>సాధన గ్రంథ మండలి<br>తెనాలి - 1971 |

ప్రత్యేక సంచికలు :

| | |
|---|---|
| తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ సంచిక | తి.తి.దే. ప్రచురణ, తిరుపతి - 1978 |
| స్వర్ణోత్సవ సంచిక | 1984 |
| శ్రీ అన్నమయ్య జయంత్యుత్సవ సంచికలు | అభినయ ఆర్ట్స్ అకాడమీ విశాఖపట్టణము 1986, 1987, 1988, 1989 |

హిందీ :

| | |
|---|---|
| సంగమేశం ముట్నూరి | అన్నమాచార్య ఔర్ సూర్‌దాస్ అన్నమాచార్య ఔర్ సూర్‌దాస్ సామాజిక్ అధ్యయన్ |
| Veeraraghava Charya Uttamar J. | Srimad Vedantha Desikas Rakshagranathas Srimad Vedantha Desika Seventh Centenary Trust Madras - 1969 |
| Subrahmanya Sastri Pandit | Sangeetha Ratnakara Vol II of Sarangadeva Adayar Library Madras - 1959. |